# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-03-2025 సంపుటి -3 ఉగాది (మార్చి) సంచిక-1 రూ.25/-

2 వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు



ఉగాది
శుభాకాంక్షలు



# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో

## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు

## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్


## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటుంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.




## సుమతి
మాసపత్రిక

సంపుటి :3 సంచిక:1

మార్చి 2025

సంపాదకురాలు
అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు
జి .జ్ఞానిక

ముఖచిత్రం
మోక్ష

గ్రాఫిక్స్
జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ
సుమతి పబ్లికేషన్స్
(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

సుమతి ఈ ఉగాదికి రెండు సవత్సరాలు పూర్తి చేసుకుని 3 వ సంవత్సరం లో అడుగు పెడుతోంది . ఈ రోజుల్లో ఒక పత్రికను నడపాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలకు , కష్ట నష్టాలకు లోనవ్వాలో అందరికి తెలియనిది కాదు .వీటన్నిటిని తట్టుకుని ఎటువంటి లాభాపేక్ష లేకుండా ,ఎటువంటి అశ్లీలతకు చోటు లేకుండా దిగ్విజయంగా నడుస్తోంది సుమతి .ఈ ప్రయాణం లో మాకు తోడుగా నిలిచిన రచయతలకు , పాఠకులకు ,ప్రతిక్కరికి మా కృతజ్ఞతలు .

సుమతి

## సుమతి – సుభాషితాలు

భరించడం తెలియకపోతే బంధాలను నిలుపుకోలేము.
తెగించడం తెలియక పోతే బాధల నుండి బయట పడలేము.



## లోపలి పేజీలలో....

# ఈ నెల సాహితి సుమాలు...

### ఫీచర్స్ అందరి కోసం


| | |
|---|---|
| 5 | ముఖచిత్ర కథ |
| 8 | ఈ నెల కవిత |
| 9 | నడుస్తున్న చరిత్ర |
| 13 | అంతర్నేత్రం |
| 44 | ధారా వాహిక |
| 66 | జీవన చిత్రాలు |
| 72 | నాలుగో కోతి |
| 75 | సెటైర్ |
| 80 | యాత్ర |
| 82 | విహారి |
| 102 | నమ్మకాలూ -నిజాలు |
| 104 | కరెంట్ అఫైర్స్ |
| 107 | అవగాహన |
| 109 | ఫోటోగ్రఫి పాఠాలు |
| 113 | యువతా తెలుసుకో |
| 116 | భేతాళ భారతం |
| 118 | మన కథానాయకులు |
| 120 | కార్టూన్స్ పేజి |
| 121 | వార్తల్లో వ్యక్తి |
| 128 | చదవాల్సిన పుస్తకం |
| 130 | చూడాల్సిన సినిమా |
| 132 | వినాల్సిన పాట |
| 134 | క్రాస్ రోడ్స్ కబుర్లు |
| 138 | మన పురాణాలు |
| 154 | ధర్మసందేహాలు |
| 155 | సృజన |
| 156 | పిల్లలు పిడుగులు |
| 157 | రాశి ఫలాలు |


### సీరియల్స్


| | |
|---|---|
| 15 | పంచవటి( కామెడి సీరియల్ ) |
| 49 | రక్షకుడు (క్రైం సీరియల్ ) |
| 53 | బాబా బాబా బ్లాక్ షీప్ ( సీరియల్ ) |
| 57 | యూనివర్సిటీ |
| 60 | రాణ ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్ ) |
| 68 | గర్భ శ్లోకం (క్రైం సీరియల్) |
| 123 | ఆమె ఎవరు (క్రైం సీరియల్ ) |
| 142 | నయన ( సీరియల్ ) |


### కథలు


| | |
|---|---|
| 20 | ఓటమి భయపడాలి |
| 26 | అర్ధ సత్యపు ఖరీదు |
| 31 | నవరస నటులు |
| 36 | విజేత |
| 65 | కుందురు-65 |
| 88 | కిటికీ సీటు కితకితలు |
| 92 | తోరణాలు |
| 96 | తిరుగు ప్రయాణం |
| 146 | శర పంజరాలు |


### కవితలు


| | |
|---|---|
| 18 | నిష్క్రమణ |
| 65 | ఒక్క క్షణం |
| 74 | వాకిలి |

# ముఖచిత్ర కథ



# ఉగాది



ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అనగా నక్షత్ర గమనం – జన్మ – ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగం' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు.

శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాధ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయం; లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.

ఉగాది పచ్చడి ప్రాముఖ్యత..

ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక.

బెల్లం – తీపి – ఆనందానికి ప్రతీక
ఉప్పు – జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం
వేప పువ్వు – చేదు – బాధకలిగించే అనుభవాలు
చింతపండు – పులుపు – నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు
పచ్చి మామిడి ముక్కలు – వగరు – కొత్త సవాళ్లు
కారం – సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు

# ద్వితీయ
## వార్షికోత్సవ శుభాకాంక్షలతో



కంటి కింపైన రూపం, మేధకి పనిగల్పించే సాంఘిక సమస్యల కథనాలు, హృదిని కదిలించే భావోద్వేగాల కవితలు, వినోదభరితమైన శీర్షికలు, సొంతం చేసుకుని, నెల నెలా ముంగిట నిలిచే సుమతికి, జన్మదిన శుభాకాంక్షలు ముచ్చటగా మూడో సంవత్సరంలోకి అడుగిడుతున్న "సుమతి మాస పత్రిక" మరింతగా సాహితీ ప్రియుల హృదయాలను గెలుచుకుని త్రివిక్రముని మూడోపాదములా, విశ్వవ్యాప్తి చెందాలని కోరుకుంటున్నాను.

– డా. సి.యస్.జి. కృష్ణమాచార్యులు,పుదుచ్చేరి



గౌ. ఎడిటర్ గారికి
నమస్కారములు. ముందుగా మా ప్రియపత్రిక "సుమతి"కి వార్షికోత్సవ మరియు ఉగాది శుభాకాంక్షలు. ప్రతి ఫీచరును ఎంతో అద్భుతంగా అందిస్తూ, మనసును కదిలించే కథలను, కవితలను పాఠకులకు చేరువ చేస్తూ, అంతర్జాలంలో సరికొత్త ఉరవడిని సృష్టిస్తున్న "సుమతి"కి అభినందనలు. "సుమతి సాహితీ సామ్రాట్" శీర్షికతో సంవత్సరం పాటు కథలు, కవితల పోటీని నిర్వహించి, ఎందరో సాహితీమూర్తులను చైతన్యపరచి, అందులో భాగస్వాములను చేసి, వినూత్న ప్రయోగానికి తెరలేపిన శ్రీనివాసరెడ్డిగారు సర్వదా అభినందనీయులు. నావంటి సాధారణ రచయితను "సుమతి సాహితీ సామ్రాట్" పోటీలో ప్రథమ బహుమతికి ఎంపికచేసి, నాకొక గుర్తింపును ఇచ్చినందుకు కృతజ్ఞుడిని. ఇంతగా పాఠకులతో మమేకమైన పత్రిక ఇటువంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ... మీ
శింగరాజు శ్రీనివాసరావు
ఒంగోలు



సుమతి రెండేళ్ళు పూర్తి చేసుకుందంటే ఆశ్చర్యం, ఆనందం కలుగుతాయి. వ్యాపార ప్రకటనలు లేకపోయినా ఎన్నో శ్రమల కు ఓర్చి పత్రికను విడుదల చెయ్యడం మామూలు విషయం కాదు. సుమతి సాహితీ సామ్రాట్ పోటి లో 5 వ స్థానం దక్కడం నా అదృష్టం. కవితలకి అగ్ర స్థానం కల్పించిన సుమతి సంపాదక వర్గం అభినందనీయులు. ముద్రారాక్షసాల విషయం లో శ్రద్ధ వహించాలి. మరిన్ని మంచి శీర్షికల తో సుమతి అంతర్జాల పత్రిక గా దూసుకు పోవాలని ఆశిస్తూ. చిత్రకారులకు సముచిత స్థానం కల్పించగలరని ఆశిస్తూ..

వీరేశ్వర రావు మూల

# సాహితి భోజులకు ఆహ్వానం



## సాహితి భోజులకు... మహారాజ పోషకులకు ఇదే మా ఆహ్వానం .

## మీరు తెలుగు భాషా ప్రేమికులా..?సాహితీ ప్రియులా ..? తెలుగు సాహిత్యాన్ని బతికించుకోవాలని మీలో బలమైన కోరిక ఉందా ..?ఐతే సుమతికి అండగా నిలవండి

మహామహులు సాహితీ పత్రికలు నడపడం మావల్ల కాదు అని చేతులెత్తేసిన నేపథ్యంలో పురుడు పోసుకున్న సుమతి సకుటుంబ మాస పత్రికకు మీరు అందించే తోడ్పాటు కొండంత బలాన్ని ఇస్తుంది. మానసిక ఉల్లాసంతో పాటు, ఆలోచన రేకెత్తించే కథలు, కవితలు సీరియల్స్ అదే విధంగా నాలుగో కోతి , సెటైర్ ,కబుర్లు , భేతాళ భారతం,కార్టూన్లు ,అంతర్నేత్రం వంటి ఎన్నో ఫీచర్స్ తో పాఠక లోకాన్ని అలరిస్తున్న విషయం మీకు విదితమే. కేవలం చందాల తో పత్రిక నడపడం అంటే సాధ్యమయ్యే పని కాదు .తెలుగు భాషను బ్రతికిన్చుకోవాలి అనే ఒకే ఒక్క మహా సంకల్పంతో సుమతి పత్రికను సుమతి ఫౌండేషన్ ద్వారా ప్రారంబించటం జరిగింది .

ఈ సంకల్పానికి మీ సహకారం తోడైతే నిర్విఘ్నంగా ఈ మహా ప్రస్థానం సాగుతుంది. ఇందుకు గాను సుమతి అకౌంట్ కు గానీ మేము ఇచ్చే ఫోన్ పే / గూగుల్ పే నంబరు 10/– రూ నుండి మీ అవకాశాన్ని. బట్టి ఎంతైనా డోనేషన్ ఇవ్వవచ్చు. మీ చందా / డొనేషన్ ఆన అయిన అదే రోజు వాట్సాప్ లేదా పోస్ట్ ద్వారా రసీదు అందుతుంది. మనస్సు పెట్టి మన తెలుగు భాష పరివ్యాప్తి చెందడానికి సాహిత్య సంపద సృష్టించడం తప్ప మరొక మార్గం లేదు. ఇప్పటికే వివిధ పోటిల ద్వారా రచయతలను ప్రోత్సహిస్తూ వస్తున్నాము . ప్రతి నెల రచయతలకు ఎంతో కొంత బహుమతి రూపం లో సహాయం చేస్తూ వస్తున్నాము . ఈ ఏడాది ఉగాది రోజున 50 మంది కరచయతల్ను సన్మానించాము . సుమతి ఫౌండేషన్ ఇప్పటికే అనేక సేవ కార్యక్రామాలలో సమాజానికి ఇతోధిక సేవలందిస్తోంది .మనవ సేవే మాధవ సేవ అని నమ్మి ఎన్నో అనాధ , వృద్ధ ఆశ్రమాలకు సహాయం చేస్తూ వస్తోంది .భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా దిగువ కార్యక్రమాలు చెయ్యాలనే సంకల్పం తో ఉన్నాము

1. ప్రతి పాఠశాలలో తెలుగ భాష పై పోటీలు నిర్వహించి చిన్నారులలో సాహిత్యం పట్ల అభిమానం పెంపొందించేటట్లు చూడటం
2.సాహిత్య రంగంలో కృషి చేసే వారికి ఆరోగ్య భీమా /అవసరమయ్యే మందులకైన ఇతోధిక సహాయం
3.ఔత్సాహిక పేద రచయితల పుస్తకాలు ముద్రించటం
4. పేద వృద్ధ రచయతలకు ఎంతోకొంత ఆర్ధిక సహాయం

దీనికి మీ తోడ్పాటు అనివార్యం.
ఎంత చిన్న సహాయం చేసినా , మీ పేర్లు ఫోటో తో సహా సుమతి పత్రికలో ప్రచురింప బడును . పోషకులకు పత్రిక ఉచితంగా పంపబడును. సుమతి నిర్వహించే అన్ని కార్యక్రమాలలో మీకు ఉచిత ప్రవేశం కల్పించబడును
వివరాలకు సంప్రదించాల్సిన నంబర్: 7893111985
సుమతి అకౌంట్ నంబర్ :150810100022726

## ఈ నెల కవిత



### "ఉగాది"

దాశరధి అగ్నిధార కవితా సంకలనం నుండి

రిక్కలు రాలిపోవ విద
లించు ఉషో గగనాంగ భాగ మ
ట్లొక్కొక్కమారు కొప్పుపువు
లొల్కగ తళ్కులపైట జార్చుచున్
చక్కనిలేమ యొక్కతె ని
షా గొని వేప పువుం బ్రసాదముల్
మెక్కు మటంచు పంచినది;
మెక్కితి చక్కదనంపు తీపితో.
అవును, ఉగాది వచ్చు సమ
యంబున వెచ్చని వేపపూల, మా
ధవు డరుదెంచినాడు; బహు
ధా పరిరమ్య వసంత శాంత సాం
ధ్య వికచ మల్లికా మధుర
హాస విలాస వికాస భావసం
భవ రస నవ్య భవ్యగరి
మా నత నూతన వర్షరాజుగా.
అవును, ఉగాది వచ్చె, పది
యారుకళల్ నశియించిపోయి న
ల్లవడిన చంద్రికాగృహము
లన్ కళదేరెను, దారి తప్పి పె
ల్లవిసిన బాటసారి రస
నాగ్రమునందు మధూకమాలికా
స్రవ మధు విప్రుషమ్ములు వి
రాజిలె తాపము నింక పెంచగా.
వేప పూత చేత ఊపిరాడని గుడ
మధుర ధార తిక్తమై చెలంగె;
చింతగుజ్జులోన చిక్కిన పసిమావి
పిందె లందు ఒగరు మందగించె.
ఈ ఉషఃకన్య కన్నులలో అమోఘ
నవ్య వాసంత కాంతులు నాటుకొనియె;
పాతకాలము పోయెను, లేతకాల
మరుగుదెంచె 'విరోధి' నామాంతరమున.




భారత్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా పాక్ ఆవిర్భవించినప్పటి నుంచే బలోచ్ ఉద్యమం మొదలైంది. ఓ విధంగా పాకిస్థాన్ జాతిపిత ముహమ్మద్ అలీ జిన్నా చేసిన ద్రోహమే తిరుగుబాటుకు బీజం వేసింది. పాక్‌తో విలీనానికి ఏమాత్రం ఇష్టపడని బలూచ్ ప్రావిన్సులు.. స్వతంత్రంగా ఉండాలని కోరుకుంది. బ్రిటిషర్లు తమ వలస ప్రయోజనాలను రక్షించుకునేందుకు ఈ ప్రాంతాన్ని ఒక స్థావరంగా మార్చుకున్నారు. కానీ, అక్కడ బలమైన ప్రతిఘటన ఎదుర్కొన్న బ్రిటిష్ పాలకులు.. జోక్యరహిత విధానం అవలంభించారు. కానీ, భారతదేశ విభజన తర్వాత పరిణామాలతో బలూచిస్థాన్.. పాకిస్థాన్‌లో విలీనమయ్యింది. దీనిని తీవ్రంగా వ్యతిరేకించిన స్థానికులు.. స్వతంత్ర బలూచిస్థాన్ కోసం ఉద్యమం ప్రారంభించారు.

పాకిస్థాన్‌లో రైలు హైజాక్ ఘటన మరోసారి బలూచిస్థాన్ ఉద్యమాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. దశాబ్దాలుగా అక్కడ ప్రజలు చేస్తోన్న ఉద్యమాలను పాక్ ప్రభుత్వం బలవంతపు చర్యల ద్వారా అణిచివేస్తూ వస్తోంది. కానీ, వారిలో మాత్రం స్వాతంత్య కాంక్షను మరింత రగిలించింది. ఈ క్రమంలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఎత్తున రైలు హైజాక్‌కు ప్లాన్ చేసింది. అయితే, నాటి పాకిస్థాన్ జాతిపిత మహమ్మద్ అలీ జిన్నా చేసిన పనివల్లే ఇప్పుడు ఆ దేశానికి ముప్పుగా మారింది. బలూచిస్థాన్ లో స్వాతంత్ర్యం కోరుతూ దశాబ్దాలుగా జరుగుతోన్న సాయుధ తిరుగుబాటు పాకిస్థాన్ భద్రతకు అతిపెద్ద ముప్పుగా పరిణమించింది. ఇరాన్, అఫ్గనిస్థాన్ సరిహద్దుల్లోని బలూచిస్థాన్‌లో శక్తివంతమైన తిరుగుబాటు సంస్థ బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వరుస రక్తపాతాల్లో ట్రెయిన్ హైజాక్ అతిపెద్దది కావడం గమనార్హం. క్వెట్టా నుంచి పెషావర్‌కు 440 మందికిపైగా ప్రయాణికులతో వెళ్తోన్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును బీఎల్ఏ మార్చి 11న మధ్యాహ్నం హైజాక్ చేసింది. రంజాన్ కావడంతో భద్రతా సిబ్బంది, వారి కుటుంబాలు సెలవుల కోసం స్వస్థలాలకు వెళ్తుండగా.. ఓ సొరంగం వద్ద ట్రాక్‌ను పేల్చేసిన బీఎల్ఏ మిలిటెంట్లు రైలును అధీనంలోకి తీసుకున్నారు. 30 గంటల పాటు పాక్ సైన్యం శ్రమించి.. మిలిటెంట్ల చెర నుంచి బందీలు విడిపించింది. ఈ ఆపరేషన్‌లో 33 మంది మిలిటెంట్లను హతమార్చినట్టు ప్రకటించింది. అయితే, తాము 100 మంది సైనికులను చంపినట్టు బీఎల్ఏ తెలిపింది.

అధికంగా బీడువారినట్టు ఉండే బలూచిస్థాన్‌లో ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్నాయి. చాఘి జిల్లాలోని రెకో దిక్, సైందక్‌లో బంగారం, రాగి నిక్షేపాలు..పలు ప్రాంతాల్లో సీసం, జింక్, బొగ్గు నిల్వలు భారీ ఎత్తున ఉన్నాయి. తమకే సొంతమైన ఈ వనరులను పాక్ ప్రభుత్వం దోపిడీ చేస్తోందని బలూచ్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నారు. ఈ ప్రాంతం గుండా చైనా పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ నిర్మాణం మరింత అగ్ని రాజేసింది. తమ వనరులను దోచుకోడానికి సీపెక్‌ను అనుమతించారని భగ్గుమంటున్నారు. ఈ



# నడుస్తున్న చరిత్ర

నేపథ్యంలోనే బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ), బలోచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) వంటి సంస్థలు స్వాతంత్ర్యం కోసం ఉద్యమిస్తున్నాయి. తరుచూ పాకిస్థాన్ భద్రతా బలగాలు, సంస్థలు, మౌలిక సదుపాయాలపై దాడులకు పాల్పడుతున్నాయి. గత కొన్నేళ్లుగా మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలతో అక్కడ ఉద్యమం మరింత ఉధృతమైంది. ఉద్యమాలను అణచివేయడానికి తమ దళాలకు చెందిన వందల మంది కార్యకర్తలు, పౌరులను పాక్ సైన్యం అపహరించిందని, పలువుర్ని అక్రమంగా జైల్లో నిర్బంధించిందని తిరుగుబాటు సంస్థలు ఆరోపిస్తున్నాయి.

విభజన సమయంలో బలూచిస్థాన్‌ను భారత్, పాకిస్థాన్‌లతో పాటు స్వతంత్ర దేశంగా ప్రకటించారు. ఈ ప్రాంతంలో అప్పట్లో ఖరన్, మకరన్, లాస్ బేలా, కలాత్ అనే నాలుగు రాచరిక రాష్ట్రాలు ఉండేవి. విభజనకు ముందు ఈ రాష్ట్రాలకు మూడు ఆప్షన్లు ఇచ్చారు. భారత్ లేదా పాకిస్థాన్‌లో చేరడం లేదా స్వతంత్రంగా ఉండటం. ఈ నేపథ్యంలో ఖరన్, మకరన్, లాస్ బేలాలు పాకిస్థాన్‌లో విలీనానికి మొగ్గుచూపాయి. కానీ, కలాత్ పాలకుడు ఖాన్ మిర్ అహ్మద్ యార్ ఖాన్ మాత్రం తాము భారత్ లేదా పాక్‌లో చేరబోమని, స్వతంత్రంగా ఉంటామని స్పష్టం చేశారు. దీంతో కలాత్‌కు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం ప్రకటించారు. చరిత్రకారుడు దుష్కా హెచ్ సయ్యద్ ప్రకారం.. ఉపఖండం చివరన కలాత్ ఉండటం వల్ల కశ్మీర్ లేదా హైదరాబాద్‌కు ఉన్నంత ప్రాముఖ్యత లేదు. అందుకే విభజన సమయంలో భారత్, పాకిస్థాన్‌లు దీనిని దక్కించుకోడానికి పోటీపడలేదు. కలాత్ స్వాతంత్ర్యాన్ని జిన్నా సైతం అంగీకరించారు. దీంతో జిన్నాను ఒక స్నేహితుడిగా ఖాన్ విశ్వసించారు.

కానీ, విస్తరణవాద పాలన భయంతో కలాత్‌ను స్వతంత్రంగా ఉండేందుకు బ్రిటిషర్లు అంగీకరించలేదు. ఆ రాష్ట్రాన్ని స్వాధీనం చేసుకోవాలంటూ పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో 1947 అక్టోబరులో పాక్ వ్యవస్థాపకుడు మహమ్మద్ అలీ జిన్నా యూటర్న్ తీసుకున్నారు. కలాత్ విలీనం వేగవంతం చేయాలని సలహా ఖాన్‌కు ఇచ్చారు. కానీ, అందుకు ఆయన నిరాకరించారు. అప్పటి నుంచి పాక్ అధికారులు కలాత్‌ను తమ దేశంలో చేరాలంటూ పలు విధాలుగా ఒత్తిడి తీసుకొచ్చారు.

అయితే, మార్చి 18, 1948న ఖరన్, మకరన్, లాస్ బేలా విలీనమైనట్టు జిన్నా ప్రకటించడంతో కలాత్ పూర్తిగా నిర్బంధంలోకి వెళ్లింది. సగం కంటే ఎక్కువ భూభాగాన్ని కోల్పోయిన కలాత్‌కు ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది.





# నడుస్తున్న చరిత్ర


ఇదే సమయంలో కలాత్‌ను భారత్‌లో విలీనం చేయడానికి ఖాన్ సిద్ధమయ్యారంటూ జరిగిన తప్పుడు ప్రచారం పాకిస్థాన్ ఆగ్రహానికి గురిచేసింది. అంతర్జాతీయ సమాజం నుంచి కూడా సహకారం లేకపోవడంతో పాక్‌లో చేరడం తప్ప కలాన్ పాలకుడికి మరో గత్యంతరం లేకుండా పోయింది.

ఈ క్రమంలో 1954లో తన ప్రావిన్సులను పునర్వ్యవస్థీకరిస్తూ పాక్ చేపట్టిన వన్-యూనిట్ ప్రణాళిక.. బలోచ్‌లో తిరుగుబాటుకు బీజం వేసింది. 1955లో పశ్చిమ పాకిస్థాన్ ప్రావిన్సులతో బలూచిస్థాన్ విలీనాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమం తీవ్రమైంది. 1958లో ఖాన్ ఆఫ్ కలాత్ నవాబ్ నౌరోజ్ ఖాన్ స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. కానీ 1959లో మోసపూరితంగా ఆయనను పాకిస్థాన్‌కు లొంగిపోయారు.


ఆ తర్వాత 1963లో జనరల్ షెరాఫ్‌గా గుర్తింపు పొందిన షేర్ ముహమ్మద్ బిజ్రానీ మర్రి నాయకత్వంలో మూడో తిరుగుబాటు మొదలయ్యింది. తమ ప్రాంతం నుంచి పాకిస్థాన్ దళాలు వైదొలగాలని, వన్ యూనిట్ ప్లాన్ రద్దుచేయాలని, అంతేకాదు, బలోచిస్థాన్ స్వతంత్ర ప్రావిన్సులుగా పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఉద్యమం సాగించారు. ఫీల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ స్థానంలో 1969లో జనరల్ యాహ్యా ఖాన్ ప్రభుత్వ అధిపతిగా బాధ్యతలు చేపట్టి.. ఒప్పందంపై సంతకం చేయడంతో ఇది ముగిసింది. ఏడాది తర్వాత పశ్చిమ పాక్‌లోని వన్ యూనిట్ ప్లాన్ రద్దు చేయడంతో బలోచిస్థాన్‌ను పంజాబ్, సింధ్, ఫ్రాంటియర్‌తో పాటు మరో రాష్ట్రంగా ప్రకటించారు. ఇక, 1970లలో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం బలోచ్‌లలో కొత్త ధైర్యం నింపింది. పాకిస్థాన్ నుంచి విముక్తి లభించడంతో స్వయంప్రతిపత్తి కోసం గళం విప్పారు. కానీ, నాటి ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో దీనిని నిరాకరించారు. ఇది భారీ నిరసనలకు దారితీసింది. దీంతో 1973లో బలూచిస్థాన్‌లోని అక్బర్ ఖాన్ బుగ్టి ప్రావిన్షియల్ ప్రభుత్వాన్ని నాటి ప్రధాని రద్దు చేయాల్సి వచ్చింది. అప్పటి నుంచి ఏదో ఒక రూపంలో ఉద్యమం కొనసాగుతూనే ఉంది. ఉద్యమాన్ని అణిచివేయడానికి పాకిస్థాన్ సైన్యం భారీ ఆపరేషన్లు కొనసాగిస్తోంది. పాక్ దళాలకు వ్యతిరేకంగా వేలాది మంది గిరిజన సాయుధులు పోరాటం చేస్తున్నారు. కొన్నేళ్లుగా పాక్ భద్రతా సిబ్బంది, మౌలిక సౌకర్యాల ప్రాజెక్టులను లక్ష్యంగా చేసుకుని బలూచ్ సాయుధుల దాడులు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పట్లో వారి డిమాండ్లకు పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించే సూచనలు కనిపించడం లేదు

★★★





# అంతర్నేత్రం



## చైతన్యాన్ని అనుభూతి చెందండి

నిర్వచనాలు, నినాదాలు చాలా అందంగా ఉంటాయి. సిద్ధాంతాలు వినడానికి అద్భుతంగా ఉంటాయి. కాని ఇవేవి జీవితానుభవంలో ఉపయోగపడనినాడు ఎందుకూ కొరగావు. శాస్త్రీయ ఆలోచనను ఒక నమ్మకం తోసేస్తుందో, ఆధ్యాత్మిక నమ్మకాన్ని శాస్త్రీయ నిదర్శనం ఖండిస్తుందో తెలియని సందిగ్ధావస్థలో ఉన్నప్పుడు ప్రతి సత్యాన్ని అనుభూతి చెందడం ఒక్కటే మార్గం. అనుభూతి చెందాలంటే హృదయం తెరుచుకోవాలి. హృదయం తెరుచుకున్న ద్వారం దగ్గర మనసు దూరంగా నిలుచుని చోద్యం చూస్తుంది. మనసు మాట్లాడుతున్న గుమ్మం దగ్గర హృదయం సాక్షిగా ఉండిపోతుంది. అనుభూతి చెందడం అంటే రుజువు చేసుకోవడం. రుజువు చేసుకునేవాడు రుషి. అనుభూతిపొంది, ఆశ్చర్యంతో మాటరాక మౌనంగా ఉండేవాడు ముని. జ్ఞానంతో విహరిస్తూ యోగం అనుభవించేవాడు యోగి.

# పరిణితి



తనలో ఉన్న దివ్యత్వాన్ని గుర్తించి
దానిలో తాదాత్మ్యం చెందుతు,
దివ్యత్వపు వెలుగులను తనచుట్టూ
ఉన్నవారివైపు ప్రసరింప చేయడమే
చైతన్యం. అయితే నిజం ఏదో,
నిజం కానిదేదో తెలుసుకోలేక
గందరగోళంలో పడుతున్నాడు.

తాను చూసినదే ఒప్పు అని,
చూడనిది తప్పు అని, భావిస్తున్నాడు.
మనిషికున్న దేహం ఒక్కటే,
అయినా సందేహాలెక్కువ. ఆ
సందేహాలొక్కక్కటే తనకు తానే
నివృత్తి మార్గం కనుగొంటూ
ముందుకు సాగితే, తానేమి
చేయదలచాడో అది చేయడానికి
మార్గం సుగమం అవుతుంది.

మనిషి దృష్టిలో స్పష్టత ఉంటే,
అద్దం మీద దుమ్ము దులిపితే
బింబం స్పష్టంగా కనపడినట్లు,
అంతః చక్షువులు పనిచేయడం
మొదలుపెడతాయి. లోపలి నుంచి
ఏదో కనిపిస్తుం, అదే చైతన్యం.
సృజనాత్మకత, స్వేచ్ఛ, ఉద్వేగాల్లో
సమస్థితి, మనస్థితి, మానవ
సంబంధాల సాఫల్యం వంటివన్నీ
అనుభవిస్తుంటే నీలో దివ్యత్వపు బీజం
మొలకెత్తుతుంది.

నిజానికి మనమంతా దివ్యత్వం
వేసుకొన్న మారువేషాలు. మనలో
చైతన్యం వెల్లివిరిసిననాడు, మనలోని
దివ్యత్వం పూర్తిగా వ్యక్తమౌతుంది.
ప్రతి ఒక్కరిలో ఈ చైతన్యాన్ని గురించి
దాన్ని ప్రేరేపింప గలిగితే, ప్రతి ఒక్కరు
దివ్య పురుషులౌతారు. ఒక చంటి
పాప నవ్వులో, ఒక పువ్వు అందంలో,

చైతన్యం ఉత్సాహాన్నిస్తుంది.
ఒక గోడపై సింహం బొమ్మ
ఎన్ని రంగులతో చిత్రీకరించినా
దానిలో చైతన్యం రాదు.
ఏ విధమైన ప్రయత్నాలు
చేయకుండా గోడ మీద
బొమ్మలా మారిన మనిషి వల్ల
ఈ సమాజానికి ఏ విధమైన

పక్షి విహంగంలో ప్రతిదానిలో ఈ
చైతన్యం కనిపిస్తుంది.
అనుభవాన్ని ఎంత పొందితే
అంత పరిపక్వత చెందుతాం.
సాధించేందుకు సమస్యలు,
నేర్చుకునేందుకు పాఠాలు,
అస్వాదించేందుకు ఎన్నో
అనుభవాలతో నిండిన ప్రయాణమే
ఈ జీవితం. మనిషి మనుగడ సమస్తం
చైతన్యంతోనే ముడిపడి వుంటుంది.

చైతన్యం ఉత్సాహాన్నిస్తుంది. ఒక
గోడపై సింహం బొమ్మ ఎన్ని
రంగులతో చిత్రీకరించినా దానిలో
చైతన్యం రాదు. ఏ విధమైన
ప్రయత్నాలు చేయకుండా గోడ మీద
బొమ్మలా మారిన మనిషి వల్ల ఈ
సమాజానికి ఏ విధమైన ప్రయోజనం
వుండదు.

★★★★

kamedi serial



# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

అంతా అనుకున్నట్టు జరిగితే ఏ ఇబ్బంది మనకు  వుండదు, కాని అసలు సి.ఎమ్ సభకు వస్తాడు ఉంటావా? డి జి పి వంక చూస్తూ అడిగాడు హోం మినిష్టర్ ఖాస్కరరావు

“నాకున్న సమాచారం ప్రకారమైతే రాక పోవచ్చు, ఆయన చాలా మొండి మనిషి సార్’ సమాధానం ఇచ్చాడు డి.జి .పి

“ఎలాగయ్య ఈ మనిషితో, అసలు రాజకీ యాల్లోకి వచ్చేది ఎందుకు నాలుగు రాళ్ళు వెనకేసుకోవ టానికి కదా? కోట్లు ఖర్చు పెట్టి ఎలక్షన్లలో గెలిచి  వస్తే, రూపాయి కూడా ముట్టుకోవద్దంటాడు. “

“ఆయనదో మెట్ట వేదాంతం సార్, నీతి  నిజాయితీ... ఈరోజుల్లో ఎక్కడ సార్”

“ అవునయ్య, ఆ స్వామిజీది పెద్ద పార్టీ. ఆ డీల్ కనుక ఓకే అయిందంటే, ఇంక మనం జీవితం లో సెటిల్ అయినట్టే... కాని ఈ సిమ్ పడనివ్వట్లేదు “..

“పోసే మీరే స్వయంగా పిలవక పోయారా . “



# కామెడి సీరియల్

**జరిగిన కథ**

ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టేర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .తాతారావు కొడుకు పద్మనాభం అందరిని పార్టీకి పిలుస్తాడు.పార్టీలో రియల్ ఎస్టేట్ కింగ్ హరీష్ ని అందరికి పరిచయం చేస్తా డు పద్మనాభం . కొంత మంది రౌడీలు తమ ఇల్లు ఆక్రమించారని శంకరాన్ని సంప్రదిస్తాడు ఆ ఉరి పోస్టు మాస్టర్ .ఉమ శంకరం కలిసి వాళ్ళ ఆట కట్టిస్తారు .కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకోస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిట్లో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .

**ఇక చదవండి**

"అంతే నంటావా?

"అవసరం మనది .."

''సరే కాల్ చెయ్యి... 'అంటు సి. ఎం తో మాట్లాడటానికి సమాయుత్తమైయ్యాడు

ఈ లోపు డి.జి.పి తన పర్సనల్ సెలే తో సిఎమ్ కి కాల్ చేసి అవతల సి.ఎమ్ ఎత్తాడు

"సారీ నమస్తే.. ఒక్క నిమిషం హోం మిష్టర్ "గారు మాట్లాడతారట" అంటూ ఫోన్ హోం మినిష్టరీకు ఇచ్చాడు

" సార్ నమస్తే... ఎలావున్నారు ." అంటూ పలకరించాడు సిఎం .ని భాస్కరరావు

"అ.ఆ బానేవున్నా. విషయం ఏమిటీ చెప్పు.. ' గొంతులో కాస్త చిరాకు తొంగి చూసింది
"ఏం లేదు సార్, స్వామిజీ మన సిటీలో పెద్ద ఆధ్యాత్మిక సదస్సు నిర్వహిస్తున్నారు.. మిమ్మల్నికూడా పిలిచే వుంటారు.... నేను కూడా మిమ్మల్ని ఆ సదస్సు కు పులుద్దామని కాల్ చేసాను.. "

ఏమయ్యా హోం ఓ పక్క ఆధ్యాత్మిక సదస్సు అంటున్నావు. మరి రాజకీయ నాయకులం మనతో పనేమిటయ్యా..'

"అంటే... అది సినిమా ఫంక్షన్ అయినా ఆధ్యాత్మికం అయినా మరొకటి అయినా మనల్ని పిలవటం అలవాటుగా మారి పోయింది. మనమూ మైలేజి వస్తుంది అని ఎవరు పిలిచి నా వెళుతున్నాము ...'

'అదే మరి ఎవరు పిలిచినా వెళతాము. రేపు ఆపిలిచినోడు ఏదో వెధవ పని చేస్తాడు, వాడి తో పాటు మన ఫోటో కూడా పేపర్లో వేస్తారు.. అది చాలుగా..'

"అవుననుకోండి కాని, ఈయన స్వామి జీ కదా.. అలాంటి పనులు చెయ్యరు లెండి. "

'ఇందాకటి నుంచి చూస్తున్నా.. ఏమిటి నువ్వు ఆ స్వామిజీని వెనకేసుకు వస్తున్నవు . .. సామి జీ అంత దగ్గరయ్యాడా.."

'అచ్చే అదేం లేదండి... మీరు వస్తే బాగుం టుంది అని.. "అంటూ నసిగాడు భాస్కరరావు



'చూస్తాను కుదిరితే వస్తాను... ప్రస్తుతానికి ఆ ఆలోచన అయితే లేదు " అంటూ ఫోన్ పెట్టేసాడు

అలా సడన్గా ఫోన్ పెట్టేసేటప్పటికి భాస్కరరావు మొఖం ఎర్రబడింది

"చూస్తాను ఎన్నళ్ళు ఇలా వేషాలు వేస్తావో "'అని మనసులో అనుకుంటా

"వస్తారనుకుంటా.. "అంటూ డి.జి .పి తో అన్నాడు.

★ ★★

'ఏమంటున్నాడు మీ సి.ఎమ్ ... " స్వామిజి అడిగాడు ఎదురుగ నిలబడి ఉన్న భాస్కర రావుతో

"అయన చాలా మొండి మనిషి అండి.... అప్పటికీ నేను కూడా చెప్పి చూసాను, మీ సభకు రమ్మని.. నాకైతే నమ్మకంలేదు.. రాకపోవచ్చు.."

'మన దారికి వస్తే మంచిది.... రాకపోతే అంతా ఆ పైవాడే చూసుకుంటాడు. "
'

'ఎప్పుడూ ఆ పైవాడు చూసుకుంటాడు" అంటూ వుంటారు ఎవరు స్వామీ ఆ పై వాడు సందేహం వెలిబుచ్చాడు భాస్కర రావు

'ఏం భాస్కర రావు . పైవాడి దగ్గరకు పోవాలని అంత తొందర పడుతున్నావు. అక్కడికి వెళ్ళటం అంటే ఇక్కడ నీ చీటి చరిగి పోవటమే" స్వామిజీ చిరునవ్వు నవ్వుతూ అన్నాడు

" ఏమిటో స్వామి మీ మాటలు ఏవి అర్థం కావు " ...

'అర్థం అయితే నువ్వే స్వామిజి అవతారం ఎత్తేవాడి విగా .."

# కామెడి సీరియల్

“వద్దులే స్వామి ఈ జన్మకు ఈ రాజ కీయ నాయకుడి అవతారం చాలు . ‘

అది సరే కాని, ఏర్పాట్లు ఎలా సాగుతున్నాయి. “

మీరు చెప్పినట్లే సిటిలో ఉన్న .కోపశ్వరులు అందరికి ఆహ్వానాలు వెళ్ళాయి . ఫోన్లు చేసి మరి పిలుస్తున్నారు మా వాళ్ళు

“ ఎంత మందికి ఆహ్వానాలు పంపాము అనేది కాదు లెక్క , ఎంత మంది వస్తున్నారు అనేది లెక్క “

“ నాకు తెలిసి సుమారు ఓ నలుగు వందల మంది దాక రావచ్చు , అందరు కోట్లకు పడగ్లేట్టిన వాళ్ళే “

“ ఎంతమంది వచ్చారు అనేది కాదు లెక్క , మన ఖాతాలో ఎంత జమ అయ్యింది అనేది లెక్క “

“ అదీ చెప్పాము ..కొంత మంది కాదు కూడదు అంటే నాయనో భయానో భయపెట్టం ..ఆ విషయం ఇంకా సి ఎం దాక పోలేదు , లేకపోతే పెద్ద గొడవే జరిగేది ..”

“ ఎందుకని...”

: ఎందుకని ఏముంది స్వామి వాళ్ళకు మన అవసరం ఉంది , మనకు వాళ్ళ అవసరం ఉంది ..అంత బిజినెస్సే “

“ శుభం భూయాత్ ..”

“ అయితే నేను ఇంకా సెలవు తీసు కుంటా మిగతా ఏర్పాట్లు చుదాలిగా ..”

(ఇంకా ఉంది )





# నిష్క్రమణ

ఈదర శ్రీనివాస రెడ్డి

శిశిరంతో పోటీ పడుతూ నిన్నటి
అనుభవాల రెమ్మలు రాలిపోతూ
రేపటి ఆశల కొత్త చిగుళ్ళు
మొలుస్తున్నాయి కాలం చెట్టుకు
అవే అక్షరాలు అవే పదాలతో వికసిస్తున్న
కొత్త సంవత్సరం కొత్త అర్థాలు
కొత్త అనుభూతుల పరిమళలాలను
వెదజల్లుతోంది


కేరింతలు తుళ్ళింతలు కవ్వింతలతో
చీకటి వెలుగులను సింగారించుకుని
రుతువుల పల్లకీలో ఊరేగటానికి
కొత్త రెక్కలు చుట్టుకునే పనిలో పడి
కొత్త గేయాలను పాడుకుంటూ
వళ్లు మరచి నాట్యం చేస్తోంది
ఆవేశం తప్ప అనుభవం లేని
కొత్త ఏడాది

తను విడిచేసిన చేదు జ్ఞాపకాలతో
చిరుగులు పట్టిన పాత చొక్కాను
కొత్త ఆశల దారాలతో కుట్టుకుని
వేసుకుంటోంది కొత్త ఏడాదని
నవ్వుకుంటూ గుండెకైన లోతైన
గాయాలను తడిమి చూసుకుంటూ
మౌనంగా నిష్క్రమిస్తోంది వడలు
సడలిన పాత సంవత్సరం



# ఓటమి భయపడాలి ...

కథ



శింగరాజు శ్రీనివాసరావు

ఆకాశం నిర్మలంగా, స్వచ్ఛంగా కనిపిస్తున్నది. సాయంసంధ్యలో సూరీడు అందం మరీ చూడముచ్చటగా, సముద్రతీరాన విహరించే వారి కనులకు పండుగలా గోచరిస్తున్నది. ఎవరి మనసులోను అలజడి కానరావడం లేదు. ఎగసిపడుతున్న అలలలాగ తుళ్ళుతూ, ఆనందానికి తామే ప్రతీకలమన్నట్లుగా సందడి చేస్తున్నారు, అక్కడికి చేరిన జనమంతా. ఎటుచూసినా ఆహ్లాదమే. ఎదలో చెలరేగే ప్రకంపనలు కొద్దిసేపైనా మరిచిపోయి పసిబాలలమై విహరిద్దామనుకునే కాబోలు వారాంతాలలో సముద్రపు ఒడ్డుకు చేరుతారు పట్టణవాసులు. అందరిలా నేను కూడ వారం వారం కాకపోయినా నెలకు ఒక్కసారైనా ఈ కమ్మని కడలితో ముచ్చటించడానికి వస్తాను. ఎప్పటిలా మాసపు చివరి ఆదివారం కావడంతో వచ్చి నాకు ఏడాది నుంచి ఆసనంగా అలరారుతున్న రాతిబండను ఎక్కి కూర్చున్నాను. ఇక్కడ కూర్చుని నేను గంగమ్మ తల్లికి నా బాధలు చెప్పుకుంటాను. కంటిచెమ్మ, ఆరని ఆకలి, నాకు వరమైన రోజులలో కూడ వచ్చి కూర్చుని ఎనలేని మనశ్శాంతిని పొందేవాడిని. మనసంతా వేదనతో నిండిన వేళ ఇక్కడికి వస్తే, ఈ కడలి నాకు ఒక గురువులా తోచేది.



# ఉగాది పోటి విజేతల కథలు

సుడిగుండాలను కడుపులో మోస్తూ కూడ ఎంతో శాంతంగా కదులుతున్న జలధిని చూసి నేను ఓర్పు తెచ్చుకునేవాడిని. తన కష్టాల ముందు నా కష్టమెంత అనుకుని సంతృప్తిపడే వాడిని. కానీ ఈ రోజు నా మనసులో ఏదో తెలియని ఘర్షణ. ఏ మిషతో ఇక్కడికి వచ్చానో అది నెరవేరే సూచనలు కనిపించడం లేదు. తిరిగి ఇంటికి వెళ్తే ఎన్ని అవమానాలు ఎదుర్కోవలసి వస్తుందోననే అనుమానం, ఇంట్లో వాళ్ళు ఎంత చిన్న చూపు చూస్తారోననే ఆందోళన, అందుకే గంగమ్మ ఒడిలో మునకవేద్దామనే ఆలోచన నాలో బలంగా నాటుకున్నది.

తెలుగు భాష మీద ఉన్న మక్కువ, బుద్ధిగా చదువుకుంటున్న నన్ను చెన్నపట్టణానికి చేరేలా చేసింది. నా తండ్రిగారైన సిద్ధాంత రాఘవాచార్యులు గారు సంస్కృతాంధ్రాలలో దిట్టకావడంతో ఆనువంశికంగా నాకు తెలుగు మీద కొంత ప్రియత్వం ఏర్పడింది. భగవంతుడు ఇచ్చిన వరంలా తొలినుంచి భావుకత నాకు వంటపట్టింది. చిన్నతనం నుంచి ఏ దృశ్యాన్ని చూసైనా మనసు స్పందిస్తే దానిని అక్షరీకరించేవాడిని. ఒక చిన్న పుస్తకంలో అవన్నీ వ్రాసి దాచుకునేవాడిని. అవి ఒకనాడు మా నాన్నగారి కంటపడడం, ఆయన మిత్రుడు, కవి అయిన శేషారత్నం గారికి చూపడం, ఆయన నన్ను అభినందించి, ఆశీర్వదించి తన శిష్యునిగా చేసుకుని నా కవితలను సరిదిద్ది నాకు మార్గదర్శకుడుగా నిలవడం.. నా జీవితానికి పెద్ద మలుపు.

చిన్న చిన్న లలితగీతాలు వ్రాస్తూ ఆకాశవాణి కేంద్రానికి పంపుతుండే వాడిని. వాటిలో కొన్నింటిని వారు ఆమోదించి రేడియో గాయనీ గాయకులతో పాడించి నాకు చిన్ని గుర్తింపును అందించారు. ఎవరో అనుభవజ్ఞులు చెప్పినట్లు 'కవిత్వం ఒక వ్యసనం' అన్నమాట నా విషయంలో నిజమైంది. స్నేహితుల ప్రోద్బలం, మనోవాంఛ..రెండు కలిసి నన్ను చిత్రరంగం వైపుకు అడుగులు వేయించాయి. నేను వ్రాసిన గేయాలను చంకలో పెట్టుకుని ఎక్కిన గడప ఎక్కకుండా కాస్త పేరున్న ప్రతి చిత్ర దర్శకుల, సంగీత దర్శకుల భవనాలను చుట్టి వచ్చాను. ఫలితం మాత్రం శూన్యం. మంచి భావుకత అని ప్రశంసించారే తప్ప, ఎవరూ అవకాశం ఇవ్వలేదు. ఇంత సాహిత్యాన్ని చిత్ర పరిశ్రమ ఆకళింపు చేసుకోలేదని

మా నాన్న గారి శిష్యుడికి చెన్నైలో పెద్ద బంగళా ఉంది. దానికి సమీపంలో అత్యవసరానికి పనికి వస్తుందని వారు నిర్మించుకున్న ఒక చిన్న గది ఉంటే అందులో నివసిస్తూ కాలం గడుపుతున్నాను. ఇక్కడికి వచ్చి సంవత్సరం దాటిపోయింది. ఆశ పుట్టినచోటే నిరాశ మొలకెత్తసాగింది. దర్శకుల మాటలలో నా కవిత్వం అచ్చులకే తప్ప, ఆలాపనలకు పనికిరాదని తేలింది. తెలుగు మీద మమకారం మనసుకే పరిమితం చేసుకోవాలి తప్ప, బ్రతుకుతెరువు మార్గానికి సాధనంగా ఎంచుకోకూడదని తేల్చివేశారు. కానీ నా మనసు అందుకు అంగీకరించడం లేదు.

పరభాషల సంకరంతో వస్తున్న గీతాల ప్రభావానికి యువత లోనుకావడంతో, తెలుగు మీద మమకారం, పట్టు ఉన్న గీత రచయితలు వెనుకబాటుతనంతో సతమతమవక తప్పని పరిస్థితి నెలకొన్నది. చిత్రరంగంలో వేళ్ళూనుకుని పోయిన వారి పరిస్థితే అలా వుంటే, ఇక నా గతి ఏమిటో నాకే అర్థం కాలేదు. ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా అయింది నా పరిస్థితి. కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోలేని జీవితం వృధా అనిపించసాగింది. ఇంతటి సంఘర్షణలో బ్రతుకు నావ నడిపేకంటే ఒక్కసారి మునిగిపోతే.. అనే ఆలోచన పదేపదే మనసును కుదిపేయసాగింది. ఇంతలో ఎక్కడినుంచో వినవచ్చింది ఒక స్వరమాధుర్యం. అటువైపుగా

తలతిప్పి చూశాను. నేను కూర్చున్న బండకు కొంచెం దూరంలో ఇసుకలో కూర్చుని తన్మయత్వంతో అన్నమయ్య కీర్తన పాడుతున్నాడు ఒక వ్యక్తి.

సముద్రం పైనుంచి వచ్చే గాలి శబ్దంలో ఆ గాన మాధుర్యాన్ని పూర్తిగా ఆస్వాదించలేక లేచి మెల్లగా అతని వైపుకు అడుగులు వేశాను. అతని గాత్రం నా మనసును కట్టిపడేస్తుంటే తిన్నగా అతనున్న చోటికి చేరుకుని కళ్ళు మూసుకుని అతని పాటను ఆలకిస్తున్నాను. పాట పూర్తయింది. చివరి ఆలాపనలో ఉన్నప్పుడు కళ్ళు తెరిచి అతడిని చూసి, ఒక్కక్షణం ఆశ్చర్యానికి లోనయ్యాను. అతని వైపు తదేకంగా చూడసాగాను. తీరైన రూపం, చక్కని అవయవ సౌష్టవం. కానీ ఎక్కడో, ఏదో లోపం. అవును అది చిన్నది కాదు, చాలా పెద్దలోపం. పక్కన ఉన్న చేతికర్రను తీసుకుని పైకి లేచాడతను. నేను అతడిని చూడగలుగుతున్నా, అతను నన్ను చూడలేక పోతున్నాడు. మెల్లగా కర్రతో ఇసుకనేలను తడుతూ నడక సాగిస్తున్నాడు.



"నాన్నా..నేను ఇక్కడ ఉన్నాను. ఇలా వచ్చెయ్" అని పిలిచింది అక్కడికి దగ్గరలో ఉన్న ఒక పది సంవత్సరాల అమ్మాయి.

"వస్తున్నా తల్లీ" అని బదులిచ్చి ఆ ధ్వని వినవచ్చిన వైపుకు దారితీశాడు. అతడిని పలకరించమని మనసు పోరు పెట్టసాగింది. ఇక ఆగలేక "ఏమండీ" అని పిలిచాను.

"ఎవరూ?" ఆగి అడిగాడతను.

"నేను ఒక కవిని..గేయరచయితను"

"చెప్పండి..ఏమి కావాలి. నాతో ఏదైనా పనివుందాండి"

"నేను చిత్రాలకు పాటలు వ్రాయలనే ఆశతో వచ్చాను. అవకాశం కోసం ప్రయత్నిస్తున్నాను. మీ పాట విని వచ్చాను. మీకు మధురమైన కంఠస్వరం ఉంది"

"ధన్యవాదములు"

"మీకు.. కంటిచూపు..."

"నేను పుట్టుకతోనే అంధుడిని"

"అయ్యో..క్షమించండి"

"పర్వాలేదు. మీరేమి అడగాలనుకుంటున్నారు"

"మీరు సంగీతం ఎవరివద్ద నేర్చుకున్నారు?"

"నాకు గురువులు ఎవరూ లేరండి. నావి గాలి పాటలు"

"మిమ్మల్ని కన్నవారు అదృష్టవంతులు. ఇంత మధుర గాయకుడిని బిడ్డగా పొందారు"

"నా అన్న వాళ్ళు ఉన్నారో, లేదో తెలియని వాడిని. ఒక పుణ్యాత్మురాలు ఈ అనాథను చేరదీసి బ్రతుకును ఇచ్చింది. ఏ వీధిలోనో, గుడిముందో బిచ్చమెత్తుకోవలసిన నన్ను బడి గడపకు చేర్చింది. మనసున్న గురువు గారు ఒకరు రాతతో అవసరం లేకుండా తన మాటలతోనే నాకు అక్షరాభ్యాసం చేసి మంచేదో, చెడేదో నేర్పించారు. పూర్వజన్మ పాపమో, శాపమో నా స్థితి అని భావించిన గురువు గారు నాకు భగవంతుని పట్ల భక్తి ఉదయించేలా చేశారు. జన్మలు ఉన్నాయో, లేవో తెలియదు కానీ ఆయన చేసిన బోధనలు నన్నొక మనిషిగా మార్చాయి. నా గొంతులో ఆయన పలికించిన మాటలు పాటలై నా జీవితాన్ని మార్చివేశాయి. నన్ను ఆదరించిన తల్లి కాలం చేయడంతో ఒంటరినై పోయాను. అదే సమయంలో మా గురువు గారు బదిలీ మీద వెళ్ళిపోయారు. ఏం చెయ్యాలో, ఎలా బ్రతకాలో నాకు అర్థంకాలేదు. బ్రతుకుతెరువును వెతుక్కుంటూ ఈ పట్టణానికి వచ్చాను. ఎందరికో చల్లగాలిని వరంగా అందించే కడలి తల్లే నాకు తల్లిగా మారింది. ఇక్కడే పాటలు పాడుకుంటూ పీచుమిఠాయి

## ఉగాది పోటీ విజేతల కథలు



అమ్ముకుని బ్రతుకుతూ కాలం వెళ్ళదీసుకురావడం మొదలుపెట్టాను" చెప్పడం ఆపాడతను.

"మీరు ఎంతో ఆనందంతో లోకాన్ని మరిచి పాడుతుంటే నా ఆలోచనలను విడిచి నేను మీ దగ్గరికి వచ్చాను. కానీ మీలో ఇంతటి అంతర్మథనం ఉందనుకోలేదు" అన్నాను.

"క్షమించండి..నా సోదంతా చెప్పి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్టున్నాను. ఇంతకు మీ పాటల పయనం ఎంతవరకు వచ్చింది" అడిగాడతను.

"కాళ్ళ చెప్పులు అరుగుతున్నాయే తప్ప, కాలం కలిసి రావడం లేదు. అదృష్టం తలుపు తడుతుందన్న ఆశలు కనిపించడం లేదు. తిరిగి ఇంటికి వెళ్ళి తలవంపులు తెచ్చుకునేకంటే మరణించడమే మేలనిపిస్తున్నది. మనసు చెదిరినప్పుడల్లా ఈ సముద్రం చెంతకు రావడం, మరల నన్ను నేను సముదాయించుకుని వెళ్ళడం చేస్తున్నాను. ఈరోజు నిజంగానే తనువు చాలించాలనుకుని వచ్చాను. చెదరిన మనసుకు మీ స్వరాలాపన తల్లి జోలలా అనిపించింది. నా ప్రమేయం లేకుండానే మీ వైపుకు నా అడుగులు పడ్డాయి" చెప్పి తలవంచుకున్నాను.

"మీ స్వరస్థాయిని బట్టి మీ వయసు పాతిక సంవత్సరాలకు కాస్త అటుయిటుగా ఉండవచ్చనుకుంటాను. మీరు ప్రయత్నం మొదలుపెట్టి రెండు, మూడు సంవత్సరాలు కూడ ఉండి ఉండకపోవచ్చు. ఇంతలోనే మీరు ఇంత నిస్పృహకు లోనుకావడం నాకు చిత్రంగా ఉంది"

"మరి కోరిక తీరనప్పుడు బ్రతికి ఉపయోగమేమిటి?"

"చచ్చి సాధించేదేమిటి? మీ మరణం మీ కోరికను తీరుస్తుందా?"

అతని ప్రశ్నకు నాకు సమాధానం దొరకలేదు. మౌనంగా ఉన్నాను.

ఇంతలో మా దగ్గరకు వచ్చింది అతని కూతురు.

"నాన్నా..ఇంటికి వెళదామా?"

"అయ్యా..మా అమ్మాయి వచ్చింది. మీకు అభ్యంతరం లేకపోతే మా ఇంటికి వెళ్ళి మాట్లాడుకుందాం" అన్నాడతను.

నాకు కూడ అతని గురించి తెలుసుకోవాలనిపించి సరే అన్నాను. అందరం కలిసి ఆటో ఎక్కి బయలుదేరాము.

★★★★★

అది ఒక్క గది మాత్రమే ఉన్న ఇల్లు. గదిలో వున్న కుర్చీ చూపించి నన్ను కూర్చోమన్నాడు. కూర్చున్నాను.

"మామయ్యా..మంచినీళ్ళు ఇవ్వనా?" అడిగింది ఆ పాప.

"ఊ" అన్నాను.
గ్లాసుతో నీళ్ళు తెచ్చి ఇచ్చింది.

"మీ శ్రీమతి గారు.." ప్రశ్నార్థకంగా అడిగాను.

"అన్నీ ఉన్న వారికే అంతంతమాత్రంగా వుంటే, నాలాంటి అంధుడితో ఎవరు జీవితం పంచుకుంటారు. నా కోసం మరొకరి జీవితాన్ని పణంగా పెట్టడం నాకు ఇష్టంలేదు"

"మరి..పాప.."

"మరో అనాథ. పది సంవత్సరాల క్రితం నేను, నా సహవాసి రామబంటు నడిచి వెళుతుంటే, మా వంటి వారికి ఆస్థాన నెలవైన కుప్పతొట్టిలో ఏడుస్తూ కనిపించింది. ఎత్తుకుని తెచ్చి మా బిడ్డలా పెంచుకుంటున్నాము. అనాథకు అనాథే తోడు కదా ఆర్యా"

"మీ హృదయ విశాలత్వానికి శిరసాభివందనం. ఏ కన్నప్రేగో నిర్దాక్షిణ్యంగా విసరివేసిన పొత్తిళ్ళ బిడ్డను అక్కున చేర్చుకున్న మీవంటి ఉత్తముని పరిచయం నాకు ఆనందదాయకం. ఇందాక మీరు పీచుమిఠాయి అమ్ముతూ జీవిస్తున్నానన్నారు. మరి ఇప్పుడు కూడ అదేనా మీ జీవనాధారం" అడిగాను అతని చరిత్ర తెలుసుకోవాలని.

"లేదు..కాలగమనంలో నాకు రామబంటుతో పరిచయం



ఏర్పడింది. అతనొక వికలాంగుడు.. చదువుకున్నవాడు. కరోన మహమ్మారికి తల్లిదండ్రులు బలయిపోతే ఒంటరిగా మిగిలిపోయాడు. వాళ్ళ నాన్నగారిది పూల వ్యాపారం. ప్రస్తుతం రామబంటు ఆ పూలకొట్టును నడుపుతున్నాడు. అతని పరిచయం కూడ నాకు దొరికింది ఈ సముద్రతీరంలోనే. ఏ ముహూర్తాన కలిశామోగానీ, మా ఇద్దరి మధ్య మంచి నేస్తం కుదిరింది. ఉదయం అతను పంపిన పూలను మాలలుగా కట్టి పంపిస్తాను. మధ్యాహ్నం నుంచి పాటలు పెట్టుకుని విని వాటిని సాధన చేస్తాను. రామబంటు వచ్చిన తరువాత నేను పాడిన పాటలను చరవాణిలో చిత్రీకరించి అంతర్జాలంలో పెడతాడు. వాటికి వేల కొలది స్పందనలు వస్తాయి. మేము పెట్టిన దానిని ఎందరో ఇతరులకు పంపుతుంటారు. దాని ద్వారా మాకు కొంత ఆదాయం లభిస్తుంది. మేము పంపిన పాటలను విన్న ఒక సంగీత సమూహం వారు, నన్ను వాళ్ళ సమూహంలోకి ఆహ్వానించారు. వారు ప్రదర్శనలు ఇచ్చే సమయంలో నన్ను కూడ తీసుకుని వెళతారు. ఇప్పటికి ఒక పది ప్రదర్శనల వరకు ఇచ్చాను. ఇలా నాకు కూడ కొంత ఆదాయం వస్తుంది. మా ఇద్దరికి వచ్చే ఆదాయంలో పాతిక వంతు అనాథాశ్రమానికి విరాళంగా ఇస్తాము. మాకున్న బాధ్యత పాప ఒక్కతే కదా. తను చదువుకుంటున్నది. ఇదండీ సంక్షిప్తంగా నా చరిత్ర. నా కథ మీకు విసుగు పుట్టించలేదు కదా" తన గురించి చెప్పి, నన్ను ప్రశ్నించాడు అతను.

"విసుగు కాదండి, స్ఫూర్తిదాయకంగా ఉన్నది. అన్నీ ఉన్న నాలాంటి వాళ్ళు తాము ఆశించినది నెరవేరలేదని నిరాశతో తనువు చాలించాలనుకుంటుంటే, మీరు కష్టాల కడలిని నేర్పుతోను, ఓర్పుతోను ఈదుకుని వచ్చారు. అంతేగాక ఒక అనాథను చేరదీసి పెంచుతున్నారు. మిమ్మల్ని కలవడం నాకు చాలా ఆనందంగా ఉన్నది. మీ గురించి విన్న తరువాత నా ఆలోచనలో మార్పు వచ్చింది. ఏటికి ఎదురీదాలనే నిర్ణయానికి వచ్చాను. ఇంతకు నా పేరేమిటో మీకు చెప్పనేలేదు. నా పేరు వంశీ. మీ పేరు తెలుసుకోవచ్చా" అడిగాను. నాలో ఏదో కొత్త ఉత్సాహం ఊపిరి పోసుకుంది.

"నన్నందరూ గుడ్డి బాలు అంటారు. గ్రుడ్డివాడినని, పాటలు పాడుతుంటానని అలా పిలుస్తారేమో నాకు తెలియదు. చూడండి వంశీగారు. మీరు మంచి కవిగా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నారు. చిత్రసీమలో మీకు అవకాశం రావాలని కలలు కంటున్నారు. మీరు చేసే ప్రయత్నంలో లోపం ఉందేమో గమనించండి. క్రొత్తవారిని అంత సులభంగా అక్కున చేర్చుకోవడానికి ఏ దర్శకుడు సిద్ధంగా ఉండరు. దానికి కారణం మీకు ప్రతిభ లేదని కాదు. మీ సాహిత్యాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారో, లేదోననే భయం. చిత్రనిర్మాణం అనేది ఒక వ్యాపారం. అది లాభాలనే కోరుకుంటుంది. అందుకని మీ ప్రతిభను మీరే సమాజానికి తెలిసేలా చేయాలి. అప్పుడే మీకు అవకాశాలు వచ్చే వీలుంటుంది" చెప్పాడు బాలు.

"అంటే..కొంచెం వివరంగా చెప్పండి" అడిగాను.

"ఏమీలేదు వంశీగారు. మేము ఎలాగైతే నా పాటలను అంతర్జాలంలో ఉంచామో..అలాగే మీరు వ్రాసిన పాటలను కూడ అంతర్జాలంలో ఉంచండి. మీలాగే అవకాశాల కోసం ఎదురుచూసే ఒక సంగీత దర్శకుడిని ఎంచుకోండి. మీరిద్దరూ కలిసి సరికొత్త రాగాలతో పాటలను సృష్టించి, వాటిని అంతర్జాలంలో ఉంచండి. వాటి మీద వచ్చే స్పందనలను గమనించండి. ఎవరైనా విమర్శిస్తే, వాటిని సహృదయంతో స్వీకరించి తప్పులు దిద్దుకోండి. ఏదో ఒకనాటికి మీ కృషి ఫలించి మీకు చిత్రరంగం నుంచి పిలుపు రాకపోదు, మీరొక గొప్ప కవి కాకపోరు. కాకపోతే మీరు శ్రద్ధ పెట్టాలి. అంతే. ఈరోజు చిత్రసీమలో రాణిస్తున్న వారంతా ఎన్నో కష్టనష్టాలను భరించి ఎదిగినవారే. మనం తెలుసుకోవలసినది ఒక్కటే. మనం వెళుతున్నదారి మూసుకు పోయినప్పుడు నిరాశకు లోను కాకూడదు. మరోవైపు దారిని వెతుక్కునే ప్రయత్నం చేయాలి. విజయపథాన్ని చేరాలంటే దానికి దారిని మనమే వెతుక్కోవాలి. ఓటమి మనకు భయపడి పారిపోవాలే తప్ప, ఓటమికి మనం జడవకూడదు. పట్టుదలతో, ఏకాగ్రతతో ముందుకు సాగితే ఏదో ఒకరోజు విజయం మన తలుపులు తట్టకమానదు.



ఇదంతా మీకు తెలియదని కాదు. నా అనుభవాన్ని మీకు చెబుతున్నాను. అంతే. మీలో వున్న నిస్పృహను విడనాడండి. ప్రయత్నాన్ని మొదలుపెట్టండి. సాధించే వరకు విశ్రమించకండి. 'సమస్యలొస్తే రానీ.. సవాళ్ళు ఎదురైతే ఎదురవనీ.. ఓటమి తలుపు తడితే తట్టనీ.. నిలుద్దాం, పోరాడుదాం, గెలుద్దాం" అన్న స్వామి వివేకానంద గారి విలువైన సూక్తులే నాకు ఆదర్శం. మీరు కూడ అదే బాటలో నడవాలని ఆశిస్తున్నాను" అని ఉద్వేగంతో చెబుతున్న అతని మాటలు నాలో కొత్తశక్తికి ప్రాణం పోశాయి. లేచి అతని చేతులు పట్టుకున్నాను.

"మిత్రమా. మీకు భగవంతుడు బాహ్యచక్షువులను ఇవ్వకపోయినా అంతఃచక్షువులను ఇచ్చాడు. మనసులో నుండే లోకాన్ని చూడగలిగే శక్తిని ప్రసాదించాడు. మీ మాటలను నన్ను శక్తివంతుడిని చేశాయి. నా గమ్యంవైపుకు నన్ను నడిపించేలా వెన్నంటి నిలిచాయి. మీరు చెప్పినట్లుగా నా ప్రయత్నాన్ని కొనసాగిస్తాను. విజయం దరిచేరేవరకు విశ్రమించను. మీరు నా పాలిట పార్థసారథి. అర్జునునికి గీతను బోధించిన పరమాత్ముని వంటి వారు. గంగమ్మ తల్లి నన్ను కరుణించి మిమ్మల్ని కలిసేలా చేసింది. వస్తాను బాలుగారు. మధ్యమధ్యలో మిమ్మల్ని కలుస్తుంటాను. మనసు బలహీనపడినపుడు మీ చెంతకు వచ్చి తిరిగి స్ఫూర్తిని పొంది వెళతాను" అంటూ అతని చేతులను కళ్ళకు అద్దుకున్నాను.

"అంతమాట అనకండి వంశీగారు. మనమంతా మనుషులం. మనిషికి మనిషి సాయం అనేది మన ధర్మం. జాగ్రతగా మసలుకోండి. అనుకున్నది సాధించండి. చిన్నతనంలో మనం పరిగెడుతూ బోర్లా పడినపుడు మన కాళ్ళకు దెబ్బతగులుతుంది. తరువాతనే మనం నడిచేటప్పుడు జాగ్రత్త పడతాము. జీవితంలో ప్రతి విషయములోను జరిగేది అదే. ఇప్పుడు మీలో విజ్ఞత మేలుకున్నది. సరియైన దారిని ఎంచుకోగల ఆత్మస్థైర్యం వచ్చింది మీకు. మీరు ఎప్పుడైనా సరే నిరభ్యంతరంగా ఇక్కడికి రావచ్చు. రామబంటులాగే మీరు కూడ నాకు మిత్రుడే. శుభం భూయాత్" అంటూ బాలు నా భుజం తట్టాడు. ఆ స్పర్శ నాకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చింది. ఓటమికి భయపడని ధైర్యాన్ని ఇచ్చింది. బాలు గారికి కృతజ్ఞతలు చెప్పి లేవబోతుండగా,

"నాన్నా, మామయ్యా..కాఫీ తీసుకోండి" అంటూ కాఫీగ్లాసులతో వచ్చింది పాప. పసివయసులోనే అంతటి సంస్కారం తెలిసిన పాపను అభినందించకుండ ఉండలేకపోయాను. అవును మరి.. ఆ పాప పెరుగుతున్నది ఒక సంస్కారవంతుని పెంపకంలో. చదువులు, సంపాదనలు పెరిగి సంస్కారం తరిగిపోతున్న ఈ రోజులలో పాపలోని సంస్కారం నన్ను ముగ్ధుడిని చేసింది.

"చిరంజీవ..చిరంజీవ..సకల విద్యా ప్రాప్తిరస్తు తల్లీ" అని దీవించాను కాఫీగ్లాసును అందుకుంటూ....

★★★★★★★★★★★





# అర్ధ సత్యపు ఖరీదు

కథ

వాడపల్లి పూర్ణ కామేశ్వరి

"మీతో విడిగా మాట్లాడవచ్చా?" నిర్భయంగా అడిగింది స్వప్న.

"పెళ్ళికూతురు విడిగా మాట్లాడాలంటోంది. కలికాలం అమ్మా, మనలాంటి పల్లెటూళ్ళల్లో కూడా పట్నపు అలవాట్లు వచ్చేసాయి. రోజులు మారిపోయాయి!" చెవులు కొరుక్కున్నారు చుట్టూ చేరిన చుట్టాలు.

వాళ్ళతో ఊరుకోమన్నట్టు సైగ చేసిన సుబ్రహ్మణ్యం, "ఇక్కడ కూర్చుని మాట్లాడుకోండి" అంటూ కూతురికీ, పెళ్ళికొడుక్కీ గదిని చూపించాడు.

"నాకు మీలా ధైర్యంగా ముక్కుకి సూటిగా మాట్లాడేవాళ్ళంటే గౌరవం. ఈ మాట చెప్పాకే సంభాషణ కొనసాగించాలని చెపుతున్నాను" చిరునవ్వుతో ప్రారంభించాడు తిలక్.



"నేను అభ్యుదయ ఆలోచనలు గల వ్యక్తిని. నా మటుకు నాకు మంచి అనిపించినవి ఎంచుకోవాలనుకుంటాను. జీవితంలో నేను చేయాలనుకుంటున్న విషయాన్ని మీతో పంచుకోవాలనీ.... దానికి మీ సమ్మతమూ అవసరమనుకోండీ" సంకోచంగా అంది.

"చెప్పండి" ఆమెనే తదేకంగా చూస్తూ అన్నాడు తిలక్.

"మా ఆఫీసు దారిలో ఒక అనాథాశ్రమం ఉంది. వస్తూపోతూ అందులోకి వెళ్ళి రావడం, కొన్ని పరిచయాలూ జరిగాయి. అలా అక్కడున్న ఒక పాపతో స్నేహం ఏర్పడి, అవినాభావ సంబంధంగా పెనవేసుకుంది. ఆ పాపను నేను దత్తత తీసుకోవాలనుకుంటున్నాను. ఇది మీకు సమ్మతమైతే మన పెళ్ళికి నేను సంతోషంగా ఒప్పుకోగలను" మనసులోని మాట సూటిగా చెప్పింది స్వప్న.

"నాకు కాబోయే భార్య, చదువుకుని, తన కాళ్ళపై తను నిలబడి స్వావలంబనతో ధైర్యంగా ఉండాలని అనుకునే వాణ్ణి. కానీ నేననుకున్న దానికి ఒక మెట్టు ఎక్కువగా సామాజిక స్పృహ కూడా కలిగి ఉండడం నాకెంతో సంతోషంగా ఉంది. ఇంత మంచి మనసుగల అమ్మాయి నాకు భార్యగా వస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నువ్వు కోరుకుంటున్నట్టు చట్టప్రకారం ఆ పాపను మనం దత్తత తీసుకుందాము" సమ్మతాన్ని మనస్ఫూర్తిగా చెపుతూ ఆనందం వ్యక్తపరిచాడు తిలక్.

"ఇంకా కాయా పండా ఏంటండీ, అదిగో చిరునవ్వుతో వస్తున్నారు, అమ్మాయి, అబ్బాయి. పండే. ఇంక తాంబూలాలు మార్చుకుని ముహూర్తాలు పెట్టేసుకోవడమే తరువాయి. వచ్చే నెల్లో దివ్యమైన ముహూర్తం ఉంది" అన్నారు పంతులు గారు.

★★★★★

"స్వప్న, ఈ రోజు సాయంకాలం కాఫీకి వెళదామా!" ఉత్సాహంగా అడిగిన తిలక్ ప్రస్తావనను ఆనందంగా ఒప్పుకుంది స్వప్న. గడియారాన్ని అప్పటికి పన్నెండో సారి చూసాడు తిలక్. సాయంకాలం ఎప్పుడెప్పుడొస్తుందా స్వప్నని ఎప్పుడెప్పుడు కలుస్తానా అని తహతహలాడుతున్నాడు.

స్వప్నను చూడగానే ఆతృతగా ఎదురు చూస్తున్న తిలక్ మొహం వెయ్యి కాంతులతో మెరిసింది. కళ్ళెదుట కనిపిస్తున్న బంగారు భవిష్యత్తుని గురించి తనకున్న కలలు, భావి జీవితంపై తనకున్న ఆశలను మనసువిప్పి చెప్పాడు తిలక్. తిలక్ ఉత్సాహంతో తన ఉత్సాహం రెట్టింపైయ్యింది. స్వప్న కూడా తన మనసులోని భావాలను పంచుకుంది.

"తిలక్ ఈ పక్కనే అనాథాశ్రమం. మనం దత్తత తీసుకోవాలనుకుంటున్న పాప ఇక్కడే ఉంటుంది. ఓ సారి వెళ్ళి చూసొద్దామా?" ఆశగా అడిగింది స్వప్న.

"వై నాట్ స్వప్నా, నీ మనసుకు సంతోషాన్నిచ్చేవన్నీ ఇకపై నా ఇష్టాలే. నాకూ పాపని చూడాలని ఉంది, పద. పాపతో స్నేహం చేసుకోకపోతే, నన్ను డాడీగా ఒప్పుకుంటుందో లేదో" అన్నాడు చిలిపిగా...

నాలుగేళ్ళ ప్రజ్ఞకి అనతి కాలంలోనే బాగా చేరువైయ్యాడు తిలక్. వచ్చినప్పుడల్లా చాక్లెట్లనీ, బొమ్మలనీ తెస్తూ ఉండటంతో ప్రజ్ఞ కూడా అతడితో ఇట్టే అల్లుకుపోయింది.

నెల రోజుల్లో అంగరంగ వైభవంగా తిలక్ స్వప్నల పెళ్ళి జరిగిపోయింది. అరమరికలు లేకుండా స్నేహపూర్వకంగా ఆరంభమైన వారి కాపురం ఆనందంగా సాగిపోతోంది.

ఎలా గడిచిపోయాయో కూడా తెలియనంత త్వరగా ఆరు నెలలు గడిచిపోయాయి.

★★★★

"స్వప్నా, ఇంకా ఎన్నాళ్ళు? బేబీని ఇంటికి తీసుకొద్దామంటే, మరి కొన్నాళ్ళని దాటేస్తున్నావు! ఊరికి తీసుకెళదామంటే



వచ్చాకా చూద్దామన్నావు. ఇదిగో ఇప్పుడే చెపుతున్నాను, మన గోవా ట్రిప్ అవుతూనే ప్రజ్ఞను ఇంటికి తీసుకొచ్చేద్దాము. లీగల్ గా దత్త స్వీకారానికి పత్రాలన్నీ సిద్ధమవుతున్నాయని కూడా ఆశ్రమ మంచిచెడులను చూస్తున్న లాయరు గారు అన్నారుగా" ఉత్సాహంగా అంటున్నాడు తిలక్.

మరో పది రోజుల్లో పత్రాలు సిద్ధమవుతాయన్నారు తిలక్. సెలవు దొరకక పెళ్ళైయ్యాక మనం ఎక్కడికీ వెళ్లలేకపోయాము. ఇంతలో మన గోవా ట్రిప్ వచ్చింది. మనం సరదాగా నాలుగు రోజులు గడిపి వచ్చాకా ఆ పనులు చూసుకుందాము. కాగితాలు సిద్ధమవుతూనే సంతకాలు చేసి ప్రజ్ఞను ఇంటికి తెచ్చుకుందాము. పాప పుట్టిన రోజు పండుగ మనింట్లోనే చేద్దాము" అంది స్వప్న.

మూడు నెలల కాలం ఇట్టే తిరిగిపోయింది.

★★★★★

"తిలక్, అసలెందుకు ఇలా చేస్తున్నావు? గోవా నుండి వచ్చి మూడు నెలలు దాటిపోయింది. నన్నిక్కడ వదిలేసి మాటా మంతీ లేకుండా చెయ్యడంలో నీ ఉద్దేశ్యం ఏంటి" పుట్టింటి నుండి ఫోను చేసిన స్వప్న గట్టిగా అడిగింది.

"స్వప్నా, నాకు విడాకులు కావాలి. అంత కంటే నన్నేమీ అడగకు. ఇక నీతో జీవితాన్ని పంచుకునే ఉద్దేశ్యం నాకు లేదు" అంటున్న తిలక్ మాటలకు స్వప్న గుండె గుభేల్మంది.

"అదేంటి తిలక్, మన జీవితం ఇంకా ఇప్పుడే ప్రారంభమైంది. మొగ్గలోనే తుంచేయాలని ఎందుకు అనుకుంటున్నావు? ఇన్నాళ్ళూ ఆనందంగానే ఉన్నాముగా? నా అంత అదృష్టవంతురాలు లేదనుకున్నాను. నన్నంతగా నువ్వు ప్రేమించావు. ఇప్పుడు ఇంత అకస్మాత్తుగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి కారణం ఏంటి? నేనేం తప్పు చేసాను?" బ్రతిమాలింది. బాధ పడింది. చివరికి చెపితే కానీ వల్లకాదని నిలదీసింది.

"కారణం చెప్పకుండా నన్నిలా సాధిస్తే, నిన్ను కోర్టుకీడ్చి అక్కడే అడుగుతాను" అప్పటి వరకూ వ్యక్తపరుస్తున్న స్వప్న బాధ కోపంగా మారింది.

"కారణం నన్నడగడం దేనికి, నువ్వేంచేసావో నీకు తెలీదా? నా నోటితో నేను చెప్పలేను. కోర్టులోనైనా ఎక్కడైనా నేను చెప్పేది ఒకే మాట, నాకు విడాకులు కావాలి!! అదే నా చివరి మాట" కటువుగా వ్యక్తమవుతున్న తిలక్ మాటలో అంతే కచ్చితం కనిపించింది.

★★★★★

అది లాయర్ పుణ్యకోటి ఆఫీసు. ఫామిలీ కోర్టు కేసులలో పేరొందిన అతడితో తన భర్త విడాకుల ప్రతిపాదనను గురించి చెప్పి ఏదో దారి చూపమని అడగడానికి వచ్చింది స్వప్న.

"లాయరు గారు, నాకూ తిలక్ కీ పెళ్ళై ఏడాది అవుతోంది. అతడు విడాకులు కావాలంటున్నాడు. నాకు మాత్రం అతడితోనే జీవితం కావాలి. నా భర్తకి దూరమై నేను బ్రతకలేను. ఆ గోవా ట్రిప్ తరువాత మా జీవితాలు తారుమారైయ్యాయి. మీరే మాకో దారి చూపాలి" అంటున్న స్వప్న స్వరం జీరబోయింది.

"అసలు మీ జీవితాలను మార్చేసిన మీ గోవా ట్రిప్ లో ఏమి జరిగిందమ్మా? ఇలా మీ జీవితాలను ఎవరు తల్లకిందులు చేసారు?" అడిగాడు లాయర్ పుణ్యకోటి.

"గోవా వెళ్ళినప్పుడు నా స్నేహితురాలు తారను కలిసాము. చాలా కాలం తరువాత కలవడంతో తార నేను బోలెడు కబుర్లు చెప్పుకున్నాము. ఆ దంపతులతో చాలా సరదాగా గడిపాము. తిలక్ కూ వాళ్ళాయనకూ కూడా మంచి స్నేహం కుదిరింది. అంతకు మించి నేనక్కడేమీ చూడలేదు" అంది స్వప్న.

"లాయర్ గారూ, భర్తగా తిలక్ పంచిన ప్రేమానురాగాలు, వ్యక్తిగా నాకిచ్చిన గౌరవము నాకు చాలా అమూల్యమైనవి. ఒక్కనాటికీ నేను వాటిని వదులు కోవడానికి సిద్ధంగా లేను" స్వప్న మాట దృఢంగా వచ్చింది.

"మీరు తిలక్ ని తీసుకుని రండి. అతడే విడాకుల పిటిషను పెట్టాలన్నా కారణం చెప్పాలి. దానికి ముందు మనకి కొన్ని విషయాలు తెలియాలి. కాబట్టి కేసులు ఫైల్ చేసే ముందు



మాట్లాడుకుంటే మంచిది" అన్నాడు పుణ్యకోటి.

★★★★★

"చూడండి తిలక్, పెళ్ళి చేసుకుని కారణం చెప్పకుండా విడాకులంటే కుదరదు. అలా కేసు ఫైలు ఫైల్ చెయ్యలేరు. అసలు విడిపోవాలని మీరెందుకు అనుకుంటున్నారు? బలమైన కారణాలు లేకుండా వివాహ బంధాన్ని నిలిపి వేయడానికి చట్టం ఒప్పుకోదు. అకారణంగా ఇలా ముసుగులో గుద్దులాట ఎందుకు?" నిలదీసాడు పుణ్యకోటి.

"అబద్ధపు జీవితం బ్రతకలేక సార్!! నిజాయితీగా బ్రతకాలనుకునే వ్యక్తిని నేను. స్వప్న ఆలోచనలను గౌరవిస్తూ, ఆమె నిర్ణయాలను మనస్పూర్తిగా ఆమోదిస్తూ నా జీవితంలోకి ఆహ్వానించాను. కానీ... కానీ..."

"అబద్ధపు జీవితం అంటున్నారు, మిమ్మల్ని అంతగా బాధపెట్టిన ఆ అబద్ధం ఏంటి?"

"పెళ్ళైన వెనువెంటనే చేసిన ప్రయాణం కాకపోయినా, మా గోవా ట్రిప్ మాకు హనీమూన్ లాంటిది. మేమిద్దరమూ ఎంతో ఆనందంగా గడిపాము.

తిరుగు ప్రయాణానికి క్రితం రోజు స్వప్న స్నేహితురాలు తార, ఆమె భర్త రఘు కలిసారు. చాలా కాలం తరువాత కలిసిన వాళ్ళిద్దరూ కబుర్లు చెప్పుకున్నారు. కొద్ది సేపట్లోనే రఘుతో నాకూ స్నేహం కుదిరింది. అలా సరదాగా నలుగురమూ కబుర్లు చెప్పుకుంటున్నప్పుడే మా జీవితాల్లో మార్పుకి నాంది జరిగింది.

"స్వప్నా, మీ ఆయనకన్నీ చెప్పావా?" అంది తార.

అవునన్నట్టు తల ఊపింది స్వప్న.

"తిలక్ గారూ మీరు ఎంత గొప్పవారో! మీ వంటి మంచి భర్త లభించినందుకు మా స్వప్న నిజంగా అదృష్టవంతురాలు" అందామె.

ఆసక్తిగా సాగుతున్న సంభాషణల్లో అప్పటికి ఆ మాటల్లోని అంతరార్థం నాకంతగా అర్థం కాలేదు. కానీ ఆ మాటలు నా చెవుల్లో మళ్ళీ మళ్ళీ వినిపిస్తూనే ఉన్నాయి. రాత్రి పడుకున్నప్పుడంతా అవే ఆలోచనలు. ఆ మాటలు నాకు జిగ్సా పజిల్ లా అనిపించాయి. వాటిలోని అంతరార్థం తెలుసుకోవాలని అనిపించింది. తార ఎందుకలా అనిందో కనుక్కోవడానికి వాళ్ళు ఉంటున్న హోటల్ కి వెళ్ళాను.

నాతో చెప్పానని స్వప్నే అన్న కారణంగానేమో తార ఉన్నదున్నట్టు చెప్పింది. వాళ్ళు చదువుకుంటున్న రోజుల్లో స్వప్న జీవితంలో జరిగినదంతా వివరించింది. అలా తార చెప్పిన మాటలు ఇప్పటికీ నా మనసులో స్పష్టంగా నిలిచిపోయాయి. అదేంటంటే.....

"మేము డిగ్రీ చదువుతున్న రోజులు. మా కాలేజీలోకే మహా అందగత్తె అని స్వప్నకు మంచి పేరుండేది. ఆమె స్నేహం కోసం, సాన్నిహిత్యం కోసం కుర్రాళ్ళంతా తహతహలాడేవారు. అంతటి పోటీలోనూ అందరినీ జయించినవాడు కిరణ్ ఒక్కడే. టీనేజ్ పరువం, మనసుని ఆకట్టుకునే కిరణ్ చెప్పే తియ్యటి మాటలు స్వప్నను ఆకట్టుకునేట్టు చేసేసాయి. ఆ స్నేహాన్ని ప్రేమ అనుకోవడానికి స్వప్నకు ఎంతో కాలం పట్టలేదు. కిరణ్ సాన్నిహిత్యాన్ని వదులుకోలేనంతగా అతడికి చేరువైపోయింది. ఆడపిల్ల పాటించ వలసిన హద్దులను కూడా దాటింది. పెళ్ళికి ముందు ఇలాంటివి వద్దే అని వారించాను. ప్రపంచమంతా ఎంతో ముందుకి వెళిపోతూ, యువతరంలో లివింగ్ టుగెదర్ అతి సామాన్యమైన ఈ రోజుల్లో కూడా ఏమిటే నీ చాదస్తం అంటూ నా మాటని కొట్టేసింది. అప్పటి వయసు అలాంటింది. ఇద్దరూ విచ్చలవిడిగా తిరిగారు. ఆ వయసులో కన్నూమిన్నూ కానక తప్పు చేసేది ఇద్దరూ ఐనా, ఆ చేతల ఫలితాన్ని అనుభవించేది మాత్రం ఆడవాళ్ళే. నెలతప్పాక కానీ స్వప్నకి ఆ బాధ తెలియలేదు. అప్పుడు కంగారు పడుతూ కిరణ్ ని పెళ్ళిచేసుకోవలసిన సమయం వచ్చిందనుకుంది. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది. పెళ్ళిని గురించి మాట్లాడడానికైనా కిరణ్ జాడ తెలియాలిగా! మోసపోయానని తెలుసుకునే సరికి సమయం మించిపోయింది. తల్లిదండ్రులకు కూడా తెలియకుండా బిడ్డను నవమాసాలు మోసి, అనాథలా ఆసుపత్రిలో ఎవ్వరి ఆదరణా



లేకుండా కనిందీ. పురిటి గుడ్డుని ఆశ్రమంలో చేర్చింది. మీరు గొప్ప మనసున్న మనిషి కాబట్టి దాని గతాన్ని పక్కన పెట్టి దాన్ని మనస్ఫూర్తిగా అంగీకరించారు" అమాయకంగా చెప్పుకొచ్చింది తార.
నిజాయితీగా చెపుతున్న తిలక్ మాటలను దీక్షగా వింటున్నాడు లాయర్ పుణ్యకోటి. తిలక్ కళ్ళల్లోని తడి లాయర్ చూపుని దాటిపోలేదు.

'పెళ్ళి చూపుల్లో చూసిన మొదటి చూపులోనే స్వప్నను ప్రేమించాను. మనసు విప్పి మాట్లాడి, ఆమె అంగీకారం కూడా తెలుసుకున్నాకే పెళ్ళి చేసుకున్నాను. అలాంటి నాతో, ఇన్ని నిజాలను దాచినందుకు గుండెలు పగిలి పోయాయి. బిడ్డను పెంచుకోవడానికి మనస్ఫూర్తిగా అంగీకరించాకానైనా ఆమెపై నాకున్న ప్రేమను తెలుసుకోలేదా? తనను ప్రాణప్రదంగా ప్రేమిస్తూ కాపులం చేస్తున్నప్పుడైనా నాతో పంచుకోవాలని తనకు అనిపించలేదే!! అంటే ఆమె మనసులో నాకున్న స్థానం శూన్యమని అర్థమైంది. బాధ కలిగింది.

నేను విన్నది నిజం కాకూడదని వెయ్యి దేవుళ్ళకు మొక్కుకున్నాను. అబద్ధమని తేలే వరకూ ఆమెను బాధ పెట్టడం భావ్యం కాదనుకున్నాను. స్వప్నను వాళ్ళ పుట్టింట్లో దింపాను. వాళ్ళ కాలేజీలోనూ, ప్రసవం జరిగిన ఆసుపత్రిలోనూ వాకబు చేసాను. తార చెప్పినదే నిజమని తేలింది. పాప పుట్టినరోజుని గురించి స్వప్న నాతో ప్రస్తావించింది కనుక, ఆ తేదీని బట్టి వివరాలను వెలికి తీస్తే, ఆసుపత్రి రికార్డుల్లో పాప తల్లి పేరు స్వప్నగానూ, తండ్రి పేరు కిరణుగానూ నమోదైనట్టు నా కళ్ళతో నేను చూసాను' తిలక్ స్వరం గద్గదమైంది.

"మీరు అంతగా ప్రేమించిన స్వప్న, తెలిసీ తెలియని టీనేజ్ లో చేసిన తప్పుగా భావించి, దాన్ని మన్నించి మీ భార్యగా ఒప్పుకోలేరా?" అడిగాడు పుణ్యకోటి.

"ఏమో సార్, స్వప్న మొదట్లోనే నిజం చెప్పుంటే, తన నిజాయితీని చూసి నేను పెళ్ళికి సైతం ఒప్పుకునే వాణ్ణేమో! తెలిసీతెలియని వయసులో జరిగిన తప్పును ఎత్తిచూపి దెప్పుతూ బాధించేంత కుసంస్కారిని కాదు సార్ నేను. ఆమె కోరుకుందని ఎవరో తెలియని బిడ్డకు తండ్రినవ్వడానికి మనస్ఫూర్తిగా అంగీకరించిన వాణ్ణి నేను. అలాంటి నన్ను, మోసంతో గెలవాలనుకోవడాన్ని నేను ససేమిరా భరించలేక పోతున్నాను. అప్పుడంటే పెళ్ళికే ఇబ్బంది వస్తుందని అనుకుందని అనుకునే వాణ్ణి. కానీ ఇక్కడ విషయం అది కాదే..
మా పెళ్ళై ఏడాది దాటింది, పాపను దత్తత తీసుకోవడానికి సన్నాహాలు అయ్యాయి, అసలు నాకు నిజమే చెప్పకుండా, ఇంతటి నిజాన్ని నా దగ్గర్నుండి దాచి ఏమీ జరగనట్టు ఎలా ఉంటోందో నాకు బోధపడట్లేదు. అలా అబద్ధపు జీవితంలో బ్రతకాలనుకోవడం తప్పు కాదా సార్?

అసత్యంతో మెలిపడిన ఉచ్చులో చిక్కుకున్న స్వప్నకు నోట మాట రాలేదు.

"నేను స్వప్నను మనస్ఫూర్తిగా ప్రేమించాను. నా ప్రేమలో నిజాయితీ ఉంది. కానీ అందుకు నాకు దక్కిన ప్రతిఫలం ఏంటి? నిప్పు లాంటి నిజాన్ని దాచాలనుకోవడం సరైన పనా? నిజంలో బ్రతకాలనుకునే వ్యక్తిని నేను. అలాంటిది నా వైవాహిక జీవితం అబద్ధంతో మొదలైయ్యింది, అబద్ధంతోనే కొనసాగింది.

స్వప్న ఎంచుకున్న ఈ అసత్య జీవితంలో నేనూ భాగం కాలేను. ఆమె జీవితాన్ని గురించిన ఈ అర్ధ సత్యం నా ఉనికేమిటీ అన్న ప్రశ్నను నా ఎదుట నిలుపుతోంది. దయచేసి నాకు విడాకులు ఇప్పించండి. ఆమె చెప్పిన దానికంటే చెప్పని అర్ధ సత్యమే నా మనసుని పూర్తిగా విరిచేసింది. ఇక అది అతకదు"
నిజాయితీగా అంటున్న తిలక్ మాటలు నిర్దయగా అనిపించలేదు లాయర్ పుణ్యకోటికి.

ప్రేమ పేరిట చేసిన అనాలోచిత పనులకు కన్నబిడ్డ అనాథగా మారింది. మరో తప్పటడుగు అసత్యాన్ని ఆసరా చేసుకోవడం. ఇప్పుడు అర్ధ సత్యపు బరువు జీవితాన్నే ఖరీదుగా కోరుతూ స్వప్న ఎదుట నిలిచి నవ్వింది. తాను ఆశ్రయించిన అర్ధ సత్యపు మార్గం తన జీవితాన్నే ఖరీదుగా కోరుతుందని ఊహించని స్వప్న వివర్ణమై నిలిచింది.
★★★★





కథ

# నవరస 'నటులు'

డా.ఎం .సుగుణారావు

'జీవితంలో నటించేవాడికి జీవితం ఉండదు. నటనలో జీవించేవాడికి మరణం ఉండదు.'

★★★

దాదాపు ఐదు వందల మంది ఉన్న ఆ ఓపెన్ ఎయిర్ థియేటర్లో చిత్తరంజన్ ఆ మాటలు చెప్పగానే కొంతమంది ఉలిక్కిపడ్డారు, చాలామంది చప్పట్లు కొట్టారు. అతను ఈ మాటలు ఎందుకు చెప్పాడో అర్థంకాక, మరికొంతమంది ఆలోచనల్లో పడ్డారు.

చిత్తరంజన్ ఇప్పుడు వార్తల్లో వ్యక్తి. సోషల్ మీడియాలో అతని పేరు ట్రెండింగ్‌లో ఉంది. అలాగే కొంతమంది అతన్ని ట్రోలింగ్ చేస్తున్నారు.



చిత్తరంజన్ విదేశాల్లో ఉన్నతమైన ఉద్యోగాలు చేశాడు. ఆ తర్వాత ఆ ఉద్యోగాలకి రాజీనామా ఇచ్చాడు. వ్యాపారంలోకి దిగి చాలా డబ్బు గడిరచాడు. ఇప్పుడు చిత్తరంజన్ పేరుమోసిన ఎన్.ఆర్.ఐ. ఏభై ఏళ్ళ వయసులో కోట్లకు అధిపతి.

అతను వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా కూడా యువతకు కొన్ని సంవత్సరాలుగా దిశా నిర్దేశం చేస్తున్నాడు.

అతను చెప్పే ఉపన్యాసాల్లో తరచుగా సమాజంలో జరిగే అవినీతికి, బంధుప్రీతికి వ్యతిరేకంగా మాట్లాడతాడు. ఆ రెండిరటి వల్ల ఎన్నో ఆర్థిక వనరులు సహజ సంపదలున్న మన దేశం, దిగజారిన స్థితిలో ఉందంటాడు. రాజకీయాల్లోనే కాదు, వివిధ రంగాల్లో అవినీతితో పాటు, బంధుప్రీతి చీడలా పట్టి పీడిస్తుందని చిత్తరంజన్ నొక్కి వక్కాణించి చెబుతాడు.

‘వీడు మనవాడు, వీడిని పైకి తీసుకొద్దాం’ అనే బంధుప్రీతి జాఢ్యం అంటువ్యాధిలా ప్రబలింది అంటాడు. తన కులం, తన మతం, తన వర్గం అనే సంకుచిత భావంతో మనుషులు అనేక గ్రూపులుగా విడిపోతున్నారని చిత్తరంజన్ ఆక్రోశం వెలిబుచ్చుతాడు.

అలా ఇన్ని సంవత్సరాలుగా చిత్తరంజన్ చేసిన ప్రసంగాలు అతని కొంప ముంచాయి. ఆ కారణంతో సోషల్ మీడియాలో అతను చాలామంది ట్రోలింగ్‌కి గురవుతున్నాడు. కారణం... అతను తీయబోతున్న సినిమా...

చిత్తరంజన్ వ్యాపార రంగం నుంచి, సినిమా రంగంవైపు దృష్టి సారించాడు. తనకు చిరకాలంగా ఉన్న కోరికను కొన్ని నెలల క్రితమే మీడియా ద్వారా బయట పెట్టాడు.

తను తీయబోయే సినిమాలో కొత్తవారికి అవకాశం ఇస్తానన్నాడు. ఎన్నిక చేసిన నటుల నటనా ప్రతిభని చూస్తాను తప్ప, కులం – వర్గం చూడనని గట్టిగా చెప్పాడు. తన సినిమాకు పనిచేయబోయే నటుల్లో ఎవరూ తన బంధువులు, స్నేహితులు ఉండరని కూడా ప్రకటించేశాడు.

చిత్తరంజన్ కొత్త సినిమాలో నటించేందుకు నటుల ఎంపిక కోసం జిల్లాల వారీగా ఆడిషన్‌లు మొదలయ్యాయి. ఆ సినిమాకు పనిచేసే డైరెక్టరు, ఛాయా గ్రాహకుడికి తన సినిమాలో నటించబోయే నటుల్ని ఎంపికచేసే పని అప్పజెప్పాడు.

ఆ విధంగా తన ప్రమేయం లేకుండా తన సినిమాకు నటుల ఎంపిక జరుగుతుందని లోకానికి తెలియజేశాడు.

అతను చెప్పిన విధానానికి వ్యతిరేకంగా ఒక విషయం జరిగింది!

ఆ సినిమాలో నటించబోయే నటుల ఎంపిక జరిగింది. అయితే ఆ నటుల్లో సగం మంది అతని స్నేహితులు, బంధువులే!

‘భలే దొరికాడు ఇన్నాళ్ళకు’ అనుకున్నారు మీడియావాళ్ళు.

అతని సినిమా కోసం పనిచేసే నటుల వివరాలు వివిధ ఛానళ్ళలో ప్రకటించగానే, ఆ నటులు ఎవరు? ఎక్కడివారు? అంటూ శోధించడం మొదలెట్టారు మీడియావారు.

ఆ విధంగా పరిశోధించిన మీడియా వారికి చిత్తరంజన్ సినిమాకు పనిచేయబోయే వాళ్ళంతా అతని బంధువులు, సన్నిహితులు, స్నేహితులే అని అర్థమైపోయింది. అలా అతనిమీద విమర్శలు వెల్లువలా వచ్చి పడ్డాయి.

చిత్తరంజన్ చాలా సంవత్సరాల నుంచి చేసిన ఉపన్యాసాలు గుర్తు చేసుకున్నారు.

‘అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు అలముకున్న ఈ దేశం ఎటు దిగజారు?’ అని గొంతెత్తి అరిచే చిత్తరంజన్ నేడు చేసినదేమిటి?

‘విశ్వమానవ పౌరసత్వం ఉండాలి. మనిషి విశ్వమానవుడుగా మెలగాలి.’ అంటూ ఉపన్యాసాలు దంచాడు. ఇప్పుడు తనవాళ్ళు, మనవాళ్ళు అనుకుంటూ, తన సినిమాకు ఎవరిని ఎంపిక చేశాడు?

ఎదుటివారికి చెప్పేటందుకే నీతులుంటాయి. సలహాలు, సూచనలు, ఉపన్యాసాలు బోలెడు ఇస్తాం. కాని ఆచరణలోకి వచ్చేసరికి





అంతా మనిష్టం!

ఇలా చిత్తరంజన్‌ను చిత్రవధ చేయడం మొదలెట్టారు అందరూ.

ఆ రోజు ఐదు నక్షత్రాల హోటల్లో చిత్తరంజన్ సినిమా ప్రారంభోత్సవ వేడుకకు సంబంధించిన ప్రెస్ కాన్ఫరెన్స్. అతన్ని ఇరుకున పెట్టడానికి మీడియావారు ఒక్కొక్కరుగా ప్రశ్నలు సంధించడం మొదలుపెట్టారు.

"మీరు చెప్పినదేమిటి? చేస్తున్నదేమిటి?" అంటూ మొహం మీదే ఛడామడా తిట్టేశారు.

ఐదు వందల మందున్న ఆ సమావేశ మందిరంలో ముందువరసలో ఆ సినిమాకు పనిచేయబోయే నటులు, వెనుక వరుసలో పత్రికా విలేఖరులు... ఇంకా అతని సన్నిహితులు, స్నేహితులు, బంధువర్గం ఉన్నారు.

విలేఖరులు, మీడియావారితో ప్రెస్ కాన్ఫరెన్స్ మొదలైంది.

స్టేజిమీద ఆ సినిమా దర్శకుడు, ఛాయా గ్రాహకుడు, సంగీత దర్శకుడుతో పాటు చిత్తరంజన్ కూర్చున్నాడు. ప్రారంభంలోనే విలేఖరులు దాడికి దిగారు. అతడిని ఉక్కిరి బిక్కిరి చేశారు. కొంతమంది అతడిని ఇరకాటంలో పెట్టామనుకొని సంబర పడ్డారు.

అయితే చిత్తరంజన్ ఎవరెన్ని ప్రశ్నలు వేసినా, మందహాసంతో చూశాడు. అసహనం ప్రదర్శించలేదు. అందరూ ప్రశ్నలు సంధించడం పూర్తయ్యాక, గొంతు విప్పి, చెప్పిన వాక్యం అదే... దాంతో చప్పట్లు మొదలయ్యాయి.

చిత్తరంజన్ తన ఉపన్యాసం కొనసాగించాడు...

"పాత్రికేయ మిత్రులకు, ఇంకా ఈ సభలో ఉన్న అందరికీ నమస్కారం. మీరు చెప్పింది నిజమే! ఈ సినిమా కోసం ఎంపిక చేసిన వారిలో చాలామంది స్థానిక కళాకారులతో పాటు నా బంధుమిత్రులు కూడా ఉన్నారు. అయితే జరిగిందేమిటో ఈ సినిమా దర్శకుడు భగవాన్ దాసుగారు చెబుతారు" అంటూ కూర్చున్నాడు.

భగవాన్‌దాస్ మైకందుకున్నాడు`

"చిత్తరంజన్‌గారు నటీనటుల్ని ఎంపిక చేయమన్నారు. పూర్తిగా టాలెంట్ ఉన్న వాళ్ళనే ఎంపిక చేయమని కండిషన్ పెట్టారు. ఏ రకమైన సిఫార్సులకు



లొంగవద్దని బలంగా చెప్పారు. ఆ విధంగా మా బృందంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పూర్తిగా అన్వేషణ జరిపాం. అయితే చాలాచోట్ల మాకు నిరాశే ఎదురైంది. ఇంతవరకూ రంగు పూసుకుని, సినిమా రంగానికి పరిచయం కాని కళాకారుల కోసం తీవ్రంగా అన్వేషించాం. కొంతమందికి ఆడిషన్స్ జరిపినప్పుడు వారిలో నాటకీయత పాలు ఎక్కువనిపించింది. సహజంగా నటించమంటే, బిగుసుకుపోయేవారు చాలామంది. నవరసాలైన శాంతం, కరుణ, భయానకం, భీభత్సం, సరసం, శృంగారం, హాస్యం, రౌద్రం, వీరరసం వంటి రసాలను ఎవరూ పండించలేకపోయేవారు. షూటింగ్ టైం దగ్గర పడుతోంది. మాకు టెన్షన్ ఎక్కువైపోయింది. పాత్రలకు తగ్గ నటులు కోసం జరిపిన మా అన్వేషణ ఫలించలేదు. సినిమాకోసం ఏభై శాతం మంది మాత్రమే నటులు దొరికారు. ఇది చిత్తరంజన్‌గారి బయోపిక్. ఏమీ లేని పేద స్థితి నుంచి, చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారవేత్తగా ఎదిగిన చిత్తరంజన్‌గారి జీవిత చరిత్రయే ఈ సినిమా. ఇందులోని నటులంతా సహజంగా కనిపించాలి. అయితే సగం మంది నటులే దొరికారు. మిగతావారి మాటేమిటి? ఆ విషయం చిత్తరంజన్ గారితో సుదీర్ఘంగా చర్చించినప్పుడు, ఆయన చెప్పిన విషయం మాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అలాగే కాస్త బాధ కూడా కలిగింది. అదేమిటో వారి మాటల్లోనే వింటే బాగుంటుంది.'' అంటూ భగవాన్‌దాస్ చెప్పడం ముగించి కూర్చున్నాడు.

చిత్తరంజన్ లేచి నిలబడి, అక్కడి అందరివంకా పరిశీలనగా చూశాడు. చెప్పడం మొదలుపెట్టాడు `

''మాది కోనసీమ జిల్లాలోని ఒక పల్లెటూరు. మాది పెద్ద కుటుంబం. అక్క, తమ్ముడు, ఇద్దరు చెల్లెళ్ళు. చిన్న వ్యవసాయదారుడిగా ఉన్న మా నాన్నగారు పొలంలో పనిచేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తూ పాము కరిచి చనిపోయారు. అప్పుడు మా కుటుంబం రోడ్డెక్కింది. పెళ్ళికి ఎదిగిన అక్క, చదువుకోవాల్సిన తమ్ముడు, చెల్లెళ్ళు. వీరి భారం చూసేందుకు మా అమ్మకు కష్టమైంది. అంతవరకూ మా నాన్న ఆధారంతో బానే బతికిన మా జీవితాలు, నాన్న పోవడంతో తలకిందులయ్యాయి. ఆ సమయంలో ఆదుకోవాల్సిన బంధువులు ముఖం చాటేశారు. స్నేహితులు అనుకున్నవాళ్లు కూడా సాయం చేయవలసి వస్తుందని మమ్మల్ని దూరం చేశారు. అప్పుడు మొదలైంది యుద్ధం. నాతో నేను చేసిన యుద్ధం.

పదో తరగతి మంచి మార్కులతో పాసైన నేను, చదువు మానేశాను. మా అమ్మ సిగ్గు విడచి, రక్త సంబంధీకుల ఇళ్ళకు వెళ్ళి, నా చదువుకు సాయపడమని చేయి చాపింది.

''అయ్యో! నీ కష్టం పగవాడికి కూడా రాకూడదు. నీకు భగవంతుడే దారి చూపిస్తాడు.'' అంటూ వారు మాత్రం ఏ దారీ చూపించలేకపోయారు.

మా నాన్నగారి బంధువులు, స్నేహితుల్లో `లక్షాధికారులున్నారు, కోటీశ్వరులున్నారు. మా అమ్మ వారి ప్రతి ఇంటి గడపా తొక్కింది. అయితే మాకు ఎవరూ చేయందించలేదు. పైగా 'మీవాడ్ని ఏదైనా పనిలోకి పంపించు. ఇప్పుడు చదువుకున్నవాళ్ళకే ఉద్యోగాలు లేవు' అంటూ ఉచిత సలహాలిచ్చారు. మా అమ్మ ఆ మాటలకు తనలోతానే దుఃఖించింది. ఇక తనే నడుం బిగించింది. ఇళ్ళల్లో వంటలక్కగా మారింది. నేను కూడా చదువు మానేసి, సినిమా హాల్లో గేటు కీపర్‌గా చేరాను. ఉదయం పూట పాల పేకట్లు అమ్మాను. ఇంటింటికి పేపరు వేశాను. మెల్లగా మా కష్టాలు తీరాయి. మా అక్క పెళ్ళి చేశాం. ఆ తర్వాత నేను ప్రైవేట్‌గా గ్రాడ్యుయేషన్ చేశాను. బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివి, అమెరికా వెళ్ళాను. ఆ తర్వాతంతా చరిత్రే... అది మీ అందరికీ తెలుసిందే...

మా దశ తిరిగి, నేను కోట్లకు అధిపతి కావడంతో, మమ్మల్ని నిరాకరించిన బంధువులు, తిరిగి నటించడం మొదలెట్టారు. మమ్మల్ని ఆప్తులుగా పరిగణించి మా ఇంటికి రావడం మొదలెట్టారు. వాళ్ళందరికీ నిజంగా ఆస్కార్ అవార్డ్ ఇవ్వవచ్చు. ఈ సినిమాలో పనిచేసే నటుల్ని ఎంపిక చేసే విషయంలో భగవాన్‌దాసుగారు తన ఇబ్బందులు చెప్పడంతో ఆలోచనల్లో పడ్డాను. నా బయోపిక్‌లో నటించేందుకు సహజ నటులు కోసం జరిపిన ప్రయత్నం మంచి ఫలితం ఇవ్వలేదు. ఇక అప్పుడు నేను ఓ నిర్ణయం తీసుకున్నాను.'' చెప్పడం ఆపి, ఆ

సమావేశానికొచ్చిన ప్రేక్షకుల కేసి ఒక క్షణం చూశాడు.

అందరూ ఆసక్తిగా, ఉత్కంఠగా చూస్తున్నారు. అతని గొంతులోంచి పలకబోయే మాటలు వినడం కోసం...

"నటులు దొరకపోవడంతో నేను తీసుకున్న నిర్ణయంతో చాలామంది విమర్శలకు గురయ్యాను. నన్ను చాలామంది సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. బంధుప్రీతికి వ్యతిరేకంగా ఇన్ని సంవత్సరాలుగా గొంతెత్తిన నేను, నా బంధువుల్ని, కొంతమంది స్నేహితుల్ని ఈ సినిమాకు ఎందుకు ఎంపిక చేశానో మీకు అర్థమయ్యే ఉంటుంది... ఇదంతా నేను వ్యంగ్యంతో చేసిన పనికాదు. జీవితాన్ని వాస్తవికంగా పరిశీలించినప్పుడు అర్థమైన విషయం. ఈ మాట ఇలా చెప్తున్నందుకు ఎవరూ అన్యథా భావించరనే తలుస్తాను." చిత్తరంజన్ చెప్పడం ఆపాడు.

ఆ సమయంలో ఆకాశంలో మబ్బులు లేవు. వాతావరణం నిర్మలంగా ఉంది. అంతకు మునుపు వర్షం వచ్చే సూచన ఏదీ కనిపించలేదు. అయినా ఆ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో భారీగా వర్షం కురిసింది. అది చప్పట్ల వర్షం. చిత్తరంజన్ సమావేశానికి ముందు చెప్పిన ఆ రెండు వాక్యాలను అంతా గుర్తుకు తెచ్చుకున్నారు.

'జీవితంలో నటించే వాడికి జీవితం ఉండదు. నటనలో జీవించేవాడికి మరణం ఉండదు.'

అలా అతను ఆఖరున చెప్పిన మాటలకు ఆ సమావేశ మందిరంలో తలదించుకున్నవారూ ఉన్నారు. వారు చిత్తరంజన్ బంధువులు, దగ్గరగా మసిలినా దూరం పెట్టిన స్నేహితులు...


అతని ఒకప్పటి జీవితంలో నటించడంలో జీవించినవారు. ఇప్పుడు అతడి బయోపిక్‌లో నిజ జీవిత పాత్రల్లో నటించబోతున్నవారు! అతని మాటలకు వారి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టు అయ్యింది. మింగలేక, కక్కలేక అలా దిక్కులు చూస్తూ ఉండిపోయారు.

ఇంతకీ అతని బయోపిక్ సినిమా పేరు 'నవరస నటులు'.

ఆ సినిమా టాగ్‌లైన్..

'మంచివాడిగా నటించడం కష్టం, మంచితనంతో జీవించడం తేలిక.'

★★★★






కథ



## కె. రవి కుమార్

"ఈ రోజు మా సుచరిత అరంగేట్రం చేసే మ్యాచ్ సార్! నాకు లీవ్ కావాలి" అని తన మేనేజర్ ని లీవ్ అడిగాడు ప్రకాష్.

"హో వెరీగుడ్! అప్పుడే మీ అమ్మాయి భారత్ తరుపున ఆడేస్తోందన్నమాట? వాట్ సచ్ ఏ గుడ్ న్యూస్! మీ అమ్మాయిని ఒక ప్లేయర్ గా చూడాలన్న నీ కల ఫలించిందన్నమాట. అందుకు నువ్వు తనకిచ్చిన ప్రోత్సాహం అభినందనీయం. నేను హ్యాపీగా లీవ్ ఇస్తున్నాను, తీసుకో!" అని లీవ్ ఇచ్చాడు మేనేజర్.

ఆఫీసులో లీవ్ తీసుకుని గబగబా ఇంటికి చేరాడు ప్రకాష్. రాగానే డ్రెస్ మార్చుకుని సోఫాలో కూర్చున్నాడు. ఎదురుగా ఉన్న గడియారానికేసి చూసాడు.



ఆట మొదలవ్వడానికి ఇంకా మూడు గంటల టైముంది.

ఫోన్ రింగయ్యింది. ఫోన్ కేసి చూసాడు. సుచరిత దగ్గర నుండి ఫోన్. ఫోన్ తీసాడు.

“హలో నాన్నా!” అని అంది సుచరిత ఫోన్ తీయగానే.

“చెప్పు తల్లీ! కంగ్రాట్స్ ఫర్ యువర్ డెబ్యూ” అని అభినందించాడు ప్రకాష్.

“థాంక్యూ నాన్నా! నాన్నా అది, అదీ....” అని నాన్చుతోంది సుచరిత.

కూతురి మాటలో బెరుకును గమనించిన ప్రకాష్ “చెప్పమ్మా! ఏమయ్యింది” అని అడిగాడు.

“నాన్నా అది, అది... కొంచెం భయంగా ఉంది” అని బేలగా మాట్లాడుతోంది సుచరిత.

“తల్లీ! ఈ అవకాశం ఎవరికో గానీ రాదు. వచ్చినా అందిపుచ్చుకోవడం కష్టం. నీకు నా గతమంతా తెలుసు. నేను చేరలేని గమ్యాన్ని చేరావు. అంతవరకూ చేరడానికి అహోరాత్రులు ఎంత కష్టపడ్డావు. ఆ కష్టానికి ప్రతిఫలం దొరికే రోజు వచ్చింది. డోంట్ గివ్ అప్. ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ గుడ్ ఇంప్రెషన్. ఆరంగేట్రం నుండే నీ అత్యద్భుతమైన ప్రదర్శన మొదలవ్వాలి. అప్పుడే ఇండియా తరపున ఆడే ప్రతీ మ్యాచ్ లో నీ స్థానం పదిలమవుతుంది. ఆ భయాన్ని వదిలేయ్. ధైర్యంగా ఆడు. ఆల్ ది బెస్ట్” అని ధైర్యం నూరిపోసాడు ప్రకాష్.

“సరే నాన్నా! తప్పకుండా. మీ కల నెరవేరుస్తాను. నేను ప్రాక్టీస్ కి వెళ్లాలి. అమ్మకు కూడా చెప్పు” అని ధైర్యంగానే చెప్పింది.

ఫోన్ పెట్టేయగానే మరల గడియారానికేసి చూసాడు ప్రకాష్. టైమ్ చాలా మందకొడిగా జరుగుతున్నట్టనిపించింది. సెకన్ ముల్లు కదలికలతో తన గతం కళ్ల ముందు కదలాడుతోంది.

★ ★ ★

“మీ అబ్బాయి ఎప్పుడు చూసినా బ్యాట్ పట్టుకుని ఆ గ్రౌండ్ లోనే కనపడుతున్నాడు. ఏమాత్రం చదువు మీద శ్రద్ధ చూపుతున్నట్టు లేదు. ఒకసారి చూసుకోండి” అన్నారు ఇంగ్లీష్ మాస్టారు అవధానులు గారు, విశ్వనాథంతో.

“ఏంటండీ విశ్వనాథం గారూ! మీరు తెలుగు పండితుడయ్యుండి మీ వాడిని క్రికెట్ స్టార్ చేద్దామనుకుంటున్నారా? మనకి ఆ ఛాన్స్ లు వచ్చేవా, పాడా! మీ వాడికి గట్టిగా చెప్పండి. అసలే టెన్త్ క్లాస్. ఫెయిల్ అయితే మీ పరువు ఏమౌతుంది?” అని హితబోధ చేసారు లెక్కల మాస్టారు శర్మ గారు.

స్కూల్ అయిపోయి కొడుకు కోసం ఎదురు చూస్తున్నాడు విశ్వనాథం. గంటయ్యింది, రెండు గంటలు దాటింది. ఇంకా రాలేదు. బాగా చీకటి పడ్డాక స్కూల్ బ్యాగ్ భుజాన వేసుకుని, చేత్తో బ్యాట్ ఊపుకుంటూ ఇంటిలోకి వచ్చాడు ప్రకాష్.

తోటి టీచర్లు అన్న మాటలు గుర్తుకు వచ్చి, కొడుకు జీవితం పాడైపోతోందని ఆవేదన చెందుతున్న విశ్వనాథానికి, ప్రకాష్ ఆలస్యంగా రావడం చూసి కోపం నషాళానికి అంటింది.

“ఇప్పటిదాకా ఏ రాచకార్యాలు వెలగబెట్టి వస్తున్నావు రా?” అని అడిగాడు విశ్వనాథం.

“నాన్నా! కంబైన్డ్ స్టడీస్ చేద్దామని ప్రసాద్ ఇంటికి వెళ్లాను” అని అన్నాడు ప్రకాష్.

ప్రకాష్ అబద్ధం చెబుతున్నాడని ఇంకా కోపం ఎక్కువైంది, విశ్వనాథానికి. ప్రకాష్ చేతిలో ఉన్న బ్యాట్ ను లాక్కుని బయటకు గిరాటు వేసేసి “ఛీ, నోర్మూయిరా! నోరు విప్పితే అబద్ధం. నీ గురించి అందరూ చెప్తుంటే వినలేక ఛస్తున్నాను. పరీక్షలు కూడా దగ్గర పడుతున్నాయి. ఈ రోజు నుంచీ క్రికెట్ అని ఊరేగావో, కాళ్లు విరగొట్టేస్తాను. ఒళ్లు దగ్గర



పెట్టుకుని చదువు. ఇక చదువు మీద శ్రద్ధ పెట్టు" అని గట్టిగా చీవాట్లు పెట్టాడు.

ప్రకాష్ ఉక్రోషం ఆపుకోలేకపోయాడు. "నాన్నా! నేను క్రికెట్ సెలక్షన్స్ కి వెళ్తాను. నాకు క్రికెట్ అంటే ప్రాణం" అని గట్టిగా అరిచాడు ప్రకాష్.

తండ్రీకొడుకుల మధ్య ఈ వాగ్వాదం ఎంతవరకూ వెళ్తుందోనని కంగారుపడిన రాజ్యలక్ష్మి "ఒరేయ్! ముందు చదువు మీద కాన్సన్ ట్రేట్ చెయ్యి. ముందు పబ్లిక్ ఎగ్జామ్స్ బాగా వ్రాయి. తర్వాత చూద్దాం" అని ప్రకాష్ కి సర్దిచెప్పి లోపలికి పంపించింది.

"నువ్వలా వాడిని గారం చెయ్యి. నీవల్లే వాడు ఇలా తయారవుతున్నాడు" అని రాజ్యలక్ష్మిని కసిరి తన రూమ్ లోకి వెళ్ళిపోయాడు.

కాఫీ తీసుకుని విశ్వనాథం వద్దకు వెళ్లింది రాజ్యలక్ష్మి. "చూడు రాజ్యం! వాడు ఇప్పుడు టెన్త్ క్లాస్. నా స్కూల్లో చదువుతూ వాడు పరీక్ష తప్పితే నా పరువేమౌతుంది. వాడు బాగా చదువుకుని మంచి ఉద్యోగం చేసుకుంటుంటే చూడాలని నా ఆశ. అయినా ఈ ఆటలు మనలాంటి వాళ్లకి అచ్చొచ్చేవా? వాడు ఈ క్రికెట్ మోజులో పడి వాడి ఫ్యూచర్ ఎక్కడ నాశనం చేసుకుంటాడేమోనని భయంగా ఉంది. నువ్వేమో వాడిని అన్నింటికీ వెనకేసుకుని వస్తున్నావు. నాకేమీ అర్థం కావట్లేదు రాజ్యం" అని ఆవేదనగా అన్నాడు విశ్వనాథం.

"వాడు మనకు ఒక్కగానొక్క పిల్లాడు. ఇద్దరం కోప్పడితే ఏమైపోతాడు? వాడికేమైనా అయితే తర్వాత బాధపడేది మనమే. వాడు చదువు సంగతి నేను చూస్తాను. వాడి అభిరుచి అదేనండీ, క్రికెట్ గురించి ఒకసారి మీరు ఆలోచించండి" అని చెప్పింది రాజ్యలక్ష్మి.

భార్య అన్న మాటలకి ఆలోచనలో పడ్డాడు విశ్వనాథం. "తను చెప్పిన దానిలోనూ నిజం

లేకపోలేదు. కానీ తమబోటి మధ్యతరగతి బడిపంతులకు ఆటలు కూడు పెడతాయా? వాడిని చూస్తే ఆటల వైపు మొగ్గు చూపుతున్నాడు. వాడి పయనం ఎటువైపో? ఏమో అంతా ఆ పైవాడి దయ" అని మనసులోనే పరిపరివిధముల ఆలోచించసాగాడు.

తండ్రి మీదున్న భయంతోనో, తల్లి సర్ది చెప్పిందన్న భరోసా తోనో ప్రకాష్ పదవతరగతి పరీక్షలు బాగా వ్రాసాడు. ఆ క్లాసులో అందరికన్నా మంచి మార్కులు తెచ్చుకున్నాడు. తన పరువు నిలబెట్టాడని పొంగిపోయాడు విశ్వనాథం. ప్రకాష్ కిష్టమైన స్వీట్స్, కేక్ లు తీసుకొచ్చాడు.

"చూసావురా! మనసు పెట్టి చదివితే నీ అంత టాపర్ లేడు. ఇలాగే నువ్వు చదివితే లైఫ్ లో చాలా మంచి పొజిషన్ లోకి వెళతావు. ఏమంటావు?" అని ఆనందంతో అడిగాడు విశ్వనాథం.

"నాన్నా! నేను ఇలాగే చదువుతాను గానీ మరో పదిరోజుల్లో మన స్టేట్ గ్రౌండ్ లో సెలక్షన్స్ ఉన్నాయి. నేను సెలక్ట్ అయ్యితే చదువు, క్రికెట్ రెండింటి మీద కాన్సన్ ట్రేట్ చేస్తాను. ఒకవేళ సెలక్ట్ కాకపోతే నువ్వు చెప్పినట్లే చదువుమీదే పూర్తిగా కాన్సన్ ట్రేట్ చేస్తాను" అన్నాడు ప్రకాష్.

మరల వినకూడదనుకున్న ఆ క్రికెట్ పేరు

వినబడగానే సైలెంట్ అయిపోయాడు. ఏం మాట్లాడాలో తెలియలేదు విశ్వనాథానికి. ఈలోగా రాజ్యలక్ష్మి "సరేరా కన్నా! నువ్వు చెప్పినట్టే చేద్దువుగానీ. నేను, నాన్న కూడా మాట్లాడుకున్నాం. నువ్వు తప్పకుండా సెలక్షన్స్ కి వెళుదువు గానీ!" అని భర్త తరపున తనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది.

ఇక చేసేదేమీలేక సెలక్షన్స్ కి ప్రకాష్ ని పంపించడానికి సిద్ధమయ్యాడు విశ్వనాథం. తనే స్వయంగా ట్రైన్ ఎక్కించి వచ్చాడు. కోచ్, ఫ్రెండ్సందరితో కలిసి సెలక్షన్స్ కి ఆనందంగా ప్రయాణమయ్యాడు ప్రకాష్.

సెలక్షన్స్ మొదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ నలుమూలల నుండి చాలామంది పార్టిసిపెంట్స్ వచ్చారు. జిల్లాల వారీగా సెలక్షన్స్ జరుగుతున్నాయి. బౌలర్స్, బ్యాట్సమెన్స్, ఆల్ రౌండర్స్, కీపర్స్ కేటగిరీలలో టెస్ట్ చేస్తున్నారు. ఇలా నాలుగు రౌండ్లు టెస్ట్ లు అయ్యిన



తర్వాత ఫైనల్ సెలక్షన్ లిస్ట్ ఎనౌన్స్ చేస్తారని మైకుల్లో అనౌన్స్ మెంట్ లు చేస్తున్నారు.

ప్రకాష్ ఆల్ రౌండర్ జాబితాలో ఉన్నాడు. మొదటిరౌండ్ అయ్యింది. సెలక్షన్ లిస్టులో ప్రకాష్ పేరు ఉంది. మరింత ప్రాక్టీస్ చేసాడు. రెండవ రౌండ్, మూడవ రౌండ్ కూడా పూర్తయ్యాయి. మైక్ లో నాలుగవ రౌండ్ కు

అర్హత సాధించిన వాళ్ల లిస్టు చదువుతున్నారు. ప్రకాష్ పేరు వినబడగానే ఎగిరి గంతేసాడు.

నాలుగవ రౌండ్ స్టార్ట్ అయ్యింది. స్టేట్ లో ఉన్న దిగ్గజ ఆటగాళ్లందరూ పోటీ పడుతున్నారు. అందరిలోనూ తన బెస్ట్ ఇవ్వడానికి ఎంతో చెమటోడ్చాడు. ఒక ఆటగాడిగా తను సెలక్టర్ల దృష్టిలో పడ్డాడనే అనుకున్నాడు ప్రకాష్. తనమీద తనకి కాన్ఫిడెన్స్ పెరిగింది. ఆంధ్ర జట్టుకు ఎంపికయ్యే ఫైనల్ లిస్ట్ అనౌన్స్ చదువుతున్నారు. ఈ సారి ప్రకాష్ పేరు వినబడలేదు. నిరుత్సాహంతో కూలబడిపోయాడు. కాసేపు ఏం చేయాలో అర్థం కాలేదు.

కోచ్ వచ్చి ప్రకాష్ భుజం మీద చేయి వేసాడు. "ఏంటి సార్! నేను బాగా ఆడలేదా?" అని నీరసంగా అడిగాడు.

"లేదు ప్రకాష్. ఈ రోజు నీ బెస్ట్ ఇచ్చావు. నేను కూడా అబ్జర్వ్ చేసాను కదా!" అన్నాడు కోచ్ మాధవ్.

"మరి ఇలా జరిగిందేంటి సార్! నాకన్నా లో లెవెల్ పెర్ఫార్మ్ చేసిన వాళ్లని సెలెక్ట్ చేసారు. ఒక్కసారి సెలక్టర్లను అడుగుదామా సార్?" అని అడిగాడు ప్రకాష్.

"ఉపయోగముండదు ప్రకాష్. ఒక్కసారి సెలక్షన్స్ అయ్యిపోయిన తర్వాత మనమేమిడిగినా


రెస్పాండ్ ఉండదు" అని చెప్పాడు మాధవ్.

"ప్లీజ్ సార్! నాకోసం ఒక్కసారి అడగి చూడండి సార్" అని ప్రాధేయపడ్డాడు ప్రకాష్.

ప్రకాష్ ఆవేదనను అర్థం చేసుకున్న మాధవ్ సెలక్టర్లను కలిసాడు. "చెప్పాను కదా ప్రకాష్! ఏం ప్రయోజనం ఉండదని. నీ గురించి గట్టిగా అడిగాను. వాళ్ల సెలక్షన్స్ లో రహస్యంగా చాలా కోణాలలో అబ్జర్వ్ చేస్తారుట. ఒక్క షాట్ లే కాదు, టెక్నిక్, స్టైల్ ఇలా అన్నింట్లోనూ బెస్ట్ అన్నవాళలనే సెలెక్ట్ చేస్తారుట. పద. అధైర్యపడకు. తర్వాత సెలక్షన్స్ లలో చూద్దాం" అని ఊరడించాడు మాధవ్.

ఇక చేసేదేమీలేక తిరుగు ప్రయాణమయ్యాడు ప్రకాష్.

ఇంటికి రాగానే ప్రకాష్ ముభావంగా ఉండడం గమనించారు రాజ్యలక్ష్మి, విశ్వనాథంలు. పరిస్థితి అంతా అర్థమయ్యింది. ఇప్పుడు మాట్లాడించకపోతే వాడు ఏమైపోతాడో అని "ఏరా ప్రకాష్, ఏమయ్యింది?" అని అడిగింది





రాజ్యలక్ష్మి.

తల్లి అలా అడిగేసరికి బిగబెట్టుకున్న కన్నీరు ఒక్కసారిగా లావాలా పెల్లుబికింది. ఇక బాధను దిగమింగలేకపోయాడు. తల్లి ఒళ్లో తల పెట్టుకుని వెక్కి, వెక్కి ఏడ్చాడు. "అసలు ఏం జరిగిందో చెప్పు నాన్నా!"

అని ఆప్యాయంగా అడిగింది రాజ్యలక్ష్మి.

"అమ్మా! నేను బాగానే పెర్ ఫార్మెన్స్ చేసానమ్మా! ఏం జరిగిందో ఏమో తెలియదు. నన్ను సెలెక్ట్ చేయలేదు. నాకన్నా బాగా ఆడని వాళ్లని కూడా సెలెక్ట్ చేసారు" అన్నాడు బాధగా.

"చెప్పాను కదరా! ఈ ఆటలు మనకు అబ్బవని. ఏదో కాసేపు టైం పాస్ కి అయితే ఫర్వాలేదు కానీ గొప్ప ప్లేయర్లు అవ్వలేమురా! ఇండియన్ టీమ్ లో సెలెక్ట్ కావాలంటే టాలెంట్ ఉంటే చాలదు. చాలా కారణాలుంటాయి. ఎన్నో రాజకీయాలు కూడా ఇందులో పాత్రధారులవుతాయి. చిన్నపిల్లవాడివి, నీకు చెబితే అర్థం కాదు. నీ కోరికను కాదనలేక సెలక్షన్స్ కి పంపాను. ఇప్పటికైనా తెలిసిందా? మన వంశపారంపర్యంగా ఆ దేవుడు మనకు చదువుకునే బ్రెయిన్ ఇచ్చాడు. కాబట్టి ఇకనైనా చదువు మీద శ్రద్ధ పెట్టు. లైఫ్ లో మంచి పొజిషన్ కి వెళ్తావు. అందుకు నాదీ గ్యారంటీ" అని చెప్పాడు విశ్వనాథం.

తండ్రి చెప్పిన దానిలో కూడా నిజం లేకపోలేదని అనుకున్నాడు ప్రకాష్. ఆ రోజు రాత్రంతా బాగా ఆలోచించాడు. ఎప్పుడూ లేని మానసిక సంఘర్షణ పడ్డాడు. తనకు తాను సర్దిచెప్పుకున్నాడు. ఇక ఒక నిర్ణయానికి వచ్చాడు.

తర్వాత రోజు నుండీ తన తండ్రి చెప్పినట్టు చదువు మీద శ్రద్ధ పెట్టాడు. ఇంటర్ మంచి మార్కులతో పాసయ్యాడు. ఐఐటి లో మెరిట్ ర్యాంక్ తెచ్చుకుని ఐఐటి చెన్నై లో తనకిష్టమైన మెకానికల్ ఇంజినీరింగ్ చేసాడు. ముంబయి లో మంచి కంపెనీలో చెప్పుకోదగ్గ శాలరీతో ఉద్యోగం సంపాదించాడు.

కొడుకు మంచి పొజిషన్ లోకి వచ్చాడని మంచి సంబంధం చూసి సంధ్య అనే అమ్మాయితో పెళ్లి జరిపించారు.

ప్రకాష్ పెళ్లికి తన చిన్ననాటి స్నేహితులందరినీ పిలిచాడు. స్కూల్, ఇంటర్, ఇంజినీరింగ్ ఇలా పేరు పేరునా ఫ్రెండ్సందరినీ తన పెళ్లికి ఆహ్వానించాడు. చాలాకాలం తర్వాత ఫ్రెడ్సందరినీ కలవచ్చని దాదాపు అందరూ వచ్చారు. ఒకరుకొకరు విష్ చేసుకున్నారు. ఎవరెవరు ఏ ఏ పొజిషన్లలో ఉన్నదీ చెప్పుకున్నారు. ఒకరి ఉన్నతిని ఒకరు తెలుసుకుని ఆనందపడ్డారు.

ఫ్రెండ్సందరికీ ఆరోజు ప్రకాష్ బ్యాచిలర్స్ పార్టీ ఏర్పాటు చేసాడు. మంచి బార్ అండ్ రెస్టారెంట్ లో పార్టీ ఇచ్చాడు. తాగిన వాళ్లు తాగుతున్నారు. తిన్న వాళ్లు తింటున్నారు. అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. డిజె లోంచి వచ్చే మాస్ పాటలకు అనుగుణంగా డ్యాన్స్ చేస్తున్నారు. మత్తెక్కి ఊగుతున్నారు.

ఇంతలో ఒక్కసారిగా డిజె సౌండ్ ఆగిపోయింది. అందరూ డ్యాన్స్ ఆపి ఏమయ్యిందా అని చూస్తున్నారు. ప్రకాష్ మైక్ అందుకున్నాడు.

"డియర్ ఫ్రెండ్స్! నా ఆహ్వానం మేరకు నా పెళ్లికి వచ్చిన మీ అందరికీ థాంక్స్. మరల మనం ఇన్నాళ్లకి ఇక్కడ ఇలా కలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకోవడం, ఇట్స్ ఏ వండర్ ఫుల్ మూమెంట్! మీరు నా పెళ్లికి అందరూ వచ్చి మంచి గిఫ్ట్ ఇచ్చారు. థాంక్స్ వన్స్ ఎగైన్. మీరు కూడా మన చిన్నప్పటి నుండి జరిగిన సంఘటనలను చెబితే విని ఎంజాయ్ చేద్దాం. ముందు నాతోనే స్టార్ట్ చేద్దాం" అని చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నాడు ప్రకాష్.

అలా ఫ్రెడ్సందరూ, ఒకరి తర్వాత ఒకరు తమతమ బాల్య స్మృతులను, చిన్ననాటి మధురానుభూతులను పంచుకున్నారు. ఇక ఇప్పుడు ప్రకాష్ స్కూల్ మేట్, బెస్ట్ ఫ్రెండ్ రోహిత్ వంతు వచ్చింది.

ఇప్పుడు నా బెస్ట్ ఫ్రెండ్, మీ అందరికీ తెలుసు, ఇండియన్ క్రికెటర్ రోహిత్ మాట్లాడుతాడు అని మైక్ రోహిత్ కి అందజేసాడు.

# ఉగాది పోటీ విజేతల కథలు



"గుడ్ ఈవినింగ్ ఫ్రెండ్స్! ప్రకాష్, నేను బెస్ట్ ఫ్రెండ్స్. ఎంత బెస్ట్ అంటే ఏ పనైనా అది మంచిదైనా, చెడ్డదైనా కలిసి చేయాల్సిందే. ఎవరు మెచ్చుకున్నా, ఎవరు తిట్టినా ఇద్దరినీ కలిపి అనాల్సిందే! ఒకే ఫుడ్, ఒకే బెడ్ లా ఉండేవాళ్లం. అందుకే చిన్నప్పుడే ఇద్దరం ఒకే కెరీర్ ఎంచుకున్నాం.

ఇద్దరం ఒకేరోజు క్రికెట్ ఆడడం స్టార్ట్ చేసాం. ఇద్దరం పోటాపోటీగా ప్రాక్టీస్ చేసేవాళ్లం. అంతే స్పోర్టివ్ గా ఆడేవాళ్లం. ఇంకా చెప్పాలంటే నాకన్నా ప్రకాషే బాగా ఆడేవాడు. ఆ ఆడే విధానం, స్టైల్ నాకు భలే నచ్చేవి. తనని చూసి నేను చాలా షాట్లు ఆడడం నేర్చుకున్నాను. అసలు నాకన్నా ముందే తనే క్రికెట్ స్టార్ అవ్వాలి. కానీ ఆరోజు సెలక్షన్స్ లో విశ్వనాథ్ అంకుల్ ఇంటర్ ఫియర్ అవ్వకపోయుంటే......" అని నాలుక కరుచుకున్నాడు మందు బాగా ఎక్కువైన రోహిత్. స్టేజీ దిగిపోయాడు.

స్టేజీ దిగగానే రోహిత్ ని పక్కకు తీసుకెళ్లాడు ప్రకాష్. "ఆరోజు, సెలక్షన్స్ రోజు ఏం జరిగిందో చెప్పు. లేకపోతే నామీద ఒట్టు" అని తలపై రోహిత్ చెయ్యి వేయించుకున్నాడు.

"చెప్తానురా! ఆరోజు మనందరం సెలక్షన్స్ కి బయలుదేరిన తర్వాత మీ నాన్నగారు కూడా బయలుదేరారు. కోచ్ మాధవ్ గారిని నీకు తెలియకుండా కలిసారు. అటువైపు వెళ్తున్న నేను వాళ్లకి తెలియకుండా వాళ్ల మాటలని విన్నాను.

'సార్! నేను ప్రకాష్ నాన్నని' అన్నాడు విశ్వనాథం.

'హో, కంగ్రాట్స్ సార్! మీ వాడు గ్యారంటీగా సెలెక్ట్ అవుతాడు' అన్నాడు మాధవ్.

'అదే సార్, నా భయమంతా! ఈ ఆటల్లో పడి వాడి ఫ్యూచర్ ఎక్కడ పోగొట్టుకుంటాడో అని' అన్నాడు విశ్వనాథం.

'అదేంటి సార్, అలా అంటున్నారు? అంత టాలెంట్ ఉన్న వాడిని ఎంకరేజ్ చేయాలి. వాడు సెలెక్ట్ అయ్యి ఇండియన్ టీమ్ తరుపున ఆడితే వాడికి ఎంత క్రేజ్, ఎంత ఫ్యూచర్ ఉంటుంది' అన్నాడు మాధవ్.

'అలా ఎక్కువ కాలం ఆడితే బాగానే ఉంటుంది. ఇప్పుడు స్టేట్స్ కి సెలక్ట్ అవుతాడు. తర్వాత నేషనల్స్ కి సెలక్ట్ కావాలిగా? సెలక్ట్ అవుతాడని గ్యారంటీ లేదు. ఒకవేళ సెలక్ట్ అయ్యినా అక్కడ నెగ్గుకొస్తాడని చెప్పలేం. ఎంతమంది గొప్ప క్రికెటర్లు ఇంటర్నేషనల్ మ్యాచ్ లలో ఆడలేక, చతికలపడి వాళ్ల ఫ్యూచర్ ని పోగొట్టుకున్నారు. దిగ్గజ గవాస్కర్ కొడుకు అయ్యుండి రోహన్ గవాస్కార్ ఆ స్థాయిలో రాణించకలిగాడా? ప్లీజ్ సార్. మాదొక మధ్య తరగతి కుటుంబం. మా వాడు బాగా చదువుకుని మంచి ఉద్యోగం చేస్తూ ఉంటే చూడాలని ఉంది. మీరే ఎలాగో వాడిని ఈ సెలక్షన్స్ నుండి తప్పుకునేటట్టు చేయాలి' అని మాధవ్ గారు ఎంత చెప్తున్నా వినకుండా ఆయన దగ్గర నుండి మాట తీసుకున్నారు మీ నాన్నగారు.

ఆ తర్వాత సెలక్టర్లు మన జిల్లా తరుపున లిస్ట్ సెలెక్ట్ చేసి అందులో ఫైనల్ చేయమని మాధవ్ గారిని అడిగారు. మీ నాన్నగారికి ఇచ్చిన మాట కోసం నాటకమాడి నిన్ను లేకుండా చేసారు. ఒకవిధంగా మనిద్దరం సెలెక్ట్ అయ్యాం రా! ఐ యామ్ వెరీ సారీ!" అని జరిగినదంతా చెప్పాడు రోహిత్.

అది విన్న తర్వాత సైలెంట్ అయ్యిపోయాడు ప్రకాష్. పెళ్లి తంతు కానిచ్చేసాడు.

పెళ్లి హడావుడి అవ్వగానే ఒకరోజు పార్క్ లో వాకింగ్ చేస్తున్న విశ్వనాథాన్ని ఏకాంతంగా కలిసాడు ప్రకాష్.

"నాన్నా! మీతో కొంచెం పర్సనల్ గా మాట్లాడాలి" అన్నాడు ప్రకాష్.

"చెప్పురా! నా దగ్గర నీకు మొహమాటమెందుకు?" అని అన్నాడు విశ్వనాథం.

"ఆరోజు నన్ను సెలక్షన్స్ కి పంపినట్టే పంపి, సెలక్ట్ కాకుండా ఎందుకు చేసారు నాన్నా?" అని బాధగా



అడిగాడు ప్రకాష్.

ఎప్పుడో పది, పన్నెండేళ్ల క్రితం జరిగిన సంఘటన, మరలా ఇప్పుడు ఎందుకు గుర్తుకు వచ్చింది, అయినా ఆ విషయం వీడికి ఎలా తెలిసింది అని ఆశ్చర్యపోయాడు విశ్వనాథం.

అయినా సముదాయించుకుని "అవున్రా! నీ మంచి కోసమే చేసాను. ఈరోజు నువ్వు ఉన్న పొజిషన్లో నిన్నిలా చూద్దామనే చేసాను" అని అన్నాడు విశ్వనాథం.

"నాన్నా! క్రికెటర్ అవ్వుదామని నేను ఎన్నో కలలు కన్నాను నాన్నా! కానీ నాకు తెలియకుండానే మీరు ఆ కలలు మరల రానీయకుండా చేసారు. మీరు చాలా గ్రేట్ నాన్నా!" అని ఆవేదనతో అన్నాడు ప్రకాష్.

"ఒరేయ్! ఇప్పుడు నీకేం తక్కువ. మంచి ఉద్యోగం, హోదా అన్నీ ఉన్నాయి. ఆ రోజుల్లో క్రికెటర్ గా ఇవన్నీ ఉండేవో లేవో తెలియదు. ఇప్పుడంటే క్రికెట్ కి బాగా క్రేజ్ పెరిగింది. ఆడితే ఇంటర్నేషనల్ లెవెల్లో ఆడడం, లేకపోతే ఐపియల్ లో ఆడడం, లేదంటే ఎంపైర్ గానో, కామెంటేటర్ గానో బాగానే ఉంది. కానీ అప్పట్లో ఇంత ఫేమ్ ఉండేదా? అప్పుడు కూడా ఇలాగ ఉండుంటే నేను ఇంకోలా ఆలోచించేవాడిని. అప్పుడు నాకు ఆటల మీద అంత సదభిప్రాయం లేదు. అందుకే అందరి తండ్రుల్లాగే నేను కూడా ఆలోచించాను. నా కొడుకుని స్థిరమైన ఉద్యోగంలో చూడాలనుకున్నాను. నేను చేసింది తప్పా?" అని అడిగాడు విశ్వనాథం.

తన తండ్రి చెప్పిన దానిలోనూ తప్పు లేదనిపించింది ప్రకాష్ కి. "నాన్నా! ఆరోజు ఉన్న పరిస్థితులననుసరించి మీరు ఒక తండ్రిగా అలాగ ఆలోచించారు. అయ్యిందేదో అయ్యింది. కానీ ఈ రోజు నేను ఒక తండ్రిగా నాకు నేనే ఒక ఛాలెంజ్ తీసుకుంటున్నాను. నాకు పుట్టబోయేది కొడుకైనా, కూతురైనా ఒక మంచి క్రికెటర్ గా చేస్తాను. ఏదో డబ్బుల కోసమో, ఫేమ్ కోసమో కాదు. నేను దరి చేరలేని గమ్యాన్ని నా వంశాకురాన్ని చేరుస్తాను. ఈ సారైనా కాదనకండి నాన్నా! " అని ఆవేశంగా అన్నాడు ప్రకాష్.

అప్పుడు తను చేసింది మంచో, చెడో తెలియదు కానీ ఇప్పుడు మాత్రం ప్రకాష్ చేసేది మంచనిపించి మనస్ఫూర్తిగా ప్రకాష్ నిర్ణయాన్ని స్వాగతించాడు విశ్వనాథం.

ఇది జరిగి ఇరవై ఏళ్లు కావస్తోంది. ఈ ఇరవై ఏళ్లల్లో కాలగమనంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రకాష్ కి ఆడపిల్ల పుట్టింది. సుచరిత అని పేరు పెట్టాడు. తనకి ఐదేళ్లు నిండగానే రెగ్యులర్ చదువుతో పాటు క్రికెట్ ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టించాడు. తన కూతురికి ఏమాత్రం స్ట్రెస్ లేకుండా రెండింటినీ బ్యాలెన్స్ చేయడం నేర్పాడు. తెల్లవారుజామున, సాయంకాలం తనే స్వయంగా కూతురిని స్టేడియం దగ్గర దింపుతున్నాడు. సుచరిత ప్రాక్టీస్ చేస్తున్నంత సేపూ అక్కడే ఉండి చూస్తున్నాడు. దెబ్బలు తగిలితే దగ్గరుండి ఓదార్చాడు. కానీ క్రికెటర్ అవ్వాలనే లక్ష్యాన్ని చేరాలని ఎప్పుడూ గుర్తు చేస్తూ ఉన్నాడు.

సుచరిత అండర్ 16 కి సెలెక్ట్ అయ్యింది. ఈ రోజు తనకిది ఇంటర్నేషనల్ లెవెల్లో మొదటి మ్యాచ్. అదికూడా చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ మీద.

★ ★ ★

"ఏవండీ! ఏమి ఆలోచిస్తున్నారు? మ్యాచ్ స్టార్ట్ అయ్యింది" అన్న సంధ్య మాటలకి గతం నుండి బయటకు వచ్చాడు ప్రకాష్.

మ్యాచ్ స్టార్ట్ అయ్యింది. టాస్ నెగ్గి ఇండియా బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి పవర్ ప్లే ఆరు ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 38 పరుగులు చేసారు. నెట్ రన్ రేట్ పెరగాలి. ఏడవ ఓవర్ మొదలైంది. ఫాస్ట్ బౌలర్ నస్రీమ్ బౌలింగ్ చేస్తోంది. ఫస్ట్ బాల్ ఏర్కర్ వేసింది. ఇండియా బ్యాట్స్ ఉమెన్ దీపికా రాజ్ బౌల్డ్. స్క్రీన్ మీద ప్రస్తుతం ఇండియా స్కోర్, నాలుగు వికెట్ల నష్టానికి 38 పరుగులు.

పాకిస్తాన్ శిబిరంలో ఆనందం వెల్లివిరుస్తోంది. "ది ఇండియన్ బెస్ట్ ఆల్ రౌండర్ సుచరిత ప్రకాష్ ఎంటర్ ఇంటూ ది ఎటాక్ !" అని కామెంటేటర్స్ చెబుతూంటే సుచరిత క్రీజ్ లోకి అడుగు పెట్టింది. నస్రీమ్ వేసిన రెండవ బాల్ నేరుగా సుచరిత ప్యాడ్ కి తగిలింది. పాకిస్తాన్ ప్లేయర్లందరూ ఎల్ బి డబ్ల్యూ కి అప్పీల్ చేసారు. ఎంపైర్ నాటౌట్ గా ప్రకటించింది. పాకిస్తాన్ డి ఆర్ ఎస్



కోరుకున్నారు. థర్డ్ ఎంపైర్ కూడా నాటౌట్ గా ప్రకటించారు.

ఆ నిర్ణయంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, ప్రకాష్ తో సహా. సుచరిత తన సహచర్య బ్యాట్స్ ఉమెన్ కెప్టెన్ సారా మంజ్రేకర్ తో కలిసి నెమ్మదిగా ఆడుతుంది. ఇద్దరూ క్రీజులో నిలదొక్కుకున్న తర్వాత మెల్లిగా భారీ షాట్ లు ఆడడం మొదలు పెట్టారు. ఇద్దరూ కలిసి ఐదవ వికెట్ కి ఎనభై నాలుగు పరుగుల భాగస్వామ్యం చేసారు.

పదహారవ ఓవర్లో పాకిస్తాన్ స్పిన్నర్ తస్లీమా వేసిన బంతిని భారీ షాట్ ఆడబోయి బౌండరీ లైన్లో క్యాచ్ గా వెనుదిరిగింది కెప్టెన్ సారా. అప్పుడు సారా వ్యక్తిగత స్కోర్ 43. ప్రస్తుతం ఇండియా స్కోర్, పదహారు ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 122 పరుగులు. క్రీజ్ లో సుచరిత ప్రకాష్ 39 పరుగులతో ఉంది.

ఇప్పుడు సుచరిత కి మరో ఆల్ రౌండర్ సాక్షి గంగూలీ జతకూడింది. ఇక నాలుగు ఓవర్లే ఉండడంతో ధాటిగా ఆడడం మొదలుపెట్టారు. పద్దెనిమిదో ఓవర్లో తన డెబ్యూ మ్యాచ్ లో హాఫ్ సెంచరీ నమోదు చేసింది సుచరిత. ఇరవయ్యో ఓవర్లో భారీ షాట్ ఆడబోయి 58 పరుగుల వద్ద ఔటయ్యింది సుచరిత. నిర్ణీత ఇరవై ఓవర్లు ముగిసే సమయానికి ఇండియా స్కోర్, ఎనిమిది వికెట్ల నష్టానికి 164 పరుగులు. పాకిస్తాన్ ముంగిట భారీ లక్ష్యాన్ని ఉంచింది ఇండియా.

పాకిస్తాన్ ఇన్నింగ్స్ మొదలయ్యింది. మొదటి ఓవర్లోనే పాకిస్తాన్ కి ఎదురు దెబ్బ తగిలింది. ఇండియన్ ఫాస్ట్ బౌలర్ నేహా జడేజా వేసిన బంతికి పాకిస్తాన్ ఓపెనర్ షహిదా అన్వర్ క్లీన్ బౌల్డ్. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా పాకిస్తాన్ బ్యాట్ ఉమెన్స్ ఇన్నింగ్స్ ని ఒక గాడిలో పెట్టడానికి ప్రయత్నించారు. మొదటి పవర్ ప్లే ఆరు ఓవర్లు ముగిసే సమయానికి పాకిస్తాన్ స్కోర్, ఒక వికెట్ నష్టానికి 43 పరుగులతో పటిష్టమైన స్థితిలో ఉంది.

ఏడవ ఓవర్ ను కెప్టెన్ సారా, ఆల్ రౌండర్ సుచరిత కు అప్పజెప్పింది. ఫస్ట్ బాల్ ఫోర్, సెకండ్ బాల్ ఫోర్. ఇండియా ప్లేయర్స్ లో ఆందోళన మొదలయ్యి చర్చలు జరుపుకున్నారు. సుచరిత మూడవ బాల్ గూగ్లీ వేసింది. పాకిస్తాన్ బ్యాట్స్ ఉమెన్ క్లీన్ బౌల్డ్. ఒక్కసారిగా ఇండియా ప్లేయర్లలోనూ, అభిమానుల్లోనూ తెలియని ఉత్సాహం వచ్చింది. అదే ఊపుతో నాలుగవ బాల్ ఏర్కర్ వేసింది. మళ్లీ క్లీన్ బౌల్డ్. వరుసగా రెండు వికెట్లు తీయడంతో ఇండియా శిబిరంలో ఆనందం ఉరకలు వేసింది.

ఇక ఇండియా బౌలర్లు వెనుదిరిగి చూడలేదు. క్రమ ఇంటర్వెల్స్ లో వికెట్లు పడగొట్టి పద్దెనిమిది ఓవర్లు పూర్తికాకుండానే 134 పరుగులకు పాకిస్తాన్ ను ఆలౌట్ చేసింది. ఇండియా శిబిరంలో విజయోత్సాహం తొణికిసలాడింది.

మ్యాచ్ అయ్యిన తర్వాత విన్నింగ్ సెరిమొనీ జరుగుతోంది. కామెంటేటర్ “టుడే క్వీన్ ఆఫ్ ది డే, ఉమెన్ ఆఫ్ ది మ్యాచ్, సుచరిత ప్రకాష్. షీ ప్లేయిడ్ వెరీ వెల్ విత్ బ్యాట్ , ది అన్ బీటబుల్ ఆఫ్ సెంచరీ అండ్ విత్ బాల్, షీ మేక్ ది మిరకల్ విత్ స్మార్ట్ ఫిగర్స్ 3 ఫర్ 22 ఇన్ హెర్ డెబ్యూ మ్యాచ్” అని ఎనౌన్స్ మెంట్ చేసాడు.

ఆ మాట వినగానే తన ధ్యేయం, తన తపన, తన శ్రమ వృధా అవ్వలేదనుకున్నాడు. అంతా ఆలోచిస్తుంటే తనే ఇంటర్నేషనల్ లో ఇండియా తరుపున ఆడుతున్నట్టుంది. తనే స్వయంగా ఆ అవార్డు తీసుకున్నట్టుంది. తన కూతురు తనకు, తను కన్న కలలకు విలువైన బహుమానం ఇచ్చి నిజమైన విజేతగా నిలిచిందని ఆనందభాష్పాలు రాల్చాడు.

★★★★★ సమాప్తం ★★★★★

## “కొత్త సీరియల్..”




### “నైటింగేల్”

**జీవితాన్ని జీవించనివ్వండి**

తన వాళ్ళ కోసం , తన చుట్టూ ఉన్న వాళ్ళ కోసం జీవితాన్నే త్యాగం చేసిన ఓ త్యాగమూర్తి వాస్తవ కధ

“త్వరలో...”



### “చరమాంకం”

“త్వరలో...”



# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక




## ఎపిసోడ్ –2 "తెగులు " మహా సభలు

కాలం ఎవ్వరికోసం ఆగదు . ఇట్టె ఏడాది గడిచి పోయింది, మళ్ళీ చలికాలం రానే వచ్చింది, దానితో పాటే మన అంజనేయులు కూడా ఊరిలోకి దిగబడ్డాడు. షరామాములుగానే ఉళ్ళోని పని పాటాలేని కుర్రకారందరూ అంజనేయులు చుట్టూ చేరారు. క్రిందటి సారి దాదాపు జైలు గుమ్మం దాకా వెళ్లి వచ్చినా వాళ్లకు బుద్ధి రాలేదు.

"అన్నా కిందటి సారి మనల్ని ఎమ్మెల్యే మోసం చేసాడు" ఓ తమ్ముడి ఆవేదన

"అవునన్నా, వాడి వల్లే మనం మునిగిపోయాము' ఇంకో తమ్ముడి ఆక్రోశం

ఆ మాటలకు తెగి ఫీలయిపోయాడు మనవాడు

ఉన్నది పోయింది, ఉంచుకున్నది పోయింది "అన్నట్టు రూపాయి మిగలక పోగా కేసుల నుంచి బయట పడటానికి అప్పటిదాకా సంపాదించిన నాలుగురాళ్ళు కరిగిపోయాయి అని అంజనేయలు తెగ బాధపడిపోయాడు . అందుకనే ఈసారి కాసినోలు, కోడిపందాల జోలికి వెళ్ళకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాడు ఆంజనేయులు

ఆంజనేయులు నిర్ణయించుకున్నాడు అన్నమాటే గాని, మనోడు కుదురుగా కూర్చోలేడు కదా. అసలే పేరుకు తగ్గట్టు ఆంజ నేయులు యి ఆపై మిస్టర్ లూలు కదా

ఒక రాత్రంతా నిద్దర పోకుండా తెగ ఆలోచించి పారేసాడు ఆంజనేయులు. మధ్య మధ్యలో ఆలోచనలు రాకపోవటంతో తనమట్టి బుర్రను నాలు గైదు సార్లు గోడకేసి కొట్టుకున్నాడు . ఇంకా ఎక్కువ కొట్టుకుంటే బుర్ర పగిలి మట్టి బయటకు వస్తుందని భయపడి తల మీద తడి గుడ్డువేసు కుని మళ్ళీ ఆలోచించాడు. చివరకి మెరుపు లాంటి ఆలోచన వచ్చింది. వెంటనే అమెరికాలో వున్న తమ తెలుగు సమాఖ్య వాళ్ళకు ఫోన్ చేసి విషయం చెప్పి

# ధారావాహిక



సాయం చెయ్యలని కోరాడు. అటు వైపు నుంచి భరోసా దొరికిందో ఏమో, దుప్పటి కప్పుకుని ప్రశాంతంగా నిద్రపోయాడు.

★★★

మర్నాడు తన కోతి మూక గ్యాంగ్ (ఇది ఊళ్ళో వాళ్ళు పెట్టిన పేరు) కి ఏమి చెయ్యాలో వివరంగా చెప్పాడు. అంతా విన్న తరువాత గ్యాంగ్ లోని వాళ్ళందరూ నిరుత్సాహంతో మొఖాలు వేలాడేశారు.

"అన్నా మనలో ఎవడికి తెలుగు సరిగ్గారాదు, ఇంక తెలుగు మహాసభలు ఏం నిర్వహిస్తాము గుంపులో ఓబాల మేధావి అనుమానం లేవనెత్తాడు

"అలా అనుకుంటే నాకు మాత్రం వచ్చా ఏమిటి . మనమందరం ఇంటర్లో సెకండ్ లాంగ్వేజ్ సంస్కృతం తీసుకున్న వాళ్ళమేగా " అనునయంగా చెప్పాడు అంజినేయుడు

"అలా అయితే సంస్కృత మహాసభలు నిర్వహిద్దాం .. "ఇంకో సగం తల నెరిసిన మేధావి ఓ ఉచిత సలహా ఇచ్చాడు

సంస్కృతం అంటే, మనం మాట్లాడుకునే నీ..., నా... ,కాదు, విసర్గలు , అనుస్వరాలు , విభక్తులు అంటూ బోలేడన్ని అర్ధం కాని విషయాలు ఉంటాయి .అయినా మనం సంస్మతం చదివింది ఇంగ్లీషులో కదా , ఇంక ఎవడికి వచ్చు సంస్కృతం,అసలు విషయం బయటకు చెప్పాడు మరో , కుర్రకుంక

.ఇలా వూరుకుంటే తలా ఒక సలహా ఇస్తారని, తాంబూలాలు ఇచ్చాము తన్నుకు చావండి అన్నట్టు "ఉష్, తెలుగు మహాసభలు నిర్వ హించటానికి నిర్ణయించేసాం, ఎవరెవరిని , పిలవాలో అది చెప్పండి చాలు "అన్నాడు ఆంజనేయులు

"అన్నా, అసలు ఇది మనకు తెలియని సబ్జెక్ట్ ఒక పని చేద్దాం, మన ఊరి స్కూల్లో తెలుగు మాష్టారి ణి అడుగుదాం, ఆయనైతే మంచి సహా ఇస్తాడు" అన్నాడో గుంపులో గోవిందం.

ఆంజనేయులకు ఆ సలహా నచ్చడంతో వెంటనే అందరూ తెలుగు మాస్టారి ముందు వాలి పోయారు .

తెలుగు మాష్టారు వాళ్ళను చూసి మొదట బెదిరిపోయినా , తరువాత విషయం తెలుసుకుని, అంజనేయులుకి ఇంత మంచి బుద్ధి ఎప్పుడు వచ్చిందా అని ఒకింత ఆశ్చర్యపోయారు. ఏదైతేనే ఒక మంచి పని చేస్తున్నారని సంతోషిస్తూ తనకు తోచిన సలహాలు, ఎవరెవర్ని పిలవాలో కవులు, రచయతల లిస్టు ఇచ్చాడు.

ఆ లిస్టు చూసిన మన అంజనేయులు ఆముదం తాగిన మొఖం పెట్టాడు .

తనకు ఉపయోగం లేకుండా ఆంజనేయులు ఏపని చెయ్యడని అక్కడ వున్న అందరికీ తెలుసు. ఆంజనేయులు ఏమంటాడా అని అందరూ ఎదరు చూసారు.

" ఎమన్నా ఈ పేర్లు ఏవి నీకు ఏ మాత్రం నచ్చ లేదా " ఆంజనేయులి మనసు ఎరిగిన అనుచరుడు ఒకడు

" మాష్టారు వెప్పినట్టు చేస్తే మనకు ఆయాసం తప్ప ఏమి మిగలదు . " అన్జనేయులి మనసులో మాట బయటకు అనేసాడు మరొకడు

నిజమే మనం మాష్టారు చెప్పినట్లు చేస్తే రూపాయి కూడా మిగలదు , నేను చెప్పినట్లు చెయ్యండి " అంటూ కర్తవ్యం, బోధించాడు

"తెలుగు" మహాసభలలో పాల్గొనే వాళ్ళందరి దగ్గ రిజిస్ట్రేషన్ ఎప్రుతో ఓ వెయ్యి రూపాయలు వాసులు చెయ్యాలని నిర్ణయించారు . ఎవర తిండి తిప్పలు వాళ్ళే చూసుకోవాలి .

సభ నిర్వహించటానికి ఓ ప్రముఖ యాంకర్ ని పిలవటానికి నిర్ణయించారు. ముఖ్య అతిధులుగా ఓ ప్రముఖ హీరో, హీరయిన్, అదీ ఆంజనేయులు వర్గం వాళ్ళను పిలవాలని డిసైడ్ అయ్యారు. జిల్లా జడ్జి ,కలక్టరు ,ఎస్పీని కూడా లిస్టులో చేర్చారు. ఎందుకంటే ప్రభుత్వం నుండి అనుమతి రావాలంటే వాళ్ళే ముఖ్యం కాబట్టి .ఎటూ ఎమ్ఎల్యే తో గొడవ అయ్యింది కాబట్టి, ఎంపి ని పిలవాలని కూడా అనుకున్నారు. సభాధ్యక్షుడిగా, తెలుగు రాకపోయినా తెలుగుమీద

# ధారావాహిక



మమకారంతో , ఎవరు ఏ సభకు పిలిచినా పిలవక పోయినా చూరు పట్టుకు వేలాడే ఓ పని పాటా లేని పెద్దమనిషిని పిలిచారు .

ఆంజనేయులు అభిప్రాయాలకు అందరూ ఓటు వెయ్యటంతో చకచకా పనులన్నీ జరిగిపోయాయి. డబ్బు ఉండాలే కాని ప్రతి రోజు పండగే .ఆహ్వాన పత్రికల దగ్గర నుంచి, అతిధులకు వపతి సౌకర్యాలు , సభాప్రాంగణం ఏర్పాటు..మహా సభల గురించి ప్రముఖ పత్రికల్లో ఫ్రంటు పేజీల్లో ప్రకటనలు ఇచ్చారు .

ఇలా అన్నీ అంజనేయులు దగ్గరుండి చూసుకున్నాడు, వెనుక నుంచి తందానా సమాఖ్యవాళ్ళు నడిపించారు.

తందానా 'సమాఖ్య ప్రతినిధులు కూడా వస్తాన న్నారు కాని చివరి నిమషంలో ఎందుకో గానితప్పు కున్నారు. ఆ విషయం ఇంకో ఎపిసోడ్ లో చర్చించుకుందాం.

వెయ్యి రూపాయలు పోతే పోయాయి , తమ కవితలు ,కధలు తెలుగు మహాసభల వేదికపై వినిపిస్తే తమకు పేరు ప్రఖాతులొస్తాయని భ్రమపడిన అమాయక రచయతలందరూ తండోప తండాలుగా హాజరయ్యారు. వాళ్ళను చూసిన ఆంజనేయులుకి అనందానికి పట్టపగ్గాల్లేవు. డబ్బుకు డబ్బు పేరుకు పేరు వస్తోంది అని లోలోపల మురిసి పోయాడు

.మహాసభల గురించి , తన గురించి మర్నాడు పత్రికల్లో టివి చానళ్ళలో వచ్చే వార్తలగురించి కలలు కంటూ నిద్ర పోయాడు . "

తెలుగు జాతికి , తెలుగు భాషకు చేస్తున్న సేవకు గాను , ఆంజనేయులుకు "తెలుగు భాషోద్దారక " అనే బిరుదుతో సత్కరించారు . వచ్చినవాళ్ళందరూ దండలు వేస్తుంటే ఆంజనేయులు వాటిని మోయలేక, " వద్దండి వద్దు , ఇంకా చాలు" అంటూ అరుస్తున్నాడు .

★★★

" ఏమిట్రా ఈ అరుపులు ..లే పొద్దెక్కింది ఇంకా ఎంతసేపు ..అదిగో నీ కోతి మూక బయట నీకోసం కాచుకుని కూర్చుంది " అంటూ ఆంజనేయులు తల్లి నిద్ర లేపింది .అప్పటికి కాని జరిగానదంతా కళ అను మన వాడికి తెలిసిరాలేదు . నిద్రమంచం దిగి బ్యాతకోస్తూ ఏమిట్రా పిల్లకాయాలు " అంటూ పలకరించాడు

ఎవ్వరు ఒక్క మాట కుడా మాట్లాడక పోగా , కోతిమూక అన్ని న్యూస్ పేపర్లు ఆంజనేయులు ఎదురుగా పడేసారు

ఏమిటన్నట్టు వాళ్ళలో ఒకడి వంక చూసాడు వాళ్లలో ఒకడు ఒక్క పత్రికల్లో మహాసభల గురించి వచ్చిన వర్తలు చదవసాగాడు

"తెలుగు సరిగా మాట్లాడటం చేతకాని వాళ్లు నిర్వహించైనా తెగులు సభలు"

'ఆ మనం పిలిచిన యాంకరుకు తెలుగు పలకటం సరిగా రానంత మాత్రాన ఇలా రాస్తారా? "అయినా ఆ పేపరు వాళ్ళు మనవాళ్ళు కాదులే అందుకే అలా రాస్తారు .

"తెలుగు భాషకు సంబంధం లేని వాళ్ళతో సభలో"ఇంకో పేపర్ లో హెడ్ లైన్ చదివాడు ఇంకో కోతి

"నిజమే అన్న మనం పిలిచిన కలెక్టరు, ఎస్పీ, జడ్జి గారు మనరాష్ట్రం వాళ్ళు కాదు , వాళ్ళది ఉత్తర భారతం, వాళ్ళ భాష హిందీ.. మనం మర్చిపోయాం' అంటు నాలుక్కరుచుకున్నాడు ఇంకో సన్నాసి

"ఏ అర్హత వుందని సభాధ్యక్షుడు తెలుగు 'సభలు నిర్వహించాడు ' మరో పత్రిక

"అదేమిటి ఆయన చాలా సభల్లో పాల్గన్నారాన్నారే " అనుమానంగా అడిగాడు ఓ కుర్ర వెధవ

"సభల్లో పాల్గొంటే అర్హత వచ్చేస్తుందా ? ఆయన ఏమాన్న శతాధిక గ్రంధ కర్తా? నాకు తలిసి ఆయన పేరున ఒక్కరచన కుడా లేదు' ఇంకో కుర్ర సన్నాసి వివరించాడు

" ఇది విప్లవ పోరాట పత్రిక అన్నా , మనమన్న మన తెలుగన్న వీళ్ళకు గిట్టదు " ఇంకొకడి సమర్ధింపు

ఇంక చాలు ఆపండి , ఈ పేపరు

# ధారావాహిక

వాళ్లకి మా అమెరికా వాళ్ళంటే కుళ్ళు. వాళ్ళు చేయలేని పని మనం చేస్తున్నాం కాదా అందుకనే ఇలా రాస్తారు , ఇంకా చదివింది చాలు వాటిని అవతల పారెయ్యండి “అంటూ

, టి.వి ఆన్ చేసాడు ఆంజనేయులు . అందులో తెలుగు సభల నిర్వహణపై చర్చాకార్యక్రమం నడుస్తోంది. ఉత్సాహంగా కళ్ళప్పగించి చూస్తూ, తన కోతి మూకను కుడా చూడ మన్నట్టు సైగ చేసాడు

“అసలు ఎవరండి , వీటిని నిర్వహించింది, వాళ్ళు మాట్లాడే దానిలో తలా తోక వుందా... ఇంగ్లీషును పూర్తిగా రద్దు చేసి, పిల్లలకు కె.జి నుండి పి.జి దాకా తెలుగులోనే పాఠాలు చెప్పాలా... మన పిల్లలకు రేపు ఉద్యోగాలు ఎలా వస్తాయి .. “అంటూ అరుస్తున్నాడు ఓ విశ్లేషకుడు


“అన్నా.... “అంటూ కుర్రాళ్ళందరూ ఆంజనేయులి వంక చూసారు, ఎందుకంటే ఆమాటలు అన్నది మన ఆంజనేయులు

సభలు విజయవంతం అయ్యాయని ఎక్కడ లేని ఉత్సహంతో, ఆవేశంతో ఏం మాట్లాడుతున్నాడో గూడా తెలియకుండా మాట్లాడాడు వేదిక పై ఆ రోజు .అది ఇప్పుడు టి.వి. ఛానళ్ళలో, సామాజిక మాధ్యమాల్లో పెద్ద వైరల్గా మారింది . ప్రతి ఒక్కరు ఆంజ నేయుల్ని ఏకి పారెయ్యటం మొదలుపెట్టారు.

తందానా ప్రెసిడెంటు కుడా ఫోన్ చేసి మరీ తిట్టాడు. ఉళ్ళో వాళ్ళు కుడా టివి ల్లో మనోడి వాగ్ధాటి చూసి కొట్టటానికి రెడి అయిపోయారు .చేసేదేమిలేక ఓ నాలుగు రోజులు ఇంటినుంచి కాలు బయట పెట్టలేదు ఆంజనేయులు. ఆ తరువాత చిన్నగా ఎవరికీ చెప్పకుండా అమెరికా చెక్కేసాడు.

మళ్ళీ వచ్చే చలికాలం దాక మనవాడు కనపడడు అంటూ ఉరివాళ్ళు ఉపిరి పీల్చుకున్నారు

★★★



## క్రైం సీరియల్






సీరియల్

# రక్షకుడు



డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

సాయంత్రం ఏడు గంటల సమయం. పుదుచ్చేరి లోని ప్రధాన రహదారిలో విస్తరించిన అంధకారాన్ని, వ్యాపార కేంద్రాల వెలుగు జిలుగులు, వీధి దీపాల కాంతులకు తోడై మాయం చేస్తున్నాయి. రాజీవ్ గాంధి కూడలి దగ్గర వున్న అకార్డ్ హోటల్, గంభీరంగా ప్రకాశిస్తూ అతిథులను స్వాగతిస్తోంది. హోటల్ లాబీలో, ఒక ప్రక్కగా వున్న సోఫాలో కూర్చునివున్న మాధవ్, చూపరులకు ధ్యానం చేస్తున్న యోగిలా అగుపిస్తున్నాడు.

వాస్తవం కూడా అదే. అతను కొద్ది సేపటిలో తాను యెదుర్కోబోయే ప్రతికూల పరిస్థితికి మనసుని, బుద్ధిని సిద్ధం చేస్తున్నాడు. ఇంతలో యువతులు అక్కడకు వచ్చారు. వారి నుంచి వస్తున్నసుగంధ పరిమళాలు, లాబీలో వున్నవారిని పులకింపచేసినట్లున్నాయి. అందరూ తలలు త్రిప్పి వారినే గమనించారు. ఆ నలుగురు యువతులు అందగత్తెలే. ఆధునిక వస్త్రాలంకరణ వారి అందాన్ని మరింత యినుమడింప చేసింది. వారిలో మల్లె తీగలా వున్న సోగ్గత్తె , “ మాధవ్” అని పిలిచింది.

మాధవ్ కళ్ళు తెరిచి, వారిని చూసి, ముఖంలో చిరునవ్వు పులుముకుని, వారి దగ్గరకు వెళ్ళాడు. అతడు ఆ సోగ్గత్తె నుద్దేశించి, “ గుడ్ ఈవెనింగ్ నీహారికా!” అన్నాడు.

# క్రైం సీరియల్



" వీళ్ళు నా స్నేహితులు. శ్రేయోభిలాషులు. అందుకని వీరిని నీకు పరిచయం చేద్దామని తీసుకుని వచ్చాను. ఈమె మైత్రేయి. నా బాల్య స్నేహితురాలు. ఫిజిక్స్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్. ఆమెకు ఈ మధ్యనే వివాహమైంది. ఈమె, కల్యాణి. నా కాలేజ్ ఫ్రెండ్. మన యూనివర్సిటీలో తను ఇకనామిక్స్ లో పిహెచ్. డీ చేస్తోంది. ఇంక ఇందిర నీ కొలీగ్. ఈమె కూడా నా కాలేజ్ నాటి స్నేహితురాలే" అని నీహారిక ఒక్కొక్కరిని పరిచయం చేసింది. మాధవ్ చిరునవ్వుతో వారికి నమస్కరించాడు. వారు అతనికి ప్రతి నమస్కారం చేసారు.

పరిచయాలయ్యాక, మైత్రేయి, "పదండి. లోపల కూర్చుని మాట్లాడుకుందాం" అంటూ లోపలికి నడిచింది. అందరూ ఆమె ననుసరించారు. ఖాళీగా వున్న ఒక టేబుల్ దగ్గరకు వెళ్ళి కూర్చున్నారు. ముగ్గురు యువతులు ఒక వైపు, ఇందిర, మాధవ్ ఒక వైపు కూర్చున్నారు. ఇందిర, ప్రయత్న పూర్వకంగా మాధవ్ ప్రక్కన కూర్చుంది.



ఆమెకు మాధవ్ అంటే యిష్టం. ఆ విషయాన్నిమాధవ్ కి చెప్తే అతడు," నేను నా గురువు గారి ఆజ్ఞా బద్ధుడిని. అందువల్ల, నీవు నన్ను క్షమించాలి" అని చెప్పాడు.

నీహారిక వచ్చి, " ఈ రోజు మనం ఒక వ్యక్తిని కలవబోతున్నాము. అతడు నీకు తెలుసు. కానీ అతని గురించి నీకు ఈ రోజు తెలుస్తుంది" అని చెప్పి ఈ హోటలుకు తీసుకుని వచ్చింది.
ఆ వ్యక్తి మాధవ్ కావడం, నీహారిక అతని గురువైన ప్రొఫెసర్ వెంకట రమణ కూతురు కావడంతో ఆమెకి మాధవ్ మాటలలోని ఆంతర్యం బోధపడింది. ఒక ప్రక్క స్నేహితురాలు. మరొక ప్రక్క తాను ఎంతగానో యిష్ట పడిన వ్యక్తి. వారి వివాహం జరిగే వరకు, తన ఆశకి తిలోదకాలివ్వనక్కరలేదని ఆమె అభిప్రాయపడింది. లేని వుత్సాహాన్ని నటిస్తూ " ఏం ఆర్డర్ చేద్దాం?" అని మాధవ్ ని అడిగింది.

మాధవ్ మైత్రేయి వైపు చూసి, " మీరు ఆర్డర్ యివ్వండి. నావరకు యేదైనా పరవాలేదు" అన్నాడు. మైత్రేయి మెనూ కార్డు తెరిచి చూసే లోపు,"
ఏం మాధవ్!
ఇక్కడ వున్న ఒక్క మగవాడివి నువ్వు. అందరిని అడిగి ఆర్డర్ ఇవ్వడం మర్యాద అని తెలియదా లేక డబ్బులు తేలేదా?" అని నీహారిక హేళనగా అడిగింది.

ఆమె మాటలకు మైత్రేయి వులిక్కి పడింది. మెనూ కార్డును అలాగే వదిలేసింది. మాధవ్ చెరగని చిరునవ్వుతో, మైత్రేయిని చూస్తూ, " అనేక విషయాలలో మహిళలు మగవాళ్ళకన్న వివేకవంతమైన నిర్ణయాలు తీసుకోగలరని మేనేజ్మెంట్ పరిశోధన వెల్లడిస్తోంది. అందువల్ల మిమ్మల్నికోరాను. నా అభ్యర్ధన మన్నించి మీరు అందరికి తృప్తి కలిగించే ఆర్డరు యివ్వండి. డబ్బు గురించి ఆలోచించవద్దు." అన్నాడు. అతని మాటలకు మైత్రేయి సంతోషపడింది." అలాగే బ్రదర్!" అని మెనూ కార్డు నందుకుంది. అనూహ్యంగా ఒక బంధాన్ని పెనవేస్తూ, మైత్రేయి అన్నమాటలు నీహారికకి నచ్చలేదు. ఆమె మాధవ్ ని బాధించే వుదేశ్యంతో, "మా



# క్రైం సీరియల్

నాన్న యిచ్చిన డబ్బే గదా! ఎంతైనా లెక్కలేదు" అంది.

పని గట్టుకుని నీహారిక అందరి ముందర, మాధవ్ ని కించపరచడం అక్కడున్న ఎవ్వరికీ నచ్చలేదు. కల్యాణి ధైర్యం చేసి," నీహా! మనమిత్తన్ని ఎందుకు కలిసాం? ఇతనెవరు? ముందతడిని పరిచయం చెయ్యి. నీ కోపమెందుకో చెప్పు" అంది.

" ఏం చెప్పాలి? ఒళ్ళు మండిపోతూంటే" కోపంతో నీహారిక ముఖం యెర్రబడింది.
"మీరు చెప్పండి మాధవ్" అని మైత్రేయి మాధవ్ ని అడిగింది.
"నేను ఆమెకు కాబోయే భర్తని" అన్నాడు అతడు చిరునవ్వు చెదరనీయకుండా.

"వాట్? భర్తా? ఒక్క మాట మాతో అనలేదేం నీహా?" అని ఆ ముగ్గురు యువతులు దాదాపు కోరస్ గా అన్నారు. అదే సమయంలో వెయిటరు వచ్చి, " ఆర్డర్ మేడం !" అని వారి దృష్టిని మళ్ళించాడు.

మైత్రేయి అందరిని అడిగి కావలసిన పదార్థాల జాబితా అతనికి చెప్పింది. అతను వెళ్ళిపోయాక అందరూ మళ్ళీ తమ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ, నీహారికను అసలేం జరుగుతోందో చెప్పమని కోరారు.

నీహారిక, విషాద స్వరంతో యిలా చెప్పింది.

" నా పదహారో పుట్టిన రోజు నాడు, అమ్మ నన్ను వదిలి వెళ్ళిపోయింది. ఆ నాటినుంచి, నాన్న నన్ను నా మేనత్త దగ్గర వుంచి చదివించాడు. అలా నేను నా పేరెంట్సుకి దూరమైతే, ఇతడు నా తండ్రికి కుడి భుజమయ్యాడు. ఇతను, మా నాన్నను ఏ మాయ చేసాడో, ఆయన నేను ప్రేమించిన, అక్షయ్ ని కాదని, ఇతడినే చేసుకోవాలని పట్టుబడుతున్నాడు."

నీహారిక చెప్పిన మాటలతో షాక్ తిన్న ఆమె స్నేహితురాండ్రు, ఒకే సారి మాధవ్ ముఖంలోకి చూసారు. ఆ చెరగని చిరునవ్వు వెనుక ఇంత విలనీ వుందా? పసిమి చాయ, ప్రకాశవంతమైన నేత్రాలు, కోటేరు లాంటి ముక్కు, బలిష్టమైన భుజాలతో మగసిరి వుట్టిపడుతున్న ఈ వ్యక్తి, ఒక అబల జీవితాన్ని కాటేసే నాగేంద్రుడా? కబళించే మృగ రాజా?

మాధవ్ వారితో ప్రార్థనాపూర్వకంగా యిలా అన్నాడు.
" అక్షయ్ గురించి మీకు తెలిసే వుంటుంది. ప్రొఫెసరు గారు తన కూతురు మేలు కోరి, ఆమెకు రక్షకుని గా నేను వుండాలని, తాళి కట్టమన్నారు. నా తల్లి మీద ప్రమాణం చేసి చెప్తున్నా! ఆమె ఒక మంచి వ్యక్తిని యెంచుకున్న నాడు, అన్నీ వదులుకుని వెళ్ళిపోతాను. అంతవరకు ఆమెకు, ఆమె ఆస్తులకు నేను రక్షకుడిని."

"అక్షయ్ గురించి చెడుగా నాన్నకు చెప్పిందే నువ్వు. ఎలాగైనా ఆస్తిని చేజిక్కించుకోవాలని నాన్న మనసు మార్చేసావు."

నీహారిక రోషంతో అన్న మాటలకు మాధవ్ స్పందించలేదు.
కల్యాణి స్పందించింది. " అంత లేదు. అక్షయ్ మాయగాడు. వాడి పాటలకి, గిటారు పాండిత్యానికి, నీహా పడిపోవడానికి కారణం నీ కవిత్వాలే. వాడు నీ కవితలకు బాణీ కడతానని వచ్చి తాళి కట్టడానికి రెడీ అయ్యాడు"

ఇందిర అందుకుని " వాడు పెళ్ళికి ఆమడ దూరం. మనం నీహాని వాడితో తిరగనీయటం లేదని పెళ్ళి మాట తెచ్చాడు." అని కుండబద్దలు కొట్టింది.

"అందుకే మాస్టారు ఇలా నిర్ణయం తీసుకుని వుంటారు. ఆయనకు తెలియని విషయం వుంటుందా?" అంది మైత్రేయి.

"ఆస్తులకు రక్షణ అంటున్నావు. అంత అవసరమేముంది. ప్రొఫెసరు గారికి నీహా ఒక్కతే కూతురు. చట్టపరంగా వారసురాలు. ఇందులో చిక్కు ముడులెందుకుంటాయి?" అని ఇందిర సందేహం వెలిబుచ్చింది.

మాధవ్ బదులిచ్చాడు.
"ఆస్తి కోసం, తన సొంత చెల్లెలుగాని, తమ్ముడుగాని, నీహారికకు హాని కలిగించవచ్చని ఆయన భయ పడుతున్నారు. నీహారికను తన చెప్పు చేతల్లో వుంచుకోవడానికే, ఆమె మేనత్త, ఆమెకు ఆమె తల్లిదండ్రుల గురించి లేని పోనివి చెప్పింది. అందువల్ల

# క్రైం సీరియల్

నీహారికకు తన తల్లి దండ్రుల పట్ల సదభిప్రాయం లేదు. అలాగే ఆమె బాబాయి. శ్రేయోభిలాషిగా నటిస్తూ ఆమె ఆస్థిని కాజేయాలని అతను గోతి కాడ నక్కలా యెదురు చూస్తున్నాడు".

నీహారిక అతని మాటలను ఖండిస్తూ, " బాబాయి గురించి నాన్న భయాలు కరక్టే. డబ్బు కోసం గడ్డి కరిచే మనిషి. కానీ మా మేనత్త అలాంటిది కాదు." అని అంది.

' మీ నాన్నగారు తన సొంత చెల్లెలు గురించి అలా చెప్పారంటే, అందులో కొంతమేరకైనా నిజం వుండే

అవకాశముంది. ఆమెకు కొడుకు వున్నాడా?" అని అడిగింది మైత్రేయి.

" సినిమాల్లో చూడడం లేదూ, మేనత్తలే హీరోయిన్ని బంధించి, హింసించే సీన్లు" అని గగుర్పాటును ప్రదర్శించింది ఇందిర.

తన స్నేహితులింత బాహాటంగా మాధవ్ కి మద్దతునిస్తారని ఆమె ఊహించలేదు.

" అమ్మనన్నువదిలేసి వెళ్ళిపోతే, నా అత్త పెంచింది. భార్యాకూతురు అక్కరలేదనుకున్నమా నాన్న మాటలు మీరు నమ్మకండి. ఆమెకు కొడుకు కూడా లేదు. వున్నది ఒక్క కూతురు. అది నాకు మంచి స్నేహితురాలు"

నీహారిక ఘాటుగా చెప్పిన సమాధానం విని ఆమె స్నేహితులు ఆలోచనలో పడ్డారు. కల్యాణి, ఇందిర మైత్రేయి వైపు చూసారు. మైత్రేయి ఆలోచిస్తూ కనబడింది. నీహారిక సమస్యలో ఒక విషాద గాధ వుంది. నీహారిక అపరిపక్వత తెలిసిన విషయమే. ఆమెకు సమగ్ర విశ్లేషణ చేయగల సామర్థ్యం లేదు. కాల్పనిక జగతిలో కవితలల్లే శిశు స్వభావం ఆమెది. ఇంక మాధవ్. అతడి ముఖంలో ద్యోతకమవుతున్న నిజాయితీ, ప్రశాంతత, ప్రసన్నత అతడిపట్ల విశ్వాసాన్ని కలిగిస్తున్నాయి. ఇలా ఆలోచించిన మైత్రేయి, ఒక నిర్ణయానికి వచ్చింది.

(ఇంకా ఉంది )








# బాబా ..బాబా ...బ్లాక్ షీప్

## గాండీవి

మన దేశంలో ఆధ్యాత్మికతకు మెడిటేషన్ (ధ్యానం) ఒక్కటే సరిపోదు. మీడియేషన్ (దళారీ వ్యవస్థ) అవసరం కూడా ఉంది. శక్తికి ప్రతిరూపాలుగా భావించే భగవంతుడూ, రాజకీయ శక్తులకూ, ప్రజానీకానికీ మధ్య కూడా దళారులు అవసరం.

ఆధునిక సమాజంలో ఈ స్వామీజీలు – గురూజీలు అనండి లేదా బాబాలు అనండి – ఇప్పుడు విడదీయరాని భాగమైపోయారు, అవసరమైపోయారు. అయితే వీళ్లు స్వామి నారాయణ్, రమణ మహర్షి లాంటి వాళ్లు కారు.

భారతదేశంలో ప్రతి చిన్న పట్టణంలోనూ ఒక సత్సంగ్ కనిపిస్తుంది. ఇలాంటి సామాజిక కూటములు, ప్రజలకు 'తమ వారు' అనే ఒక భద్రతాభావాన్ని ఇస్తాయి.

ఈ ఆధునిక స్వామీజీలు లేదా బాబాలు సమానత్వం, సకలజన సమ్మిళితం అన్న మాటలతో భక్తులను లోబర్చుకుంటారు. వీళ్ల వలన చిన్నచిన్న పట్టణాలకు కూడా వాటికంటూ సొంత చరిత్ర ఏర్పడుతోంది. అవి కూడా ఆధునికతను సంతరించుకుంటున్నాయి.



**జరిగిన కథ:**

సుఖ్ భోగ బాబా అసలు పేరు చంద్ర చంద్ర మోహన్ . చిన్న తనం లోనే తల్లి తండ్రులను కొల్పోవటం తో , అనాధ ఆశ్రమం లో పెరుగుతాడు . చిన్నతనం నుండే ధ్యానం యోగా వంటివి నేర్చుకుని తనదైనా దారిలో బతకటం నేర్చుకున్నాడు . బాబా తన కూతుళ్ళను కిడ్నాప్ చేసాడని ప్రొ గంగాధర్ ప్రెస్ మీట్ పెడతాడు.పోలీసులు బాబా ఆశ్రమాన్ని తనిఖీ చేస్తారు . ప్రొఫెసర్ కూతుళ్ళు తమంతట తామే వచ్చామని చెప్పటం తో చేసేది ఏమి లేక వేనుతిరుగుతారు

**ఇక చదవండి**

రాజకీయపరంగా చూస్తే, ఈ 'దైవదూతలు' ఓటు బ్యాంకులుగా ఉపయోగపడతారు. అందువల్లే రాజకీయ నాయకులు వీళ్ల భక్తులుగా మారతారు. రాజకీయాలు, మతం మధ్య ఒక ఇచ్చిపుచ్చుకోవడంలాంటి ఒప్పందం ఉంటుంది.

ఈ స్వామీజీలు, బాబాల నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలి. వీళ్లు కింది తరగతికి చెందినవారై ఉంటారు. ఆకర్షణీయమైన వ్యక్తిత్వం కలిగి ఉంటారు. ప్రతి మతంలోనూ ఇలాంటి ఆధ్యాత్మిక ఎంటర్‌ప్రెన్యూర్లు ఉంటారు .

ఇలాంటి స్వామీజీలు ఒకవైపు ప్రజలు అతి సాధారణ జీవితం గడపాలని ప్రవచిస్తూనే మరోవైపు అత్యంత ఖరీదైన జీవితాన్ని గడుపుతుంటారు. వీళ్లలో లైంగిక వాంఛలు, టెక్నాలజీపై విపరీతమైన మోహం కనిపిస్తాయి. ఈరోజు టెక్నాలజీని ఉపయోగించుకోని బాబా లేడంటే అతిశయోక్తి కాదు.

నేటి భక్తులు తమ ఆకాంక్షలను ఇలాంటి స్వామీజీలలో చూసుకుంటున్నారు. . నిజానికి ఇప్పుడు ప్రతి స్వామీజీకి ఆర్థిక, రాజకీయ, ఆధ్యాత్మిక వ్యవస్థ అన్నది తప్పనిసరి అవసరంగా మారిపోయింది.

ఇటీవలి కాలంలో లైంగిక భావనలు, లైంగిక ప్రయోగాలు కూడా స్వామీజీల ప్రదర్శనల్లో ఒక భాగంగా మారిపోయాయి. అందువల్లే లైంగిక దోపిడీ నుంచి మానవ అక్రమ రవాణా వరకు నేడు వాళ్ల గుట్టుమట్లు బయట పడుతున్నాయి.

పైకి వీళ్ల ఆశ్రమాలు సంక్షేమ కార్యకలాపాలు నిర్వర్తిస్తూ కనిపిస్తాయి. కానీ నిజానికి ఇలాంటి ఆశ్రమాలు సాలెగూడు లాంటివి. అందుకే ఇప్పుడు మన దేశంలో మతం వ్యాపారంగా మారిపోయింది. దేశంలో ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన శక్తులు – నేరాలు, ఆధ్యాత్మికత ఇవి రెండే.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే – ఈ స్వామీజీలు, బాబాలు తాము ఆశ్రమం తరపున చేస్తున్న సామాజిక కార్యకలాపాల గురించి చెబుతుంటారు. ఇలాంటి కార్యకలాపాలే వాళ్ల సామాజిక దోపిడీకి పవిత్రమైన ముసుగులు. ప్రభుత్వం, అధికారులు మేల్కొనేసరికి చాలా ఆలస్యం అయిపోతుంది.

ఇవాళ రాజకీయ నాయకుడి లాగా స్వామీజీలు కూడా తాము చట్టానికి అతీతులం అనుకుంటున్నారు.రాజకీయ నాయకుల్లాగా అధికార మదంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. విషాదకరం ఏమిటంటే, రాజకీయ నాయకులు కూడా తమ మనుగడ కోసం ఆ స్వామీజీల మీదే ఆధారపడుతున్నారు.

★★★

బీఏ పాసైన తరువాత కళాశాలలో ప్రవేశం పొందాడు చంద్ర మోహన్ . ఫిలాసఫీ ప్రొఫెసర్‌తో ఆయనకు ఘర్షణ జరిగింది. తరగతి గదిలో అదేపనిగా ప్రశ్నలు అడిగేవారు.

# సీరియల్



ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రొఫెసర్ విసిగిపోయారు, దీని కారణంగా సిలబస్ పూర్తి చేయలేకపోతున్నానని ప్రొఫెసర్ భావించారు.

‘ఇక ప్రొఫెసర్ సహించలేకపోయారు. దీంతో తాను గానీ లేదా చంద్రమోహన్ కానీ ఎవరో ఒకరే కాలేజీలో ఉండాలంటూ ప్రిన్సిపాల్‌కు ప్రొఫెసర్ తేల్చి చెప్పారు.

ప్రిన్సిపాల్, చంద్రమోహన్ ను పిలిచి కాలేజీ వదిలిపొమ్మని చెప్పారు. దీనికి చంద్రమోహన్ అంగీకరించారు.

అయితే ఈ విషయంలో తన తప్పేమీ లేదని, కానీ దీని కారణంగా ఓ సీనియర్ ప్రొఫెసర్ తన పోస్టుకు రాజీనామా చేయాలని తాను కోరుకోవడం లేదని చెప్పారు.

ప్రిన్సిపాలే మరో కళాశాలలో తనను జాయిన్ చేయించే షరతుపై చంద్రమోహన్ కళాశాలను విడిచిపెట్టాడు

అయితే చేరిన కళాశాలలన్నీ చంద్ర మోహనును తిరస్కరిస్తుండంతో ఆయన పేరు ఉరిలో మారుమోగింది. తరువాత అత్యంత కష్టం మీద ఆయనకు ఒక కళాశాలలో ప్రవేశం లభించింది.

ఎట్ట కేలకు డిగ్రీ పూర్తి చేశాడు

చదువు పూర్తి కాగానే సంస్కృత విశ్వవిద్యాలయంలోతన ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదిగి ఆయన యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయ్యారు. ఆ సమయంలో ఆయనొక అద్భుతమైన అధ్యాపకుడిగా గుర్తింపు పొందారు.

తన ఉపన్యాసాలలో మతం ,ఆధ్యాత్మిక విషయాలు కుడా కలిపి చెపుతూ ఉండటం తో , జనం ఆయన ఉపన్యాసాల పట్ల ఆకర్షితులయ్యారు .;నెమ్మదిగా ఆధ్యాత్మిక గురువుగా తనకి తెలియకుండానే అవతరించటం మొదలుపెట్టాడు చంద్రమోహన్

.

ఈ సమయంలో నే ఆయన ఓ ఆధ్యాత్మిక గురువుగా భారతదేశమంతటా పర్యటించడం మొదలుపెట్టారు. రాజకీయాలు, మతం, సెక్స్ గురించి ఆయన చేసే ప్రసంగాలు వివాదాస్పదం అయ్యేవి.

కొన్నిరోజుల తరువాత ఆయన తొండ ఉసరివల్లిగా మారినట్టు ప్రొఫెసర్ పోస్టుకు రాజీనామా చేసి, పూర్తిస్థాయి ‘గురు’గా మారారు.

(ఇంకా ఉంది )



# మార్కెట్లో మరో కొత్త బాబా "అప్పాజీ "



. మల్లికార్జున ముత్య అలియాస్ అప్పాజీ జనాల్ని పిచ్చోళ్లను చేయడానికి పుట్టుకొచ్చిన ఓ బురిడీ బాబా ఇతను. తనే దేవుడిని అంటూ జనాలను నమ్మిస్తున్నాడు. ఈ మల్లికార్జున ముత్య అలియాస్ అప్పాజీ అనేవాడు ఓ మోసగాడు. ఇంతవరకు చాలా మంది భక్తులను తన బురిడీ ఆశ్రమానికి రప్పించి మోసాలు చేస్తూ వస్తున్నాడు. ఈ బాబా తనను దేవుడిగా చూపించుకుని జనాలను నమ్మిస్తూ వారి విశ్వాసాలను దుర్వినియోగం చేస్తున్నాడు. తన వద్దకు వచ్చే భక్తుల ఫోన్ నెంబర్లను సేకరించి వారిని మాయ చేసి, తమ అనుచరుల ద్వారా వారికి పిచ్చి ఆశలు చూపిస్తున్నాడు. కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ జిల్లాలో ఉన్న అతని ఆశ్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిపోతున్నారు. ఈ బాబా పొలిటికల్ లీడర్లను కూడా తన వైపు ఆకర్షించుకుని మరింత ప్రచారం పెంచుకుంటున్నాడు. అతని ఆశ్రమం చుట్టూ పట్టు పడ్డ వ్యాపారాలు, అతని అనుచరులు భక్తుల సమాచారాన్ని సేకరించడం మిస్టరీగా మారింది. అయితే, ఈ బాబా భక్తులను బాధిస్తూ దాడి కూడా చేస్తున్నాడు. అతని కర్రతో దాడి చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి, దీనిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అప్పాజీ ఆశ్రమం దగ్గర అనువనువునా నిఘా ఉంటుందని.. తన అడుగు జాడల్లోనే అన్ని నడుస్తాయని పేర్కొంది. ఆశ్రమం చుట్టుపక్కల మొత్తం అతనికి సంబంధించిన షాపులే ఉంటాయి.

# మార్కెట్లో మరో "మాతాజీ "



భద్రాద్రి జిల్లా సుజాత నగర్ ఎంపీపీగా ఉన్న విజయలక్ష్మి స్వయం ప్రకటిత దేవతగా అవతారమెత్తినట్లు చెబుతున్నారు. పూజలు పేరుతో హడావిడి చేసే మాతాజీ సినిమా పాటలకు స్టెప్పులేస్తున్న వీడియోలు వైరల్‌గా మారాయి.ఈవిడ క్షుద్రపుజలు చేస్తూ తననో దేవతగా ప్రకటించుకుని అమాయక భక్తులను మోసం చేస్తూ వస్తోంది .చదువుకుని పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నవాళ్ళు కుడా ఇటువంటి దొంగ మాతాజీ ల ను నమ్మటం చూస్తుంటే ఇక సామాన్యుల మాటేమిటి అనిపిస్తోంది ..

సీరియల్

సీరియల్





# యూనివర్సిటీ

పాంచజన్య

“సార్ అన్న .. ఫోన్ చేసాడు ...”

“ ఏమిటట...”

“ అదే సార్  మెస్ చార్జీలు పెంచారు  కదా కుర్రాళ్ళ చేత గొడవ చేయిన్చామంటున్నాడు ..”

వి సి

“ మనం గొడవలు చేయించటం సరే అసలు పార్టీ అధికారమా లోకి వస్తుందంటావా ..”

“ వస్తుంది సార .... మన పార్టీ పవర్ లోకి రాగానే మీరే  వి సి ...”

“ఇలా చెప్పే నా జేబులు గుల్ల చేస్తున్నారు ...”

“ అలా  అనకండి సార్ , రేపు వి సి అయితే మీరు వద్దన్నా డబ్బే ...”

“ ఇంతకి ఎంతకావాలి ...”

“ కుర్రాళ్ళకు మందు , బళ్ళలో పెట్రోలు ...బానర్లు ,ప్లా కార్డులు ...ఎంత లేదన్న ఓ పాతిక వేలు అవుతాది అన్నా ..”

“ సరే రేపు వచ్చి తీసుకెళ్ళు ...ఈ సంగతి మూడో కంటికి తెలియ కూడదు ..”

# సీరియల్



" నేనెందుకు చెపుతాను అన్నా ...ఉంటా " అంటూ అక్కడనుంచి బయట పడ్డాడు

పిల్లి ఎవరికీ తెలియకూడదని కళ్ళు మూసుకుని పాలు తాగుతుంది , కాని అది అందరికి తెలిసాని దానికి తెలియదు .ఇప్పుడు స్టిఫెన్ రాజ పరిస్థితి కుడా అదే ...

స్టిఫెన్ రాజా యూనివర్సిటీ లో సీనియర్ ప్రొఫెసర్ ...ఎప్పటికైనా వి సి కావాలనేది అతని కోరిక . అందుకే విద్యార్ధులకు చదువులు చెప్పటం మానేసి రాజాకీయాలు నేర్పటం మొదలుపెట్టాడు .తన వర్గానికి చెందిన ఓ రాజకీయ పార్టీ అధినేతకు దగ్గరి బంధువు . అందుకనే అతన్ని ఎవరు ముట్టుకోతానికి సాహసించరు .ప్రస్తమా రాజకీయ పార్టీ అధికారమా లో లేదు .అ దికరం లోకి రావాలంటే రాష్ట్రము లో ఎదో ఒక గొడవ జరగాలి .మరి ముఖ్యంగా ఆ గొడవేదో యూనివర్సిటీ ల  నుంచి వస్తే ఇంకా మంచిది .అందుకనే ప్రతి యూనివర్సిటీ లో రాజేంద్ర లాంటి అమాయక విద్యార్థులను లోబరుచుకుని , వాళ్లకు పదవుల ఆస చూపి అడ్డమైన పనులు చేయిస్తుంటారు . ఇలా ఎంతో మంది విద్యార్ధులు తమ జీవితాలను నాశనం చేసుకున్నారు .

★★★

"అన్నా రాజేంద్ర మెస్ ఫీజు ల మీద గొడవ చేయ బోతున్నాడు అట .."

" వాడి మొఖం వాడి వెనకాల ఎంత మంది ఉన్నారు ..గట్టిగా పది మంది కుడా లేరు ..." భరోసా ఇచ్చాడు ఉన్విఎర్సిత్య లోని వామ పక్ష పార్ట్ కి చెందినా విద్యార్ధి నేత

"అడిగాడు అన్నా ఆ గొడవేదో మనమే చేస్తే మనకు మైలేజి వస్తుందిగా ..."
" సరే మన పార్టీ ప్రెసిడెంటుని అడిగి చూస్తా .." అంటూ ఫోన్ లో పార్టీ ప్రేసిదేన్తుకు ఫోన్ చేసాడు

" విషయం విన్న ప్రెసిడెంటు .." మనం ఇప్పుడున్న అధికార పార్టికి సపోర్టు చేస్తున్నాము ఇప్పుడు గొడవ చేస్తే వాళ్ళ నుంచి వచ్చే ఫండ్స్ ఆగిపోతాయి ..."అంటూ నీళ్ళు నమిలాడు

ఫండ్స్ ఎవరికీ వస్తాయో అక్కడ ఉన్న వాళ్ళ అందరికి తెలుసు ," సార్ ఇలా అయితే మన విద్యార్ధి సంఘానికి యూనివర్సిటీ లో పట్టు జారి పోతుంది .."

" సరే ఒక పని చేయండి ..ఎవరన్నా ప్రతిపక్ష పార్టీ వాళ్ళు చేస్తే , మీరు ఓ చెయ్యి వేయండి ...నేనేదో చెప్పుకుంటా అధికార పక్షం వాళ్లకి .." అంటూ ఫోన్ పెట్టెసాడు

అంతా విన్న వామ పక్ష విద్యార్ధి నాయకుడు " వీడితో పెట్టుకుంటే మనం ఎదగాలేము " అని మనసులో అనుకుని " "ఒకే , మనమే ముందు గొడవ చేద్దామం ..మనవాల్లందరినీ రాత్రికి నా హాస్టల్ గదికి రమ్మని  చెప్పండి

" అలగే అన్న .." ఆనందంగా  అక్కడనుంచి నిష్క్రమించారు మిగిలిన వాళ్ళు
అనుకున్నట్లే , హాస్టల్ లో వామపక్ష విద్యార్ధి సంఘమ వాళ్ళు మేస్ ఫీజుల మీద చెయ్యాల్సిన ధర్నా గురించి తీవ్రంగా చర్చించుకుంటున్నారు .

# సీరియల్

ఇంతలో ఎక్కడనుంచి వచ్చారో అధికార పక్షానికి చెందినా విద్యార్ధి విభాగం వాళ్ళు ఓ ఇరవై మంది కర్రలు , ఇనుప చువ్వలు తీసుకుని వచ్చి వాళ్ళ మీద పడ్డాడు .

“ ఎరా మేం యూనివర్సిటీ లో ఉండగా మాకు చెప్పకుండా మీటింగులు పెట్టుకుంటారా ...” అంటూ దొరికిన వాడిని దొరికినట్టు కొట్టటం మొదలు పెట్టారు .

మొదట వాళ్ళను నిలువరించాలని ప్రయత్నించినా , వాళ్ళు మాట వినేటట్లు లేక పోవటం తో , వామపక్ష విద్యార్ధులు కుడా తిరిగి కొట్టటం మొదలు పెట్టారు ..



ఇరు వర్గాల మధ్య ఓ చిన్న సైజు యుద్ధం లాంటిది చోటు చేసుకివటం తో , మిగిలిన విద్యార్ధులందరూ భయపడి హాస్టళ్ళ నుండి బయటకు పరుగులు పెట్టారు

కొంతమంది హాస్టల్ వార్డెన్ కు ఫోన్లో విషయం చెప్పటం ,,ఆయన అ పోలీసులకు చెప్పటం తో , ఓ అరగంట తరువాత పోలీసులు రంగ ప్రవేశం చేసారు .

అప్పటికే చాల వరకు యూనివర్సిటీ హాస్టల్ ఫర్నిచర్ ను తగల బెట్టారు గొడవ చేసే వాళ్ళు , హాస్టల్ లో పరుపులు దిళ్ళు కుర్చీలు ఇలా ఒకదాని వెంట ఒకటి కాలి బూడిద అవుతున్నాయి

పోలీసులు రావటం రావటం తో అక్కడ చేల రేగుతున్న మంటలు చూసి వెంటనే అక్కడున్న విద్యార్ధుల మీద లాటిచార్జి చెయ్యటం మొదలు పెట్టారు . గొడవపడ్డ వాళ్ళు మెల్లగా జారుకున్నారు,అమయ్కులిన్ విద్యార్ధులు కొంతమంది ఏమి చెయ్యాలో తెలియాక పోలీసులా లాటి దెబ్బలకు బాలి అయ్యారు . ఒకరిద్దరి తలలు కుడా పగిలాయి .

తలలు పగిలిన వాళ్ళను ఆసుపత్రికి తరలించి ,మొత్తానికి పరిస్థితి తమ చేతుల్లోకి తెచ్చుకున్నాము అనిపించారు పోలీసులు .కాని జరగాల్సిన నష్టం జరిగి పోయింది ..ఈ వార్త అన్ని పత్రికలకు చేరి పోయింది ....మర్నాడు మసాల కలిపి వార్తలు వండి వడ్డించటానికి తయారై పోయారు పత్రికా విలేఖర్లు
(ఇంకా ఉంది )



# గొడవలు జరిగితే చంపేసి రండి

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ హద్దు మీరారు. మంచి, చెడు చెప్పాల్సింది పోయి రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడారు. ఏవైనా గొడవలు జరిగితే చంపేసి రండి తాను చూసుకుంటానంటూ హితబోధ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ యూనివర్శిటీ వీసీ రాజారామ్ యాదవ్.. వర్శిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వర్శిటీలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించిన వీసీ.. ఎవరైతే తాను కన్న కలలను సాకారం చేసుకుంటారో.. వాళ్లే పూర్వాంచల్ యూనివర్సిటీ విద్యార్థి అవుతారన్నారు. 'విద్యార్థుల మధ్య గొడవ జరిగితే తన్నులు తిని నా దగ్గరికి వచ్చి ఫిర్యాదు చేయొద్దు. మీరే అవతలి వ్యక్తిని కొట్టండి.. అవసరమైతే చంపండి.. తర్వాత ఏం జరిగినా నేను చూసుకుంటా' అన్నారు. వీసీ చేసిన వ్యాఖ్యలతో విద్యార్థులు షాక్ తిన్నారు. తర్వాత ఎవరో ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్‌గా మారింది. విద్యార్థులకు మంచి, చెడు చెప్పాల్సిన వైస్ ఛాన్సలర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏంటనే విమర్శలు మొదలయ్యాయి. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన వ్యక్తి రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడటం పద్ధతి కాదంటూ నెటిజన్లు కూడా మండిపడ్డారు. ఆయన్ను వెంటనే వీసీ బాధ్యతల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## చరిత్రాత్మక సీరియల్



సీరియల్

# రాణాప్రతాప్





డా. పులిచెర్ల సాంబశివరావు

”అబ్దుల్రహిమాన్ మాట వజ్రాలమూట! ప్రతాప్వంటి త్యాగమూర్తి న భూతో న భవిష్యతి! బ్రతికినన్నాళ్ళు బ్రతకబోము! ఆశకు అంతుండాలి! నా రాక్షసకాంక్షతో ఇన్నాళ్ళూ ఆ ధర్మమూర్తిని నానా కష్టాలు పెట్టినందుకు పశ్చాత్తాపపడుతున్నాను!”

అక్బర్ పలుకులకు అక్కడున్న వారందరూ చలించిపోయారు!

“...నా వయస్సు యాభై దాటింది. వెంట్రుకలు తెల్లబడ్డాయి. ముఖం ముడుతలు పడింది. దృష్టి మందగించింది. ఇంకా ఈర్ష్యాద్వేషాలతో ప్రవర్తించలేదు. నేను చేసిన పాపాలకు ఫలితం ఇప్పటికే అనుభవిస్తున్నాను. నా కుమారుడూ, భవిష్యత్తులో చక్రవర్తియై ఈ అఖండ హిందుదేశాన్ని పాలించవలసిన సలీం తాగుబోతయ్యాడు. ఇంతకంటే నాకేం శిక్షపడాలి?”

గద్గదస్వరంతో అక్బర్ అంటూ ఉంటే ఆత్మీయులకు కన్నుల్లో నీరు నిలిచాయి.

“... ఇక మహారాణాప్రతాప్తో యుద్ధానికి స్వస్తిచెబుదాం! ఆ మహాపురుషుణ్ణి దర్శించుకొని నా జీవితాన్ని ధన్యం గావించుకోవాలనే ఆశ ఒక్కటిమాత్రం మిగిలివుంది! ఖుదా నా కోరిక తీరుస్తాడో లేదో...!”

★★★

# చరిత్రాత్మక సీరియల్



"దీన్–ఎ–ఇస్లామ్! నారాయె తక్బీర్! అల్లాహో అక్బర్! షాహిన్షా జలాల్ ఉద్దీన్ మహమ్మద్ అక్బర్!"
"జిందాబాద్!"
అక్బర్ కొలువులో జయజయధ్వానాలతో ప్రతిధ్వనించింది. అక్బర్ మణిమయ స్వర్ణసింహాసనంపై ఆసీనుడయ్యాడు. ఒక్క పర్యాయం సభాస్థలిని పరికించాడు. వీరవరులైన సేనానులు, మంత్రాంగదక్షులైన మహామంత్రులు, ఆజ్ఞ ఇవ్వడమే తరువాయి. నిప్పులలో దూకటానికి సిద్ధంగా ఉండే సైనికులు...
ఆశువుగా మధుర కవిత్వం చెప్పగల పండిత కవులు...
అంతకంటే ముఖ్యంగా తాన్సేన్...!
గొంతెత్తితే రాళ్ళు కరుగుతాయి!
ఇవాళ సభ ప్రత్యేకత – సంగీతకచేరి? గాయకుడు? ఇంకెవరు? తాన్సేన్!!
షాహిన్షా తాన్సేన్వైపు సాభిప్రాయంగా చూచి శిరఃకంపం గావించాడు. తాన్సేన్ రత్నకంబళిపై కూర్చుని ఉన్నాడు. చుట్టూ వాయిద్యగాళ్ళు ఉన్నారు. ప్రభువు ఆజ్ఞ కాగానే తాన్సేన్ గొంతు సవరించుకొని గానం ప్రారంభించాడు. అలలు అలలుగా తేలివచ్చే సంగీతామృత ప్రవాహంలో సభ తలమునకలైంది.

షాహిన్షా మాట చెప్పాల్సిన పనే లేదు. ఆ గంధర్వగానంలో అక్బర్ పరవశించి పోయాడు.
కచేరి పూర్తయింది.
"తాన్సేన్! నువ్వు సామాన్య గాయకుడివి కాదు. ఏ గంధర్వుడో శాపవశాన భూమిపై నీ ఆకారంలో అవతరించి ఉండాలి!" మణిహారాన్ని ప్రసాదిస్తూ అక్బర్ పలికాడు.
"షాహిన్షా నాలో ఏదైనా గొప్పతనం ఉంటే అది నాది కాదు..."
"?"
"మా గురువుగారు హరిదాస్ గారి గొప్పతనం అది!"
"మీ గురువుగారు నీకంటే గొప్పగా పాడతారా?"
"ఆయన గానంతో పోలిస్తే నాది శతాంశం కాదు!"
అక్బర్ ఆశ్చర్యపడ్డాడు.
"అయితే వారిని వెంటనే మన సభకు తీసుకురా!"

"క్షమించండి! మా గురువుగారు మనుషుల సభలో పాడరు!"
"అలాగా... అయితే మేమే వారిని దర్శిస్తాం!" సభలో అంతా ఆశ్చర్యచకితులయ్యారు.
అక్బర్ తాన్సేన్ని వెంటబెట్టుకొని బయలుదేరాడు. నగరాలు, గ్రామాలు దాటారు. ఒకచోట, ఒక తోటలో ఉన్న చిన్న రామమందిరం దగ్గర తాన్సేన్ ఆగాడు. అక్బర్ విస్ఫారిత నేత్రాలతో వింతగా అక్కడ కూర్చున్న వ్యక్తివైపు చూశాడు. మాసిపోయిన చిన్న వస్త్రాన్ని కట్టుకొని, తంబురా మీటుతూ ఆ వృద్ధుడు గానం చేస్తున్నాడు.
అక్బర్ కర్ణపుటాలలో ఆ పాట పడిందో లేదో, అంత చక్రవర్తీ తాను మరిచిపోయి, అలాగే నేలమీద కూర్చుండిపోయాడు. ఇహలోకాన్ని మరచిపోయాడు. తాను భారతదేశానికి చక్రవర్తిననీ, తానొక నిరుపేద ఎదుట నేలమీద మోకరిల్లి ఉన్నాననీ అతడికి అప్పుడు తెలియదు. ఆ సంగీతమాధుర్యానికి అక్బర్ హృదయం కరిగి ఆనంద బాష్పాలై ప్రవహించింది.
హరిదాసు తన ధోరణిలో తాను రాముని గూర్చి పాడి, తరువాత ధ్యానంలో లీనమయ్యాడు.
అక్బర్ ఇహలోకంలోకి వచ్చి, "తాన్సన్! నిజంగా నీకంటే నీ గురువు వందరెట్లు – కాదు – వేయిరెట్లు గొప్పవాడయ్యా!" అన్నాడు.
"చిత్తం!"
"ఆయన శిష్యుడవు గదా! మరి అంత గొప్పగా నువ్వెందుకు పాడలేకపోతున్నావ్?"
"క్షమించాలి! నేను పాడుతున్నది ఢిల్లీశ్వరుని సమక్షంలో! మా గురువుగారు పాడుతున్నది జగదీశ్వరుని సమక్షంలో! అదే తేడా!"
అంతే! ఆ జవాబుతో అక్బర్ గర్వం సర్వం హరించుకుపోయింది.
"రామనామం అంత గొప్పదా?" అనుకుంటూ అక్బర్ తిరుగుముఖం పట్టారు.

★★★

"హు! విధిలీల! శ్రీకృష్ణపరమాత్మ అంతటివాడు ఒక సామాన్యమైన బాణం కాలికి తగిలి ప్రాణం విడిచారట!" రామదాసు మందు నూరుతూ అన్నాడు. ప్రధాన వైద్యుడు చలించిపోయాడు.
"ఏం పోలిక అది దాసూ? నాకెందుకో నీ మాటల్లో అపశకునం ధ్వనిస్తోంది!"
"అయితే మహారాణావారి గాయం మానుతుందంటారా? వారు తిరిగి లేచి మన మధ్య



# చరిత్రాత్మక సీరియల్

**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకోరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగమల్లుడు పగ బడతాడు .రాజ మాన్సింగ్ షోలాపూర్ జయిస్తాడు .మాన్సింగ్ను రాణాప్రత్జాప్ అవమానిస్తాడు . తగిన గుణ పాఠం చెప్పాలని అక్బర్ అనుకుంటాడు .మాన్ సింగ్ ను సర్వ సైన్యా ధ్యక్షుడిగా నియమించి రణ ప్రతాప్ మీదకు యుద్దానికి పంపుతాడు అక్బర్ .రాజా రాం తన కొడుకు శాలివాహన్ తో యూద్దనికి వస్తాడు .రాజా జగన్నాధ్ వెన్నుపోటుతో దాందాస్ మరణిస్తాడు రాణాప్రతాప్ రామ్ప్రసాద్ అనే ఏనుగు ను మొఘలుల మీదకు పంపిస్తాడు. దాన్ని వాళ్ళు స్వాధీనం చేసుకుంటారు . ప్రతాప్ మాన్సిన్హ తో తల పడతాడు . మొఘలుల సైన్యం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతాప్ కు గాయాలవుతాయి.ఝులా ప్రతాప్ సుర్యద్వాజం తీసుకుని పారిపోతాడు .ప్రతాప్ పరిపోతున్నాడని అతని వెంటపడి అతన్ని హతమారుస్తారు మొఘలులు.గాయపడ్డ ప్రతాప్ ణి అతన్ని గుర్రం చేతక్ దూరంగా రహస్య ప్రదేశానికి తీసుకు వెళుతుంది

**ఇక చదవండి**

తిరగగలరంటారా? చిత్తోడ్ తిరిగి స్వాధీనం చేసుకోగలరంటారా?" రామదాసు ప్రశ్నలవర్షం కురిపించాడు.
సూర్యనాథుడు మౌనం వహించాడు. రామదాసు అనుమానం దీంతో బలపడింది.
"ఏమైనా కానీయ్! మన ప్రయత్నం మనం చేయవలసిందే!" రామదాసు తాను నూరిన మందును ఒక ఆకుదొన్నెలోనికి పోస్తూ అన్నాడు.
"ష్! ఇక ఆ ప్రసక్తి చాలించు!" సూర్యనాథ్ అటు వస్తున్న సలుంబ్రా కృష్ణసింహుణ్ణి చూపిస్తూ రామదాసును వారించాడు. సలుంబ్రా ప్రభువు ఆదుర్దాగా వచ్చి వైద్యులను వెంటబెట్టుకొని మహారాణాగారి పర్ణశాల దగ్గరకు తీసుకుపోయాడు.
నెలరోజులనుంచీ వైద్యులు మందులు వేస్తూనే ఉన్నారు.
ఏ మందూ పనిచేయడం లేదు.
గాయం సెలవేసింది.
వైద్యబృందం శాయశక్తులా ప్రయత్నిస్తూనే ఉంది.
ప్రధానవైద్యుడు ప్రభువు చేయి పట్టుకొని పరీక్షించాడు.
ఒడలు కాలిపోతోంది. నాడి అసామాన్యంగా ఉంది.
"అమ్మా!" ప్రభువు నోటివెంట బాధాపూరితమైన రావం వెలువడింది.
ప్రధానవైద్యుడు ప్రతాపుని గాయంవైపు చూశాడు.
విధి వైపరీత్యం!!

# చరిత్రాత్మక సీరియల్



ఆధునిక ఆయుధాలతో విరుచుకుపడే
అక్బర్ అశేష సేనావాహిని, అసమాన
శౌర్యప్రతాపాలే ఆయుధాలుగా
ధరించి, అవలీలగా నిలవరించిన
మహావీరుడు ప్రతాపుడు.
ఒక సామాన్యమైన విల్లు విరిగి,
కొయ్య ముక్క కాలిలో గుచ్చుకొని
బాధపడుతున్నాడు.
కాలం కలిసి రానప్పుడు తాడే పామై
కాటువేస్తుంది!
కొత్తగా ఆయుధాలు సిద్ధం చేయించిన
శుభసందర్భంలో, రాణా వాటిని
స్వయంగా పరీక్షించదలచి ధనుస్సు
నొకదానిని ఎక్కుపెట్టబోయాడు.
విధివశాత్తు అది ఫెళ్ళున విరిగింది.
త్రుటికాలంలో విరిగిన వింటికొన
ప్రతాపుని తొడలో దిగి, రక్తం చిమ్మింది.
ప్రక్కనే ఉన్న సలుంబ్రాకృష్ణుడు
వింటికొనను జాగ్రత్తగా తొడలోనుంచి
వెలుపలకు లాగాడు. తొడలో
ఎముకదాకా దిగబడిన కొయ్య
మొత్తం వెలుపలికి వచ్చిందనే అంతా
భావించారు. బయటకు వ్రేలాడే
కండరాలను లోపలికి అదిమి
చిమ్మిన రక్తాన్ని తుడిచి వైద్యులకోసం
కబురుచేశారు.
వైద్యులు గాయాన్ని శుభ్రపరచి,
కొన్ని పసరులువేసి కట్టుకట్టారు.
రెండుమూడు రోజులు నొప్పి
తగ్గినట్లుగానే తగ్గి, తరువాత
సెలవేసింది. ఇప్పటికి నెలరోజులైంది.
వైద్యులు గాయానికి కట్టిన కట్టును
జాగ్రత్తగా తొలగించారు.
గాయం ప్రాంతాన్ని చూచినవారందరికీ
ఒడలు జలదరించింది.
అంతా నల్లగా కమిలిపోయింది! తొడ
లోపలే విరిగివున్న పేడు నేడు రాణా
ప్రాణం తీస్తోంది.
వైద్యుల చూపు మిగతా శరీరభాగం
మీదికి ప్రసరించింది. గాయం తగిలిన
కాలు వాచి ఉన్నది.
"...!"
ప్రతాపుడు స్పృహలో ఉన్నట్లు లేదు.
కానీ అపరిమితమైన బాధవలన
పలవరిస్తున్నాడు అనుకున్నారు
వైద్యులు.
"అమ్మా! మేవాడు మాతా!"
రాణా పెదవుల వెంట ఆవేదనతో
వెలువడిన పలుకులు విని అంతా
మ్రాన్పడి పోయారు. "ప్రభూ! గాయం
బాధపెడుతోందా?" వైద్యులు ప్రతావుని
శిరస్సు స్పృశిస్తూ ప్రశ్నించాడు.
రాణా నేత్రపద్మాలు విచ్చుకున్నాయి.
"ప్రభూ! వైద్యులు ఇవాళ కొత్త మందులు
వేస్తున్నారు! మీ కాలి బాధ త్వరలో
తగ్గుతుంది! మీరు ప్రశాంతంగా
విశ్రమించండి!"
రాణా పెదవులపై ఒక చిరునవ్వు
మెరిసింది. ఆ నవ్వు వెనుక దాగిన
అనంత విషాదచ్ఛాయను అంతా
గమనించారు.
రాణా కళ్ళు మూసుకున్నాడు.
వైద్యులు ఏవో పసరులు గాయానికి
పూశారు. ప్రధాన వైద్యుడు
ప్రభువు నాడిని పరీక్షించాడు.
ఆయన ముఖం వివర్ణమైంది.
కన్నుల్లో ఆందోళన
కొట్టవచ్చినట్లు కనబడింది.
"ఏమైంది?" అన్నట్లుగా
చూశాడు సలుంబ్రాధిపతి.
ప్రధానవైద్యుడు పెదవి విరిచాడు.
"కుమార అమరసింహుల
వారిని ఉన్నఫళంగా వెంటనే
పిలుచుకురా!" అని ఒక
భటుడికి పురమాయించాడు
సలుంబ్రాకృష్ణుడు.
ఆ భటుడు ఆగమేఘాలమీద
పోయి అమరసింహుడికి ఆ
వార్తనందించాడు.
అమరసింహుడు
ఆందోళనతో
అన్నం తింటున్న
చేతిని గూడా కడుక్కోకుండా,
అతివేగంగా వచ్చి తండ్రి ఉన్న
పర్ణశాల దగ్గర వ్రాలాడు.
ఆ గుడిసె చుట్టూ ఆప్తులనేకులు
మూగి, విషాద నయనాలతో
అమరసింహుని చూశారు.

(ఇంకా ఉంది )





# ఒక్క క్షణం ఆలోచిస్తూ..

మళ్ళ .కారుణ్య కుమార్

నిశి తెరల్ని చీల్చుకుంటూ తూర్పు తీరంలో పొడుస్తున్న కిరణమా!
తెలిపావా ఎప్పుడైనా? మాయమౌతున్నాడు మానవత్వం గల మనిషని
బంధాలను కాదంటూ వికృత ఆలోచనలు పులుముకుంటున్నాడని
అసువులు రాల్చుతుంది ఆ కాలమని.
ఊరిస్తూ ,ఆశా రాగాలేవో రేపుతూ దోబూచులాడుతున్న ఓ నిట్టూర్పుల మేఘమా!
ఆలకించావా?, ఏమయ్యడమ్మ ఆ ఆకలికి శత్రువు, ఈ నేలమ్మకు నేస్తం
నేడు నన్ను ఈ కాంక్రీట్ కంచెల్లో వదిలి, కరువు వచ్చిందని కన్నీటి తో
కనుమరుగైపోయాడా? రుణభారం పెరిగిందని నాకు దూరం అయిపోయడా
అని ఎదురుచూపులు చూస్తున్న ఆ నేల తల్లి ఆర్తనాదాన్ని
వింటున్నావా ఓ సమాజమా, జర భద్రం తల్లి కంటికి ఇంపుగా కనిపించే
ఊసరవెల్లిలున్నాయని,కమ్మనైన మాటలు చెప్తూ విషం చిమ్మే విషనాగులున్నాయని
నీకు రక్షణ కరువు అయింది అని వాపోతూ బిడ్డకు హితవు పలుకుతున్న
ఆ తల్లి స్వరాన్ని నీ మీద నమ్మకం కోల్పోతూ అంటున్న ఆ తల్లి స్వరాన్ని...
వింటున్నావా ఓ నిద్రపోతున్న మానవ జ్ఞానమా, ఎవరు ఇచ్చారయ్య హక్కు నీకు,
నన్ను నిలువునా దోచుకోవడానికి , నన్నుఅణువణువునా కలుషితం చేయడానికి,
మా స్వాతంత్రం హరించడానికి అని బాధాతప్తమైన ఆవేదనతో
ఆ అడివి, ఆ గాలి, ఆ నీరు, ఓ పక్షి, ఓ జంతువు
గగ్గోలు పెడుతూ నిలదీస్తున్నాయి నిన్ను.
మేలుకో ఓ సమాజమా...ఆ ప్రకృతి నీ మీద విసుగు చెందుతూ...హెచ్చరిస్తుంది....
హెచ్చరించాను నిన్ను, బుజ్జగించాను నిన్ను, అయినా నువ్వు మారలేదు,
ప్రాయశ్చిత్తం లేదంటూ నీ పాపానికి అని ఆ ప్రకృతి. ఓ కెరటాన్ని విసిరింది,
సుడులు తిరుగుతున్న గాలుల్ని ఉసిగొల్పింది. మళ్ళీ ఒక్క క్షణం ఆలోచిస్తూ
మారుతావేమో అని మరొక్క అవకాశం ఇస్తున్నాను అంటూ నెమ్మదించింది.
ఎంతైనా ఆమె మనస్సు అమ్మమనసు కదా.



# సొంతకాళ్లపై నిలబడుతున్న ట్రాన్స్‌జెండర్లు

ట్రాన్స్ జెండర్లు బలవంతపు వాసులకు పాల్పడకుండా సమాజంలో గౌరవప్రదంగా జీవించటానికి తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేసింది .ట్రాన్స్ జెండర్లు పెళ్లిళ్లు, పేరంటాలు, కూడళ్ళలో బలవంతపు వసూళ్లకు పాల్పడకుండా గౌరవంగా మసలుకోవటానికి  కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు పొందేందుకు అనేక అవకాశాలు కల్పిస్తున్నది  ట్రాన్స్ జెండర్ ల పేరుతో వసూళ్లకు పాల్పడుతూ గౌరవాన్ని కోల్పోకూడదు . హైదరాబాద్ సిటీ పోలీసులు ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ నియంత్రణ వాలంటీర్లుగా నియమించి ఉపాధి అవకాశాలు కల్పించింది .హైదరాబాద్ నగర పోలీసు విభాగం ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్లు కూడా భాగస్వాములు కానున్నారు. తొలి దశలో భాగంగా మొత్తం 44 మంది ట్రాన్స్‌జెండర్లు నగరంలోని వివిధ కూడళ్లలో వాహనాలను నియంత్రిస్తారు. నగర పోలీసులు దీన్ని ప్రయోగాత్మక ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఎంపికైన ట్రాన్స్‌జెండర్ల డ్రిల్‌ను కమిషనర్ సీవీ ఆనంద్ పరిశీలించారు. పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైతే మరింత మందిని విధుల్లోకి తీసుకుంటామని, ముఖ్యమంత్రి ఎంతో నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీవీ ఆనంద్ అన్నారు

## స్పెషల్‌గా హోటల్ పెట్టి:

ఇదివరకు ట్రాన్స్‌జెండర్ తమ కుటుంబంలో ఉన్నారని తెలిస్తే వారిని బయటకు పంపించేవారు. వీరికి సరైన విద్య



అందదు. ఉద్యోగ అవకాశాలు అసాధ్యం. ఒకవేళ చదువుకున్నవారు ఉన్నప్పటికీ వారిని ఉద్యోగాల్లో చేర్చుకునేవారు ఉండరు. కానీ పరిస్థితులు మారుతున్నాయి .ప్రతి దుకాణానికి వెళ్లి యాచించడమే వారి వృత్తి అనుకునేవారికి సరైన జవాబు ఇస్తున్నారు చెన్నైకి చెందిన ట్రాన్స్‌జెండర్లు. ఒకరి వద్ద పనిచేయడమే కాదు... సొంతంగా నలుగురికి పని ఇవ్వగలమని నమ్మి.. 'చెన్నై ట్రాన్స్ కిచెన్' అనే హోటల్‌ను ఏర్పాటు చేశారు. యునైటెడ్ వే చెన్నై అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో.. ట్రాన్స్‌పర్సన్స్ రైట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ అయిన జీవా ఈ హోటల్‌ను ఏర్పాటు చేశారు. చెన్నై... కోలాతూర్‌లోని జీకేఎం కాలనీ, 25వ వీధిలో ఈ హోటల్ ఉంది. ఉదయం టిఫిన్లతో పాటు, మధ్యాహ్నం, సాయంత్రం వెజ్, నాన్‌వెజ్ వంటకాలను సర్వ్ చేస్తున్నారు. చేపల కూర, ఇడ్లీ కలిపి ఇచ్చే మీన్ కులంబు వంటకం ఇక్కడ ఫేమస్. మొత్తం పది మంది ట్రాన్స్‌జెండర్లను హోటల్‌లో పనిచేసేందుకు నియమించుకున్నారు. ట్రాన్స్‌జెండర్లను బయట ఎవరూ ఉద్యోగంలోకి తీసుకోవడం లేదని.. అందుకే సొంతంగా హోటల్ ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్ కిచెన్ యజమాని జీవా చెబుతున్నారు. ట్రాన్స్‌జెండర్లలో కొంతమందికైనా సొంత కాళ్లపై నిలబడే అవకాశాలు వస్తాయన్న ఉద్దేశంతో ఈ హోటల్‌ను పెట్టినట్లు జీవా చెప్పారు.



## ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక క్లినిక్ లు..

రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా క్లినిక్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 23 బోధన ఆస్పత్రుల్లో వీటిని ఏర్పాటు చేయనుంది. ఇందుకు సంబంధించిన కసరత్తు దాదాపు పూర్తయింది. ఆయా జిల్లా కేంద్రాల్లో కొత్తగా ఏర్పాటయిన ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రుల్లో ఈ క్లినిక్ లను అందుబాటులోకి తీసుకురానున్నారు. అంతేకాకుండా, ట్రాన్స్ జెండర్ల కోసం వారానికి రెండు, మూడు రోజులు ప్రత్యేక క్లినక్ లను నిర్వహించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే హైదరాబాద్ లోని ఉస్మానియా ఆస్పత్రిలో ట్రాన్స్ జెండర్ల కోసం క్లినిక్ లు నిర్వహిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న క్లినిక్ లలో స్పెషలిస్టు వైద్యులు అందుబాటులో ఉండనున్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఈ అంశంపై సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి.

★★★★






సీరియల్

# గర్భ శ్లోకం

**ఈదర శ్రీనివాస రెడ్డి**

వివెక్  ఉష ఇంటిని చేరుకునేసరికి, తలుపులకు వేలాడుతున్న తా ళం కప్ప వెక్కిరిస్తూ కనపడింది.

ఆసలు ఉష ఇంటికి వచ్చిందా లేక, తమని ఏమార్చటానికి ఎక్కడికన్నా వెళ్లి పోయిందా.. " ఏమి అర్థం  కాలేదు వివెక్ కు

చేసేదేమిలేక ఆ సందు మూలదాకా  వచ్చి, అక్కడ తెరిచి వున్న టీ కొట్టు ముందు బండి ఆపాడు

" చేతికి చిక్కినట్టే చిక్కి చిలక మాయం అయి పోయింది" అని మనసులో అనుకుంటూ
బండి దిగి, కొట్టువైపు ఆడుగులు వేసి, 'ఓఛాయ్ .." అంటూ అక్కడే వున్న చెక్క బల్ల మీద కూల బడాడు నీరసంగా
ఓ రెండు నిమిషాల్లో కోట్లో  కుర్రడు టీ గ్లాసు  తో ఎదురుగా ప్రత్యక్ష మయ్యాడు ,"సార టీ " అంటూ

# క్రైం సీరియల్



## జరిగిన కథ

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రిలోపెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీరా వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . డి.సి.పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపింది కుడా ఒక ఆడదే అని తెలుస్తుంది.ఉష మీద అనుమానం తో ఆమె ఫోటో తో పోల్చి చూస్తాడు వివేక్ .సుస్మిత వేణు అవుట్ డోర్ షూటింగ్ కి వెళతారు .వాళ్ళతో పాటు రౌడి శంకర్ కుడా వాళ్ళను అనుసరిస్తాడు .సుస్మిత వేణు గుడిలో ఎవ్వరికి తెలియకుండ పెళ్లి చేసుకుంటారు . సరగోసి ద్వారా బిడ్డని కనాలని నిర్ణయించుకుంటారు. సుస్మిత వేణు దగ్గరవుతున్నాడని అతనికి వేరే పెళ్లి చెయ్యాలని ఆలోచిస్తాడు అనిల్ . విషయం తెలిసిన వేణు వేరొక అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు . రౌడి షీటర్ శంకర్ కుడా హత్యకు గురౌతాడు .దానితో భయపడిన సి ఐ అంబుజం నిజాన్ని పోలిసులముందు ఒప్పుకుంటూ జరిగింది చెబుతాడు హంతకురాలు పట్టుబడిందని పోలీసులు ప్రకటన ఇస్తారు . భార్గవి కో కోసం వల పన్నుతాడు వివేక్ .ఉష కోసం స్టూడియోకి వెళతాడు వేవేక్ .ఉష వేవేక్ నుంచి తప్పించుకుంటుంది

## ఇక చదవండి

గ్లాసు అందుకుంటా.” ఇందాకా ఎవరన్నా ఆడ వాళ్ళు ఇటు రావటం కాని పోవటం కాని చూశావా” అని అడిగాడు. యధాలాపంగా

“రావటం ఏమోగాని పోవటం చూసాను సార్, ఒకావిడ ఆటోలో గాభరాగావెళ్ళింది. ఆవిడ వెనకాలే ఇంకొకావిడ ఇక్కడి దాకా వచ్చి మరో ఆటో పట్టుకుని ఆమె వెనకాలే వెళ్ళింది.”అంటూ జవాటు ఇచ్చాడు

“ఇద్దరు ఆడవాళ్లే ....వాళ్ళను చూస్తే. గుర్తు పట్ట గలవా? అతృతతో అడిగాడు వివేక్

‘లేదు సార్, అంతబాగా మాడలేదు , ఆటో లుచాలా స్పీడుగా వెళ్ళి పోయాయి!

‘ఇద్దరు ఆడవాళ్ళు ....? –.... ఒకరుఉష..మతి ఇంకొకరు ..కొంప దీసి భార్గవి కాదు గడా ? . ఆటోలో వెళ్ళారు ,ఉష ఊరు వదిలి పోతొందా ?.....ఊరు దాటిందంటే కేసు మళ్ళీ మొదటికీ మొదటికి వస్తుంది “ అనుకుంటూ వెంటనే కంట్రోల్ రూముకి ఫోన్ చేసోడు

“హల్ ... కంట్రోల్ రూం .”

# క్రైం సీరియల్

" ఎస్ కంట్రోల్ రూం... " అంటు అవతల నుంచి సమాధానం రాగానే

'హై ఎలర్ట్ , ఇద్దరు ఆడవాళ్ళు పారిపో తున్నారు. ఎలర్ట్ బస్టాండ్ రైల్వేవేషన్. సీటి లిమిట్స్ ఓవర్"

"ఓవర్ "

★★★

ఉష ఎక్కిన రైలు రాజధాని ఎక్స్‌ప్రెస్,.

ఢిల్లీకి వెళ్తున్న దన్న విషయం టి.సి వచ్చి టిక్కెట్ అడిగేదాకా తెలియ రాలేదు ఉష కు .టిసిని బతిమిలాడుకుని ఎసి ఫస్ట్ క్లాస్ లో బెర్త్ సంపాదించింది ఉష .

అదే తను చేసిన పెద్ద తప్పు, ఏజనరల్ భాగీలోనో, సెకండు ఏసిలోనో సీటు, సంపాదించి వుంటే తనకి ప్రాణాలు దక్కేవి .

రైలు ఎక్కిన దగ్గరనుంచి ఉష కోసం వెతుకుతూనే వుంది భార్గవి. ఉష టి సి దగ్గర టిక్కెట్ సంపాదించటం గమనించి, తను అందులోనే సీటు కోసం టి.సి దగ్గర కు వెళ్ళింది . భార్గవి అదృష్టమో ,ఉష దురదృష్టమో, భార్గావి కి కుడా ఏ సి ఫస్ట్ క్లాస్ లోనే బెర్త దొరికింది టి సి ని బతిమిలాడుకుని ఉష పక్క బెర్త్ లోనే సీటు సంపాదించింది .

. తనతోపాటే తన మృతపు కూడా వెంట వస్తున్న విషయం ఉషకు తెలియదు .అప్పటికే బాగా అలసి పోవటం తో నిశ్చంతగా దుప్పటి కప్పుకుని నిద్రకు ఉపక్రమించింది

పక్క బెర్త్ లో ఎప్పుడు చీకటి పడుతుందా అని భార్గవి వస్తున్న నిద్రను ఆపుకుంటూ కూర్చునివుంది.

ఇవేవి పట్టని రైలు మాత్రం రాజధానికి చేరుకోవాలనే అత్రుతతో పరిగెడు తూ ఉంది

★★★

అర్ధ రాత్రి ఎవరో తన నోరు ముయ్యటంతో కళ్ళు తెరిచింది ఉష

కళ్ళకు ఎదురుగా ఉగ్రరూపంలో భార్గవి. ఒక్క సారి భార్గవి రూపాన్ని చూసిన ఉషకు వళ్ళు జలదరించింది .

ఆ భయం నుంచి తేరుకునే లోపే ఉష మెడను, కోసేసింది భార్గవి తన వెంట తెచ్చుకున్న పదువైన ఆయుధంతో

అదే ఆయుధంతో తనకు అన్యాయం చేసిన వాళ్ళ పీకలు తెగ్గోస్తూ వచ్చింది భార్గవి.

అది నిజానికి ఆయుధం కాదు, ఇన్నాళ్ళు భార్గవి తన ఐదోతనానికి చిహ్నంగా చేతికి వేసుకున్న గాజుల ముక్కల తో చేసిన ది . తనభర్తను చంపి, తన బిడ్డను నీటిపాలు చేసిన రోజు, పగిలిని తన గాజులను ఒకటిగా కట్ట కట్టి పదువైన ఆయుధంగా మార్చుకుంది.

దానితోనే ఇన్నాళ్ళు తన శత్రువులను మట్టుపెడుతూ వచ్చింది .

ఇక దానితో అవసరం లేదని రైలు కిటికీ లో నుంచి విసిరి పారేసి, విగత జీవిగా మిగిలిన ఉష శరీరంపై దుప్పటి పూర్తిగా కప్పి, అక్కడినుంచి బయట పడింది .

కొద్ది సేపటికి రైలు మెల్లగా పక్క స్టేషన్ లో ఆగటం తో భార్గవి అక్కడ దిగి చీకట్లో కలిసి పోయింది

★★★



రైలు రాజధాని ఢిల్లీ చేరుకుని,అందరు దిగిపోయిన తరువాత, ఏసి భోగి ఎటెండెంట్ దుప్పట్లు మడత పెడుతూ ఉండగా ఉష శవాన్ని చూసి వెంటనే పోలీసులకు తెలియ చేశాడు.

ఢిల్లీ పోలీసులు కేసు దర్యాప్తు చేసి, ఉష ఫోటోతో సహా సమాచారం మొత్తం, ఆంధ్రా పోలీసులకు పంపించారు.

విషయం తెలిసిన డి సి పి శ్రీనివాసరావు భార్గవి పట్టు బడనందుకు మనసులోనే సంతోష పడుతూ, ఇక ఆకేసు లో చేసేది ఏమి లేక ఎస్ ఐ వివేక్ ని పిలిచి, కేసు క్లోసు చెయ్యమని ఆదేశించాడు

" ఎస్ సార " అంటూ అక్కడినుంచి బయటకొచ్చిన వివేక్ మాత్రం ఎలాగైనా భార్గవిని పట్టుకోవాలని మనసులోనే నిర్ణయించుకున్నాడు

(సమాప్తం )



# సైబర్ టెర్రరిస్టులు



డా. మణికంఠ M.D

సోషల్ మీడియా ఇన్ఫ్లూయర్స్ పేరుతో యువతను పెడధోరణి పట్టించే యాప్లను ప్రమోట్ చేస్తూ లక్షలు గడిస్తున్నారు కొంత మంది వెధవలు . యూట్యూబ్ తదితర సోషల్ మీడియా ఖాతాల్లో లక్షలాదిగా ఫాలోయర్లను కలిగి ఉన్న ఈ వ్యక్తులు... బెట్టింగ్ యాప్లపై విస్తృతంగా ప్రచారం చేయడాన్ని పోలీసులు తప్పు పడుతున్నారు. ఇలాంటి వాళ్లంతా యువత జీవితాల్ని నాశనం చేస్తున్నారు .ఆ మధ్య లోకల్బాయ్ నానీని కూడా పోలీసులు హెచ్చరించారు. దీంతో బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేయనని అతను ప్రకటిస్తూ వీడియోను విడుదల చేశారు. తాజాగా హర్షసాయిపై పోలీసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా కొన్ని నెలల క్రితం ఓ అమ్మాయిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నాడు హర్ష సాయి. ఈ కేసులో అతనికి అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయ్యింది. అయితే బెయిల్ రావడంతో ఊపిరి పీల్చుకున్నాడు.

ఇప్పుడు ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తూ మళ్లీ వివాదంలో ఇరుక్కున్నాడీ యూట్యూబర్. పేదవారికి డబ్బు సాయం చేస్తున్నట్లుగా హర్షసాయి చేసిన వీడియోలను కోట్ల మంది చూశారు. హర్షసాయి యూట్యూబ్ చానెల్కి 80 లక్షల మందికి పైగా సబ్స్క్రయిబర్స్ ఉన్నారు. హర్షసాయి చేసినది తక్కువ వీడియోలే.. అయినా ఒక్కో వీడియో ట్రెండ్ క్రియేట్ చేసింది. ఒకసారి అందరికీ ఉచితంగా పెట్రోల్ అని వీడియో చేశాడు. వందల మందికి ఉచితంగా పెట్రోల్ పోసినట్లు చూపించాడు. మరోసారి ఓ పేద నాయీ బ్రాహ్మణుడిని లక్షాధికారిని చేస్తున్నా చూడండి అంటూ మరో వీడియో చూపించాడు. హర్షసాయిచేసిన వీడియోలకు 76 కోట్ల వ్యూస్ వచ్చాయి . దక్షిణ భారత దేశంలో హర్షసాయి ఎక్కడ దిగినా జనం ఇట్టే గుర్తుపట్టే స్థాయికి ఎదిగాడు. ఓసారి ఓ పేద రైతును ఏకంగా ఫైవ్ స్టార్ హోటల్కు తీసుకెళ్లినట్లు వీడియో చేశాడు. ఆ వీడియోలో ముందుగా ఆ రైతు వేసుకున్న పేద దుస్తులను గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అతన్ని హోటల్లోకి రానివ్వలేదు . రవాత కొంత మంది పేద పిల్లలు, రైతుతో హర్షసాయి ఏకంగా లోని స్టార్ హోటల్ ఫలక్ నుమాలో దిగినట్లు చూపించాడు. ఎగ్జిక్యూటివ్ సూట్లో వారికి కావాల్సిన ఆహార పదార్థాలన్నీ ఆర్డర్ చేసినట్లు ఆ వీడియో ఉంది. ఒకేసారి రూ.3 లక్షల బిల్లు చేసినట్లు చూపించాడు. ఆ బిల్లు చూసి హర్షసాయితో వచ్చిన పేద వారికి మైండ్ బ్లాంక్ అయినట్లు ఉందా వీడియో. హర్షసాయి ఆ బిల్లును చెల్లించినట్లు చూపించాడు. ఇలాంటి వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హర్షసాయి నిజంగానే పేదలకు లక్షల్లో సాయం చేస్తున్నట్లైతే..

## నాలుగో కోతి








ఆ డబ్బంతా అతనికి ఎక్కడ నుంచి వస్తోందని కొందరు ప్రశ్నిస్తున్నారు. అతను స్వతహాగా కోటీశ్వరుడని కొందరు, లేదు వీడియోల ద్వారా వచ్చిన డబ్బునే దానం చేస్తున్నాడని మరికొందరు.కానియా సాలు నిజం అదికాదు .

బెట్టింగ్ యాప్లపై ప్రచారం చేస్తుంటే సమీపంలోని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలి .ఇదొక విష వలయం . బెట్టింగ్ మాఫియా ఇటువంటి సోషల్ మీడియా ఇన్ఫ్లూయర్స్ కు డబ్బులిచ్చి వాళ్ళను ప్రముఖ వ్యక్తులుగా గుర్తింపు పొందటానికి దోహదం చేస్తాయి . హర్షా సాయి విషయం లో అదే జరిగింది .అతనికి లక్షల్లో డబ్బులు ముట్టచెప్పి పేదలకు వేలల్లో సహాయం చేసినట్టు నతింప చేస్తారు . దానితో అతను బాగా పాపులర్ పర్సన్ అవ్వగానే అతని చేత బెట్టింగ్ యాప్ లు ఇతరత్రా యువతను పెదతోవ పట్టించే వాటికి ప్రచారకర్తలుగా ఉపయోగిస్తారు . వీళ్ళ మాటలు నమ్మి యువత మోసపోతారు .

దురదృష్టం ఏమిటంటే ఇలాంటి వాళ్లణి యువత ఫాలో అవుతున్నది . అసలు ఏం ఉద్ధరించారు వీళ్లు? దేశ సేవ ఏమైనా చేస్తున్నారా? సమాజ హితం కోసం మంచి పనులేవైనా చేస్తున్నారా? ఇలాంటి సైబర్ టెర్రరిస్ట్లను సమాజం నుండి తరిమి కొట్టాలి .బెట్టింగ్ యాప్ల ద్వారా వేలాది మంది యువత జీవితాలను నాశనం చేసి కోట్లలో సంపాదించి, వేలల్లో పంచుతూ సంఘ సేవకుల్లా ఫోజులు పెడుతున్నాడంటూ హర్షసాయిపై ఘాటు కామెంట్స్ చేశారు పోలీసులు .

ఇటువంటి ధోరణులు దేశ భవిష్యత్ ను అగమ్య గోచరం చేసతుంది. ప్రస్తుతం ప్రపంచంలోని ఎన్నో ప్రముఖ సంస్థలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారు. అదే సమయంలో చాలా మంది యువకులు తమ జీవితాలు ఇలాంటి ఇన్ ఫ్లూయెన్సర్ల చేతిలో పెడుతున్నారు. ఈ బెట్టింగ్ యాప్స్ వ్యక్తిగతంగానే కాకుండా సామాజిక, ఆర్థిక భద్రతకు ముప్పుగా పరిణమించాయి. ఇప్పటికే ఎంతో మంది జీవితాలను విచ్ఛిన్నం చేశాయి. ఆలస్యం కాకముందే అందరూ మేల్కొండి. బెట్టింగ్ యాప్స్ తో కలిగే నష్టాన్ని గుర్తించండి – ఇది మీ వ్యక్తిగత జీవితానికి, మీ భవిష్యత్తుకు, మీ కుటుంబ శ్రేయస్సుకు, అలాగే మన సమాజ నిర్మాణనికి తోడ్పడుతుంది

★★★







# వాకిలి

–వీరేశ్వర రావు మూల

మాధ్యమాల లో చరించే మిధ్యా జీవి ఇతడు !
రాత్రి స్వప్న సౌధాలకు
పగలు పునాదులు వెతికే
అనాధ జీవి !
తృష్ణ తృష్ణ కి
మధ్య
మృగ తృష్ణ
పొందిన మది
పొందినది జారినది
మళ్ళీ మళ్ళీ  బుసలు కొట్టే మోహ సర్పం
శిఖరం వైపు పయనం
లోయే మిగిలిపోయిన
గమనం
ఇంతేనా మనం ?,

ఏ విశ్వాంత రాళం నుండి
జారిందో ఈ భూగోళం ?

ఏ కొండ సానవు ల నుండి
మొదలయిందో ఈ ప్రవాహం ?
ఏ పురాతన శతాబ్దాల క్రితం
మొదలయిందో ఈ జీవన క్రతువు ?
ఆయువు ఉన్నంత వరకూ
వెంటాడే దుఃఖ రాహువు !
కలి కాలమంతా ఆకలి
విశ్వంభరుడి వాకిలి
వైశ్వానరాగ్ని భస్మ రాసులేన్నో !

ఐనా నడిపిస్తోంది
అవ్యక్త ఆశా వాయువు !



## సెటైర్

**నెట్టింటి రామాయణం**





# ఇంటర్నెట్ పెళ్ళిళ్ళు – స్విగ్గి భోజనాలు

**ఈ. సాయి అలేఖ్య**

ఈ మధ్య వాట్సప్ లో పెళ్ళి పిలుపులు ఎక్కువయ్యాయి. వాట్సప్ లో శుభలేఖలు పోస్టు చేసి చేతులు దులుపు కుంటున్నారు. అదేమంటే మా పిలూపే అంత , మీరు వస్తే రండి లేకపోతే లేదు అన్నట్టుంది వాళ్ళ ప్రవర్తన .మేమేమన్నా తక్కువ తిన్నామా అని వీళ్ళు కుడా వాట్స ప్ లోనే శుభాకాంక్షలు తెలిపి ఉరుకున్నున్నారు

ఒకప్పుడు సతీ సమేతంగా ఇంటికి వచ్చి బొట్టుపెట్టి మరీ పెళ్ళికి పిలిచే వాళ్ళు . పెళ్లి పిలుపులకే ఓ నెలరోజులు పైన పట్టేది. ఇప్పుడే ముంది, దగ్గర బంధువులను దిగ్ఒక రోజు స్వయంగా వెళ్ళి పిలిచి, మిగిలిన వారికి వాట్సప్ లో పెళ్ళి కార్డులు పోస్టు చేస్తున్నారు.

కాస్త డబ్బున్న వాళ్ళు పెళ్ళి శుభలేఖల్ని వీడియో తీయించి, పోస్టు చేస్తున్నారు. మరికొంత మంది ప్రీ వెడ్డింగ్ షుటింగ్ చేయించి, వాటి వీడియోల్ని కూడా వాట్సప్ లో పోస్టు చేస్తున్నారు ముందుగానే, సినిమా విడుదల ముందు టీజర్ విడుదల చేసినట్టు ఏంచేస్తాం హై టెక్కు పెళ్ళిళ్లు అనుకోవటం తప్ప .

ఈ మధ్య నా స్నేహితుడు ఒకడు వాళ్ళబ్బాయికి డిజిటల్ పెళ్ళి చేసాడు.

## సెటైర్



# నెట్టింటి రామాయణం

అబ్బాయి అమెరికాలో, అమ్మాయి ఇండియాలో . ఇద్దరికీ పెళ్లి చూపులు ఆన్లైన్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. నాకు కుడా అంతర్జాల లంకె పంపించాడు, అమ్మాయిని చూసి ఎలాఉందో చెప్పమని.అమ్మాయి బాగుండటం తో పెళ్లి ఖరారు అయ్యింది

మా వాడికి , తన కొడుక్కి ఎవరు చేయ్యనట్లు పెళ్ళి చెయ్యాలని కోరిక . మా వాడికి ఏదన్న అలచన రావాలే కాని దాన్ని ఆచరణ లో పెట్టేసాడు వెనక ముందు చూడ కుండా అనుకున్నట్లే కొంత మంది సాఫ్ట్వేర్ టేకిలను సంప్రదించి ఓ సుభ ముహూర్తాన డిజిటల్ పెళ్ళికి శ్రీ కారం చుట్టాడు .

ముందుగా వాళ్ళ ఫామిలీ కోసం ప్రత్యేకంగా ఓ వెబ్ సైటు, యూట్యూబ్ ఛానలు తయారు చేయించి వాటిని వీక్షించటానికి అవసరమైన లంకెలు అవీ వాట్సప్ ద్వారా, ఎస్ ఎమ్ ఎస్ ద్వారా తన స్నేహితులకు, బంధువులకు పంచి పెట్టాడు .

వధూవరులిద్దరూ ప్రీవెడ్డింగ్ షూట్ కోసం న్యూజిలాండు వెళ్ళారు. వాళ్ళతో పాటు ఫోటోగ్రాఫర్లు, కొరియోగ్రాఫర్లు వాళ్ళ అసిస్టెంట్లు మొత్తం కలిపి ఓ పదిమంది వధూవరుల వెంట వెళ్ళారు .మరి వాళ్ళకు హోటళ్ళు,భోజనాలు భారీగానె అయ్యుండాలి ఖర్చు .

న్యూజిలాండ్ లో అందమైన ప్రదేశాల్లో రు సినిమాల్లో లాగా, కొరియోగ్రఫీర్ల పర్యవేక్షణల ఆడిపాడుతుంటే వీడియోలు తీసి వాటిని వెబ్సైట్ , యూట్యూబ్ లో పోస్టు చేసి, తప్పక చూడమని, నచ్చినట్లయితే లైకులు కొట్టమని అందరికి సందేశం పంపించాడు.

వాటిని చూసిన బంధువులు లైకుల కంటే.. కామెంట్లే ఎక్కువ పెట్టారట, ఓ రోజు నాతో చెప్పుకుని బాధ పడ్డాడు .లోకమే అంత నువ్వేమి పట్టించుకోకు అని సముదాయించాను . ఇంతకి నేను లైకు కొట్టానా లేదా అని ఓసారి తెరిచి చూసా..ఏమి పెట్టలేదు నేను,మళ్ళీ వాడేమ్మన్నా అనుకుంటాడో ఏమో అని బాగుందని ఓ పోస్టు పడేసా అక్కడ .

పెళ్ళికి ముందే పెళ్ళి కూతురు బరితెగించి వ్యవహరించటం.. ఏమి బాగా లేదని ఎక్కవ మంది కామెంట్లు పెట్టారట .ఈ కామెంట్లు పెట్టిన వాళ్ళు రేపు పెళ్ళికి వచ్చి, ఇంకెన్ని మాటలు అంటారో అని .
,అందుకు పెళ్ళికూతురు అసలు పెళ్ళి చేసుకొను పొమ్మని ,అలిగి కూర్చుందట. దానితో పెళ్ళి కూతుర్ని ఒప్పించ టానికి నానా తిప్పలు పడాల్సి వచ్చిందట. చివరకు లైకులు పెట్టిన వాళ్ళని మాత్రమె పెళ్లికి రమ్మని పిలుద్దాము, కామెంట్లు పెట్టిన వాళ్ళను , యూట్లూబ్ లో పెళ్ళిని చూసి ఆనందించమని చెపుతామని నచ్చచెప్పి పెళ్ళికి ఒప్పించారట ఎంకి పెళ్ళికి సుబ్బి చావంటే ఇదేనేమో ...

అందుకని ఆఫ్ లైన్ మరియుఆన్లైన్ పెళ్ళి చెయ్యటానికి అన్ని ఏర్పాట్లు చేసాడు మావాడు . అందరికీ శుభలేకలు వాట్సప్ ద్వారా పోస్ట్ చేసి, లైకులు కొట్టిన వాళ్ళకు మాత్రం పెళ్ళికి తప్పకుండా రావలని విడిగా మెసేజులు పెట్టాడు

అదృష్ట వశాత్తు నేను లైకులు కొట్టటం తో పెళ్ళికి రమ్మని ఆహ్వానం అందింది. మిగిలిన వాళ్ళకు పెళ్ళి తంతు మొత్తం మీ గొట్టం లో (యూ ట్యూబ్ ) చేయబడు తుంది చూసి ఆనందించండి అని ఓ చావు వార్త అందింది.

# సెటైర్



సరే నన్ను ఎంతో ప్రేమగా పిలిచారు కదా , పై పెచ్చు ప్రాణ స్నేహితుడు , అందుకని దురా భారం అయినా ,ట్రైన్ రిజర్వేషన్ దొరకకపోయినా తత్కాల్లో బుక్ చేసి మరి వెళ్ళాను పెళ్ళికి

★★★★

పెళ్ళికి వెళ్ళాను అన్న మాటే కాని అసలు పెళ్లి తంతు చూడటానికే వీలు పడలా .పెళ్లి మండపం చుట్టూ వీడియొ గ్రాఫర్లు , ఫోటో గ్రాఫర్లు , మీ గొట్టం వాళ్ళు అందరు మూగి పోయారు. పైపెచ్చు. వాళ్లు జారీ చేసే సూచనలకు ఒక దశలో పెళ్లి చేయించే పురోహితుడు కుడా పెళ్లి చెయ్యను పొమ్మన్నాడు . లేకపోతే ఏమిటి తాళి కట్టే ఫోటోలు సరిగా రాలేదని మళ్ళీ తాళి కట్టించమంటే ఎవరికైనా మండదు . అదే జరిగింది అక్కడ .అందుకే పురోహితుడికి కోపం వచ్చి వెళ్ళిపోదామని అనుకున్నాడు . మావాడు ఎదో సర్ది చెప్పటం తో ఊరుకున్నాడు లేకపోతే పెళ్లి మధ్యలో ఆగి పోయేది .

ఇంట్లో కూర్చుని మీ గొట్టం లో చూస్తే పోయేది, అనవవసరంగా ఇక్కడ దాకా వచ్చాను అనిపించింది నా మనసుకు. ఇక అక్కడ వుండి చేసేది ఏమి లేక పోవటం తో భోజనం చేసి ఇంటి దారి పడదాము అని, విందు భోజనాలు వడ్డించే హాలు వైపు నడిచాను

అక్కడ బఫే ఏర్పాటు చేసి వుండటంతో ప్లేటు కోసం సం చూసాను. ఎక్కడా ప్లేట్లు కనపడలేదు . అక్కడ వున్న ఒక సర్వర్ ణి అడిగితే పక్క రూము లోనుండి ప్లేటు తెచ్చుకోవాలని చెప్పాడు. అతని మాటలు నాకు చాలా ఆశ్చర్యనికి గురి చేసాయి

భోజనాలు ఇక్కడ, ప్లేట్లు అక్కడా, ఏమిటో అనుకంటూ ప్లేటు తెచ్చు కోవటానికి పక్క గది లోకి వెళ్ళి చూస్తే అక్కడ ఒకతను ఓ మిషను ముందు కూర్చుని బటన్ నొక్కు తున్నాడు, అందులోనుంచి వచ్చే ప్లేట్లను అక్కడి వాళ్లకు అంది సున్నాడు. ఇదేదో వింతగా వుందే అని నేను వెళ్ళి అతని ముందు నిలుబడ్డా

'ఓటిపి చెప్పండి. 'అన్నాడు అతను

ఓటిపినా – దేనికి ఓటిపి " అన్నా అయో మయంగా

'మీదగ్గర ఓటిపి లేదా అయితే పక్కకు జరగండి. అన్నాడు

. తెల్ల మొఖం వేసుకుని పక్మకు జరిగి నిలబడ్డా

నా అమాయకత్వాన్ని చూసి జాలిపడని ఒకతను," సార్ పెళ్ళి మండపం దగ్గర క్యూ ఆర్ కోడ్ వుంటుంది. దాన్ని స్కాన్ చేసి ఓ వెయ్యి నూట పదహార్లు చదివించడి వధూవరులకు, మీకు ఓటిపి వస్తుంది' అని సలహా ఇచ్చాడు

'క్యూ ఆర్ కోడ్ లో చదివింపులా? వెయ్యి నూట పదహార్లా? ఇదో రకం దోపిడీనా బంధువుల దగ్గర? అని మనసులో అనుకుంటు " పెళ్ళి మండపం వైపు నడిచా

పెళ్ళికొచ్చే బంధువులు వధూ వరులకు తమ తాహతకు తగ్గట్టుగా కానుకలు ఇవ్వటం రివాజూ . అంతే కొని ఇలా పెళ్ళికి వచ్చిన వాళ్ళ చేత నిర్భంధంగా చందాలు కట్టించటం ఏమిటని అక్కడ వున్న వాళ్ళు గుసగుసలాడటం

# సెటైర్

నా చెవిని దాటి పోలేదు . ఈ విషయం మా వాడి చెవిలో వేద్దామనుకున్నా కాని వాడి బిజీ లో వాడున్నాడు .వాడిని ఇప్పుడు ఎందుకు ఇబ్బంది పెట్టటం అని ఊరుకున్నా .

ఏం చేస్తాం, అప్పటికే సూర్యడు నడినెత్తికి ఎక్కాడు, కడుపులో ఎలుకలు రన్నింగ్ రేసు చేస్తున్నాయి. ఆకలిదంచేస్తోంది.
అక్కడ మండపానికి అతికించిన క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి ఓ 1116 చదివించా. వెంటనే నాకు ఓటిపి వచ్చింది. ఓ తీపి తో పాటు ఓ మెసేజి కుడా వచ్చింది . ఆ మెసేజి చూసి నవ్వాలో ఏడవాలో తెలియాలా



“మా పెళ్ళికి వచ్చి మామ్మని దీవించి ,మాకు మీరు ఇచ్చిన కానుక ఏంతో విలువైనదిగా భావిస్తున్నాము .ధన్యవాదాలు “
ఇది మెసేజి



ఆకలి దంచి
కొడుతున్నటం తో పరుగు
లాంటి నడక తో వెళ్లి
ఓటిపి చూపించి ప్లేటు తీసుకుని,
బఫే చెయ్యటానికి ముందుకు నడిచా

అక్కడ బఫే చేస్తున్న , ఒకాయన తన ఫోన్లో ఎవరికో ఓటిపి పంపించాను వచ్చిందా అని అరుస్తున్నాడు .

“అదేమిటి ఇక్కడ విందు భోజనాలు పెడుతుంటే ఎక్కడకో ఓటిపి పంపుతున్నాడు అని అనుకుంటూ ; కుతూహలం ఆపుకోలేక “ఇక్కడ భోజనాలు వడ్డిస్తుంటే, ఎవరికో మీరు. ఓటిపి పంపుతున్నారు” అంటూ అడిగా

అతను సమాధానం ఇచ్చే లోపే ,అవతలి వ్యక్తి వచ్చింది, కాని పని చెయ్యట్లా అంటున్నాడు .

నాకు నవ్వు ఆగాలా ఇలాంటి వ్యక్తులు కుడా ఉంటారా అనుకుంటూ , సార ఓ టి పి ఒకసారే పని చేస్తుంది , వెళ్లి మళ్ళీ చదివింపు ఇచ్చి రండి అన్నాను .అతను నావంక ఏగా దిగా చూస్తూ అవతలికే వెళ్ళాడు

భోజనం చేసి వెళుతూ వెళుతూ మావాడికి చెప్పి వెళదామని వెళ్ళా .

“భోజనం చేశావా ..”అని వాడు పలకరించాడు .

“ఎలా చేస్తాను ఓ టి పి లేకుండా అని అందామని అనుకుని తమాయించుకున్నా



“అందర్నీ పెళ్ళికి పిలిస్తే చదివింపులు ఎక్కువ వచ్చేవిగా అన్నా అప్పటికి ఉండ బట్టలేక.

అబ్బే అదేమీ ఇబ్బంది లేదు ,పెళ్ళికి రాలేని వాళ్ళు, రాని వాళ్ళు, ఆన్ లైన్లో గూగుల్ పే ద్వారా చదివింపులు చదివించే ఏర్పాటు చేసాము “ అన్నాడు

“ మరి వాళ్లకు భోజనాలు ..” అన్నాను


“ వాళ్ళు ఆన్లైనులో  చదివించటం ద్వారా ఓటిపి వస్తుంది “ అంటూ చెప్పుకొచ్చాడు

అర్థమయ్యింది , ఆ ఓ టి పి తో వాళ్ళు  వాళ్ళకు కావల్సిన ఇటమ్స్ స్విగ్గి లో కాని జమాటో లో కాని తెప్పించు కో వచ్చు’ “ అంతేనా అన్నాను

భలే పట్టేసావు రా నువ్వు చెప్పినట్టే ఆ  ఏర్పాటు కూడా చేసాము  అన్నాడు సంతోషంగా

“నేనే అనవవసరంగా ఛార్జీలు పెట్టుకుని పెళ్ళికి వచ్చాను. అదే ఆన్లైన్ లో పెళ్ళి తంతు చూసి, ఆ చదివింపు ఎదో గూగుల్ పే  చేస్తే సరిపోయేది. కనీసం చర్జీలన్నా మిగిలేవి’ అని అనుకుంటా ఇంటి దారి పట్టాను.

★★★★





# అబ్బుర పరిచే మన దేవాలయాలు



ఆశ్చర్య పరచే మన దేవాలయల విశేషాలు కొన్ని మీ కోసం

**సంవత్సరానికి ఒకసారి తెరిచే ఆలయం**

హాసంబా దేవాలయం , హాసన్ కర్ణాటక. సంవత్సరం తరువాత పెట్టిన అన్న ప్రసాదాలు చెడిపోకుండా అలానే ఉంటాయి.

**నీటితో దీపం వెలిగించే దేవాలయం**

మధ్యప్రదేశ్. ఘడియ ఘాట్ మాతాజీ మందిర్, అమ్మవారు కలలో పూజారికి కనబడి ఇకనుండి దీపం నీటితో వెలిగించమని చెప్పింది, ఇప్పటికి అలాగే జరుగుతూ ఉంది.

**స్వామివారు స్వయంగా ప్రసాదం తినే దేవాలయం**

1. కేరళ శ్రీ కృష్ణ దేవాలయం.
2. బృందావనం రాధాకృష్ణ శయన మందిరం.

**12 ఏళ్లకు ఒకసారి పిడుగుపడే తిరిగి అతుక్కునేదేవాలయం**

బిజిలి మహాదేవ్, హిమాచల్ ప్రదేశ్.

**సంవత్సరానికి ఒక సారి సూర్య కిరణాలు తాకే దేవాలయాలు:**

1. నాగలాపురం వేదనారాయణ స్వామి దేవస్థానం.
2. కొల్లాపూర్ లక్ష్మి దేవస్థానం.



3. బెంగళూర్ గవిగంగాధర్ దేవస్థానం.
4. అరసవెల్లి సూర్య నారాయణ దేవస్థానం.
5. మొగిలీశ్వర్.
6. కోదండరామ దేవాలయం, కడప జిల్లా.

**నిరంతరం జలము ప్రవహించే దేవాలయాలు:**

1. మహానంది
2. జంబుకేశ్వర్
3. బుగ్గరామలింగేశ్వర్
4. కర్ణాటక కమండల గణపతి.
5. హైదరాబాద్ కాశీ బుగ్గ శివాలయం.
6. బెంగళూర్ మల్లేశ్వర్
7. రాజరాజేశ్వర్ బెల్లంపల్లి శివాలయం
8. సిద్ధగంగా

**నిరంతరం జ్వాలారూపంగా వెలుగుతూ దర్శనం ఇచ్చే ఆలయాలు.**

1. అమ్మవారు జ్వాలగా వెలిగే జ్వాలాముఖి.
2. నిరంతరం జ్వలించే అరుణాచలేశ్వర్.
3. మంజునాథ్.

**శ్వాస తీసుకునే కాళహస్తీశ్వరుడు**

**సముద్రమే వెనక్కివెళ్లే**

1. గుజరాత్ నిష్కళంక మహాదేవ్.
2. 40 ఏళ్లకు ఒకసారి సముద్ర జల పూజ జరిగే పుంగనూరు శివాలయం.

**స్త్రీవలె నెలసరి అయ్యే దేవత ఉన్న ఆలయం**

1. అస్సాం కామాఖ్యా అమ్మవారు,
2. కేరళ దుర్గామాత.

**రంగులు మారే ఆలయం.**

1. ఉత్తరాయణం, దక్షిణాయనంలో రంగులు మారే తమిళనాడు అతిశయ వినాయక దేవాలయం.
2. పౌర్ణమికి తెల్లగా, అమావాస్యకు నల్లగా రంగుమారే తూర్పుగోదావరి పంచారామ సోమేశ్వరాలయం.

పాపపుణ్యాలను బట్టి నీరు తాకే శివగంగ, నెయ్యి వెన్న గ మారేది ఇక్కడే.

**నిరంతరం పెరుగుతూన్న విగ్రహాలు**

1. కాణిపాకం,
2. యాగంటి బసవన్న,
3. కాశీ తిలభండేశ్వర్,
4. బెంగుళూరు బసవేశ్వర్



5. బిక్కవోలు                లక్ష్మీగణపతి

**స్వయంభువుగా సంవత్సరానికి ఒకసారి వెలిసే అమర్నాథ్.**

**ఆరునెలలకు ఒకసారి తెరిచే ఆలయాలు**

1. బదరీనాథ్,
2. కేదారనాథ్ ( ఆరునెలల తరువాత దీపం వెలుగుతూనే ఉంటుంది )
3. గుహ్యకాళీమందిరం.

**సంవత్సరానికి ఒకసారి తెరిచే ఆలయాలు**

హాసంబా దేవాలయం, హాసన్ కర్ణాటక. సంవత్సరం తరువాత పెట్టిన అన్న ప్రసాదాలు చెడిపోకుండా అలానే ఉంటాయి.

**ఒంటి స్తంభంతో**
**యుగాంతానికి గుర్తుగా ఉండే**

పూణే కేధారేశ్వర్, ఇక్కడ వేసవి వేడిలోకూడా నీరు చల్లగా ఊరుతుంది.

**రూపాలు మారే దేవత**

ఉత్తరఖండ్ రోజులో మూడు రూపాలు మారే దారిదేవి.

**మనిషి శరీరం వలె ఉండే ఆలయాలు**

1. హేమాచల నరసింహ స్వామి.
2. శ్రీశైలం వద్ద ఇష్టకామేశ్వరీ దేవి

**మనిషి వలె గుటకలు వేస్తూ పానకం త్రాగే పానకాల నరసింహ స్వామీ.**

**అన్నం ఉడికేంత వేడిగా నీరు ఉండే యమునేత్రి.**

**ఛాయా విశేషం**

1. ఛాయాసోమేశ్వరం, స్థంభం నీడ ఉంటుంది.
2. హంపి విరూపాక్షేశ్వర్, గోపురం నీడ reverse order లో ఒక చోట పడుతుంది.
3. బృహదీశ్వరాలయం

**నీటిలో తేలే విష్ణువు (టన్నుల బరువుంటుంది ), నేపాల్**

ఇంకా...

తిరుమల వెంకటేశ్వరస్వామి, అనంత పద్మనాభస్వామి, రామేశ్వర్, కంచి,
చిలుకూరి బాలాజీ, పండరినాథ్, భద్రాచలం, అన్నవరం ఉందనే ఉన్నాయి .వీటన్నిటిని ఈ జన్మలో చుడగలగిన వాళ్ళు ధన్యులు



# గోదావరి లో పడవ ప్రయాణం

ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు భారీగా కురిశాయి. గోదావరి నదికి సైతం వరద నీరు భారీగా వచ్చి చేరింది. దీంతో పాపికొండల ప్రయాణానికి టూరిజం అధికారులు అనుమతించలేదు. తూర్పు కనుమల్లో ఉండే గోదావరి నదిలో పాపికొండల అందాలు చూడాలని.. రెండు కొండల మధ్య, దట్టమైన అడవుల్లో పవిత్ర గోదావరి జలాల్లో పడవలో విహరిస్తూ పచ్చని అందాలు చూడటం జీవితంలో మర్చిపోలేని అనుభూతి. ఊహించుకుంటూనే ఎంతో అద్భుతంగా ఉండే ఈ ప్రయాణం చేయడానికి పర్యాటకులు ఎల్లప్పుడూ ఆసక్తి చూపుతుంటారు. వర్షాల కారణంగా ఆగిపోయిన పాపికొండల టూర్ ప్యాకేజీ తాజాగా మళ్లీ ప్రారంభమైంది. తెలంగాణ విషయానికొస్తే.. 'పాపికొండలు రోడ్ కమ్ క్రూయిజ్' పేరిట ఈ ప్యాకేజీని తీసుకొచ్చింది. మూడురోజుల పాటు కొనసాగే ఈ టూర్ హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది.

రోడ్ కమ్ క్రూయిజ్ ట్రిప్..

★ మొదటి రోజు రాత్రి 7:30 గంటలకు పర్యాటక భవన్ నుంచి టూర్ ప్రారంభమవుతుంది.

★ రాత్రి 8 గంటలకు బషీర్‌బాగ్‌లో సీఆర్ఓ ఆఫీస్ నుంచి బయలుదేరుతుంది. రాత్రంతా భద్రాచలం వరకు బస్సులో జర్నీ చేయాల్సి ఉంటుంది.

★ రెండో రోజు ఉదయం 6 గంటలకు భద్రాచలంలోని హరిత హోటల్‌కు చేరుకుంటారు. అనంతరం పోచారం బోటింగ్ పాయింట్ చేరుకుంటారు. అక్కడి నుంచి మళ్లీ పడవ ప్రయాణం చేయాల్సి ఉంటుంది.

★ రాత్రి హరిత హోటల్ వరకు చేరుకుంటారు. ఆ రాత్రంతా అక్కడే బస చేయాల్సి ఉంటుంది.

★ మూడో రోజున ఉదయం భద్రాచలం శ్రీరాముల వారి దర్శనం ఉంటుంది. ఆ తర్వాత పర్ణశాలకు చేరుకుంటారు. అనంతరం భోజన విరామ సమయంలోపు మళ్లీ తిరిగి హరిత హోటల్ చేరుకుంటారు. అక్కడ భోజనం చేశాక తిరుగు ప్రయాణం అవ్వాల్సి ఉంటుంది. రాత్రి 10 గంటలకు హైదరాబాద్ చేరుకోవడంతో టూర్ కంప్లీట్ అవుతుంది. పాపికొండల్లో గోదావరి నదిలో పడవ ప్రయాణం చేయాలనుకునే వారు ఒక్కొక్కరికి పెద్దలకు రూ.6,999, చిన్నారులకు రూ.5,599గా నిర్ణయించారు. ఈ టూర్ ప్యాకేజీలో భాగంగా నాన్ ఏసీ బస్సు, హోటల్ గదులు, బోటింగ్, బోట్‌లో ఫుడ్ కవర్ అవుతాయి. ఇతర ఖర్చులన్నీ ప్రయాణికులే భరించాల్సి ఉంటుంది.



కథ



# కుందురు -65

వీరేశ్వర రావు మూలా



భానుమూర్తి కి దొండకాయ అంటే అసహ్యం. చిన్నప్పుడు వాళ్ళ అమ్మ దొండకాయ కూర చేస్తే తిననని మొండికేసి రెండు రోజులు నిరహార దీక్ష చేసాడు. అప్పటి నుండి భానుమూర్తి తన జీవితం లో దొండ కాయ లేకుండా చూసుకున్నాడు. దొండ కాయ బుద్ధి మాంద్యం ఎవరో చెప్పిన మాట మనస్సు లో దిగిపోయింది.

★★★★★★★★

భానుమూర్తి కి హైదరాబాద్ లో ఉద్యోగం వచ్చాక, పెద్దలు కుదిర్చిన సంబంధము దూరపు చుట్టం సునయన ని పెళ్ళి చేసుకున్నాడు. భానుమూర్తి బావమరిది బాబ్జి ఎలియాస్ బంగార్రాజు ఊళ్ళోనే ఉంటూ, వ్యవసాయం చేసుకుంటూ కూరగాయలు పండిస్తున్నాడు. భానుమూర్తి కూకట్పల్లి లో చిన్న ఫ్లాట్ తీసుకుని గృ(గు)హ ప్రవేశానికి బాబ్జిని పిలిచాడు.

బాబ్జీ హైదరాబాద్ వస్తూ, తన తోట లో విరగకాసిందని పది కేజీల దొండ కాయల బస్తా తీసుకు వచ్చాడు.

అప్పుడు మొదలయ్యింది అసలు కథ!



★★★★★★★

భానుమూర్తి కి ప్రేమ తో దొండకాయ కూర కారం పెట్టి

వడ్డించింది. ముఖం చిట్లించి ఇదేమిటన్నాడు.

కూరల్లేవు అంది సునయన. ఆ రోజు కి సర్దుకున్నాడు.

మర్నాడు దొండకాయ వేపుడు పెట్టింది. “కాలిఫ్ల వర్, క్యాబేజి, వంకాయ ఉండగా, వెధవ దొండ కాయ చేసావేమిటి?”

నిలదీసాడు భానుమూర్తి.

“ఊరి నుండి తమ్ముడు బాబ్జీ పది కేజీల దొండ తెచ్చాడు”

“ఐతే ఇప్పుడు దొండ వారోత్సవాలు, మాసోత్సవాలు, దొండ సంవత్సరీకాలు తప్పవా?”

“ అలా అంటారేమిటి? బావ మీద ప్రేమ తో ఆర్గానిక్ దొండకాయలు తెస్తేను? “

“ బయట తగలెయ్యి. చూస్తే నాకు బి. పి పెరిగిపోతుంది”

“ అలా అంటారేమిటి? నిన్న యూట్యూబు లో పరగడుపున నాలుగు దొండకాయలు కసాకసా నమిలితే షుగర్ ఎగిరిపోతుందన్నాడు. “

“ ఇంకా ఏమన్నాడు? “

“ లైక్ చెయ్యండి, షేర్ చెయ్యండి, బెల్ నొక్కండి “

అన్నాడని ఆనందం గా చెప్పింది సునయన.

“ వాడి పీక నొక్కితే పీడా పోతుంది “

సునయన భర్త కి భయపడి రోజు విడిచి రోజు దొండకాయ

చేస్తోంది. ఒక రోజు దొండ కాయల్ని నిలువు గా తరిగి, ఇంకో రోజు గుండ్రం గా చక్రాల్లా తరిగి.

భానుమూర్తి కి అసహనం పెరిగిపోతుంది.

★★★★★★★

“ పెళ్ళామా కాఫీ ఇయ్యి తల బద్దలయ్యిపోతోంది. బాస్ మెదడు తినేశాడు”

“లేనిది ఏలా తింటాడు?”

సెటైర్ వేసింది సునయన

“ ఇవే తగ్గించుకుంటే మంచిది. లేకపోతే పుట్టింటికి దారేది సీరియల్ చూపించాల్సి వస్తుంది”

భానుమూర్తి కి కోపం వచ్చిందని తెలిసి సైలెంటయ్యింది

సునయన

★★★★★★★★

భానుమూర్తి బావమరిది తెచ్చిన దొండకాయల్లో ఐదు కేజీలు కార్తీక మాసం వన భోజనాలు చేసే వాళ్ల కి ఇచ్చాడు. ఇంకా నాలుగు కేజీలు మిగిలాయి. ఏం చెయ్యాలా అని ఆలోచిస్తుంటే మళ్ళీ బావమరిది నుండి ఫోన్ వచ్చింది.

“బావా, నేను బాబ్జీని. అక్క దొండ కాయలు బాగున్నాయంది”

“ఐతే”

“ఇంకో ఐదు కేజీలు డైరక్ట్ గా బస్ కీ ఎక్కిద్దామని”

“ఫోన్ పెట్టు లాయర్ దగ్గరికి వెడుతున్నా”

“లాయరా ఎందుకు?”

“బావమరిదిని చంపితే ఎన్ని సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందో కనుక్కుందామని”

“ సర్లే బావ తర్వాత మాట్లాడుతాను” అన్నాడు బాబ్జీ నీరసం గా.

★★★★★★★★

సునయన ఆగని చక్రం సీరియల్ చూడడం మానేసి, టీవీ లో వంటల కార్యక్రమాలు చూస్తోంది.



అప్పుడే ఆఫీసు నుండి వచ్చిన భానుమూర్తి టీవి కేసి

చూసాడు.

" దొండ కాయ తో డెబ్బై రకాలు "

ప్రోగ్రాం వస్తోంది.

భానుమూర్తి కి పూనకం వచ్చి రిమోట్ ని టీవి వైపు

విసిరాడు.

'ఈ మనిషి ఎప్పుడు వచ్చాడు పిల్లిలా' అని అనుకుంది సునయన.

ఆ తర్వాత ఆ ఇంట్లో దొండకాయ ప్రస్తావన రాలేదు.

★★★★★★

నాలుగు నెలల తర్వాత

"ఏమండీ, ఈ కొత్త పచ్చడి తిని చూడండి. ఎదురింటి మాలతి ఇచ్చింది"

"అలాగ, వడ్డించు"

పచ్చడి తో రెండు ముద్దలు తిని

"అదుర్స్" అన్నాడు.

"అంటారు. పొరిగింటి పుల్లకూర రుచి" అని మూతి

తిప్పింది సునయన.

"దీని పేరేమిటో"

"కుందురు – 65"

" చాలా బాగుందని చెప్పు ఆవిడకి. నువ్వు కూడా

ఆవిడ కి ఏదైనా ఇవ్వు. బాగోదు కదా"

★★★★★★'

అసలు విషయం ఏమిటంటే భానుమూర్తి క్యాంపుకెళ్ళినప్పుడు బాబ్జీ ఐదు కేజీల దొండకాయలు

తెచ్చాడు. ఏం చెయ్యాలా అని ఆలోచించి భానుమూర్తి రాకముందే దానిని ఊరగాయ గా మార్చి, దానికి కుందురు–65 అని పేరు పెట్టి, పక్కింటావిడ ఇచ్చిందని

చెప్పింది.

కుందురు అంటే "దొండ" అంటారని టెన్త్ లో హిందీ లో 15 మార్కులు

వచ్చిన బాబ్జీకి తెలియదు.

అలా బాబ్జిని దొండ బాబ్జీ గా మార్చింది సునయన!

ఒక రోజు బాబ్జీ తన భార్య చేసిందని కుందురు–65 ని

పునా నుండి వచ్చిన పవన్ కి పెట్టాడు ఆఫీసు లో.

"కుందురు అంటే తెలుసునా?"

అడిగాడు కొలీగ్ వామనరావు.

'చూడు కుందురు అంటే' అని గూగుల్ చూపించాడు."

అక్కడ గూగుల్ లో ఆకుపచ్చ దొండ కాయల్ని చూసి స్పృహ తప్పాడు భానుమూర్తి

★★★★★★★★★★★

ఇంటికెళ్ళి భార్య మీద గంతులేసాడు.

" కుందురు అంటే దొండ కదా " అన్నాడు.

" మీ హిందీ ఇంప్రూవ్ అయ్యింది కదా "

" నువ్వు కాని, నీ తమ్ముడు కాని దొండ తో కనిపించారా

రెండు హత్యలు చేసి జైలు కి పోతా"

అప్పుడే రెండు కెజీల బ్యాగ్ తో వచ్చిన భానుమూర్తి బావమరిది వెనక్కి చూడకుండా పరిగెత్తాడు.

★★★★★★★★★★

భానుమూర్తి బాస్, వర్ధన్ ఎక్కౌంట్స్ చెక్ చెయ్యడానికి భానుమూర్తి ని ఇంటికి పిలిచాడు. రాత్రి లేట్ అయ్యే సరికి



భానుమూర్తిని భోజనం చేసి
వెళ్ళమంది బాస్ భార్య.

"ఈ రోజు ఈ కొత్త పచ్చడి రుచి
చూడండి" అని వడ్డించింది.

"ఎక్కడో తిన్నట్టుంది" అనుకున్నాడు.

బాస్ భార్య కి బాగులేదని చెప్పడం
ఎందుకని బాగుందన్నాడు
భానుమూర్తి.

వెళ్ళేటప్పుడు కొంచెం మీ భార్య కి
రుచి చూపించండి

అని సీసా లో ఇచ్చింది.

పచ్చడి పేరు అడిగాడు.

కొందు-65 అని చెప్పింది బాస్ భార్య.

★★★★★★★★

" ఇదిగో మా బాస్ భార్య ఇచ్చింది"

అది చూసి ఆశ్చర్య పోయింది
సునయన.

"ఇది ఎవరు ఇచ్చారు?"

" మా వర్ధన్ భార్య"

" ఆవిడకి నేనేగా కుందురు-65
శాంపిల్ ఇచ్చింది"

" అంటే ఇప్పుడు ఆవిడ నాకు పెట్టింది
నాకు ఇష్టం లేని... "

" ఇష్టం లేని కుందురు-65"

"ఆ" అని మూర్ఛ పోయాడు
భానుమూర్తి.

అప్పటికే కుందురు-65 సునయన
వల్ల

ఊరంతా వ్యాపించింది కరోనా లా!

"మీకు దొండ కాయ వద్దంటే నార్త్
ట్రాన్స్‌ఫర్ చేయించుకోవాలి"

నవ్వుతూ చెప్పింది సునయన .

(సమాప్తం )

# కిటికి సీట్ కితకితలు



నిష్టల సుబ్రహ్మణ్యం

కథ

విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫారంపై కదలడానికి సిద్ధంగా ఉన్న సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ లోకి పరిగెత్తుకుంటూ ఒక యువతి, దాదాపుగా అదే కంగారులో ఆ యువతిని తోసేస్తున్నట్లుగా ఒక యువకుడు ఎక్కారు.అతని పేరు చక్రవర్తి 35 ఏళ్లు ఉంటాయి. అందగా ఉన్నాడు. ఆమె పేరు రాణి. ఆమెకు 30 ఏళ్లు ఉండవచ్చు. అందంగానే ఉంది. అసలే పరిగెత్తుకుంటూ రావడంవలన అలిసిపోయి ఉన్న రాణి కోపంగా అతని కేసి చూస్తూ, “నీకేమైనా బుర్ర ఉందా? అలా తోసుకుంటూ ఎక్కేస్తావా? చూసుకోనక్కర లేదా? పడిపోతేనో? అంది రాణి.చక్రవర్తి కూడా చికాకుగా ,”ఏకవచనం, ఏమిటీ? మర్యాద లేకుండా!”అని,”నేను మాత్రం కావాలని మిమ్మల్ని తోసానా?లోపలకు వెళ్లిన వెంటనే సర్దుకోవాలి కదా! ట్రైన్ కదిలిపోతోంది!”అన్నాడు. అక్కడ కూర్చున్నవాళ్లు వీళ్ల గొడవకు నవ్వుకున్నారు.

అక్కడ ఉన్న ముగ్గురు కూర్చునే సీట్ లో ఆమె కూర్చుంది. అతడు కూడా ఆమెకు ఎదురుగా ఉన్న సీట్లో కూర్చున్నాడు.



అక్కడ కిటికి దగ్గర సీట్లో కూర్చున్న యువకుడు మంచి స్టైల్ లో ఉన్నాడు.బ్లూ కలర్ టీ షర్ట్ వేసుకున్నాడు. అదే పని గా ఆమె కేసి చూస్తున్నాడు. 'అందంగానే ఉంది. పెళ్ళి అయిందో లేదో అనుకున్నాడు.అమె మెడలో మంగళ సూత్రం ఉన్నట్లు కనిపించలేదు అయినా ఇప్పుడు ఆడవాళ్ళు అది కనబడకుండా మెడలో సర్దేసుకుంటున్నారు. కాళ్ళకేసి చూసాడు మట్టెలు కనిపిస్తాయేమోనని. అబ్బే, ఆ చాన్స్ కూడా లేదు. చీర కుచ్చెళ్ళు బాగా పాదాల దాకా ఉన్నాయి. కనిపించడం లేదు. రిజర్వేషన్ లేకుండా ఇలా ఇరుకుగా కూర్చోవడం ఇబ్బందిగా ఉంది రాణికి. అసలే పండుగ సీజన్. కంపార్ట్మెంట్ అంతా జనంతో నిండి పోయి ఉంది. బ్లూ కలర్ టీషర్ట్ యువకుడు కి ఎదుటి కిటికీ సీట్లో ఉన్న యువకుడు గళ్ల చొక్కా వేసుకున్నాడు. అతను కూడా కొంచెం స్టైల్ గానే కనిపిస్తున్నాడు. ఇద్దరూ స్నేహితుల్లా ఉన్నారు. వాళ్ళు ఇద్దరూ బాగా క్లోజ్ గా మాట్లాడుకుంటున్నారు. వాళ్ల మాటలు బట్టి, బ్లూ షర్ట్ వెసుకున్న వాడి పేరు మూర్తి అని రెండవ వ్యక్తి పేరు రాజు అని తెలుస్తోంది. రాణి ఆలోచిస్తోంది. అక్కడ సర్దుకుకుని కూర్చోవడం బాగా చిరాకుగా ఉంది. లాభం లేదు,అస్త్రం ప్రయోగించాలని అనుకుంది. అనుకోవడమే తరువాయి, మూర్తి కేసి చూసి ఒక నవ్వు పారేసింది. దానికోసమే చూస్తున్నట్లుగా అతను కూడా వెకిలిగా నవ్వాడు.

అదే ఆమెకు కావాలి. అతనికి కళ్ళ తోనూ, చేతితోనూ, సైగ చేసింది, కొంచెం ఆ సీట్ తనకు ఇయ్యవా అన్నట్లుగా. వెంటనే మూర్తి, ఆ అవకాశం ఉపయోగించుకుని, తన కిటికి సీట్ అమెకు ఆఫర్ చేసాడు, వాడికి ఎదురుగా ఉన్న రాజు,'ఇదేదో భలేగా ఉంది. నాకు ఎదురుగా ఈ అమ్మాయి వచ్చింది ' అనుకున్నాడు.

చక్రవర్తి, ఇద్దరి కేసి గుర్రుగా చూసాడు. ఎంతైనా ఆడవాళ్ళు తెలివైన వాళ్ళు అనుకున్నాడు. అందులోనూ ఈ అమ్మాయి మరీనూ. ట్రైన్ ఎక్కి, పది నిమిషాలు కాలేదు. అప్పుడే కిటికీ సీట్ కొట్టేసింది. తనేం తక్కువ తిన్నాడా! వెంటనే బాగా దగ్గుతూ, వాంతు వచ్చే వాడి లాగా, ఒక్కసారిగా సీట్లోంచి లేచి, రాజు కూర్చున్న సీట్ దగ్గరకు వెళ్లి వాంతి చేసుకుంటున్నట్లుగా, అతని మీదుగా, కిటికి లోంచి బయటకు వంగున్నాడు.

వెంటనే రాజు, ముక్కు మూసుకుని, గబుక్కున సీట్లోంచి లేచిపోయాడు. వెంటనే చక్రవర్తి, ఏదో బాధ పడిపోతున్నట్లుగా తల పట్టుకుని, 'అమ్మా,' 'అబ్బా 'అని మూల్గుతూ ఆ సీట్లో కూర్చుండి పోయాడు. అది చూసి మూర్తి, "రాజూ! ఆయనకు ఒంట్లో బాగులేదనుకుంటాను, నువ్విక్కడ కూర్చో అంటూ చక్రవర్తి లేచిన సీట్ చూపించాడు. ఇదంతా గమనిస్తున్న రాణి "చక్రవర్తిని ఆట పట్టిస్తు న్నట్లుగా వినీ వినిపించకుండా, 'ఎన్నో నెలో'అంటూ నవ్వుకుంది.

చక్రవర్తి కొంచెం సీరియస్ గానే చూసాడు. రాణి తల ప్రక్కకి తిప్పేసింది. మూర్తికి ఎలాగైనా రాణితో మాట్లాడాలని ఉంది. ఇంక ఉండబట్టలేక, "మేడం! మీరు ఎంత వరకూ వెళ్తున్నారు?" అడిగాడు.

రాణి, "హైదరాబాద్." అని చెప్పి, ట్రైన్ ఎక్కినప్పటి నుంచి తనకు కోపం చికాకు, కోపం తెప్పించిన చక్రవర్తిని ఉడికించడానికీ, మూర్తితో మాట్లాడసాగింది. "మీరు హైదరాబాదేనా? జాబ్ చేస్తున్నారా?" అంటూ. మూర్తి ఉబ్బితబ్బిబ్బై," అవును. సాఫ్ట్వేర్" అన్నాడు. రాణి," నేను ఎంటెక్ చేసాను. జాబ్ కోసం ట్రై చేస్తున్నాను" అంటూ చక్రవర్తి కేసి చూసి, అతడ్ని మరింత ఉడికించడానికి, మీ కాంటాక్ట్ నెంబర్ ఇస్తారా? నా ప్రొఫైల్ పంపుతాను. నాకు మీ కంపెనీలో ఏదైనా జాబ్ చూసి పెట్టండి"అంది. వెంటనే, మూర్తి, 'తప్పకుండా మేడం" అని తన నెంబర్ ఇచ్చి, తన ఫ్రెండ్ రాజు వైపు చూసి నవ్వాడు చక్రవర్తి, 'ఏమిటీ, నాకు ఆమెతో మాట్లాడాలని ఉన్నా, వాడి లాగా తెగించలేక పోతున్నాను'అనుకున్నాడు. రాణి ప్రవర్తన చూసి చికాకు పడ్డాడు. ఈ కాలం అమ్మాయిలు ప్రతీ వాడిని నమ్మేస్తారు అనుకున్నాడు అయినా నాకెందుకులే దెబ్బ తింటే తెలుస్తుంది. ఇలాంటి వాళ్లకు అలాగే జరగాలి. ట్రైన్ ఎక్కిన



దగ్గరనుంచి,తెగ మిడిసి పడుతోంది” అనుకున్నాడు. చక్రవర్తి కి ఇద్దరి అవతల ఒక అమ్మాయి కూర్చుంది. ఇరవై అయిదు సంవత్సరాలు ఉండవచ్చు.ఆమె తల్లిదండ్రులు ప్రక్కనే కూర్చుని కునికిపాట్లు పడుతున్నారు. అమ్మాయి చేతిలో ఏదొ వారపత్రిక ఉంది.ఆ అమ్మాయి, అప్పుడప్పుడు ఓరగా చక్రవర్తి కేసి చూస్తోంది. అది కొంచెం ఆలస్యంగా గమనించాడు చక్రవర్తి. ఆమెకేసి చూసి చిరునవ్వు నవ్వాడు. ఆమె కూడా నవ్వింది.చక్రవర్తి నెమ్మదిగా ఆమెకు దగ్గరగా మరొక సీట్లో కొంచెం సర్దుకుని కూర్చుని, ఆమెను మాటల్లోకి దింపాడు. ఇద్దరూ నవ్వుకుంటూ మాట్లాడుకుంటున్నారు. రాణి అది చూసి, 'ఏదో తంటాలు పడుతున్నాడు. అమ్మాయిని మాటల లో దింపడానికి.' అనుకుంది. ఇంతలో కూల్ డ్రింక్స్ అమ్మే వాడు వచ్చాడు.రాణి తన హాండ్ బాగ్ లో చెయ్యి పెట్టి, “అరే, అన్నీ అయిదు వందల నోట్లే ఉన్నాయే? “అంది తనలో తాను మాట్లాడుకుంటున్నట్లుగా. వెంటనే, మూర్తి,”డ్రింక్ కావాలా, మేడం? మీ దగ్గర చేంజ్ లేకపోతే, నేను ఇస్తాను,తీసుకోండి” అంటూ,డ్రింక్స్ ఉన్న ట్రే కేసి చూస్తూ, మీకు ఏది ఇష్టం ? స్ప్రైట్? లేక థమ్సప్?” అన్నాడు.

“ఓహ్! నాకు థమ్సప్ అంటే ఇష్టం మంచి కిక్ ఇస్తుంది” అంటూ చక్రవర్తి వైపు చూస్తూ కవ్విస్తున్నట్లుగా.

చుట్టుప్రక్కల వాళ్లు కూడా రాణికేసి చూస్తూ, ఏమిటీ, ఈ అమ్మాయి ఇలా మాట్లాడుతోంది అనుకున్నారు. చక్రవర్తి,'తేరగా వస్తే సరి.' అనుకున్నాడు. మూర్తి,”అవునా మేడం! నాకూ అదే ఇష్టం” అంటూ,రెండు బాటిల్స్ థమ్సప్ తీసుకున్నాడు.అతని ఫ్రెండ్ రాజు,”ఒరేయ్!మరి, నాకో అన్నాడు అమాయకంగా. మూర్తి అదేమీ వినిపించుకోకుండా, ఒక బాటిల్ రాణి కి అందించాడు. చక్రవర్తి, “ఈ వెర్రి వెధవ పూర్తిగా పడిపోయాడు”అనుకున్నాడు.రాణి వీలు ఉన్నప్పుడల్లా మూర్తి తోనూ, రాజుతోనూ మాట్లాడుతూ, రిజర్వేషన్ లేకుండా ఆ సీట్లో ఉన్న ఇబ్బంది మర్చిపోసాగింది. చూస్తూ ఉండగానే అందరూ, తమ తమ సీట్లలో కూర్చుని కునికిపాట్లు పడసాగారు.మూర్తి మాత్రం రాణినే చూస్తూ గడిపేసాడు.

★★★

తెల్లారింది. ట్రైన్ హైదరాబాద్ లో ఆగింది. అందరూ ఒక్కసారిగా మెలుకువ తెచ్చుకుని, దిగడం ప్రారంభించారు.మూర్తి, రాణి ఒకరికొకరు బై బై చెప్పుకున్నారు. మూర్తి రాణితో, “టచ్ లో ఉండండి” అని చెప్పి వెళ్లిపోయాడు.చక్రవర్తి కి మాత్రం రాణి మీద, మూర్తి మీద ఉన్న కోపాన్ని తగ్గించుకోలేకపోయాడు. స్టేషన్ బయటకు వచ్చి, రాణి ఆటో ని పిలిచి, “రాజేంద్రనగర్ వస్తావా? “అని అడిగింది.ఆటో వాడు “దో సౌ అవుతుంది”అన్నాడు.రాణి, “రెండొందలా, నాకు ఈ ఊరు కొత్త అనుకున్నావా? వంద రూపాయలకు ఎప్పుడూ వెళ్తున్నాను. ఇప్పుడేమిటీ అంత చెబుతున్నావు?” అంది. ఆటో వాడు,” మిమ్మల్ని ఒక్కరినీ, వందకి తీసుకు పోలేను. పెట్రోలు డబ్బులు కిట్టవు. ఇంకొకరిని ఎవరినయినా చూడండి, ఇద్దరినీ తోడుకపోతాను”అన్నాడు. రాణి చికాకుగా, దారినిపోయే వాళ్లను పిలుచుకు రావాలా?' అంది. అక్కడే ఉన్న చక్రవర్తి ,ఇదంతా గమనించి, ఆటో వాడితో, “నేనూ రాజేంద్రనగర్ పోవాలి నేను వస్తాను. వంద ఇస్తాను “అన్నాడు. రాణి, “నాకిష్టం లేదు. మరెవరినైనా చూడు”అంది. ఆటో వాడు “వచ్చిన బేరం వదులుకుని మరెవరినైనా చూడాలా? భలే చెప్పొచ్చావ్, నీకిష్టం లేకపోతే ఉతర్ జావో, దూస్రీ ఘాడీ దేక్లో, లేకపోతే దో సౌ ఇచ్చి కూర్చో”అన్నాడు. రాణి చికాకుగా, “ఇస్తాలే పద.”అని, ఆటో ఎక్కింది. ఆటో కదిలింది. చక్రవర్తి దీనికి గొప్ప టెంపర్ అనుకుని, మరొక ఆటో ఎక్కాడు.

★★

రెండు ఆటోలూ ఒక రెండంతస్తుల మేడ ముందు ఆగాయి. రాణీ ఆటోదిగి తనబాగ్ తో రివ్వున వెళ్తుంటే, ఆటో అబ్బి, “మేడం, పైసల్!” అన్నాడు. రాణీ, “ఆ... ఆయన ఇస్తారులే” అని చక్రవర్తి వంక చూపించింది. చక్రవర్తి రెండు ఆటోలకి డబ్బులు ఇచ్చాడు. ఆటోవాడు తలగొక్కుంటూ వెళ్ళిపోయాడు. ఇంతలో రాజీ, శేకర్ బయటకి వచ్చారు, ఆటోల అలికిడికి. చక్రవర్తి వాళ్ళను చూసి,”బాగున్నారా ?” అని



అడిగాడు.

రాజీ, " మేము బాగున్నాము కానీ, మీరు అక్కా వేరే వేరే ఆటోలలో వచ్చారేంటి" అని అడిగింది. చక్రవర్తి, "మీ అక్కతో మామూలుగా ఉండదు మరి". అని నవ్వుతూ తలకొట్టుకున్నాడు. శేకర్, "ఆహా వదినగారు మళ్ళీ మీతో ఆడుకున్నారు అనుకుంటాగా అన్నగారూ" అన్నాడు బిగ్గరగా నవ్వుతూ.చక్రవర్తి, "మామూలు గా కాదు." అన్నాడు. రాజీ, " ఈ సారి ఎం చేసావే అక్కా?" అడిగింది. రాణీ, "అదొక భారీ స్కెచ్, ఇక్కడే చెప్పాలా ఇంట్లోకి వచ్చి కూడా చెప్పవచ్చు" అంది తన అల్లరి ధోరణితో... రాజీ, "అబ్బా! అక్కా నువ్వు ఉన్నావే!" అని భుజం మీద చరిచి గట్టిగా పట్టుకుంది. అందరూ నవ్వుతూ లోపలికి వెళ్లారు.

★★★

లోపలకు వెళ్ళాకా, రాణి, "అసలేం జరిగిందంటే..." అంటూ జరిగిన సంగతి చెప్పసాగింది.

ఒక రోజు, చక్రవర్తి ఆఫీస్ నుంచి బాగా అలిసిపోయి వచ్చి, సోఫాలో చతికిలబడ్డాడు. అతని భార్య రాణి అతనికి కాఫీ కప్ అందిస్తూ,"ఏమండీ! మా నాన్న ఫోన్ చేసాడు. పండక్కి మనల్ని రమ్మన్నాడు"అంది. చక్రవర్తి, "ఆయన పిలిస్తే మట్టుకు వెళ్లడానికి ట్రైన్ రిజర్వేషన్ దొరకదు. జనరల్ బోగీలో కూర్చోలేము. అసలే పండుగ సీజను. పోనీ, బస్సులో వెళ్దామంటే రేట్లు విపరీతంగా పెంచేశారు. పండుగ వెళ్ళాకా వెళ్దాములే. అయినా, మనమేమీ క్రొత్తగా పెళ్లి అయిన వాళ్లంకాదు. మీ చెల్లివాళ్లు వెళ్లారంటే అర్థం ఉంది. వాళ్లకు ఇదే మొదటి పండుగ."అన్నాడు. రాణి,'అదేమిటీ? పండక్కి పిలిచిప్పుడు కొత్తగా పెళ్లి అయినవాళ్ళు మాత్రమే వెళ్తారా? మనం అప్పుడే పాత బడిపోయామా? క్రితం ఏడాదేగా మన పెళ్లి అయింది. మా చెల్లి వాళ్లు ఎలాగూ వెళ్తారు. మనం కూడా వెళ్తే బాగా ఎంజాయ్ చెయ్యవచ్చు. -అంది . అతని ప్రక్కనే సోఫాలో కూర్చుంటూ.

చక్రవర్తి,"నువ్వేనయినా చెప్పు. రిజర్వేషన్ లేకుండా జనరల్ బోగీలో ఇరుకు ఇరుకుగా కూర్చోలేము. బోర్!' అన్నాడు. రాణి, "ఎలాగోలా కూర్చోవచ్చులెండి. ఇకపోతే మీకు బోరే కొట్టకుండా సరదాగా వెళ్ళాలంటే, నాదగ్గర ఒక ఐడియా ఉంది. అదయితే అసలు బోర్ కొట్టదు"అంది.

"బోర్ కొట్టకుండా ఐడియా ఏమిటీ? నన్ను చికాకు పెట్టకు"అన్నాడు చక్రవర్తి. "అబ్బా! వినండి. మనం ప్రయాణం లో ఒకరికొకరం తెలియనట్లు ఉందాము. మీరెవరో, నేనెవరో. ఒకరికొకరం ఆట పట్టించుకుంటూ వెళ్దాం. భలే థ్రిల్లింగ్గా ఉంటుంది. ఏమంటారూ?"అంది.

చక్రవర్తికి కొంచెం బాగానే అనిపించింది కానీ,'ఏదో సినిమాల్లో లాగా ఇక్కడ అవదు' అనుకున్నాడు. అని, "నువ్వు చెప్పింది బాగానే ఉంటుంది కానీ, మనకు తెలిసినవాళ్లు కనిపిస్తే బాగుండదు." అన్నాడు. "తెలిసినవాళ్లు కనిపిస్తే అప్పుడు చూసుకోవచ్చు లెండి. ఒప్పేసుకోండీ", అని బ్రతిమలాడింది. సరేనని ఒప్పుకున్నాడు చక్రవర్తి. తనకి కూడా ఇదేదో బాగానే ఉందనిపించింది. అదీ జరిగింది.

★★★

లోపల నుంచి వచ్చిన రాణి చెల్లెలు, ఆమె భర్తా అదివిని, "భలేగా ఉంది ప్రయాణం లో పదనిసలు మాట!"అంటూ నవ్వారు. అప్పటిదాకా మౌనంగా ఉన్న రాణి తల్లి సావిత్రమ్మ, "పోనీ ఏదో సరదాగా అలా చేసారు కానీ, ట్రైన్ దిగిన తరువాత నీ ఆటోలో అల్లుడుగారిని కూడా తీసుకురావచ్చు కదా, డబ్బులు దండుగ "అంది. రాణి, "మరి నటించినప్పుడు పాత్రలో లీనమైపోవాలి కథా!" అంది నవ్వుతూ. "బాగానే ఉంది సంబడం" అంటూ బుగ్గలు నొక్కుకుంది సావిత్రమ్మ.

★★★★★





కథ

# తోరణాలు

డాక్టర్ గాదిరాజు రంగరాజు

“తోరణాలు లేకుండా కార్యక్రమం ఎలా జరుగుతుంద నుకున్నావ్?”అంటూ ఎవరిమీదో చిందులు తొక్కుతున్నాడు తోరణాల రాజు.

“రంగబాబు ఆగొడవేమిటో చూడు” అంటూ యువకిశోర్ నాకు పురమా యించటంతో ఏమిటా అని నేను ఆ ప్రదేశానికి వెళ్లాను. అసలు విషయం అప్పుడు నాకు తెలిసింది.

ఈ రోజు ఈ ఊళ్ళో రెండు కాళ్లు లేని ఒకామెకు వీల్ చైర్ మా సంస్థ ద్వారా అందిస్తున్నాం.

మా సంస్థ స్వచ్ఛంద సేవా సంస్థ. మేమంతా మండలానికి చెందిన సంస్థ సభ్యులం.

టి.కె.రాజు మా సంస్థకు అధ్యక్షుడు , నేనేమో కార్యదర్శిని,కో చైర్మన్ రామలింగం, చైర్మెన్ యువ కిషోర్, గోరబాబు,కోశాధికారి కేయిన్,త్రివిక్రమ్ ఇలా కొంత మంది సంస్థలో పని చేస్తూ  సేవ చేస్తూ తరిస్తున్నాం.



టి.కె.రాజు అసలు పేరు తోటకూర కృష్ణంరాజు . అతను ఒక ప్రవేటు సంస్థలో ఉద్యోగిగా చేస్తున్నాడు.ఆ సంస్థలో అతడు చాలా రాటు దేలిన వ్యక్తి. తిమ్మిని బమ్మిని చేయటం, బమ్మిని తిమ్మిని చేయగల కడు సమర్థుడు. ఒక్క మాటలో చెప్పాలంటే... అరచేతిలో వైకుంఠం చూపించేస్తాడు.

యువకిషోర్ కు ఎవరో చెప్పారు రాజు గురించి చాలా గొప్పగా . ఏదో పొడిచేస్తాడు అని నమ్మి, సంస్థలో కీలక మైన పదవికి రాజుకు అప్పగించాడు యువకిశోర్.

దిగితే కాని లోతు తెలియదు అన్నట్టు. పదవి ఇచ్చాక తెలిసింది అతని అసలు రంగు బయట పడింది.'చేతులు కాలాక ఆకులు పట్టకుంటే 'లాభం ఏం వుంటుంది?

ఏదైనా సరే వితండ వాదం చేయడంలో బాగా ఆరితేరాడు రాజు. వేలికేస్తే కాలికేస్తాడు.కాలి కేస్తే వేలి కేస్తాడు.అతడు కొన్ని విషయాల్లో అపర మేధావి.

టి. కె.రాజు అని నిక్ నేమ్ ఎందు కొచ్చిందంటే?!. అది చాలా గమ్మత్తయిన విషయం. అదేమిటో తెలిసి కుందాం.

ఏ కార్యక్రమం జరిగినా, అవసరం ఉన్నా లేకపోయినా, అతడికి అనవసరం.అక్కడ మాత్రం తోరణాలు కట్ట వలసిందే. తోరణాలు కట్టకపోతే అసలు కార్యక్రమానికి నిండుదనం రాదని ఖరాకండిగా చెప్పేస్తాడు మొఖ మాటం లేకుండా .

ప్రతీ శుభ కార్యక్రమానికి తోరణాలు కట్టడం చాలా మందికి పరిపాటి. ఒక మతానికి పూర్వం నుంచి వచ్చే ఆచారం, సంప్రదాయం కూడా.

మన హీరో టి. కె.రాజు అలాంటి ఇలాంటి కార్యక్రమం కాదు. తోరణాలు కట్టామా, కార్యక్రమం జరిగిందా లేదా అని మాత్రమే ఆలోచిస్తాడు. కార్యక్రమంలో ఒక వేళ తోరణాలు మరిచి పోతే చాలా చాలా బాధ పడిపోతాడు.

అసలు విషయానికి వస్తే. ఈ రోజు తోరణాలు తేవటం పొరపాటున మరిచి పోయాడు రాజు . దానితో ఈ రభస జరిగిపోయింది.

తోరణాలు అంటే మామిడి తోరణాలు అనుకుంటే మీరు 'తోరణాలు మీద కాలేసి నట్టే'.

తోరణాలంటే జెండాలు.అవి ఆగష్టు 15 కట్టేవి కాదండోయ్!. వామ పక్షాలు కట్టే ఎర్రటి జెండాలు అనుకునేరు!అవి కూడా కానే కాదు.

మా సంస్థ లోగో గల తెల్లని జెండాలు. నెహ్రూ చొక్కాకు ఉండే గులాబి పువ్వు లాగే మా టి. కె.రాజుకు కార్యక్రమానికి తోరణాలు అనుబంధం అలా అన్నమాట.

ఎవరి ఫోనైనా వచ్చి కార్యక్రమం మాట వినపడిందా... రాజు నోట్లోంచి తోరణాలు మాట గన్ లో నుండి బయటికొచ్చిన బుల్లెట్ లా ఆటోమేట్ గా దూసుకోచ్చేస్తుంది అన్నమాట.

అతనికి ఆత్రం చాలా ఎక్కువ. 'ఎవరి పిచ్చి వాళ్లకు ఆనందం అనుకోండి'!. పిచ్చికి పరాకాష్ట మన టి. కె.రాజే అని చెప్పచ్చు.అవతల వాడు అపార్థం చేసుకునేంతగ రాజుకి తోరణాలు పిచ్చన్న మాట.

టి. కె.రాజును ' సొల్లోడు' అని కూడా కొంత మంది అభిమానులు అప్పుడప్పుడు వేళాకోళం చేస్తారండోయ్.వాళ్లకు అదో తుత్తి.

ఎవరు ఎలా రియాక్ట్ అయినా మనోడు ఏ మాత్రం సిగ్గు పడడు.అసలు పట్టించుకోడు కూడా .

మా సంస్థ అతని చేతిలో పడ్డాక కార్యక్రమాలు క్రమ క్రమంగా ఉదయం నీడ నుంచి సాయంత్రం నీడ లాగా క్షీణిస్తూ పోతూ కుంటు పడి పోయాయి.

యువకిషోర్ కు టి. కె.రాజు పేరు చెబితే చాలు అగ్గిభరాటాలా అగ్గిమీద గుగ్గులం అయిపోతాడు. అతడు చేసే పనులు వల్ల ఆయనకు అంత కంపరం వచ్చేసిందన్న మాట.

తోరణాలుపై రాజుకు ఆసక్తి ఎలా కలిగిందో... కృష్ణంరాజు పేరు కాస్తా 'తోరణాల రాజు'గా

## ఉగాది పోటి విజేతల కథలు



ఎలా పరిణామం చెందిందో తెలుసుకోవాలని ఎవారికైనా కాస్త కూతుహలం కలగక మానదు కదా!.

టి.కె .రాజు ఇల్లు గ్రామం నడి బోడ్డున ఉంటుంది.చిన్నప్పటి నుంచి అనేక ఉద్యమాలను చూస్తూ పెరిగాడు రాజు . వామ పక్షాలు చీటికి మాటికి రోడ్ ఎక్కేస్తారు అనుకునే వారుచాలా మంది.కానీ వారు పేదల పక్షాన ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు, ఒకటేమిటి ఎన్నో..ఎన్నోనో...చేస్తూనే ఉండేవారు ఒక్కప్పుడు.

కరెంట్ చార్జీలు, బస్ చార్జీలు, ఇళ్ల స్థలాలు ఇలా ఎన్నో సమస్యలు పై అప్పుడు ఇప్పుడు ఎప్పుడు స్పందిస్తూనే ఉంటారు.మానవహారాలు చేసే వారు. ఇవన్నీ రాజు కళ్ళేదుటే జరుగుతూ ఉండేవి.

ఈ కార్యక్రమాలకు ఒక్కో సారి ఎరుపు రంగు జెండా తోరణాలు దర్శన మిచ్చేవి. అదిగో... అప్పుడే , టి.కె . రాజు మనసులో తోరణాల బీజం పడిపోయింది అని చెప్పవచ్చు. మనస్సులో అచ్చు గుద్దినట్లు తోరణాల ప్రింట్ పడి పోయింది. రాజు ఎదిగే కొద్దీ ఆ కోరిక ఆంజనేయ స్వామి వారి చాం తాడు తోకలా పెరుగుతూ వచ్చింది.

ఇన్నాళ్లకు ఆకోరిక తీరే మార్గం దొరికింది రాజుకు.స్వచ్ఛంద సంస్థకు ఈ ఏడాది అధ్యక్షుడు కావటం. అతడు చేసిన మొట్ట మొదటి పని ఏమిటో తెలుసా?.సంస్థ లోగోతో జెండాల తోరణాలు ప్రింట్ చేయించడం.

సంస్థ తొలి సమావేశంలోనే తన చిరకాల వాంఛ తీర్చుకున్నాడు.అది చూసిన వారు కొందరు పొరబాటున మెచ్చుకున్నారు .అదే మా సంస్థకు గ్రహపాటుగా మారబోతున్నాదన్న సంగతి మేమెవ్వరం ఊహించలేక పోయాం.అదిగో అప్పటి నుంచి ఈ తోరణాల ప్రహసనం ప్రారంభ మైంది.ఇప్పటి వరకూ ఆ పరంపర ఇలాగే కొనసాగుతూనే వుంది.. అన్ని కార్యక్రమాలకూ తోరణాలతో ప్రత్యక్షమవ్వటం కృష్ణంరాజు అలియాస్ టి.కె.రాజుగా పేరు మారిపోయింది.

కాల క్రమేణా ఒక దాని తర్వాత మరొకటి ఇలా జరిగిపోయింది.

ఒక్కోసారి అతనితో పెద్ద తలపోటుగా ఉంటుంది . మా సంస్థ మొదటి ప్రాధాన్యత ఏమిటంటే?!. ఎవరైనా కష్టాలలో ఉంటే వారిని పలకరించటం.ఓదార్పు పలుకులు పలకడం . అలాంటి చోట కూడా తోరణాలుతో సిద్దమై పోయే వాడు రాజు .

మిగతా సభ్యులంతా సిగ్గుతో బిక్క చచ్చి పోయేవారంటే నమ్మితీరాలి మీరు .వద్దంటే అతనితో పెద్ద తలపోటు!.ఇదో కారణం కూడా కార్యక్రమాలు కుంటుపడటానికి.

ఫోన్ చేస్తే చాలు తోరణాలు తెచ్చేయానా అంటాడు. అసలు విషయం చెబితే నాలుక కరుచు కుంటాడు. ఈ రోజు ఇక్కడ కార్యక్రమానికి పొరపాటున తోరణాలు తేవటం మరిచి పోయాడు. ఏం చేయాలో దిక్కు తోచక రచ్చ రచ్చ చేస్తున్నాడు.

వాడి బాధ చూడలేక నేను ఈ కార్యక్రమం కోసం వస్తున్న వేరే వ్యక్తితో తొరణాలు అప్పటికప్పుడు తెప్పించాను. దానితో టి.కె.రాజు ముఖం పత్తిపువ్వులా విచ్చుకుంది.

దాంతో కార్యక్రమం సజావుగా సాగిపోయింది. చివరి నిమిషంలో వాన పడి తోరణాలన్ని తడిసి ముద్దైపోయాయి. అప్పుడు చూడాలి రాజుగాడి ముఖం.పెనం మీద పెసరట్టు మాడిపోయినట్టు వికృతంగా మారిపోయింది.

కార్యక్రమం పూర్తి అవ్వటంతో అందరం బయలు దేరాం. ముభా వంగానే ముఖం మాడ్చుకుని ఉన్నాడు రాజు . అతర్వాత జరిగే పరిణామం మాలో ఎవరూ ఊహించలేదు. ఎవరింటికి వాళ్ళు వెళ్లి పోయాం.

మన ఆత్రం గాడికి ఆత్రం ఆగలేదు.వాడి దరిద్రానికి ఎండ కూడా వచ్చేసింది. పగలే వెన్నెల అంటూ హమ్మింగ్ చేసికుంటూ... హమ్మయ్య తోరణాలన్నీ ఎండలో ఆరేయొచ్చు అనుకున్నాడు. గాల్లో తేలిపోతున్నాడు.

ఇంట్లో వాళ్ళు భోజనం చేసి వెళ్ళమన్నా వినిపించుకుంటే కదా. అసలు ఈ లోకంలో మనోడు ఉంటే కధా!.లేడికి లేచిందే పరుగు అన్నట్టు. ఎక్కడ ఎండ మాయమై పోతుందో....అని అనుకున్నాడేమో!.



పరుగు పరుగున డాబా ఎక్కేశాడు.

ఒకొక్క తోరణం ఆరేస్తూ వస్తున్నాడు . ఆఖరిది ఒక్కట్టే మిగిలి వుంది. అది ఆరేస్తే పని పూర్తి అయిపోతుంది. అనుకుంటూ,ఆరేసి తొందరలో కరెంట్ తీగ మీద పొరపాటున అతడి చేయి పడింది.

ఉదయం కురిసిన వర్షానికి ఆవైరులో కరెంట్ పాసవుతుంది. క్షణంలో రాజుకు కరెంట్ షాక్ కొట్టింది . కెవ్వు మన్న అతడి కేక, దబ్బున నేల మీద పడ్డ అతని శరీరం. ఒకే సారి ఆ సౌండ్ తో పాటు ప్రాణం కూడా గాలిలో కలిసి పోయాయి.

ఎంత సేపటికీ టి.కె.రాజు భోజనానికి రాకపోవటంతో డాబా పైకి వెళ్ళింది అతని భార్య. నిర్జీవంగా పడివున్న రాజు దేహం తీరును చూసి అనుమానం కల్గి పెద్ద పెద్ద కేకలు వేసింది. చుట్టు పక్కల వాళ్లంతా గబ గబా పరిగెత్తుకుని డాబా పైకి వచ్చేశారు. రాజును కిందకు తీసి కొచ్చారు.

రాజు చనిపోయిన వార్త తెలిసిన సంస్థ సభ్యులంతా అవాక్కయ్యారు. వెంటనే నేను, రామలింగం, యువకిశోర్ ,గో రబాబు, మరి కొంతమంది బయలు దేరి వెళ్ళాం.
టి. కె .రాజు పార్థివ దేహానికి మేమంతా పూలమలు వేశాం.

" అన్నయ్యా ఆయనకు ఇలా చావోస్తుంది అని ఏనాడు అనుకోలేదు. తోరణాలు పిచ్చి ఎంత పని చేసిందో!. నా పసుపు కుంకులాను ఆదేవుడు ఎలా తీసికో పోయాడో "అని రాజు భార్య ఏడు స్తుంటే నాకు, మావాళ్లకు గుండె తరుక్కు పోయింది.

అయిన వాళ్లంతా రావటంతో పాడి స్మశానం వైపు కదిలింది. ఎవరో అంటున్నారు. తోరణాలు కూడా తెండి ఆయనతో పాటు చితిమంటల్లో వేసేద్దాం.లేకపోతే ఆయన ఆత్మ శాంతించదు.

నిజమే సుమీ.. నా కంటి నుండి రెండు కన్నీటి చుక్కలు చితిమంటల్లో పడి ఆవిరై పోయాయి

★★★★.

# తిరుగు ప్రయాణం



కథ

P.L.N. మంగారత్నం

ఉదయం ఎనిమిది గంటల సమయం.

రోజూలాగే వంట పూర్తి చేసి, కేరేజీ కూడా సర్దుకుంది  జావళి

.

పెద్ద పిల్ల బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగంలో ఉంటే, చిన్న పిల్ల కాకినాడలో ఇంజనీరింగ్ చదువుతూ అక్కడే, హాస్టల్లో ఉంటుంది.

కాబట్టి, వంట పని తొందరగానే తెమిలిపోతుంది తనకీ, భర్తకే కావడంతో.

భర్త చంద్రమౌళి, డిగ్రీ చదువుకుని కొన్నాళ్ళు 'కువాట్' లో ఉండి వచ్చాడు. పదేళ్ళ తరువాత తండ్రి కోరిక మేర ఉన్న వ్యవసాయం చూసుకుంటూ స్వంత ఊరిలోనే ఉండిపోయాడు.

మధ్య మధ్యలో రియల్ ఎస్టేటు వ్యవహారాలు కూడా చూస్తూ ఉంటాడు.

జావళి తండ్రి  గవర్నమెంటు టీచరు కావడంతో ..

ఆ దిశ గా అడుగులు వేసింది.



చదువుకున్న చదువును సార్థకం చేసుకుంటూ స్కూల్ అసిస్టెంటుగా జాయిను అయి, ప్రమోషన్ల మీద హైస్కూల్కి హెడ్ మిస్ట్రెస్గా ఎదిగింది. తమ ఇంటికి చుట్టుప్రక్కల గ్రామాల్లోనే పోస్టింగులు వేయించుకుని ఇంటి నుంచే వెళ్లి వస్తుంది.

రేపటి నుంచి ఇంత హడావిడి పడే పని లేదు .. దసరా సెలవులు. పది రోజులు హాయిగా సుఖపడవచ్చు అనుకుంటూ ..

ప్రొద్దుటే, పొలానికి వెళ్ళిన భర్త రాక కోసం వీధి మలుపు వైపు దృష్టి సారించింది.

భర్తా .. ఊరిలో పెద్ద మనిషి అయిన రాజారావూ కబుర్లు చెప్పుకుంటూ ..

కర్ర పోటేసుకుంటూ కలిసి రావడం దూరం నుంచే కనిపించింది. పొలంలోకి వెళ్ళినపుడు విధిగా కర్ర తీసుకువెళతాడు. పురుగూ, పుట్రా పాములూ దరిచేర కుండా ఉంటాయని.

ఫర్వాలేదు. ఇంటికి తాళం పెట్టె పని లేదు అనుకుంటూ ..

ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్లో ఉన్న స్కూటీని కాస్త తుడిచినట్లు చేసి బయటకి తీసింది.

అలా తీస్తూ ఉంటే ..

ప్రక్క ఇంటి గుమ్మంలో నిలబడి, మూడో తరగతి చదివే రెండో పిల్ల ‘రశ్మి’ కి జడలు వేస్తున్న తోడికోడలు శ్రావణి కనిపించింది.

శ్రావణి కూడా జావళిని చూడడంతో ..

“ ఏం. అక్కా! తొందరగా బయలుదేరుతున్నట్లున్నావే. ఈ రోజు ? అప్పుడే బండి బయటకి తీసేస్తున్నావు” అడిగింది సాలోచనంగా.

అందుకు ప్రతిగా ..

“ రేపటి నుంచీ దసరా శెలవులు. ఈ రోజే ‘ లాస్టు వర్కింగు డే’ .. కాబట్టి, తొందరగా వెళ్ళాలి. వెళ్లి వేలిముద్రలు వేసి, ఫేషియల్ అటెండెసు ’ వేసేసి, అటెండెన్ రిజిస్టర్ ఓ సంతకం పడేస్తే ఓ పనైపోతుంది. నిన్నటి రోజున ఎంతకీ ఫేషియల్ పడలేదు. దాని కోసం ఓ గంట టైం పాడైంది. అది పడకుండానే .. క్లాసులు తీసుకున్నాను. చివ్వరి రోజు .. హెడ్ మిస్ట్రెస్ని కదా! నేనే లేటుగా వెళ్ళినట్లు ఉండకూడదని ఇలా బయలుదేరడం ” చెప్పింది జావళి.

“ మా పిల్లలకి అలా కాదులే, ప్రైవేటు స్కూల్ చెయ్యబట్టి, సరిగ్గా పండుగ దగ్గర చేసి ఓ నాలుగు రోజులు ఇస్తారు”

“ మీకు ఎన్ని రోజులు శెలవులు పెద్దమ్మా!” అడిగింది రశ్మి ముందు పెట్టుకున్న అద్దాన్ని ప్రక్కకి జరిపి చూస్తూ.

చెప్పింది జావళి.

“ అమ్మో! అన్ని రోజులే “ కళ్ళు మెరిపించి ఆశ్చర్యం ప్రకటించింది ఆ అమ్మాయి.

అందుకు చిన్నగా నవ్వుకుంటూ, మళ్ళీ వీధి వైపు చూసింది. భర్త ఇంటికి దగ్గర అవుతున్నాడు.

“ పోనీలే! రేపటి నుంచి పది రోజులు సుఖ పెడతావు “ అంటూ పిల్ల జడలు పూర్తి చేసింది శ్రావణి.

కాస్సేపటికి ..

ఆ రాజారావు తన ఇంటి దగ్గర ఆగిపోగా .. చంద్రమౌళి నడకలో వేగం పెంచాడు.

గుమ్మంలో ఉన్న భార్యను చూస్తూ ..

“ ఏమిటీ? ఇంత తొందరగా “ ఆశ్చర్యం ప్రకటించాడు. అలాగే, సాయం పట్టి, స్కూటీని వాకిట్లో పెట్టాడు.

“ చెప్పాను కదా! ‘ లాస్టు వర్కింగు డే ’ తొందరగా వెళ్ళాలని “ గుర్తు చేసింది.

“ ఓహ్! ”

“ స్నానం చేసి భోజనం చెయ్యండి. తొందరగా వచ్చేస్తాను లే. చివ్వరి రోజు కదా! ” భర్తకు చెయ్యూపుతూ స్కూటీ స్టార్ట్ చేసింది.

ప్రతిగా చెయ్యూపాడు చంద్రమౌళి.

స్కూటీ వీది మలుపు తిరిగేంత వరకూ అలాగే చూస్తూ నిలబడిపోయాడు.

## ఉగాది పోటి విజేతల కథలు



ఉద్యోగం అంటే అంకిత భావం. ఎప్పుడూ శెలవులు పెట్టకుండా పని చెయ్యడంతో .. రెండు సార్లు ' బెస్ట్ టీచరు ' అవార్డులు అందుకుంది అనుకుంటూ ఇంట్లోకి నడిచాడు. ఎదురుగా ఉన్న టీపాయి మీద ఎర్రటి హెల్మెట్ అలాగే ఉండడంతో .. ' అన్నిటికీ కంగారెక్కువ .. హెల్మెట్ మర్చిపోయింది. పోనీలే, తొందరగా వచ్చేస్తానని అంది కదా!' అనుకుంటూ స్నానానికి బయలుదేరాడు.

★★★

కోనసీమ జిల్లాలోని .. మలికిపురం మండలంలోని ' కేశవదాసు పాలెం' గ్రామంలో ఆమె హైస్కూలు.

ఇంటి నుంచి బయలుదేరితే అరగంట ప్రయాణం.

ఉదయపు ఆహ్లాదకర వాతావరణం.

ప్రొద్దుటే ట్రాఫిక్ అంతగా లేకపోవడంతో .. బండి ముందుకు సాగుతుంది హైవే మీద. బండి వేగం లాగే జావళి మనసు వేగంగానే పరిగెడుతుంది.

నిన్నట్లా కాకూడదు హాజరుకు సంభందించిన ' సర్వర్లు ' బిజీ కాకుండానే తను స్కూలుకు అందుకోవాలి అనుకుంటూ ఉంటే ..

ఇంతలో .. ఏమైందో! తెలీయదు. ఎదురొచ్చే వాహనాలు వస్తూనే ఉన్నాయి. వాటిని తప్పించుకునే క్రమంలో .. సన్నిని చిన్నగుంతలో పడింది ముందు చక్రం.

అంతే .. చిన్న జర్క్ ఇచ్చి .. జర్రున జారిపోయింది బండి.

అలాగే, పక్కకు లాగి వేయడంతో, వేగం మీద అదుపు కోల్పోయింది జావళి.

బండి ప్రక్కకు ఒరిగిపోవడంతో చేతులు పట్టు వదిలేసి "హా!" అంటూ ఆర్తనాదం చేస్తూ అమాంతం రోడ్డు మీద పడిపోయింది.

అయినా, తిరిగే ఇంజను వేగానికి స్కూటీ మరింత ముందుకు దూసుకుపోయి డివైడర్ను ' డీ ' కొట్టి ఆగిపోయింది పెద్ద శబ్దంతో.

ఆమె అరుపుకీ, మోటారు శబ్దానికీ ఉలిక్కి పడింది ప్రకృతి.

మొదట్లో జరిగిందేదో తెలియకపోయినా ..

నెమ్మదిగా అవగాహన కు వచ్చారు జనాలు. ఆ రోడ్డు మీద ఓ పెద్ద యాక్సిడెంట్ జరిగిపోయిందని. మనిషి ఇక్కడ పడిపోతే, బండి ఎంతో దూరం ఈడ్చుకు పోయి ఆగిందని. వెల్లకిలా పడిపోయిన ఆమెలో చలనం లేకపోయినా .. చిన్నగా మూలుగు విన వస్తుంది. ప్రాణాలు ఇంకా మిగిలే ఉన్నాయన్నట్లు.

ఎవరి పనులు వాళ్ళవే.

ఎవరి హడావుడి వాళ్ళదే. ' ఆగినదాకా ఉంటే, మన పని పాడు' అనుకుంటూ ముందుకు కదులుతున్న వాళ్ళే ఎక్కువ.

జావళి తలకి బాగానే దెబ్బ తగిలేసి .. రక్తం ధారగా ప్రవహించసాగింది.

ఒక్క తలకే కాదు .. ఛాతికి కూడా దెబ్బ తగిలేసినట్లుంది .. చేతి క్రింది నుంచి కూడా రక్తం. ఏరులై పారింది. క్షణాల్లో నల్లటి తారు రోడ్డు .. ఎర్రటి రంగుని పులుముకుంది.

ఎవరైనా 108 కి ఫోన్ చేస్తే బాగుండును అనుకున్నా .. పది మందిలోనూ పాము చావట్లేదు.

★★★

అయితే .. అది పల్లెటూరు కావడంతో, ఆమె ఎవరన్నదీ .. ఒకళ్ళిద్దరు గుర్తుపట్టారు.

రోజూ ఆ రోడ్డు మీద పోయే గవర్నమెంట్ టీచర్ అని. రియల్ ఎస్టేటు వ్యాపారి చంద్రమౌళి భార్య అని.

చంద్రమౌళికి పొన్లు వెళ్ళాయి.

వెంటనే, వచ్చేసాడు చంద్రమౌళి, నడిరోడ్డు మీద రక్తసిక్తంగా పడి ఉన్న భార్యని చూసిన కన్నీరు మున్నీరు అయ్యాడు.

" ఇందుకేనా రోజూ పెట్టుకునే హెల్మెట్ ఈరోజు మర్చిపోయిందీ " అంటూ గుండెలు అవిసేలా రోదించాడు. ఎప్పటిలాగే, ట్రాఫిక్



యధావిధిన దుమ్ము లేపుకుంటూ సాగిపోతుంది.

కొంతమందికి ఆమె ఎవరో తెలియకపోయినా ..

స్కూలు టీచర్ అనడంతో .. వాట్సాప్ మెసేజ్ల ద్వారా పొటోలూ, వీడియోలూ పెట్టారు సోషల్ మీడియాలో.

విషయం కాస్సేపటికే చుట్టుప్రక్కల అన్ని చోట్లకి తెలిసిపోయింది.

అలా గ్రూపుల ద్వారా అయిన వాళ్ళకీ, కానీ వాళ్ళకీ అన్నట్లు .. హైదరాబాదు కూడా చేరిపోయింది విషయం.

★★★

ఆ మేస్సేజులు చూసి ..

ఆమె తన బంధువు మరియు ఇంటర్లో క్లాస్మేట్ అయిన జావళి అని పోల్చుకోవడానికి ఎంతో సేపు పట్టలేదు .. అక్కడ పని చేసే నాగరాజుకి.

తన క్లాస్మేట్కి అలాంటి దుస్తితి పట్టినందుకు విచారపడుతూ .. నిర్ధారణ కోసం చంద్రమౌళికి కాల్ చేసాడు.

అప్పటికి చంద్రమౌళి 108 కి ఫోన్ చేసి, ఆ వాహనం కోసం ఎదురు చూస్తున్నాడు.

అదే చెప్పాడు నాగరాజుకి.

ఏక్సిడెంటు జరిగిన మొదటి గంటా వాళ్ళకు చాలా విలువైనది. వెంటనే గనుక సహాయం అందితే, ప్రాణాపాయస్థితి నుంచి కొంత వరకూ బయట పడవచ్చు.

కానీ, అక్కడ పరిస్థితి అలా లేదు. సహాయం కోసం అర్రులు చాచాల్సి వస్తుంది.

జావళికి చాలా నెమ్మదిగా శ్వాస ఆడుతుంది. తను రోడ్డు మీద రక్తపు మడుగులో ఉన్నానని, ప్రక్కనే భర్త ఉన్నాడనీ తెలుసుకోలేని అచేతన స్థితి.

విషయం నిర్ధారణ అవడంతో ..

కాకినాడలో ఉండే ..

జావళి అన్న శ్రీనాద్ కి కూడా విషయం వివరించాడు నాగరాజు. తన సెల్కి వచ్చిన వాట్స్ యాప్ ఫోటోను కూడా పంపించాడు.

ఇక నమ్మక తప్పలేదు శ్రీనాద్ కి.

★★★

మామూలుగా అయితే, శ్రీనాద్ ఆ సమయానికి కాకినాడలో ఉండేవాడు కాదు.

ఒరిస్సాలో స్టీలు ఫాక్టరీలో ఉద్యోగం. కొత్తగానే జాయిను అయ్యాడు.

ఆ రోజు ..
'అక్టోబర్ ఒకటి' న భార్య ' విజయ ' పుట్టినరోజు కావడంతో, ప్రయాణం వాయిదా వేసుకుని శెలవు పొడిగించి .. ఇంటి వద్దే ఉండిపోయాడు.

చంద్రమౌళిని ఉద్దేశించి " బావా! చెల్లిని కాకినాడ తీసుకు వచ్చెయ్యి. ఇక్కడ ' అపోలో ' చూపిద్దాం. అక్కడ పెద్ద డాక్టర్స్ ఉన్నారు " అనడంతో అంబులెన్స్ వంద కిలోమీటర్ల పైన దూరం ఉన్న కాకినాడ వైపు పరుగులు పెట్టింది.

" నా పుట్టినరోజునే ఇలా జరగాలా? మా జావళికి. ఉన్న ఆడపడుచులు అందరిలోనూ ప్రాణం పెట్టే ఈమెకే ఇంత కష్టం రావాలా? కాసిన్ని దెబ్బలు తగిలితే తగిలాయి. దేవుడి దయ వల్ల, పెద్దగా ఏమీ కాకూడదు " అంటూ మనసులో దండం పెట్టుకుంది విజయ దేవుడిని తలచుకుంటూ .

హాస్పిటల్కి చేరుకున్న శ్రీనాద్ ..

వచ్చే అంబులెన్స్ కోసం ఎదురుచూస్తూ .. డాక్టర్లకు విషయం వివరించాడు.

అంబులెన్స్ రావడానికి రెండు గంటల పైనే పట్టింది.

★★★

అప్పటికే ..
హాస్పిటల్ యాజమాన్యానికి విషయం వివరించి ఉండటంతో.. అంబులెన్స్ రాగానే, ట్రీట్మెంట్ అందేస్తుంది అనుకున్నాడు .. సినిమాల్లోలాగ.

అయితే, అలాంటివి ఏమీ జరగలేదు.

రిసెప్షన్కు కాస్త దగ్గరిగా నిలబెట్టిన స్ట్రెక్చర్ మీద జావళి. హాస్పిటల్



అంతా పేషంట్లతోనూ, వారి వెంట వచ్చిన వారితోనూ నిండిపోయి ఉంది.

నర్సులు అటూ, ఇటూ హడావుడిగా తిరుగుతున్నారు. అయినా, కొత్తగా వచ్చిన పేషెంటు వైపు చూస్తున్న వాళ్ళు లేరు.

ఏం? చేయాలో తెలీలేదు శ్రీనాద్కి.

అలా చెల్లెల్ని చూస్తుంటే, కడుపు తరుక్కు పోతుంది.

అటుగా వచ్చిన డాక్టరుతో " సార్! ..మా చెల్లెలు .. కాస్త త్వరగా .. చూడండి " వేడుకున్నట్లే అడిగాడు.

" ముందు రిసెప్షనులో ఫీజు కట్టి, అడ్మిషను తీసుకోండి" చెప్పాడు డాక్టరు తనదైన పంధాలో.

ఆ మాటకి ఖంగు తిన్న శ్రీనాద్,

వెంటనే, చెబితే ఈ టైముకి కట్టేసేవాడిని కదా! అనుకుంటూ ఏటీఎం కార్డు తీసాడు.

ఆ రశీదులతో ..

పని ప్రారంభం అయ్యింది. డాక్టర్లు ముందుకు వచ్చారు.

పేషెంట్ పరిస్థితిని వివరించి చెప్పారు " ఆమె కోమాలోకి వెళ్ళిపోయింది. చిన్న మెదడుకు బాగా దెబ్బ తగిలేసింది. లోపలికి నొక్కుకు పోయింది. పైనుంచి చూస్తుంటేనే తెలుస్తుంది. ఆపరేషన్ చేసినా నమ్మకం తక్కువగానే కనిపిస్తుంది. అయినా, మా ప్రయత్నం మేము చేస్తాం " అనడంతో..

అసలు విషయం అర్థం అయిపోయింది అందరికీ.

విజయ మళ్ళీ దేవుడికి దండం పెట్టుకుంది. 'ఈరోజు ఏమీ కాకూడదు దేవుడా! అంటూ హాస్పిటల్ ఆవరణలో ఉన్న వినాయకుడిని చూస్తూ ..

అలాగే, గనుక జరిగితే గనుక, తన జీవితంలో ఇదో దురదృష్టకరమైన రోజు అవుతుంది అనుకుంటూ.

" ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు .. మా చెల్లిని బ్రతికించండి డాక్టర్ " గొంతు పెగుల్చుకున్నాడు శ్రీనాద్. అంతే అన్నట్లు చేతులు జోడించాడు చంద్రమౌళి కూడా.

★★★

అలా మధ్యాహ్నం పన్నెండు గంటలకు ..

ఆపరేషన్ థియేటర్లోకి తీసుకువెళ్ళిన ఆమె మెదడుకి ఆపరేషన్ జరిగింది.

అంత స్తబ్దత. మరు నిముషంలో ఏం జరుగుతుందో! తెలీదన్నట్లు.

'ఐ.సి.యు' లో స్పృహ లేని స్థితిలో వెంటిలేటర్ మీద .. వళ్ళంతా సెలైన్లూ, ఆక్సిజన్ గొట్టాలూ, ఈ.సీ.జి కనెక్షన్లతో అనుసంధానమై ఉంది ఆమె శరీరం.

ఛాతీలో చిన్న కదలిక ఊపిరి ఉనికి తెలియచేస్తూ.

ఎక్కడెక్కడో ఉన్న బంధువర్గం, స్కూల్ టీచర్లూ, స్టూడెంట్లూ హాస్పిటల్ ఆవరణలో వచ్చి చేరిపోయారు. తమ అభిమాన టీచర్ని ఒక్కసారి అయినా చూడాలని.
ఎవ్వరికీ అనుమతి ఇవ్వలేదు డాక్టర్లు.

★★★

ఆ సాయంత్రానికి పూర్తిగా చెప్పేశారు డాక్టర్లు.

" ఇక నమ్మకం తక్కువ. ఇంటికి తీసుకుపోవచ్చు. ఎంత ప్రయత్నం చేసినా ప్రాణం నిలబడే అవకాశం లేదు " అని.

అలాగే ' అవయవ దానం ' గురించి చెప్పారు 'ప్రాణదాన ట్రస్టు' వాళ్ళు. అలా చేస్తే ..
ఫీజు రాయితీ ఇవ్వడమే కాకుండా, ఆ సంతానానికి ఉద్యోగ అవకాశం కలిగే వీలు కూడా ఉందని తెలియచేసారు.

చంద్రమౌళికి అది సబబుగానే అనిపించింది.

చదువుకున్న భార్య ఇలా క్కూడా దేశానికి ఉపయోగపడుతుందని.

అయితే,
ఆ మర్నాడు అమావాస్య రావడంతో ..
మంచి ఘడియలు కావని ..
హాస్పిటల్ ఖర్చులు ఎంత అయినా గాని అని వెంటిలేటర్ మీద అలానే

ఉంచారు.

ఆ తరువాత రోజు ..

అంటే మూడవరోజు .. ముహూర్తం నిర్ణయించారు. ఆ ఉదయాన్నే కళ్ళు, కిడ్నీలు ఇంకా ఉపయోగపడే అవయవాలు తీసుకుని ..

ప్రభుత్వ లాంచనాలతో గౌరవప్రదంగా, స్టాఫ్ సెల్యూట్ చేస్తూ పూలు జల్లుతూ సాగనంపారు హాస్పిటల్ వాహనంలో.

" లాస్టు వర్కింగు డే .. తొందరగా వచ్చేస్తాను లెండి " అన్న మాటలు చంద్రమౌళి మనసులో మెదులుతుండగా అంబులెన్స్ తమ ఊరి వైపు పయనమయ్యింది.

★★★★



చేతిలో ఫోన్ ఉన్న ప్రతిఒక్కరూ ఫోన్ ఎత్తగానే పలికే మొదటి మాట 'హలో'.

అలాగే కొత్తవారితో కూడా 'హలో' అని పలకరింపుతోనే మాటలు కలుపుతుంటాం.

పరిచయాలకు, సంభాషణలకు తొలి మెట్టు అయిన హలో అనే పదం ఎలా పుట్టింది?
హలో అనే పదానికి రెండు మూలాలు ఉన్నాయని చెప్పవచ్చు. ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ డిక్షనరీ ప్రకారం, హలో అనే పదం holla, hollo అనే రెండు పదాల నుంచి వచ్చింది. సాధారణంగా దూరంగా ఉన్న ఒక వ్యక్తిని పిలిచేందుకు ఈ పదాలను వాడతారు.

అమెరికన్-బ్రిటిష్ జర్నలిస్ట్, రచయిత బిల్ బ్రిసన్ ప్రకారం హలో అనే పదం 'hale be thou' అనే ఓల్డ్ ఇంగ్లిష్ ఫ్రేజ్ నుంచి వచ్చింది. దీనర్థం 'ఆరోగ్యంగా ఉండాలని ఆశించడం'.

ఒక విధంగా టెలిఫోన్ ఆవిష్కరణ కంటే ముందు నుంచే ఈ పదం ఉనికిలో ఉంది. మరి, ఒక ఫోన్ కాల్ సంభాషణను మొదలుపెట్టడానికి 'హలో' అనే పదాన్ని వాడాలని నిర్ణయించింది ఎవరు?
అలెగ్జాండర్ గ్రాహంబెల్ 1876లో టెలిఫోన్‌ను కనిపెట్టారు.టెలిఫోన్ వచ్చిన తొలినాళ్లలో ఫోన్‌లో సంభాషణ మొదలుపెట్టడానికి ఒక నిర్దిష్ట పదమేదీ లేదు.గ్రాహంబెల్ మాత్రం 'అహోయ్' అనే పదం వైపు మొగ్గు చూపారని హెర్బర్ట్ ఎన్ కాసన్ రాసిన 'ద హిస్టరీ ఆఫ్ టెలిఫోన్' అనే పుస్తకంలో పేర్కొన్నారు.కేంబ్రిడ్జి డిక్షనరీ ప్రకారం, అహోయ్ అంటే ఇతరుల దృష్టిని ఆకర్షించడానికి వేసే కేక. ముఖ్యంగా ఈ పదాన్ని పడవ నడిపే వ్యక్తులు ఉపయోగించేవారు.కానీ, థామస్ అల్వా ఎడిసన్ కారణంగా 'హలో' పనేది పలకరింపు పదంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అలా మన రోజువారీ మాటల్లో ఒకటిగా స్థిరపడిపోయింది.

# కుంభమేళా స్నానం సురక్షితమేనా?



## నమ్మకాలు- నిజాలు

కుంభమేళా నుంచి తిరిగి వచ్చిన తర్వాత, చాలామంది ప్రజలు జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలతో బాధపడుతున్నట్లు చెబుతున్నారు.

గ్రేటర్ నోయిడాకు చెందిన సిమ్రన్ షా తన కుటుంబంతో కలిసి ఫిబ్రవరి 7న సంగంలో 'పవిత్ర స్నానం' చేశారు.
"కుంభ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కుటుంబంలోని ప్రతి ఒక్కరూ అస్వస్థతకు గురవుతున్నారు. ఆరోగ్యం ఇంకా మెరుగుపడలేదు" అని సిమ్రన్ అన్నారు. అందరికీ గొంతు ఇన్ఫెక్షన్ వచ్చిందని, మందులు వాడుతున్నామని చెప్పారు.

ఫిబ్రవరి 17న తన కుటుంబంలోని 19 మంది సభ్యులతో కలిసి కుంభ్ స్నానం చేశానని అయోధ్య నివాసి అంకిత్ పాండే చెప్పారు. "ప్రయాగ్‌రాజ్ నుంచి వచ్చిన తర్వాత దాదాపు ప్రతి ఒక్కరూ జలుబు, దగ్గు, తేలికపాటి జ్వరం సమస్యతో బాధపడ్డారు. వైద్యుల సలహా మేరకు మందులు తీసుకున్నారు. ఇప్పుడు ఆరోగ్యం మెరుగుపడింది" అని అన్నారు అంకిత్.

ఈ పరిస్థితిపై న్యూదిల్లీలోని మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీ మాజీ డైరెక్టర్ డాక్టర్ పన్నాలాల్ మాట్లాడుతూ.. ''ఇంత పెద్ద సంఖ్యలో జనం వచ్చారు కాబట్టి తప్పించుకోవడం (వ్యాధుల నుంచి) చాలాకష్టం. వచ్చినవారిలో కనీసం 20 శాతం మంది ఈ బ్యాక్టీరియా బారినపడతారు. సమస్య కొందరిలో ఎక్కువగా.. మరికొందరిలో తక్కువగా ఉండొచ్చు'' అని చెప్పారు.



# మేలుకొలుపు

ఫీకల్ కోలిఫాం కారణంగా బాధితులు రక్త విరేచనాలు, వాంతులు, ఇతర వ్యాధులకు గురవుతున్నారని డాక్టర్ పన్నాలాల్ చెప్పారు. దీనితో పాటు తేలికపాటి జ్వరం, జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశముందని అన్నారు

సంగమ ప్రాంతంలోని నీటిని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆరు పారామితులపై పరీక్షించింది.

కాలుష్య ప్రమాణాల ప్రకారం.. ఫీకల్ కోలిఫాం స్థాయి 100 మి.లీకి 2,500 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలి, ఇది ఎక్కువగా ఉన్నట్లు పరీక్షల్లో గుర్తించారు. కుంభమేళా సందర్భంగా శృంగవేర్‌పూర్ ఘాట్, లార్డ్ కర్జన్ బ్రిడ్జ్, నాగవాసుకి టెంపుల్, దీహా ఘాట్, నైనీ బ్రిడ్జ్, సంగమ ప్రాంతంలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నీటి నమూనాలను సేకరించింది.

ఇందులో 2025 జనవరి 13న గంగానది దీహా ఘాట్, యమునా పాత నైనీ వంతెన దగ్గర సేకరించిన నమూనాలో 100 ఎంఎల్ నీటిలో 33,000 ఎంపీఎన్ ఫీకల్ కోలిఫాం బ్యాక్టీరియా గుర్తించారు. ఇక, శృంగవేర్‌పూర్ ఘాట్ నుంచి వచ్చిన నమూనాలో 23,000 ఎంపీఎన్ ఫీకల్ కోలిఫాం బ్యాక్టీరియా ఉన్నట్లు తేలింది.

సీపీసీబీ ప్రకారం.. స్నానం చేయడానికి సురక్షితమైన స్థాయి 100 ఎంఎల్ నీటిలో 2,500 ఎంపీఎన్.

ఎక్కువమంది స్నానాలు చేసే ప్రదేశం సంగమం. ఇక్కడ ఉదయం, సాయంత్రం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. 100 మి.లీ నీటిలో ఫీకల్ కోలిఫాం బ్యాక్టీరియా 13,000 ఎంపీఎన్ ఉన్నట్లు గుర్తించారు. సంగం వద్ద నీరు తాగడానికి, స్నానానికి పనికిరాదని పరీక్షలో తేలింది.

కుంభ్‌లో పెద్ద సంఖ్యలో ప్రజలు స్నానాలు చేస్తారని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. దీని వల్ల మనుషుల శరీరం, బట్టల నుంచి మురికి బయటకు వస్తుందని, ఇది నీటిలో మల బ్యాక్టీరియా సాంద్రతను పెంచుతుందని తెలిపింది.

వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, కోలిఫాం బ్యాక్టీరియా అనేది మానవులు, జంతువుల పేగులు, మలంలో కనిపించే బ్యాక్టీరియా సమూహం.

ఈ బ్యాక్టీరియా శరీరంలో ఉంటే హానికరం కాదు కానీ, నీటిలో కలిసిన తర్వాత ప్రమాదకరంగా మారుతుంది. టోటల్ కోలిఫాంలో ఫీకల్ కోలిఫాం ఒక రకం. అదేవిధంగా ఫీకల్ కోలిఫాంకు ఉప సమూహం ఇ.కోలి(ఎస్చెరిచియా కోలి).

టోటల్ కోలిఫాం మట్టిలో లేదా ఇతర వనరులలో పెరుగుతుంది. అయితే ఫీకల్ కోలిఫాం, ఇ.కోలి బ్యాక్టీరియాలు మనిషి లేదా జంతువుల మలం నుంచి వస్తాయి.

ఇ.కోలి ప్రతి జాతి ప్రమాదకరమైనది కాదు కానీ, ఇ.కోలి 0157:H7 రకం హానికరమైనదిగా పరిగణిస్తుంటారు.

★★★



# హైపర్‌లూప్ టెక్నాలజీ

కొండేటి వీణ

ఆరేడు గంటలు పట్టే ప్రయాణం అరగంటలోనే పూర్తయిపోతే... విజయవాడ నుంచి హైదరాబాద్ ఓ అరగంటలో చేరిపోతే.. చెన్నై నుంచి బెంగళూరులోనూ ముప్పైనిమిషాల్లో వాలిపోతే..ఇలాంటివి ఊహించగలమా? కానీ హైపర్ లూప్ టెక్నాలజీ గురించి మాట్లాడినప్పుడల్లా ఇలాంటి ఉదాహరణలు వినిపిస్తుంటాయి.

హైపర్‌లూప్ అంటే రైలు ప్రయాణం కంటే కొద్దిగా ఖర్చుతో కూడుకుని, భూమిపైనే ప్రయాణించే వ్యవస్థ. అయితే ఇది విమాన ప్రయాణం కంటే కూడా వేగంగా ఉంటుంది. (గంటకు సుమారు 1000 కిలోమీటర్ల వేగం)

ఎలాన్ మస్క్ 2013లో ఈ హైపర్ లూప్ అనే టెక్నాలజీని ప్రతిపాదించారు. దీని గురించి 'హైపర్ లూప్ ఆల్ఫా' పేరుతో 58 పేజీలతో ఓ పుస్తకాన్ని కూడా ప్రచురించారు.

మస్క్ ప్రతిపాదించిన హైపర్ లూప్ ప్రాజెక్ట్ లాస్ ఏంజిల్స్ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో (563 కిలోమీటర్లు) దూరాన్ని కేవలం 35 నిమిషాల్లో పూర్తి చేస్తుందని, ఈ ప్రాజెక్టుకు 6 బిలియన్ అమెరికన్ డాలర్లు ( 52,266 కోట్లు) ఖర్చవుతుందని అప్పట్లో వార్తలు వచ్చాయి.

# కరెంట అఫైర్స్

ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న రైలు, రోడ్డు, జల, వాయు రవాణా వ్యవస్థల కంటే ఈ హైపర్ లూప్ ప్రజలను, వస్తువులను వేగంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేయగలదని మస్క్ పరిశోధన తెలిపింది.

క్యాంపస్‌లో ఈ ట్రాక్ ఏర్పాటు చేశారు.

ఈ ట్రాక్ పూర్తిగా ఉక్కుగొట్టాల నెట్‌వర్క్‌తో ఉంటుంది. ఇందులో రైలు బోగీల మాదిరిగా పాడ్స్ ఉంటాయి. ఇవి అల్పపీడన ఉక్కుగొట్టాల వాతావరణంలో

పరిజ్ఞానంతో ఈ పాడ్స్ తేలుతూ ప్రయాణిస్తాయి. అవి విద్యుత్తుతో నడుస్తాయి. దీనివల్ల హైపర్ లూప్ అధిక వేగంతో, తక్కువ శక్తితో, తక్కువ ఘర్షణతో పనిచేస్తుంది



మస్క్ ఈ టెక్నాలజీని ఓపెన్ సోర్స్ టెక్నాలజీగా అభివర్ణించాడు. కానీ ఇందులోని సవాళ్ల కారణంగా కొన్ని కంపెనీలు మాత్రమే ఈ సాంకేతికతపై ఆసక్తిని ప్రదర్శించాయి.

భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆర్థిక సహకారంతో ఐఐటీ మద్రాస్ 410 మీటర్ల హైపర్ లూప్ టెస్ట్ ట్రాక్ ను ఏర్పాటు చేసింది. చెంగల్పట్టు జిల్లా తైయూర్‌లోని ఐఐటీ మద్రాస్ డిస్కవరీ

వేగంగా ప్రయాణిస్తాయి.

హైపర్ లూప్ అనేది ఒక ఆధునిక రవాణా వ్యవస్థ, ఇక్కడ హై–స్పీడ్ పాడ్లు తక్కువ పీడన గొట్టాల ద్వారా గాలి ఘర్షణ లేకుండా ప్రయాణిస్తాయి. అంటే వాక్యూమ్ టన్నెల్‌లో, విమాన వేగంతో కదులుతున్న రైలు లాంటిది"

చక్రాలకు బదులు మాగ్నెటిక్ లెవిటేషన్ (మాగ్లెవ్) అనే సాంకేతిక

మాగ్నెటిక్ లెవిటేషన్, అంటే అయస్కాంత శక్తితో పాడ్‌లను ట్రాక్ పై కొద్దిగా పైకి తేలేలా చేసి, ఆపై వాటిని అధిక వేగంతో నడిపించే మాగ్లెవ్ టెక్నాలజీ ఇప్పటికే ఉపయోగంలో ఉంది.

ఉదాహరణకు, ప్రపంచంలోని 'హైస్పీడ్ రైలు సేవల్లో' ఒకటైన చైనాకు చెందిన 'షాంఘై మాగ్లెవ్' రైలు గంటకు 300 కిలోమీటర్ల



# అవగాహన

వేగాన్ని అందుకోగలదు. అయితే హైపర్ లూప్ గంటకు 1000 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలదు

మాగ్లెవ్ రైళ్లలో ఒకేసారి వందలాది మంది ప్రయాణించవచ్చని, హైపర్ లూప్ టెక్నాలజీలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి ప్రజారవాణాకు అందుబాటులోకి తెస్తే కచ్చితంగా ఎక్కువ మంది ప్రయాణించగలుగుతారు . సుదూర ప్రాంతాలకు సీల్డ్ చేసిన 'వాక్యూమ్ ట్యూబ్ సిస్టమ్'ను సృష్టించడం లేదా దాని కోసం ప్రత్యేక మాగ్లెవ్ మార్గాలను ఏర్పాటు చేయడం ఆర్థికంగా సవాలుతో కూడుకున్నది.

“హైపర్ లూప్‌కు అనువైన భూమిని పట్టణ వ్యవస్థలు, ప్రకృతికి భంగం కలగకుండా సేకరించడం అంత తేలిక కాదు. ప్రస్తుతం ఉన్న హైవేలు, రైల్వే లైన్లకు దగ్గరగా హైపర్ లూప్ మార్గాలను నిర్మించడమే దీనికి పరిష్కారం.

హైపర్‌లూప్ అమిత వేగం, ప్రయాణికుల భద్రతపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎలాంటి నియమనిబంధనలు రూపొందించలేదు.హైపర్ లూప్ టెక్నాలజీ మనకే కాదు ప్రపంచానికి కొత్త. ఇది ఇప్పటి వరకు ఎక్కడా అమలుకు నోచుకోలేదు. అది భారత్ కు రావడానికి సిద్ధమైనప్పుడు, ప్రభుత్వం దాని కోసం కొత్త నిబంధనలను తీసుకువస్తుంది. హైపర్ లూప్ అనేది గాలి చొరబడని, సీల్డ్ ట్యూబ్‌ల ద్వారా అధిక వేగంతో ప్రయాణించే రవాణా వ్యవస్థ కాబట్టి, అత్యవసర సమయంలో ప్రయాణికుల భద్రతపై సందేహాలు తలెత్తడం సహజం.

పాడ్స్, అధిక వేగంతో కదిలినా, ఏదైనా లోపం ఉన్నట్లు గుర్తిస్తే వాటి వేగం క్రమంగా తగ్గుతుంది. కాబట్టి ఢీకొనే అవకాశాలు లేవు. ప్రయాణికుల భద్రత కోసం ట్యూబ్ లోపల ఎమర్జెన్సీ ఎవాక్యువేషన్ వ్యవస్థలను కూడా ఏర్పాటు చేయనున్నారు.అధునాతన పర్యవేక్షణ వ్యవస్థలతో, సమస్యలు ప్రమాదకరంగా మారకముందే వాటిని గుర్తించి పరిష్కరించవచ్చు. ఇది సీల్డ్ ట్యూబ్ ల ద్వారా ప్రయాణిస్తుంది కాబట్టి, హైపర్ లూప్ రవాణా కూడా భారీ వర్షాలు వరదల వల్ల ప్రభావితమయ్యే అవకాశం తక్కువ .ఇక్కడ గంటకు 1000 కిలోమీటర్ల వేగాన్ని కొన్ని సెకన్లలో చేరుకోలేం. లోపల ఉన్న ప్రయాణికుల శ్రేయస్సును పరిగణనలోకి తీసుకొని, ఆ వేగాన్ని క్రమంగా చేరుకుంటారు. అదేవిధంగా, ఆపేటప్పుడు, వేగం నిర్దిష్ట పద్ధతిలో తగ్గుతుంది. ఈ విధంగా, లోపల ఉన్న ప్రయాణికులు వేగం ప్రకంపనలను అనుభూతి చెందలేరు.

హైపర్ లూప్ వన్ అనే సంస్థ 2020లో తన ఇద్దరు ఉద్యోగులను ప్రయాణికులుగా తీసుకుని ప్రపంచంలోనే తొలి హైపర్ లూప్ పరీక్ష నిర్వహించింది. అమెరికాలోని నెవాడా ఎడారిలో ప్రత్యేకంగా నిర్మించిన 500 మీటర్ల పొడవైన ట్రాక్ పై ఈ పరీక్ష నిర్వహించారు.

ఆ పరీక్షలో, హైపర్ లూప్ వన్ పాడ్ గరిష్టంగా గంటకు 172 కిలోమీటర్ల వేగాన్ని చేరుకుంది. అయితే, ప్రపంచంలో అత్యంత వేగవంతమైన మాగ్లెవ్ రైళ్ల కంటే హైపర్ లూప్ రవాణా 10 రెట్లు ఎక్కువ సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ పేర్కొంది.

2022 లో హైపర్ లూప్ ద్వారా వస్తువులను రవాణా చేయడంపై మాత్రమే దృష్టి సారిస్తామని, ప్రయాణికులపై కాదని కంపెనీ ప్రకటించింది. ఆ తర్వాత 2023 డిసెంబర్లో 'హైపర్ లూప్ వన్' కంపెనీని వివిధ కారణాలతో మూసివేశారు.

హైపర్ లూప్ రవాణాను అమలు చేయడంలో అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, ఐఐటి మద్రాస్ కు చెందిన బృందం, భారతీయ రైల్వే సహకారంతో దీనిని సాధిస్తే, దీనికి ప్రపంచ గుర్తింపు లభిస్తుందనడంలో సందేహం లేదు.

★★★★



# శానిటరీ ప్యాడ్స్, ప్యాంట్స్, మెన్‌స్ట్రువల్ కప్స్: పర్యావరణానికి ఏవి అనుకూలం?

మన దేశం లో ప్రతి ఏటా దాదాపు 2000 కోట్ల రుతుక్రమం ఉత్పత్తులను వాడి పడేస్తున్నారు. అయితే, ప్రస్తుత మార్కెట్లో తిరిగి వాడుకునే అవకాశమున్న ఉత్పత్తులు ఎన్నో ఉన్నాయి. వాటిలో ప్యాడ్స్, ప్యాంట్స్ నుంచి మెన్‌స్ట్రువల్ కప్స్ వంటివి ఉన్నాయి.

ఈ కథనంలో, ప్రస్తుతం వినియోగిస్తున్న ఏ ఉత్పత్తులు పర్యావరణానికి సానుకూలం, మహిళల ఆరోగ్యానికి ఏవి సురక్షితమో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఇవాళ స్థానిక సూపర్‌మార్కెట్లలో పీరియడ్స్ ఉత్పత్తులు ఉండే ప్రదేశానికి వెళ్తే అక్కడ ఎన్నో ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి.చాలా రకాల ప్యాడ్స్, టాంపూన్స్ (ఆర్గానిక్, చాలా వరకు నాన్-ఆర్గానిక్), మెన్‌స్ట్రువల్ కప్స్, పీరియడ్ ప్యాంట్స్ కనిపిస్తున్నాయి.అయినప్పటికీ, యూరప్‌లో ఒక సంవత్సరానికి, ఒక్కసారి వాడి పడేసే 49 బిలియన్ (4,900 కోట్లు) ఉత్పత్తులను వాడుతున్నారు. అమెరికాలో 2,000 కోట్ల ఉత్పత్తులను బయట పడేస్తుండగా.. 2,40,000 టన్నుల వ్యర్థాలను ఇవి ఉత్పత్తి చేస్తున్నాయి.ప్రపంచవ్యాప్తంగా వాడి పడేసే శానిటరీ ప్యాడ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలలో 90 శాతం ఇవే. ఈ ప్లాస్టిక్ గుట్టలుగా పేరుకుపోతోంది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి నెలా 180 కోట్ల మందికి పీరియడ్స్ వస్తుంటాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని నాలుగు రకాల పీరియడ్స్ సంబంధిత ఉత్పత్తులపై ఫ్రాన్స్, అమెరికా శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు
వాడి పడేసే ప్యాడ్స్,
టాంపూన్స్ (ఆర్గానిక్, నాన్ ఆర్గానిక్)తిరిగి వాడుకోదగిన ప్యాడ్స్
పీరియడ్ ప్యాంట్స్
మెన్‌స్ట్రువల్ కప్స్
ఎనిమిది రకాల పర్యావరణ ప్రభావాలను ఈ అధ్యయనం పరిశీలించింది. వాటిలో గ్లోబల్ వార్మింగ్, శిలాజ ఇంధనాల వినియోగం, భూమి, నీటి వినియోగం, క్యాన్సర్ వచ్చే ప్రమాదం, పర్యావరణానికి కలిగే హాని, ఎసిడిటీ, గాలి కాలుష్యం ఉన్నాయి.తయారీ నుంచి వాడి పడేసే వరకు.. ఈ ఉత్పత్తి ప్రభావమెంత అనేది తెలుసుకునేందుకు ఏడాది పాటు భారత్, ఫ్రాన్స్, అమెరికాల్లో ఈ అధ్యయనం చేపట్టారు.పర్యావరణంపై చూపే ప్రభావపరంగా మెన్‌స్ట్రువల్ కప్ అనేది అత్యంత సుస్థిరమైన ఎంపికగా ఈ అధ్యయనంలో నిరూపితమైంది. ఆ తర్వాత పీరియడ్ ప్యాంట్స్, ఆ తర్వాత తిరిగి వాడుకునే ప్యాడ్స్, చివరికి ఒక్కసారి వాడి పడేసే ప్యాడ్స్, టాంపూన్స్ నిలిచాయి.చిన్న, తేలికైన మెన్‌స్ట్రువల్ కప్‌ను సుమారు పదేళ్ల పాటు వాడుకోవచ్చు.వాడి పడేసే ప్యాడ్స్, అవి ఆర్గానిక్ లేదా నాన్ ఆర్గానిక్ అయినా పర్యావరణానికి చాలా హాని చేస్తున్నాయి.గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణం వీటిని తయారీ చేసే ప్రక్రియ. వీటిలో సగానికి పైగా ఉత్పత్తులను పాలిథిన్ (ప్లాస్టిక్ ఆధారిత పెట్రోలియం) ద్వారా తయారు చేస్తున్నారు. సంప్రదాయ వ్యవసాయంతో పోలిస్తే సేంద్రియ వ్యవసాయంలో తక్కువ రాబడి వస్తుంది. ఆర్గానిక్, నాన్-ఆర్గానిక్ టాంపూన్స్ విషయంలో కూడా అంతే.

# అవగాహన



ప్రతి వస్తువు తయారీ చక్రంలోని వివిధ భాగాలు పర్యావరణంపై భిన్నమైన ప్రభావం చూపుతాయి.

వాడి పడేసే వస్తువుల్లో ఉపయోగించే ముడిసరుకుల తయారీ, వాటి ఉత్పత్తి పర్యావరణంపై పెద్దయెత్తున ప్రభావం చూపుతుంది. వాటిలో ప్లాస్టిక్ ఉంటుంది. ఇవి గ్లోబల్ వార్మింగ్‌కు కారణమవుతాయి'తిరిగి వాడుకోదగిన వస్తువులను శుభ్రం చేసేందుకు నీరు, విద్యుత్ అవసరం అవుతుంది. కానీ, తిరిగి వాడుకునే ప్యాడ్స్‌తో పోలిస్తే పీరియడ్ ప్యాంట్స్ మరింత మెరుగైనవి. ఎందుకంటే, ఒకవేళ అవి అందుబాటులో లేకపోయినా వేరే లోదుస్తులను వేసుకుని, వాటిని వాష్ చేసుకోవచ్చు.

''మెన్‌స్ట్రువల్ కప్స్ ఉత్తమమైన ఎంపిక అయినప్పటికీ, పీరియడ్ ప్యాంట్స్ కూడా పర్యావరణానికి మంచి ఎంపికనే. ఎందుకంటే, ఇవి పర్యావరణానికి తక్కువ హాని కలిగిస్తాయి.ఈ అధ్యయనంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని చేర్చలేదు. కానీ, ప్రతి ప్యాడ్‌లో కూడా రేపర్, వింగ్స్, గమ్ము ఉంటాయి. ఇవి పర్యావరణంలోకి 2 గ్రాముల నాన్-బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్‌ను విడుదల చేస్తాయి.ఈ ప్లాస్టిక్ నాలుగు పాలిథిన్ బ్యాగ్‌లకు సమానం. ఇవి డీకంపోజ్ కావడానికి 500 నుంచి 800 ఏళ్లు పడుతుంది.

ఈ రిపోర్టుకు ముందు, 2021లో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్‌ఈపీ) ఒక పరిశోధనను నిర్వహించింది. దీనిలో, పర్యావరణంపై పీరియడ్స్ సంబంధిత ఉత్పత్తులు చూపించే ప్రభావాన్ని పోల్చిచూసింది.

మెన్‌స్ట్రువల్ కప్‌ను ఉత్తమ ఎంపికగా యూఎన్‌ఈపీ రిపోర్టు వర్ణించింది. ఇతర ఉత్పత్తులతో పోలిస్తే ఇది చాలా మెరుగైందని తెలిపింది.

'మెన్‌స్ట్రువల్ కప్‌లలో కార్బన్ ఫుట్‌ప్రింట్ లేదని కాదు. కానీ, ఇది చిన్న, తేలికైన వస్తువు కావడంతో, ఇతర వస్తువులతో పోలిస్తే తక్కువ ప్రభావం చూపుతుందిమే కాక, పలు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉందని ఎత్తిచూపాయి.

మెన్‌స్ట్రువల్ కప్ సరిగ్గా పెట్టుకోకపోయినా లేదా సరైన పరిమాణంలో లేకపోయినా అది తీవ్ర సమస్యలకు కారణం కావొచ్చు.ఉదాహరణకు, ఒక మహిళ కిడ్నీ సమస్యలతో బాధపడ్డారు. కొందరు మహిళలు పెల్విక్ ఆర్గాన్ ప్రొలాప్స్ (పెల్విక్ అవయవాలు వాటి సాధారణ స్థితి నుంచి యోనిలోకి జారిపోవడం) వంటి సమస్యలతో ఇబ్బందిపడ్డారు. దీన్ని వాడే విషయంలో అమ్మాయిలకు పూర్తి అవగాహన లేకపోయినా, శుభ్రంగా ఉంచుకోలేకపోయినా వాడకుండా ఉండటం మంచిది.



## ఫోటోగ్రఫీ పాఠాలు

మూడో కన్ను

# వరల్డ్ ప్రెస్ ఫోటో 2024 పోటీ విజేతలు.



**తమ్మ శ్రీనివాస రెడ్డి**

వినాశకరమైన సంఘర్షణలు మరియు రాజకీయ తిరుగుబాటు నుండి వాతావరణ సంక్షోభం మరియు వలసదారుల సురక్షిత మార్గం వరకు, అవార్డు గెలుచుకున్న రచనలు నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను డాక్యుమెంట్ చేస్తాయి. అటువంటి ముఖ్యమైన కథనాలను ఒకచోట చేర్చడంలో, ఎంపిక ప్రస్తుత సంఘటనల గురించి మరింత అవగాహన మరియు అవగాహనను ప్రోత్సహిస్తుంది, అలాగే ప్రపంచంలోని అన్ని మూలల్లో పత్రికా స్వేచ్ఛ యొక్క అవసరాన్ని గుర్తు చేస్తుంది. 130 దేశాల నుండి 3,851 ఫోటోగ్రాఫర్లు చేసిన 61,062 ఎంట్రీలలో 24 విజేతలు, ఆరు గౌరవప్రదమైన ప్రస్తావనలు మరియు రెండు జ్యూరీ ప్రత్యేక ప్రస్తావనలను స్వతంత్ర జ్యూరీ ఎంపిక చేసింది.

01– వరల్డ్ ప్రెస్ ఫోటో ఆఫ్ ది ఇయర్

ఒక పాలస్తీనియన్ మహిళ తన మేనకోడలు శరీరాన్ని కౌగిలించుకుంది / మహ్మద్ సేలం, రాయిటర్స్ ఇనాస్



అబు మామర్, 36, ఒక ఇజ్రాయెల్ క్షిపణి వారి ఇంటిని తాకినప్పుడు మరణించిన తన మేనకోడలు సాలీ, ఐదుగురు, మరో నలుగురు కుటుంబ సభ్యులతో పాటు మృతదేహాన్ని ఊయలలో ఉంచారు. ఖాన్ యూనిస్, గాజా, 17 అక్టోబరు 2023 ఫోటోగ్రాఫర్ ఈ ఫోటోను "గాజా స్ట్రిప్లో ఏమి జరుగుతుందో విస్తృత భావాన్ని సంగ్రహించే శక్తివంతమైన మరియు విచారకరమైన క్షణం" గా అభివర్ణించారు. UN ప్రకారం, 2023 చివరి నాటికి, పాలస్తీనా మహిళలు మరియు పిల్లలు గాజాలో మరణించిన వారి సంఖ్యలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ ఉన్నారు.

02– వరల్డ్ ప్రెస్ ఫోటో స్టోరీ ఆఫ్ ది ఇయర్ –

వాలిం–బాబేనా ‖ GEO కోసం లీ–ఆన్ ఓల్వేజ్ మడగాస్కర్లో, చిత్తవైకల్యం గురించి ప్రజలకు అవగాహన లేకపోవడం అంటే జ్ఞాపకశక్తి కోల్పోయే లక్షణాలను ప్రదర్శించే వ్యక్తులు తరచుగా కళంకం కలిగి ఉంటారు. కొన్నేళ్లుగా, దాదా పాల్ – పాల్ రాకోటోజాండ్రినీ, 91, చిత్తవైకల్యంతో జీవిస్తున్నాడు అతని కుమార్తె ఫారా రాఫరానిరియానా, 41. వారి కథ, వాలిమ్–బాబెనా యొక్క మలగసీ సూత్రాన్ని వివరిస్తుంది వారి తల్లిదండ్రులకు సహాయం చేయడం ఎదిగిన పిల్లల కర్తవ్యం. దాదా మరియు అతని మనవరాలు, ఓడ్లియాటెమిక్స్ రాఫరానిరియానా, ఐదు, ఆదివారం ఉదయం తన ఇంటిలో చర్చికి సిద్ధమవుతున్నారు.
అంటనానారివో, 12 మార్చి 2023

ఫోటోగ్రాఫ్ : లీ–ఆన్ ఓల్వేజ్ /వరల్డ్ ప్రెస్ ఫోటో 2024

03– యూరోప్ – కథలు – కఖోవ్కా ఆనకట్ట :

యుద్ధ ప్రాంతంలో వరద – జోహన్నా మారియా ఫ్రిట్జ్, డై జైట్ కోసం ఏజెంట్ ఓస్ట్ క్రూజ్ Kherson యొక్క వరదలు ఉన్న ప్రాంతం 7 జూన్ 2023న టవర్ బ్లాక్ నుండి తీసుకోబడింది. అంతకుముందు రోజు, పేలుళ్ల కారణంగా ఆగ్నేయ ఉక్రెయిన్లోని రష్యా–నియంత్రిత కఖోవ్కా డ్యామ్ గోడ దెబ్బతింది, దీని వలన డ్నిప్రో నది దిగువన ఉన్న ఖేర్సన్లో విస్తృతమైన వరదలు సంభవించాయి. ఈ ఉల్లంఘన ఉక్రేనియన్–నియంత్రిత పశ్చిమ ఒడ్డు మరియు రష్యా ఆధీనంలో ఉన్న నది యొక్క తూర్పు ఒడ్డున ఉన్న దాదాపు 17,500 ఇళ్లను పూర్తిగా ముంచెత్తింది, వందలాది మంది ప్రజలు మరణించారు. 40,000 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు





# ఫోటోగ్రఫీ పాఠాలు

ఫోటోగ్రాఫ్ : జోహన్నా మరియా ఫ్రిట్జ్ /వరల్డ్ ప్రెస్ ఫోటో 2024

. 04– గాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు / ముస్తఫా హస్సోనా, అనడోలు చిత్రాలు

ఇజ్రాయెల్ వైమానిక దాడులలో ధ్వంసమైన ఇళ్ల శిథిలాల గుండా వెళుతున్న అల్–జహ్రా నివాసి. గాజా సిటీ, 19 అక్టోబర్ 2023. సమ్మెలు విశ్వవిద్యాలయం మరియు నివాస పరిసరాల్లోని దాదాపు 25 అపార్ట్మెంట్ బ్లాకులను తాకాయి.
ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం సమయంలో ఆక్రమిత పాలస్తీనా భూభాగాలపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో కనీసం 30,000 మంది మరణించారు మరియు 70,000 మందికి పైగా గాయపడ్డారు.

ఫోటోగ్రాఫ్ : ముస్తఫా హస్సోనా /వరల్డ్ ప్రెస్ ఫోటో 2024

05– యూరోప్ / సింగిల్స్ ఎ ఒక తండ్రి బాధ / అడెమ్ ఆల్టాన్, ఏజెన్సీ ఫ్రాన్స్–ప్రెస్

7 ఫిబ్రవరి 2023న దక్షిణ టర్కీలోని కహ్రామన్మరాస్లో సంభవించిన భూకంపం కారణంగా 55,000 మందికి పైగా మరణించారు మరియు 3.3 మిలియన్ల మంది నిరాశ్రయులయ్యే క్రమంలో ఆమె అమ్మమ్మ ఇల్లు కూలిపోవడంతో మెసుట్ హాన్సెర్ తన 15 ఏళ్ల కుమార్తె ఇర్మాక్ చేతిని పట్టుకుని చనిపోయాడు. అధిక మరణాల సంఖ్యకు కారకాలు పేలవంగా మరియు కొన్నిసార్లు చట్టవిరుద్ధంగా నిర్మించిన భవనాలు మరియు చాలా మంది ప్రజలు నిద్రలో ఉన్నప్పుడు భూకంపం సంభవించిన ప్రారంభ గంట. శిథిలాల కింద పాతిపెట్టిన తన కుమార్తెను విడిచిపెట్టడానికి నిరాకరించిన తండ్రి పరిస్థితి యొక్క భయానకత జ్యూరీని కదిలించింది.

ఛాయాచిత్రం : అడెమ్ ఆల్టాన్/ AF

06– దక్షిణ అమెరికా / దీర్ఘకాలిక ప్రాజెక్టులు / మపుచే :



# ఫోటోగ్రఫీ పాఠాలు



ది రిటర్న్ ఆఫ్ ది ఏన్షియంట్ వాయిస్ / పాబ్లో E. పియోవానో, గ్రీన్పీస్ అవార్డు, GEO, నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ చిలీలోని మైహ్యూ, లాస్ రియోస్, చిలీ, జూలై 2019లోని మాపుచే స్మశానవాటికలో ఎన్గిల్లాతున్ మాస్క్ లు ధరించిన పిల్లలు. ఉత్సవ స్థలాన్ని ముంచెత్తే జలవిద్యుత్ డ్యామ్ను నిర్మించడాన్ని స్థానిక సంఘం విజయవంతంగా వ్యతిరేకించింది. మాపుచే కమ్యూనిటీలు ఇప్పుడు అర్జెంటీనా మరియు చిలీలో భాగమైన భూభాగాల్లోని స్థానిక నివాసులు. వారి పూర్వీకుల భూమి చిలీలో మైనింగ్, అటవీ మరియు జలవిద్యుత్ ప్రాజెక్టుల కోసం మరియు అర్జెంటీనాలో ఫ్రాకింగ్ కోసం వాణిజ్యపరంగా దోపిడీ చేయబడుతోంది.

ఫోటోగ్రాఫ్ : పాబ్లో ఇ. పియోవానో /వరల్డ్ ప్రెస్ ఫోటో 2024

07– ఆసియా / దీర్ఘకాలిక ప్రాజెక్టులు / మయన్మార్లో విప్లవం / Ta Mwe, సక్కా ఫోటో, VII ఫౌండేషన్, ఫ్రంట్లైన్ క్లబ్, W. యూజీన్ స్మిత్ గ్రాంట్ కరెన్ని నేషనాలిటీస్ డిఫెన్స్ ఫోర్స్ (KNDF), బెటాలియన్ 08, ఒక ట్రక్కుపై సైనికులు డెమోసో టౌన్షిప్, కయాహ్ (కరెన్ని) రాష్ట్రం, మయన్మార్ను బలోపేతం చేయడానికి ఫ్రంట్లైన్కు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు

ఫోటోగ్రాఫ్ : Ta Mwe / వరల్డ్ ప్రెస్ ఫోటో 2024

08– వరల్డ్ ప్రెస్ ఫోటో దీర్ఘకాలిక ప్రాజెక్ట్ అవార్డు / రెండు గోడలు / అలెజాండ్రో సెగ్రా, ది న్యూయార్క్ టైమ్స్, బ్లూమ్బర్గ్ సరిహద్దు నుండి దాదాపు 25 మైళ్ల (40కిమీ) దూరంలో ఉన్న టపాచులాలో ఆశ్రయం విచారణ కోసం మెక్సికన్ కమీషన్ ఫర్ రెఫ్యూజీ ఎయిడ్ యొక్క గేట్ల వద్ద శరణార్థులు వేచి ఉన్నారు. 2019 నుండి, మెక్సికో వలసదారులు మరియు శరణార్థులను స్వాగతించే దేశం నుండి US మాదిరిగానే ఇమ్మిగ్రేషన్ విధానాలను అమలు చేసే దేశంగా మారింది. వెనిజులా నుండి మెక్సికోకు వలస వచ్చిన తన అనుభవం ద్వారా ఈ దుర్బల వలస సంఘాల దుస్థితిని సెగ్రా డాక్యుమెంట్ చేశారు. టపాచులా, 18 జూన్ 2019

ఫోటోగ్రాఫ్ : అలెజాండ్రో సెగ్రా /వరల్డ్ ప్రెస్ ఫోటో 2024





# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## నీ ఉనికి కోసం ఓ రోజు

ఏ పని చెయ్యకుండా ఖాళీగా కూర్చోవటం వల్ల మనలో మనం తొంగిచూడటానికి అవకాశం ఏర్పడుతుంది. దీనివల్ల మన భావనలతో సాహచర్యం చెయ్యడానికి అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఉత్తమమైన భావనలు మనలో మొలకెత్తడానికి అవకాశం ఏర్పడుతుంది. మన భావనలే, మన వాక్కులౌతాయి, మన వాక్కులే మన చేష్టలవుతాయి, మన చేష్టలే మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. కాబట్టి ఉత్తమమైన వ్యక్తిత్వానికి ఉదాత్తమైన ఆలోచనలు కావాలి, అవి ప్రశాంతతలో నుంచే ఉద్భవిస్తాయి. నిర్మలమైన ఆకాశంలోనే నక్షత్రాలను చూడగలుగుతాం, ప్రశాంతమైన సముద్రం అడుగున ఆణిముత్యాలు దొరుకుతాయి.

'ఏపనీ చెయ్యకుండా, ఖాళీగా కూర్చునేబదులు ఏదో పని చేసుకోవచ్చుగా' అంటూ మనం తరచూ సోమరితనంగా వ్యవహరించే కుర్రకారును పెద్దలు మందలించటం చూస్తుంటాం. కానీ నేటి స్పీడ్ యుగంలో గెలుపే ప్రధానంగా సాగే పోటీ ప్రపంచంలో క్షణకాలం కూడా యువత విశ్రాంతి తీసుకోవటానికి అవకాశం లేకుండా పోతుంది. 'కష్టే ఫలి' అనే మన సంస్కృతి, సంప్రదాయాలను నమ్మి ఆదివారాలు, సెలవు రోజులు, రాత్రి పగళ్ళు అనే తేడా లేకుండా మన యువత తమ కోరికలు నెరవేర్చుకోవటం కోసం కష్టపడుతున్నారు. కానీ ఈ కష్టపడే క్రమంలో తమని తాము కోల్పోవటమే కాకుండా, తమ పరిసరాలను మర్చిపోవటమే కాకుండా, అసలెందుకు తాము కష్టపడుతున్నామో అనే విషయాన్ని కూడా మర్చిపోతున్నారు.



# వ్యక్తిత వికాసం

ఇటువంటి అవిశ్రాంత విపరీత ధోరణి వల్ల, ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తటమే కాక, ఆందోళన, మానసికు వత్తిడి, అభద్రత, నిద్రలేమి వంటి అనేక సమస్యలతో బాధపడుతున్నారు. అలుపన్నది. లేకుండా జీవితమనే పరుగు పందెంలో రేసుగుర్రాల్లా పరుగెడుతున్న యువత భౌతిక, మానసిక ఆరోగ్యాలు పూర్తిగా పాడవుతున్నాయని తెలిసి కూడా ఈ పరుగు పందెల్లో నుంచి వైదొలగట్లేదు. ఎందుకంటే వీళ్ళకు జీవితం పట్ల భయం, లక్షల డబ్బు లేకపోతే బతకలేమనే పిరికితనం. ఇది మన దేశంలోని యువ సమస్య ఒక్కటే కాదు, ప్రపంచవ్యాప్తంగా వున్న యువత ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. ఈ ఆందోళనలకు ఒకే ఒక మార్గం వారానికి ఒక్క రోజైనా ఏ పని చెయ్యకుండా ఇంట్లో కూర్చోవటమే అని శాస్త్రవేత్తలు అంటున్నారు. రోజు కొన్ని గంటలు, వారానికి ఒక రోజు ఏ పని చేయకుండా, ఏ ఆలోచన లేకుండా, హాయిగా సంగీతం వింటూనో, కిటికి నుంచి సముద్రపు అలల సోయగాలు చూస్తూనో, ఆరుబయట ఆకాశం వంక చూస్తూ గడిపెయ్యాలి. ప్రతిక్షణం విద్యార్థులను ఏదో సాధించాలి, ఏదో సాధించాలని ఉపదేశాలు చెయ్యటం వల్ల వారిలో తీవ్రమైన మానసిక వత్తిడికి గురవుతున్నారు. ఒక్కరోజన్నా వీళ్ళు ఏమి సాధించాలో ఆలోచించకుండా, ఆనందంగా గడపగలిగి వీరు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యకరంగా వుండగలుగుతారు. అందుకోసం కళాశాలలోని కాలపట్టిక (టైమ్ టేబుల్) ల్లో పనిచెయ్యని పీరియడ్లను ప్రవేశపెట్టాలి.

ఈ అంతర్జాలయుగంలో, సమాచారం అత్యంత వేగవంతంగా అందుబాటులోకి వస్తుండటంతో, అంతే వేగంగా మనిషి ఆలోచనలు కూడా మారుతున్నాయి. మన బుర్రనిండా మన కోరికలు, మనం సాధించాల్సిన లక్ష్యాలతో నిండిపోవటం, ఒకదాని తర్వాత ఒకటి మన మెదడు ఖాళీ లేకుండా నిండిపోవటం వల్ల తీవ్ర అలసటకు, నిరాస నిస్పృహలకు గురౌతున్నాము. ఇటువంటి పరిస్థితుల నుంచి బయటపడాలంటే మన ఆలోచనల వేగం తగ్గాలి. మన మనస్సు, మేధస్సు కొద్దిసేపన్నా ఎటువంటి ఆలోచన చెయ్యకుండా ప్రశాంతంగా విశ్రాంతి తీసుకునేట్లు అచేతనంగా ఉండిపోవాలి. దీనినే మన భారతీయ సంస్కృతిలో ధ్యానం అని అంటారు. రోమన్, గ్రీకు నాగరికతల్లో పూర్వం మేధావులు తమ దైనందిన జీవితంలో కొన్ని రోజుల పాటు ఏ పని చేయకుండా గడిపారనటానికి చారిత్రక ఆధారాలున్నాయి.

విజ్ఞానవేత్తలైన స్కోపెహోవర్ నుంచి బెట్రాండ్ రస్సల్ వరకూ ఈవిధమైన విశ్రాంతిని తమ మేధస్సుకు కల్పించి సేదతీరిన వాళ్ళే. 'అసలు మానవులు నిరాశ, నిస్పృహలకు లోనుకావటానికి ముఖ్య కారణం, ఏ పని చెయ్యకుండా మౌనంగా కూర్చోలేకపోవటమే' అంటాడు ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు బ్లెయిజ్ పాస్కల్. జపాన్లోని పురాతన నగరమైన క్యోటోలో నివసించే షింటో బౌద్ధ సన్యాసులు సైతం ఈ విధానాన్ని ఆచరించారు.

మనలో చాలామందికి, ఏ పని చెయ్యకుండా కూర్చోవటం చాలా పెద్ద తప్పు క్రింద భావిస్తాం. అటువంటి వారిని సోమరిపోతులుగా పరిగణిస్తూ, ఈ సమాజానికి వాళ్ళు భారంగా మారుతున్నారని, వారిని నేరస్తులుగా పరిగణించటం అలవాటుగా మారిపోయి సెలవురోజుల్లో కూడా, మళ్ళీ వచ్చే వారానికి కావాల్సిన శక్తినంతా కూడగట్టుకోవటానికి అవసరమైన పనులు చేసుకుంటూ వుంటాము కాని ఖాళీగా మాత్రం కూర్చోము. అదేపనిగా ఎటువంటి విశ్రాంతి తీసుకోకుండా పనిచేసుకుంటూ పోతుంటే, క్రమేణా మన సామర్థ్యం క్షీణిస్తుంది. శరీరం కూడా యంత్రం లాంటిదే, అదే పనిగా ఆడిస్తే ఏదో ఒకరోజు బండి బోరుకొస్తుంది. ల్యాంకెషైర్ విశ్వవిద్యాలయ మనస్తత్వ శాస్త్రవేత్తలు పగటికల కనటం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయంటున్నారు. పగటి కలలు కనటం వల్ల మరింత సృజనాత్మకంగా మారడమే కాకుండా, నూతన ఆలోచనలతో క్రొత్త క్రొత్త సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుందంటున్నారు. ఎప్పుడైతే ఏ పని చెయ్యకుండా మేధస్సుకు విశ్రాంతినిస్తామో, అది మరింత లోతుగా ఆలోచించటం అలవాటు చేసుకుంటుంది. మన బుద్ధిని, మేధస్సును ఒత్తిడికి గురికానివ్వకుండా తనంతట తనే తనకేది కావాలో వెతికే అవకాశం ఇవ్వాలి. కాని ఏ పని చెయ్యకుండా, ఏమి ఆలోచించకుండా కూర్చోవటం చెప్పినంత తేలిక కాదు. అందుకనే మన సంస్కృతిలో ధ్యానం, తపస్సు



# వ్యక్తిత వికాసం

వంటి వాటిని ఎలా ఆచరణలో పెట్టాలో చెప్పబడివుంది. ముందు కళ్ళు మూసుకుని మన ముందున్న బాహ్య ప్రపంచం మరిచిపోయేటట్లు ప్రయత్నించాలి, తదుపరి మన చుట్టూ వినపడుతున్న శబ్దాలు మన చెవుల లోపలికి ప్రవేశించకుండా చూడాలి, చివరకు మన మనస్సు వేగం తగ్గిస్తూ, మనలోని ఒక్కొక్క ఆలోచనను విస్మరిస్తూ చివరికి అచేతనావస్తను చేరుకోవాలి.

అసలు ఏ పని చెయ్యకుండా కూర్చోవటానికి మాకంత సమయమెక్కడుందని చాలామంది ప్రశ్నిస్తుంటారు. మన దైనందిన జీవితంలో, ఏది అవసరమో, ఏది అవసరం లేదో తెలుసుకుని వాటి ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేసుకుంటూ వస్తే తప్పనిసరిగా సమయం దొరుకుతుంది. ఆ సమయంలో ఏ పని చెయ్యకుండా ఆనందాన్ని ఆస్వాదించాలి. కొంతమంది నిజంగా అంతగా, బిజీగా లేకపోయినా, బిజీగా వున్నట్లు నటిస్తుంటారు. మరికొంతమంది అంతగా పనిలేకపోయినా, లేని పని కల్పించుకుని బిజీగా వుండటానికి ప్రయత్నిస్తుంటారు. ఈ రెండు వర్గాల వాళ్ళు తెలుసుకోవాల్సింది ఏమిటంటే, ఖాళీగా కూర్చుంటే ఎవరో ఒకరు మనల్ని వెక్కిరిస్తారు అనే ఆత్మనూన్యతా భావనల నుంచి ముందు బయటపడాలి. ఖాళీగా కూర్చుంటే సోమరులని వెక్కిరిస్తారని ఇక నుంచి బాధపడకండి. వీలైనంత వరకు మీ పనులు తగ్గించుకోండి, దీనికి ముందుగా కావలసింది మీ పరిధిని నిర్వచించుకోవటం. ఎప్పుడైతే మీ పరిధి నిర్వచించబడుతుందో, మీ హద్దులు కూడా తెలిసొస్తాయి. తద్వారా మీరు చెయ్యాల్సిన కార్యక్రమాలు కూడా తగ్గి జీవన గమనం నిదానిస్తుంది.

గౌతమ బుద్ధుడు చెప్పినట్లు మన బాధలన్నీటికీ మూలం మన కోరికలే. మన కోరికలు తగ్గించుకుంటే ఏ సమస్య కాదు. కానీ మనిషన్న తర్వాత కోరికలు వుండకుండావుండవు. కాకపోతే మన సామర్థ్యానికి సరిపడా కోరికలను మాత్రమే మనం కోరుకుంటే వాటిని సాధించుకోవటం తేలికవుతుంది. కాని తలకు మించిన కోరికలు పెట్టుకుంటే వాటిని తీర్చుకోవటానికి గానుగెద్దులా పనిచెయ్యాల్సి వుంటుంది. ముందుగా మన చుట్టూ వున్న వాతావరణాన్ని సరిదిద్దుకోవాలి. మన చుట్టూ ఎప్పుడూ బిజీగా వుండే మనుషులను పెట్టుకుంటే, వాళ్ళను చూసి మనం ఖాళీగా వున్నామనే భావన కలుగుతుంది. మనం నిద్రపోయే గదిలో కంప్యూటర్, ఆఫీస్ ఫైళ్ళు ఇతరత్రా వాటితో నింపేస్తే, అది కూడా ఆఫీసులా అనిపించి విశ్రాంతి కూడా తీసుకోబుద్ధికాదు. అందుకనే ప్రశాంతమైన వాతావరణం మనచుట్టూ వుండేటట్లు చూసుకోవటం ప్రధానం. అందుకనే అప్పుడప్పుడు మనకిష్టమైన ప్రదేశాలకు విహార యాత్రకు వెళ్ళి విశ్రాంతి తీసుకోవటం మంచిది. ఏ పని చెయ్యకుండా ఖాళీగా కూర్చోవటం వల్ల మనలో మనం తొంగిచూడటానికి అవకాశం ఏర్పడుతుంది. దీనివల్ల మన భావనలతో సహచర్యం చెయ్యటానికి అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఉత్తమమైన భావనలు మనలో మొలకెత్తటానికి అవకాశం ఏర్పడుతుంది. మన భావనలే, మన వాక్కులౌతాయి, మన వాక్కులే మన చేష్టలవుతాయి, మన చేష్టలే మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. కాబట్టి ఉ త్తమమైన వ్యక్తిత్వానికి ఉదాత్తమైన ఆలోచనలు కావాలి, అవి ప్రశాంతతలో నుంచే ఉ ద్భవిస్తాయి. నిర్మలమైన ఆకాశంలోనే నక్షత్రాలను చూడగలుగుతాం, ప్రశాంతమైన సముద్రం అడుగున ఆణిముత్యాలు దొరుకుతాయి.

★★★★



# ఉడలమర్రి ఉపన్యాసాలు



విక్రమార్కుడు శ్మశానం చేరుకునే సరికి అక్కడ ఎవ్వరూ కంటికి కన పడలేదు . "ఎప్పుడూ ఉడలమర్రి చెట్టు నిండా దెయ్యాలతో కళకళలాడుతూ కనపడేది .ఇప్పుడు ఒక్క పిల్ల దెయ్యం కూడా కనపడటం లేదు .. ఎక్కడికెళ్ళారు వీళ్ళంతా " అని అనుకుంటూ తిరుగుముఖం పట్టిన విక ) మార్కుడికి ఓ మాల దూరంగా ఓ ముసలి దెయ్యం కంటపడింది.

ఆ ముసలి దెయ్యం దగ్గరికి వెళ్ళి 'ఏం తాతా , భేతాళుడు కనపుడటం లేదు .. ఎక్కడికి వెళ్ళాడు ' అంటూ అడిగాడు.

" ఆ. భేతాళుడా, కుంభమేళాకి వెళ్ళాడు ' అంటా వణుకుతున్న గొంతుతో జవాబిచ్చింది ఆ ముసలి దెయ్యం

"కుంభ మేళాకా? అక్కడ మీదెయ్యలకు ఏం పనో .."ప్రశ్నించాడు విక్రమార్కుడు

"ఏమో నువ్వే ఫోన్ చేసిన కనుక్కో " కాస్త విసుగ్గా అన్నాడు.

"ఫోన్ చెయ్యలా దెయ్యాల దగ్గరకూడా ఫోన్లు న్నాయా? అంటూ విక్ర మార్కుడు ఆశ్చర్య పోయాడు.

"ఏ మీకేనా, మాకు వుండకూడదా అని తన దగ్గరున్న సెల్ ఫోన్ తీసి విక్ర మార్కుడి చేతిలో పెట్టాడు.



కొత్త ఐ ఫోను అది

'మాకన్నా మీరే ముందున్నారు ..'' అంటూ అందులోని భేతాళుడి నెంబరు వెతికి ఫోన్ చేసాడు
అవతల పక్క భేతాళుడు ఫోన్ ఎత్తాడు అని అర్ధమయి

''భేతాళ .. ఎక్కడ' అన్నాడు.
'విక్రమార్కా కుంభమేళాకు వచ్చాము'' అంటూ జవాబిచ్చాడు.

''అదే తెలిసింది, ఎందుకు వెళ్లి నట్టు' అని అడిగాడు

'ఎందుకేమిటి. అందరూ ఎందుకు వెళుతున్నారో అందుకు'' అంటూ జవాబిచ్చాడు భేతాళుడు

''మేమంటే మనుషులు కాబట్టి, చేసిన పాపాలు కడుక్కో వటానికి,కుంభ మేళాకి వెళ్ళి గంగలో మునుగుతాము , మరి మీరు '' అంటూ అనుమానంగా అడిగాడు

''ఏం మీ మనుషులేనా మాదెయ్యాలు పాపాలు చెయ్యవా, పాపాలు చేసాము కాబట్టే దెయ్యాలు అయ్యాము, ఈ జన్మకి ఈ దెయ్యపు బతుకు చాలు , ఇంక వచ్చే జన్మకైనా మాకు విముక్తి లభిస్తుందని ఇలా వచ్చాము '' అంటూ బాధ పడ్డాడు చేతాళుడు

''మీకున్న బుద్ధి మా మనుషులకుంటే ఎంత బాగుండును, దురాశతో ఆస్తులు సంపా దించు కోవాలనే ఆలోచనలతో , పాపాలు చెయ్యటం, వాటి నుంచి బయట పడటానికి, పాపపరిహారం అంటూ గుళ్ళూ గోపురాలు తిరుగుతూ, గంగలో మూనుగుతూవుంటారు.. ఏం మనుషులో ఏమో'' అండూ విక్రమార్కుడు పెదవి విరిచాడు

''అవును విక్రమార్కా మీ మనుషుల కన్నా మా దెయ్యాలే నయం అనిపిస్తోంది ఆ విషయం లో
''అసలు ఏదేవుడు అడిగాడు పూజలు పునస్కారాలు చేయమని. పక్క వాడు ఆకలితో వుంది పట్టెడన్నం పెట్టరు కాని, గుళ్ళు కట్టటానికి లక్షలు లక్షలు చందాలిస్తారు: అసలు వీళ్ళ అరాచకాలు చూస్తుంటే అసలు దేవుడు వున్నాడా అనిపిస్తుంది ''కాస్త బాధపడ్డాడు

# సాహితీ మానస పుత్రికలు

## ముదిగంటి సుజాత రెడ్డి

## " సరళ"



'మలుపు తిరిగిన రథచక్రాలు'లో కథానాయిక సరళ. ఈమె ఇందూరు దొర రామచంద్రరావు కూతురు. సరళకి చదవడం రాయడం వచ్చు. ఒకసారి బతకమ్మ పండగప్పుడు జరిగిన గొడవలో గాయపడిన ఉద్యమ నాయకుడు రమేశ్‌ని తమ ఇంట్లోవారికి తెలియకుండా సేవకురాలు కస్తూరి సహాయంతో కాపాడుతుంది. ఈ సమయంలో వీరి మనస్సులు కలుస్తాయి. రమేశ్ తన ఆశయాల సాధన కోసం వెళ్లిపోతాడు. ఉద్యమం ఉధృతమై, ప్రజలు వీరి గడిని పగలగొట్టి సరళ తండ్రిని, అన్నని చంపుతారు. సరళ, రమేశ్ సహాయంతో ఆ దాడి నుండి తప్పించుకుంటుంది. ఆమె ధైర్యంగా తల్లిని, కస్తూరిని తీసుకొని హైదరాబాదు చేరుతుంది. తమతో తెచ్చుకున్న నగలు అమ్మి కొంతకాలం గడుపుతారు. ఆర్థిక ఇబ్బందులు, తల్లి చనిపోవడంతో సరళ అయోమాయ స్థితి పడుతుంది. అనుకొని పరిస్థితిలో దూరపు బంధువు దాసుని పెళ్ళి చేసుకోవాల్సివస్తుంది. కొంతకాలనికి వారికి ఒక కూతురు పుడుతుంది. దాసుకి ఆడపిల్లంటే ఇష్టంలేక కూతుర్ని పట్టించుకోడు. సరళ ఒంటరిగానే కూతురు బాధ్యత వహిసుంది. ఆమెను చదివించి డాక్టర్ని చేస్తుంది. పై చదువుల కోసం వీదేశాలు వెళ్ళిన కూతురు అక్కడే ప్రేమించి పెళ్ళి చేసుకుంటుంది. వారికి ఒక పాప. ఆ పాపను సరళ దగ్గర ఒదిలి వెళ్తూ అల్లుడు, కూతురు యాక్సిడెంట్లో మరణిస్తారు. పాప బాధ్యత పూర్తిగా సరళ మీదనే పడుతుంది. దాసు అనారోగ్యంతో మరణిస్తాడు. తన ఆరోగ్య పరిస్తితీ అంతంత మాత్రమేనని గ్రహించిన సరళ, ఇంకా ఉద్యమంలోనే ఉన్న రమేశ్‌కి కబురు చేసి అతని చేతిలో పాపను పెట్టి కన్నుముస్తుంది.


## మన "కథా"నాయికలు

'సంకెళ్ళు తెగాయి'లో కథపరంగా కథనాయకుడికి ప్రాధాన్యం ఉంది. మంగలీ కులంలో పుట్టిన నారాయణ బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలనుకుంటాడు. పట్నంలోని కాలేజీలో చెరతాడు. అనల అతని జూనియర్. అనల తండ్రి లాయర్. తల్లి సామాజిక కార్యకర్త. వీరు కులాలకాతీతంగా ప్రేమించి పెళ్ళి చేసుకుంటారు. అనల తల్లిదండ్రులు ఆమెని స్వతంత్ర వ్యక్తిత్వంతో వ్యవహరించేలా పెంచుతారు. అనల నారాయణ అతని అభివృద్ధికి సహకరిస్తుంది. నారాయణ ఐ.ఎ.ఎస్ సాధిస్తాడు. అనల ఉన్నత స్థితిని సాధించడం కోసం పెద్దగా కష్టపడే అవసరం లేదు. కానీ ఏ వసతులు లేకపోయినా ఒక ఆశయంతో కష్టించే నారాయణకి ఆలంబనగా నిలిచి తన ప్రత్యేకత నిలబెట్టుకుంది.

రాగిణి రామారావు, నీరజల కూతురు. తండ్రి లాయర్. తల్లి గృహిణి. తల్లిదండ్రుల ప్రేమలో ఏ లోటు లేకుండా పెరిగింది. తండ్రి ఒక యాక్సిడెంట్లో చనిపోవడంతో చిన్న వయసులోనే తల్లిని, తమ్ముడిని చూసుకోవాల్సిన బాధ్యత ఆమెపై పడుతుంది. స్టెనొగ్రఫీ కోర్సు చేసి ఇంద్ర దగ్గర పి.ఎగా చేరుతుంది. ఇంద్ర పురుషుల అవసరం లేకుండానే జీవితం గడపాలనుకునే యువతి. కొంతవరకు ఆచరణలో కూడా విజయం సాధిస్తుంది. ఇంద్ర తమ్ముడు రాజేంద్ర ఒక సాఫ్ట్ వేర్ కంఫెనీ నడుపుతుంటాడు. రాగిణి, రాజేంద్రలు ఇష్టపడతారు. ఇంద్ర, రాగిణితో లైంగిక సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నించి విఫలం అవడంతో అవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటుంది. చివరికి రాగిణి రాజేంద్రలు కలుస్తారు.


సరళ ఆకార,ఆహార్య వర్ణనలలో కనపడిన సంప్రదాయ ప్రభావం క్రమంగా రాగిణి దగ్గరికి వచ్చేటప్పటికి మార్పు చెందింది. సరళలోని సున్నితత్వం రాగిణిలో బలంగా మారింది. దుస్తుల వర్ణనలో సౌకర్యం ప్రాధాన్యం వహించింది. ఈ మార్పులు చేయడంలో రచయిత్రి అవగాహన పరిణామం కనిపిస్తుంది. వ్యక్తిగత నిర్ణయాలలో సరళ స్వంతంగా నిర్ణాయాలు తీసుకుంది ఎక్కడా లేదు. ఆమె పరిస్థితులని అనుసరించి సర్దుకుపోయింది. అనల, రాగిణిలు ఇద్దరూ పరిస్థితులకి ఎదురు నిలచి పోరాడి తాము అనుకున్నది సాధించారు. వీరు కుటుంబానికే పరిమితం అవ్వకుండా సామాజిక పాత్రలో కూడా పాలుపంచుకున్నారు. అందులో విజయం అందుకున్నట్లు చిత్రించడంలో రచయిత్రి అవకాశం దొరికితే స్త్రీలు సాధించలేనిది ఎమి లేదనే విషయాన్ని ఈ పాత్రల ద్వారా నిరూపించారు.

★★★



# కార్టూన్ పేజి

## నవ్వండి ప్లీజ్






శ్రీనివాస్ కార్టూన్లు

**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**






# వార్తల్లో వ్యక్తి




## చిన్న వయసులో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
## రమేశ్ కార్తీక్

బంజారా రచయిత రమేశ్ కార్తీక్ నాయక్ కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం అందుకున్నారు. నిజమాబాద్ జిల్లా జక్రాన్ పల్లికి చెందిన రమేశ్ కార్తీక్ గోర్ బంజారాగా పిలిచే ఒక లంబాడా తెగకు చెందినవారు. తమ మాతృభాష అయిన బంజారా భాషతో పాటూ, తెలుగు, ఇంగ్లీషుల్లో కూడా కవిత్వం, కథలు రాస్తుంటారు.

ఆయన రాసిన 'ఢావ్లో – గోర్ బంజారా కతలు' అనే కథా సంపుటికి 2024 సంవత్సరానికి గానూ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. ఈ జనవరిలో ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని ఉత్కళ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ అవార్డు అందుకున్నారు.

''ఇంత చిన్న వయసులో (26) ఈ ఘనత సాధించిన తొలి గిరిజనుడిని నేనే'' అని రమేశ్ కార్తీక్ చెప్పారు.



# వార్తల్లో వ్యక్తి

సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన రమేశ్ సాహితీ ప్రయాణం కోసం ఎన్నో ప్రయాసలు ఎదుర్కొన్నారు. చిన్నప్పటి నుంచి కవిత్వం రాసుకోవడం ఆయనకు అలవాటు. మొదట్లో అనేక అంశాలపై కవిత్వం రాసిన రమేశ్, క్రమంగా తన తెగకు సంబంధించిన నేపథ్యంలో కవిత్వం, కథలు రాయడం ప్రారంభించారు.

ధావ్లో అనే కథల సంపుటికి గాను ఆయనకు ఈ అవార్డు వచ్చింది. ధావ్లో అంటే అర్థం విషాద గీతం. లంబాడీ తెగకే పరిమితమైన కొన్ని ఆచారాల కేంద్రంగా ఈ కథలు ఉంటాయి.

చావు, పుట్టుక సహా అనేక అనుభవాలను పాటల రూపంలో పాడుకుంటారు లంబాడీ మహిళలు. అలాంటి ఒక మహిళ విషాద గీతం ఉన్న కథ ధావ్లో. దీనితో పాటు మరికొన్ని కథలు ఆ పుస్తకంలో ఉన్నాయి. లంబాడాల పెళ్లి నెలల తరబడి సాగుతుంది. పెళ్లి ఇష్టం లేని ఒక లంబాడీ అమ్మాయి తన దగ్గర కోడి, నక్క, ఎద్దులను కలిసి తన పెళ్లి ఆపాలంటూ ఎలా కోరుకున్నదో చెప్పే కథాంశం ఉంది'' అని చెప్పారు రమేశ్.

''ధావ్లో–గోర్ బంజారా కతలు, తెలుగు రాష్ట్రాల్లోని గోర్ బంజారా అనే గిరిజన సంచార తెగల జీవన శైలికి అద్దం పట్టిన కథలు. గోర్ బంజారాల సామాజిక–ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను లోతైన సున్నితత్వం , సామాజిక శ్రద్ధతో చిత్రీకరిస్తుంది ఈ సంపుటి. అద్భుత కథా సాంకేతికత, సంప్రదాయం, గోర్ బంజారాల ఆచారాలు, సంస్కృతి ఖచ్చితమైన కథనం, ఆకట్టుకునే పాత్ర, భాష.. ఈ కథల కొన్ని విశిష్ట లక్షణాలు. అందుకుగాను రమేశ్ కార్తీక్ నాయక్ రాసిన ధావ్లో – గోర్ బంజారా కతల సంపుటికిగాను తెలుగులో సాహిత్య అకాడమీ యువ పురస్కారం–2024 ఇవ్వడానికి సాహిత్య అకాడమీ నిర్ణయించింది'' అంటూ అవార్డు కమిటీ

రమేశ్ కార్తీక్‌కి బడి వయసు నుంచే కవిత్వంపై ఆసక్తి ఉండేది. ఇంట్రోవర్ట్‌గా ఉండే తనకు హైదరాబాద్ సాహితీ వాతావరణం, ఇక్కడి సాహితీ మిత్రుల పరిచయం ఎంతో తోడ్పడిందన్నారు రమేశ్. తనకు అండగా నిలిచిన పలువురు రచయితలు, పబ్లిషర్ల గురించి చెప్పారు.రమేశ్ తల్లితండ్రులు వ్యవసాయం చేస్తారు. తమ కుమారుడు బాగా చదువుకుని ఉద్యోగంలో స్థిరపడాలన్నది వారి కోరిక.''కానీ నా ధ్యాస మ్యాథ్స్ కంటే సాహిత్యం మీద ఎక్కువ ఉండేది. ఆ విషయంలో వారికి కొంత కోపం ఉండేది. దీనిపై ఇంట్లో గొడవలు అయ్యాయి. చివరకు నేను వెళ్ళే దారి కూడా మంచిదేనని వారు గుర్తించారు. ప్రస్తుతం మా అమ్మానాన్నలు కూడా సహకరిస్తున్నారు'' అని ఆయన వివరించారు.
ప్రస్తుతం పీహెచ్‌డీ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్న రమేశ్ కార్తీక్, కొంత కాలం జూనియర్ లెక్చరర్‌గా పనిచేసి, దూరదర్శన్‌లో సాహిత్య కార్యక్రమ యాంకర్‌గా కూడా పార్ట్ టైంలో పనిచేస్తున్నారు. ఐటీఐ డిప్లొమాతో పాటూ డిస్టెన్సులో డిగ్రీలు చేశారు. అలాగే కొన్ని పుస్తకాల సంపాదకత్వ బాధ్యతల్లో కూడా ఉన్నారు.

★★★★

## కొత్త సీరియల్

క్రైం సీరియల్

# ఆమె ఎవరు?



## జరిగిన కధ:

మేఘమాల కళ్ళు తెరిచే టప్పటికి ,తను ఉన్న ప్రదేశం కొత్తగా అనిపిస్తుంది .తన గదిలోకి ఓ అపరిచిత స్త్రీ వచ్చి మేఘమాలా లండన్ లో ని తన సొంత ఇంట్లో ఉన్నదని చెపుతుంది .మేఘమాలకి ఏమి అర్ధం కాదు.విశాల్ కేంద్ర మంత్రి కి మాఫియా సంబంధాల ను పత్రికలో ప్రచురించాలని చూస్తాడు .ఎడిటర్ అడ్డుకోవటం తో నిరాశపడుతున్న విశాల్ ను స్మిత ఓదారుస్తుంది

ఇక చదవండి



కొండగుంట వెంకటేష్.

"పదిగంటలకు తయారవవు. మనం చర్చ్ కు వెళ్ళాలి"అంది బెర్లీ.

పుస్తకం చదువుతున్న మేఘమాల విస్సుగా చూసి "నేను చర్చ్ కు రావటం ఏమిటి" అంది.

"ఇందులో ఆశ్చర్యం ఏముంది. ప్రతి ఆదివారం మనం చర్చ్ కు వెళ్ళటం మాములే కదా"అంది బెర్లీ.

"సరే నువ్వు వెళ్ళు. నేను రెడి అవుతాను"అంది నిర్లప్తంగా.

బెర్లీ నవ్వుతూ వెళ్ళిపోయింది.



# క్రైం సీరియల్

పుస్తకం మూసి టైం చూసింది. ఎనిమిది గంటలు కావస్తోంది.బయట మబ్బుగా ఉంది. అప్పుడప్పుడు సూర్యుడు మబ్బుల చాటునుంచి వచ్చి వెచ్చదనం ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నాడు. తను క్రిస్టియన్ అంటే నమ్మలేకపోతుంది మేఘమాల. చేదు మాత్ర మింగినట్టుగా ఉంది. అలాఅని ఆ మతాన్ని ఆమె కించపరచటం లేదు. తనకు ఆ మతానికి ఉన్న సంబంధం గురించి ఆలోచిస్తోంది.షాక్ మీద షాక్ తగులుతుంది. ఇంకా ఎన్ని విషయాలు వినాలో. ఒక్క విషయం కూడా ఆమెకు సరిపోవటం లేదు. ఏదో తెలియని ఇబ్బంది కలుగుతుంది. తను ఈ ప్రదేశానికి చెందినది కాదని అనిపిస్తోంది. కాని ఆ విషయాన్ని ఎలా తెలుసుకోవటం.

ఆలోచిస్తూ కళ్ళు మూసుకుంది. వెంటనే సన్నగా తలపోటు మొదలైంది. చప్పన ఆలోచించటం మానేసింది. సరిగ్గా పదిగంలటలు తయారయింది మేఘమాల. పూల గౌను దానిమీద కోటు వేసుకుంది. ఆమె హాలులోకి వచ్చేసరికి బెర్లీ కూడా రెడీగా ఉంది. ఆమె పక్కన ఒక అపరిచితుడు కనిపించాడు. పొడుగ్గా బలంగా తెల్లగా ఉన్నాడు. జీన్స్ టీషర్ట్ వేసుకున్నాడు. విశాలమైన చాతి కండలు తిరిగిన శరీరం ఎవరికైన భయం కలిగిస్తుంది.

ఎవరన్నట్టు చూసింది మేఘమాల.
“నీ బాడీ గార్డ్. పేరు టోని”అంది బెర్లీ.
విచిత్రంగా చూసింది మేఘమాల.
“నాకు బాడీ గార్డ్ ఎందుకు? అడిగింది.
“ఓ నీకు ఆ సంఘటనలు కూడా గుర్తులేదన్నమాట”అంది బెర్లీ ఆశ్చర్యంగా.

“ఏ సంఘటన.”
“ఒకసారి నువ్వు ఒంటరిగా వెళ్తున్నప్పుడు నిన్ను ఎవరో కిడ్నాప్ చెయ్యబోయ్యారు. వాళ్ళు ఎవరో దేనికోసం నిన్ను కిడ్నాప్ చెయ్యబోయారో తెలియదు. కారులో వచ్చి నిన్ను ఎత్తుకుపోవాలని చూశారు. సమయానికి అటు వైపు పోలీసు వ్యాన్ రావటం వల్ల వాళ్ళు పారిపోయారు. ఈ విషయం తెలిసిన మీ నాన్నగారు చాల కంగారుపడ్డారు.

ఎవరో శత్రువులు తన మీద కోపంతో నీకు హాని చెయ్యాలని ప్రయత్నిస్తున్నారని ఆయనకు అర్ధం అయింది. అందుకే టోనిని ఏర్పాటుచేశారు. ఆ రోజు నుంచి నువ్వు ఎక్కడికి వెళ్ళిన టోని నీ వెంట ఉన్నాడు. ప్రతి క్షణం నిన్ను కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు. ప్రతి ఆదివారం మనతో పాటు చర్చ్ కు కూడా వస్తాడు”అంది బెర్లీ.
టోని మేఘమాల వైపు చూసి పలకరింపుగా నవ్వాడు.
నవ్వలేక ఏడ్చినట్టు తను కూడా నవ్వింది మేఘమాల.

తరువాత అందరు చర్చ్ కు బయలుదేరారు. కిందికి దిగిన మేఘమాల ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరి అయింది. మొదటిసారి తాను ఉంటున్న ఇల్లుని చూస్తోంది. చాల పెద్ద ఇల్లు. విల్లా అనవచ్చు. ఇంటిముందు ఉన్న కాంపౌండ్ కూడా చాల పెద్దగా విశాలంగా ఉంది. చుట్టు అందమైన లాన్. వాటిలో రకరకాల పూలు విరగబూసి ఉన్నాయి. ఇంతకుముందు ఈ దృశ్యం చూసినట్టు ఆమెకు కొంచం కూడా గుర్తుకురాలేదు. కాని ఇల్లు ఆ పరిసరాలు ఆమెకు ఎంతో నచ్చాయి.

గ్యారెజిలో మూడు కార్లు ఉన్నాయి. అన్ని చాల ఖరీదైనవి. కాంపౌండ్ లో ఒక బెంజ్ కారు కనిపించింది. టోని డ్రైవింగ్ సీటులో కూర్చున్నాడు. బెర్లీ మేఘమాల వెనుక కూర్చున్నారు. కారు వేగంగా చర్చ్ వైపు దూసుకుపోయింది. విశాలమైన లండన్ రోడ్డు మీద కారు వెళుతోంది. చుట్టు ఉన్న పరిసరాలు ప్రజలు అంతా కొత్తగా కనిపిస్తున్నారు. ఇంతకు ముందు పరిచయం ఉన్నట్టుగా తోచటం లేదు. ఆ అనుభూతి కూడా కలగటం లేదు. గంట తరువాత కారు చర్చ్ ముందు ఆగింది. అప్పటికే కార్లతో చర్చ్ కాంపౌండ్ నిండిపోయింది. రంగురంగల బట్టలు వేసుకుని యువతి యువకులు పెద్దవాళ్ళు లోపలికి వెళుతున్నారు. బెర్లీతో మేఘమాల కూడా లోపలికి వెళ్ళింది.

టోని మాత్రం కారు దగ్గర ఉండిపోయాడు.

వచ్చినవాళ్ళలో ఒక్కరుకూడా మేఘమాలకు తెలియదు. ఒక వేళ తెలిసిన గుర్తుపట్టలేకపోయింది. అందరు కొత్త మొహాల్లా ఉన్నాయి. ఎలా కూర్చోవాలో ఎలా ప్రార్ధన చెయ్యాలో కూడా మేఘమాలకు

# క్రైం సీరియల్



తెలియదు. అన్ని విషయాలలో బెర్లీని ఫాలో అవుతుంది. ఈ విషయం బెర్లీ గమనించిందో లేదో తెలియదు. ఏం పట్టించుకోలేదు. మామూలుగానే ఉంది.

గంట తరువాత ప్రార్థన ముగిసింది. బెర్లీ మేఘమాల బయటకు వచ్చారు. ఎవరైన తనని గుర్తుపడతారాని చుట్టు చూస్తూ నిల్చుంది మేఘమాల. అందరు ఆమె పక్కనుంచి వెళుతున్నారు. కొందరు మగవాళ్ళు ఆమె కేసి మెచ్చుకోలుగా చూస్తున్నారు. కాని వాళ్ళలో ఒక్కరు కూడా పలకరించలేదు. కనీసం పరిచయం అయినట్టుగా నవ్వలేదు. అప్పుడే ఫాదర్ బయటకు వచ్చాడు.

"ఎలా ఉన్నావు మేఘమాల"అని ఆప్యాయంగా అడిగాడు.

మేఘమాల నవ్వి "బాగానే ఉన్నాను"అంది.

"కనీసం నన్ను గుర్తుపట్టావా"అడిగాడు ఆయన

సిగ్గుతో లేదన్నట్టు తలూపింది.

"నేను ఫాదర్ విల్సన్ ను"అన్నాడు.

తెలియనట్టుగా మొహం పెట్టింది.

"ఓ సారీ. గతం మరిచిపోయావు కదూ. ఇంకా గుర్తుకురాలేదు కదూ"అన్నాడు ఫాదర్.

"మీకు ఎలా తెలుసు ఫాధర్"?

"అధినేత నాకు అన్ని విషయాలు చెప్తాడు. ఏ విషయం దాచడు.

"అధినేత ఆయన ఎవరు?

ఫాదర్ మాట్లాడకుండ నవ్వి ఊరుకున్నాడు.

"టైంకు మందులు తీసుకో. పిచ్చిపిచ్చి ఆలోచనలతో మనస్సు పాడుచేసుకోకు. వీలుచూసుకుని మీ ఇంటికి వస్తాను"అన్నాడు తిరిగి.

అలాగే అని తలూపింది మేఘమాల.

తరువాత అందరు వెళ్ళికారులో కూర్చున్నారు. కారణం తెలియదు కాని మేఘమాల తలతిప్పి చర్చ్ వైపు చూసింది. మెట్ల దగ్గర ఫాదర్ నిలబడిఉన్నాడు. ఆమె వైపు చూసి నవ్వాడు. అది మామూలు నవ్వులా లేదు. ఎగతాళి చేస్తున్నట్టుగా ఉంది. ఆశ్చర్యపోయింది మేఘమాల.

XXXX

విశాల్ సోఫాలో కూర్చున్నాడు. టీపాయ్ మీద ట్రావేలింగ్ బ్యాగ్ ఉంది. దాని పక్కనే ఇంకో చిన్న రగ్ సాగ్ లాంటిది ఉంది. అందులో ప్రయాణానికి అవసరమైన కొన్ని సామానులు ఉన్నాయి.

ఇంకోగంటలో అతను ఏయిర్ పోర్ట్ చేరుకోవాలి. సరిగ్గా మూడు గంటలకు అతనికి లండన్ ఫ్లైట్ ఉంది. టిక్కెట్టు కన్ ఫర్మ్ అయింది కూడా.

చివరిసారిగా స్మితకు కాల్ చేశాడు.

"ఏమిటి విశాల్.

బయలుదేరుతున్నావా"అడిగింది.

"అవును. నీ నిర్ణయం గురించి తెలుసుకుందామని కాల్ చేశాను."

"చెప్పానుగా. నాకు మాత్రం నీతో ఆనందంగా స్పెండ్ చెయ్యాలని ఉండదా. కాని ఏం చెయ్యను. అనుకోకుండ ఒక పెద్ద ప్రాజెక్ట్ హేండిల్ చేస్తున్నాను. నువ్వు కూడా సడన్ గా నీ ప్రోగ్రాం పెట్టుకున్నావు. ఇప్పుడు నేను మాత్రంఏం చెయ్యగలను"అంది.

"నిన్ను చాల మిస్ అవుతాను"అన్నాడు.

"నో ఏమోషన్స్. టేకిట్ ఈజీ. విష్ యూ సేఫ్ జర్నీ"అని నవ్వింది.

"ఉంటాను బై హీత్రూ ఏయిర్ పోర్ట్ చేరిన తరువాత కాల్ చేస్తాను."అని లైన్ కట్ చేశాడు.

తరువాత లేచి ఇల్లంతా ఒకసారి చెక్ చేశాడు.తలుపులు గట్టిగా గడియ వేశాడు. గ్యాస్ స్విచ్ ఆఫ్ చేశాడు. ఇంటికి తాళం వేసి బయటకు వచ్చి నిలబడ్డాడు సామానుతో.

అయిదు నిమిషాలలో క్యాబ్ వచ్చింది. వేగంగా ఏయిర్ పోర్ట్ వైపు కదిలింది. లండన్ అయితే వెళుతున్నాడు కాని అక్కడ ఒంటరిగా ఎలా గడుపుతాడో తోచలేదు. పక్కన స్మిత ఉంటే ఆ ఆనందం వేరేగా ఉండేది. అరగంట తరువాత క్యాబ్ ఏయిర్ పోర్ట్ లో ఆగింది. క్యాబ్ ఫేర్ చెల్లించి సామానులు తీసుకున్నాడు. ఏయిర్ పోర్ట్ ఫార్మాలిటిస్ ముగించుకుని ఒక చోట కూర్చున్నాడు. ఎదురుగా విశాలమైన రన్ వేలు కనిపిస్తున్నాయి. కొన్ని విమానాలు రన్ వే మీద ఠీవిగా కనిపించాయి.

కాఫీ తాగుతూ టైం పాస్ చేశాడు. పావుగంట తరువాత విమానంలో కూర్చున్నాడు. దాదాపు విమానం నిండిపోయింది. ఏయిర్ హోస్టెస్ వచ్చి అందరిని బెల్ట్ కట్టుకోమని చెప్పింది. విశాల్ బెల్ట్ కట్టుకుని క్యాజువల్ గా పక్కకు తిరిగి చూశాడు. అతని పక్కన ఒక అమ్మాయి కూర్చుంది. జీన్స్ టీషర్ట్ వేసుకుంది. అందంగా



ఆకర్షణీయంగా ఉంది.
"మీరు లండన్ వెళుతున్నారా"అడిగింది ఆమె.
"అవును. మీరు"అడిగాడు.
"నేను లండన్ లోనే ఉంటున్నాను. పదిరోజులు సెలవు పెట్టి ఇండియాకు వచ్చాను. ఇక్కడ నా బాబాయ్ ఉంటున్నారు. ఆయనతో సరదాగా కొన్ని రోజులు గడిపాను. ఇప్పుడు తిరిగి లండన్ వెళుతున్నాను."
"నేను నా సెలవులు గడపటానికి లండన్ వెళుతున్నాను. బాగుంది కదూ కోఇన్ సైడ్.
ఆమె నవ్వి"లండన్ లో ఎక్కడ ఉండబోతున్నారు. మీకు తెలిసినవాళ్ళు ఎవరైన ఉన్నారా,"
"లేరు హోటల్ లో ఉండబోతున్నాను. పేరు హిల్టన్."అన్నాడు.
"ఎక్సలెంట్ హోటల్. మీకు ఏదైన సహాయం కావాలనుకుంటే నాకు కాల్ చెయ్యండి."
"మీ నెంబర్ తెలియదు కదా."
ఆమె నవ్వి"లండన్ లో దిగిన తరువాత ఇస్తాను".అంది చిలిపిగా.
"మీరేం చేస్తారు"ఏదో మాట్లాడాలి కనుక అడిగాడు. "
"ప్రొఫెషనల్ కూజిపూడి డ్యాన్సర్ ను. మీరేం చేస్తారో నాకు తెలుసు"అంది.
"తెలుసా. అయితే చెప్పండి చూద్దాం."అన్నాడు.
"మీరు ఒక ప్రముఖ ఇన్ వేస్టిగేటివ్ జర్నలిస్ట్"అంది మెల్లగా.
కాని విశాల్ కు మాత్రం ఆ మాటలు పిడుగుపాటులా తగిలాయి.
ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాడు.
"కంగారుపడకండి. మా బాబాయ్ కూడా అదే పత్రికలో పనిచేస్తాడు. ఒకరోజు ఆయనను కలుసుకోవటానికి ప్రతిక ఆఫీసుకు వచ్చాను. అప్పుడే మీరు ఎడిటర్ చాంబర్స్ లోకి వెళుతున్నారు. అంతకుముందే మీ ఫోటో ఒకసారి మీ పత్రికలో చూశాను. కాని అంతబాగా గుర్తులేదు. మీరో కాదో అనుమానం తీర్చుకోవటానికి మా బాబాయ్ ను అడిగాను. నేను ఊహించింది నిజమే అన్నారు. తరువాత మీ గురించి వివరాలు కూడా చెప్పాడు. ఏయిర్ పోర్ట్ లౌంజ్ లో మిమ్మల్ని చూసి వెంటనే గుర్తుపట్టాను. అందుకే పలకరించాను"అంది.

"మీ బాబాయ్ గారి పేరేమిటి? అడిగాడు.

"శంకర్ గారు."

"ఓ సీనియర్ అకౌంటెంట్ శంకర్ గారా. ఆయన నాకు బాగా తెలుసు. తరుచు మేము కలుసుకుని అన్ని విషయాలు మాట్లాడుకుంటాం. తన కుటుంబం గురించి చెప్పారు ఆయన. కాని మీ గురించి మాత్రం ఒక్కసారి కూడా చెప్పలేదు."

"అయన దగ్గర నేను ఉండటం లేదు. లండన్ లో ఉంటున్నాను. బహుశా మరిచిపోయిఉంటారు"అంది పలచగా నవ్వి.

అలాగా అని తలూపి ఊరుకున్నాడు విశాల్. పది నిమిషాల తరువాత విమానం టేకాఫ్ తీసుకుంది.
"మీ పేరు చెప్పలేదు"అన్నాడు.
"మీరు అడగలేదు. నేను చెప్పలేదు. వనజ నా పేరు"అంది.

ఆ తరువాత ఇద్దరి మద్య సంభాషణ జరగలేదు.

ఎవరి ఆలోచనలో వాళ్ళు ఉండిపోయారు. కారు ఇంటి ముందు ఆగింది. మేఘమాల నిద్రలో నడుస్తున్న దానిలా లోపలికి వెళ్ళింది. బెర్టీ టోని ఏదో విషయంగురించి మెల్లగా మాట్లాడుకుంటున్నారు. ఈ విషయం మేఘమాల గమనించింది. అయిన పట్టించుకోలేదు. తన విషయమే ఆమెకు అర్ధంకావటం లేదు. వేరే వాళ్ళ విషయాలలో తలదూర్చటం అవివేకం. అందుకే గదిలోకి వెళ్ళి కూర్చుంది.
అయిదు నిమిషాల తరువాత బెర్టీవచ్చింది. హాలులో కూర్చుని టీవి ఆన్ చేసింది. టీవిలో సినిమా వస్తున్నట్టుగా ఉంది. అది ఇంగ్లీష్ యాక్షన్ సినిమా అయిఉంటుంది. కొట్టుకుంటున్న చప్పుడు. తుపాకుల మోతలు నిర్విరామంగా వినిపిస్తున్నాయి.
ఎలాగు బోర్ కొడుతుంది కనుక మేఘమాల కూడా వెళ్ళి బెర్టీ పక్కన కూర్చుంది. ఆశ్చర్యంగా చూసింది బెర్టీ. అది ఒక్కక్షణం మాత్రమే తరువాత సినిమా చూడటంలో మునిగిపోయింది. ఇంట్రెస్ట్ లేకపోయిన సినిమా చూసింది మేఘమాల. దాని వల్ల తాత్కాలికంగా ఆలోచనకు బ్రేక్ పడుతుంది. దాని వల్ల తలనొప్పి రాదు.
మద్యాహ్నం ఒంటిగంటకు సినిమా ముగిసింది. తరువాత మేఘమాల భోజనం చేసింది. భోజనం అయిన తరువాత మళ్ళి కొంచంసేపు టీవి చూసింది. తరువాత తన గదిలోకి

# క్రైం సీరియల్



వెళ్ళికూర్చుంది. ఎదురుగా ఉన్న అలమారాలో చాల పుస్తకాలు కనిపించాయి. వాటిలో అన్నిరకాల పుస్తకాలు ఉన్నాయి. అందరి లాగా మిల్స్అంట్బూన్ పుస్తకాలు ఆమె చదవదు. అవంటే అలర్జి ఆమెకు. యాక్షన్ సస్పెన్స్ పుస్తకాలంటే విపరీతంగా ఇష్టపడుతుంది. వాటిలో ఒక నవల ఆమెను ఆకర్షించింది. అది దేశ్ మండ్ బాగ్లే రాసిన నవల. పడుకుని చదువుతూ ఉండిపోయింది. ఎంతసేపు చదివిందో తెలియదు. ఇల్లంతా నిశబ్దంగా ఉంది. లైట్లు కూడా పూర్తిగా ఆరిపోయాయి. టైం చూసింది మేఘమాల. పదకొండుగంటలు కావస్తోంది. అప్పుడే ఆవులింతలు మొదలయ్యాయి. పుస్తకం పక్కన పెట్టి లైట్లు ఆర్పి కళ్ళు కళ్ళు మూసుకుంది. కాని నిద్రపట్టలేదు. గతం గురించి ఆలోచనలతో సతమతమవుతోంది. ఏమిటి ఈ పరిస్థితి. నిజంగా తను ఇక్కడే పుట్టిందా. యాక్సిడెంట్ జరిగిందా. హాస్పటల్ లో ట్రీట్ మెంట్ తీసుకుందా. చుట్టు ఉన్న వాళ్ళ మాటలను బట్టి అది నిజమని తెలుస్తోంది. కాని మనస్సు మాత్రం ఒప్పుకోవటం లేదు. గతం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయినట్టు ఏం గుర్తుకురావటం లేదు. దీన్ని పార్షియల్ అమ్నేషియా అంటారా. ఇంకేమైన అంటారా. అన్ని ప్రశ్నలే ఒక్కదానికి జవాబు లేదు.

అప్పుడే ఆమెకు సన్నగా తలపోటు మొదలైంది.

XXXX

హీత్రూ ఏయిర్ పోర్ట్ లో మెత్తగా లాండ్ అయింది విమానం. ప్రయాణికులు అందరు దిగిన తరువాత విశాల్ వనజ దిగారు. బయట వాతావరణం భీభీత్సంగా ఉంది. సన్నగా మంచు తుంపరులు పడుతున్నాయి. వెలుతురు బాగా తగ్గిపోయింది. జర్కన్స్ పూర్తిగా భుజంమీదకు లాక్కుని లోపలికి వెళ్ళారు. పావుగంటలో ఇద్దరు ఏయిర్ పోర్ట్ ఫార్మాలిటిస్ ముగించుకుని బయటకు వచ్చారు. ఇప్పుడు ఇద్దరు విడిపోయే సమయం వచ్చింది.

"బై విశాల్ గారు. మీ కంపెని ఎప్పటికి మరిచిపోలేను"అంది వనజ.

"నేను కూడా. మీ ఫోన్ నెంబర్ ఇస్తానని చెప్పారు. మరిచిపోయారా"అన్నాడు చలోక్తిగా.

ఆమె పలచగా నవ్వి నెంబర్ ఇచ్చింది. దాన్ని జాగ్రర్తగా అనామిక అని సేవ్ చేసుకున్నాడు.

"బై విశాల్. వీలుఉన్నప్పుడు కలుసుకుందాం. వస్తాను"అని వెళ్ళి కారులో కూర్చుంది. అది ఆమె ఫ్రెండ్ కారు. తనని పికప్ చేసుకోవటానికి వచ్చింది.

వనజ వెళ్ళిన తరువాత క్యాబ్ పట్టుకుని హోటల్ హిల్టన్ చేరుకున్నాడు. రిసప్షన్ కౌంటర్ దగ్గరకి వెళ్ళి తన పేరు ఊరు చెప్పాడు.

"యస్ మిస్టర్ విశాల్ మీకు రూమ్ నెంబర్ 201 రిజర్వ్ చేశాం. మీ సామానులు కిందపెట్టండి. బాయ్ తీసుకువస్తాడు"అని బాయ్ ను పిలిచింది.

ఇద్దరు లిఫ్ట్ లో రెండో అంతస్తు చేరుకున్నారు. బాయ్ రూమ్ తెరిచి సామానులు లోపల పెట్టాడు. విశాల్ కు నమస్కారం చేసి వెళ్ళబోతుంటే విశాల్ పిలిచి అతని చేతిలో టిప్స్ పెట్టాడు. వాడి మొహం సంతోషంతో వెలిగిపోయింది. తలుపులు మూసి మంచం మీద కూర్చున్నాడు. బయట మంచు ఉధృతం అయింది. ఈ వాతావరణంలో బయటకు వెళ్ళాలనిపించదు. వేడి కాఫీ తాగుతూ రూమ్ లోనే ఉండాలనిపిస్తుంది.

టీపాయ్ మీద ఆ రోజు పేపర్ ఉంది.


క్యాజువల్ గా తీసి చూశాడు. అది లండన్ టైమ్స్ పేపర్. మొదటి పేజిలో ఒక వైపు అందమైన అమ్మాయి బొమ్మ ఉంది. ఆమె అరబిక్ పద్ధతిలో డ్రస్సు చేసుకుంది. ఆ బట్టలు ఆమె నడుం చాతిని పూర్తిగా కప్పలేకపోతున్నాయి. పైగా ప్రోవకేటింగ్ గా నిల్చుంది. ఆమె డ్యాన్సర్ అని విశాల్ కు అర్ధమైంది. కింద ఇచ్చిన వివరాలు చదివాడు ఫోటోలో ఉన్న అమ్మాయి పేరు మేఘమాల. మంచి బెల్లీ డ్యాన్సర్. రేపు రాత్రి క్వీన్ మెరీస్ హాలులో ఆమె డ్యాన్స్ ప్రోగ్రాం ఉంది. కింద టిక్కెట్ను గురించిన వివరాలు ఉన్నాయి.

వెంటనే విశాల్ ఫోన్ తీసి హోటల్ మేనేజర్ కు కాల్ చేశాడు.

(ఇంకా ఉంది )



## చదవాల్సిన పుస్తకం




# ఆకుపచ్చని జ్ఞాపకం



ఓ భావుకత్వం నిండిన అమ్మాయికి ఆమె భావాలను ఏమాత్రం అర్థం చేసుకోని, గౌరవించని వ్యక్తి భర్తగా లభిస్తే ఆమె కాపురం ఎలా ఉంటుంది? ఈ కథాంశంతో తెలుగు సాహిత్యంలో ఎన్నో కథలు, మరెన్నో నవలలు వచ్చాయి. కానీ, ఇందుకు విరుద్ధంగా, భావుకుడైన అబ్బాయికి అతన్ని అర్థం చేసుకోని,చేసుకోడానికి ప్రయత్నించని అమ్మాయి భార్యగా వస్తే... దీనిని కథాంశంగా తీసుకుని వంశీ రాసిన కథే 'ఆకుపచ్చని జ్ఞాపకం.!

పుష్కర కాలం క్రితం ఇండియా టుడే పక్ష పత్రికలో ప్రచురితమైన ఈ కథను చదివినప్పుడు అప్రయత్నంగానే 'అద్భుతమైన కథ' అనుకున్నాను. ఆ తర్వాత ఈ కథను చాలా సార్లు చదివాను..నా అభిప్రాయం ఏమీ మారలేదు. ఆద్యంతం ఊపిరి బిగపట్టి చదివించే ఈ కథ నడక సినిమాను పోలి ఉంటుంది. చకచకా మలుపులు తిరుగుతూ ఎప్పటికీ గుర్తుండిపోయే ముగింపుకి చేరుకుంటుంది.



కథానాయకుడు జయరామారావు నాయనమ్మ పెంపకంలో పెరిగినవాడు. జీవితాన్ని ఆస్వాదించాలి అనుకునే వాడు.అతని పెళ్ళికి ముందే నాయనమ్మ కాలం చేస్తుంది. తండ్రి బలవంతం పై ఆస్తిపరుల కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయి ఝూన్సీ ని పెళ్లి చేసుకుంటాడు. తను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం కోసం 'జీవితం' అనే పత్రిక ప్రారంభించి అందమైన జీవితాన్ని గడపడం ఎలాగో పాఠకులకి సలహాలు ఇస్తూ ఉంటాడు. వ్యక్తిగత జీవితంలో మాత్రం అతనికి నిరాశ, నిస్పృహలే.. అతని ఊహల్లో భార్యకి ఝూన్సి కి ఏమాత్రం పోలికలు ఉండవు. అతనికి తన భార్యని చీరలో చూడడం ఇష్టం.ఝూన్సికి నైటీ సౌకర్యం.అతనికి భార్యని బాపు బొమ్మలా పెద్ద జడతో చూసుకోడం ఇష్టం..ఝూన్సీ కి పోనీటెయిల్ అంటే మక్కువ. భార్య తనకి కుంకుళ్ళతో తల స్నానం చేయించాలని అతను అనుకుంటే, బాత్రూం లో ఉన్న షాంపూ తో తల స్నానం చేసిరమ్మంటుంది ఝూన్సీ . వీళ్ళింట్లో పనిమనిషి కమలమ్మ.. ఈమెది జయరామారావు మనస్తత్వమే.. ఆమె భర్త వీర్రాజుది అచ్చంగా ఝూన్సీ మనస్తత్వం. ఓ గొడవలో వీర్రాజు ప్రాణం పోగొట్టుకున్న తర్వాత ఒంటరిగా జీవిస్తూ ఉంటుంది కమలమ్మ.

ఝూన్సీ తో రాజీ పడుతున్న జయరామారావుకి టీవీ చానళ్ళ వల్ల పత్రిక సర్క్యులేషన్ తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తుంది. ఆ విషయంలో ఝూన్సీ సలహా అడగాలనుకుంటాడు. భార్యాభర్తల మధ్య మాటామాటా పెరుగుతుంది. విడాకులు ఇచ్చేస్తానని చెప్పి పుట్టింటికి వెళ్ళిపోతుంది ఝూన్సీ. బావమరిది ఫోన్ చేసి పత్రికకి కావాల్సిన మూడు లక్షలు తాను ఏర్పాటు చేస్తానని, ఝూన్సీ తో సర్దుకుపోమ్మని కోరతాడు.'ఇక జీవితాంతం రాజీ పడి బ్రతకడమేనా' అన్న నిస్పృహలో ఉన్న జయరామారావుకి కనీసం ఒక్క రోజైనా తన ఊహల్లో భార్యతో జీవితం గడపాలనిపిస్తుంది. అందుకు కమలమ్మే సరైన మనిషి అని నిర్ణయించుకుని తన కోర్కెను ఆమె ముందు వ్యక్త పరుస్తాడు." ఉదయం ఆరు గంటలనుంచి సాయంత్రం ఆరు వరకు నా భార్యగా నటించాలి కమలమ్మా.. శరీర సౌఖ్యం తప్ప అన్నీ కావాలి.. కాదనకు కమలమ్మా.." అని బతిమాలతాడు. ఏ సమాధానం చెప్పకుండా కోపంగా వెళ్ళిపోతుంది కమలమ్మ.
మర్నాడు చాలా ఆశ్చర్యకరమైన రీతిలో తెల్లవారుతుంది జయరామారావుకి. తలస్నానం చేసి, పట్టు చీర కట్టుకున్న కమలమ్మ కాఫీ కప్పుతో నిద్ర లేపుతుంది అతన్ని. అతనికి ఇష్టమైన వంటకాలతో భోజనం పెట్టి, కపాలేశ్వరుడి గుడికి ప్రయాణం చేస్తుంది. గుడినుంచి తిరిగివచ్చి గాల్లో తేలిపోతున్న జయరామారావుకి 'నేను వెళ్లొస్తాను బాబూ..! అన్నకమలమ్మ గొంతు వినిపిస్తుంది. తెల్లచీరలో, ముఖాన బొట్టు లేకుండా ఉన్న కమలమ్మని చూశాక కాని ఆమె తనకి భార్యగా ఉండేది ఒక్కరోజు మాత్రమే అన్న విషయం గుర్తు రాదు అతనికి. "నన్ను అర్థం చేసుకునే భార్యతో జీవితం బాగుంటుంది అనుకున్నాను కాని ఇంత మధురంగా ఉంటుందని అనుకోలేదు.. నువ్వు పక్కనుంటే నేను కొండల్ని పిండి చేయగలను, పిండిని కొండ చేయగలను.. దయచేసి వెళ్ళిపోకు కమలమ్మా.." అని ఆమె కాళ్ళ మీద పడతాడు. "అమ్మగారు తెచ్చే డబ్బు లేకపోతే మీరు అన్యాయమైపోతారు బాబూ.." అంటుంది కమలమ్మ.." అంతేనా.. నాకు ఈ ఆకుపచ్చని జ్ఞాపకాన్ని మాత్రమే మిగులుస్తావా?" అని అడుగుతాడు అతను. "నా జీవితానికి మిగిలింది కూడా ఈ ఒక్క జ్ఞాపకమే బాబూ.." అంటూ వెళ్ళిపోయిన కమలమ్మ అతనికి మళ్ళీ జీవితంలో కనిపించలేదు.

★★★★

## చూడాల్సిన సినిమా

### ఆణిముత్యాలు







**ఈదర శ్రీవిద్య**

బుద్ధిమంతుడు , 1969లో విడుదలైన తెలుగు సినిమా.
తరాల అంతరాలు కారణంగా విభిన్న మనస్తత్వాలు కలిగిన అన్నదమ్ముల మధ్య ఉత్పన్నమయ్యే సమస్యలను సున్నితంగా ఈ సినిమాలో చిత్రీకరించారు. అదే సమయంలో ఊరిలో జరిగే కుతంత్రాలు కూడా కథలో కలిసిపోతాయి. చాలా సినిమాలలో ఉండే సామాన్యమైన కథాంశమే ఇది. అయితే సాక్షాత్తు భగవంతుడు ఒక సామాన్యమైన వ్యక్తి వలే ఒకరికి కనిపిస్తూ మాట్లాడుతూ, అతను నివేదన చేసిన భోజనం స్వీకరిస్తూ, ఇతరులకు తెలియకుండా, చాలా సహజంగా మరొక పాత్రలాగా ఈ కథలో ఇమిడిపోవడం వలన ఈ సినిమా కథ స్వరూపమే మారిపోయింది. దేవుడిని నమ్ముకున్న అమాయకుడైన అన్న, దేవుని మీద నమ్మకం లేని గడుసు తమ్ముడు, దేవుడిని అడ్డుపెడ్డకొని పబ్బం గడుపుకునే ప్రతినాయకుడు మొదలైన పాత్రలతో రూపొందినదీ చిత్రం.

మాధవాచార్యులు శ్రీకృష్ణాలయ అర్చకుడు. ఆయనకు శ్రీకృష్ణుడు సాక్షాత్కరిస్తూ ఉంటాడు. భార్య మరణించింది. తల్లి, పదేళ్ల కుమారుడు, తమ్ముడు గోపలాచార్యులుతో కలిసి నివసిస్తూ ఉంటాడు. తమ్ముడు గోపాలుడు నాస్తికుడు,

# చూడాల్సిన సినిమా




చెడు సావాసాలు, చెడు అలవాట్ల బారిన పడతాడు. తమ్ముడు దారి తప్పి తిరుగుతున్నాడని అన్న గారి బాధ. తన వేదనని శ్రీకృష్ణుడికి నివేదించుకుంటాడు. శ్రీకృష్ణుడు నవ్వి ఊరుకుంటాడు. ఆ గుడి ధర్మకర్త అన్న శేషాద్రి. చెల్లెలి గారి పొలాలను, గుడి మాన్యాన్ని సాగు చేసి దిగుబడి బాగున్నా, దిగుబడి లేదంటూ వాటి మీద వచ్చే ఆదాయాన్ని, బడి గ్రాంట్ ని దిగమింగుతూ ఉంటాడు. మాధవకు శేషాద్రి దేవ సమానుడు. శేషాద్రి పనులు గోపికి నచ్చవు. బడి పంతులుకు జీతం ఇవ్వలేదని శేషాద్రి పంటతో వెళ్తున్న బండిని ఆపి, ధాన్యం బస్తాను దింపిస్తాడు. అన్న గారికి ఫిర్యాదు చేస్తాడు శేషాద్రి. గోపీకి ఫార్మసీ చదివించి ఉద్యోగం చూపిస్తానంటాడు. గోపీ అన్నగారితో తగువులాడి వేరు పడతాడు. గోపి, శేషాద్రి చెల్లెలు కూతురు రాధప్రేమించుకుంటారు. మేనకోడలిని తన కుమారుడుకిచ్చి పెళ్లిచేసి ఆ ఆస్తినంతా తన పరం చేసుకోవాలని శేషాద్రి కోరిక. శేషాద్రి కొడుకు బడిపంతులు కూతురుని లోబరచుకుంటాడు. ప్రేమలో పడ్డ తర్వాత గోపి వ్యసనాలకు దూరం గా ఉంటాడు కానీ శేషాద్రి ని ఎదిరిస్తూ ఉంటాడు. స్నేహితుల ప్రోద్బలం మీద తోటలో పార్టీకి వెళ్లి తాగి పడిపోతాడు గోపి. శేషాద్రి దాన్ని రాధకు చూపి ప్రేమికులను విడదీస్తాడు. అన్నకి, తమ్ముడికి మధ్య అంతరం పెరుగుతుంది. గుడికి, బడికి రిఫెండ్రం పెడతారు. ప్రచారం మొదలవుతుంది. గాలిగోపురం కలశాన్ని గాలిలో ఎగరేసి దేవుని మహిమ చూపమని మాధవని ఆదేశిస్తాడు. మాధవకి దైవదర్శనం కాదు. దైవం తన మాట వినకపోతే తల శిలకేసి కొట్టుకుంటానని మాధవ తలుపు వేసుకొని కూర్చొంటాడు. అన్న గారి పంతాన్ని విన్న గోపి ఆలయం ఎక్కి కలశాన్ని గాలిలో ఎగర వేస్తాడు. అందరూ జయజయధ్వానాలు చేస్తారు. మాధవుడు లోనుంచి వస్తాడు. దిగుతున్న తమ్ముడు కనబడతాడు. తమ్ముడి మీద కోపగించుకుంటాడు. తమ్ముడు అన్నతో నీ అమాయకత్వాన్ని అడ్డుపెట్టుకొని శేషాద్రి లాంటి దుర్మార్గులు ఆటలాడుతూ ఉంటే దేవుడు ఎందుకు మహిమ చూపాలి అని వాదులాడతాడు. శేషాద్రి దుర్మార్గం అందరికీ తెలుస్తుంది. గోపీ, రాధ లమధ్య అపార్థాలు తొలగి పోతాయి. శేషాద్రిని పోలీసులు అరెస్ట్ చేయడంతో సినిమా ముగుస్తుంది.


చిత్ర విశేషాలు

అక్కినేని, బాపు కాంబినేషన్ లో వచ్చిన తొలి చిత్రం. అక్కినేని ద్విపాత్రాభినయం ఆస్తికునిగా (భక్తునిగా), నాస్తికునిగా చిత్ర ఆకర్షణ. పౌరాణిక పాత్ర శ్రీ కృష్ణుడు భక్తునితో మాట్లాడటం, కనపడటం ఈ చిత్రంతోనే ప్రారంభమైంది.



## వినాల్సిన పాట

**" ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం"**




చిత్రం :అమ్మ రాజీనామా
సాహిత్యం :సిరివెన్నల
సంగీతం : చక్రవర్తి
దర్శకత్వం :దాసరి

అమ్మ రాజీనామా 1991 లో దాసరి నారాయణరావు దర్శకత్వంలో విడుదలైన కుటుంబ కథా చిత్రం. జీవితాంతం కుటుంబం కోసం కష్టపడే తల్లి తన విలువను గుర్తించని వారి మధ్య ఒక్కసారిగా తన బాధ్యతలు మానేస్తే ఏమవుతుందో తెలిపే కథ ఇది. అమ్మ గొప్పతనం గురించి సిరివెన్నల కలం నుండి జారిన ఆణిముత్యాలు మీకోసం

ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం
ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం
అమ్మేగా.. అమ్మేగా తొలిపలుకు నేర్చుకున్న బాషకి
అమ్మేగా ఆదిస్వరం ప్రాణమనే పాటకి
ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం
ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం

అవతార మూర్తి అయినా అనువంతే పుడతాడు
అమ్మ పేగు పంచుకునే అంతవాడు అవుతాడు
అవతార మూర్తి అయినా అనువంతే పుడతాడు
అమ్మ పేగు పంచుకునే అంతవాడు అవుతాడు
అమ్మేగా.. అమ్మేగా చిరునామా ఎంతటి ఘన చరితకి
అమ్మేగా కనగలదు అంత గొప్ప అమ్మని
ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం



# వినాల్సిన పాట

ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం

శ్రీరామరక్ష అంటూ నీళ్ళుపోసి పెంచింది
దీర్ఘాయురస్తూ అంటూ నిత్యం దీవించింది
శ్రీరామరక్ష అంటూ నీళ్ళుపోసి పెంచింది
దీర్ఘాయురస్తూ అంటూ నిత్యం దీవించింది
నూరేళ్ళు..నూరేళ్ళు ఎదిగే బ్రతుకు అమ్మ చేతి నీళ్ళతో
నడక నేర్చుకుంది బ్రతుకు అమ్మ చేతి వేళ్ళతో

ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం
ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం
అమ్మేగా తొలిపలుకు నేర్చుకున్నా బాషకి
అమ్మేగా ఆదిస్వరం ప్రాణమనే పాటకి
ఎవరు రాయగలరు అమ్మ అను మాటకన్నా కమ్మని కావ్యం
ఎవరు పాడగలరు అమ్మ అను రాగంకన్నా తీయ్యని రాగం





# కుంభమేళా కబుర్లు

జి .అనుదీప్

జనవరి 13 న ప్రారంభమైన 45 రోజుల పాటు నిర్విరామంగా జరిగిన  మహా కుంభమేళా ఎన్నో వింతలు ,విచిత్రాలు , విషాదాలను మూట కట్టుకుని వెళ్ళిపోయింది .మళ్ళీ 144 సంవత్సరాల తరువాత అంటే 2169 జరుగుతుంది . అప్పటికి మనమెవ్వరం బతికిఉండము అనుకోండి,అది వేరే సంగతి.

ఇంతకి అసలు కుంభమేళ ఎలా మొదలయ్యిందో తెలుసా ? అర్ధ కుంభ మేళ–6 సం.లు ,పూర్ణ కుంభ మేళ –12 సం .లు ,మహా కుంభమేళ –144 సం.లకు ఒకసారి వస్తాయి ,ఇంతకీ  సగం కుండ , పూర్తి కుండ ,పెద్ద(మహా ) కుండ అనేగా మీ అనుమానం . కుంభం అంటే కుండ అని తెలుసుగదా ? అమృతం కోసం జరిగిన పోరాటంలో అమృత భాండం (కుండ )నుండి  చంద్రుడు అమృతాన్ని ప్రవహించకుండా కాపాడాడు. గురువు కలశం దాచాడు. సూర్య దేవుడు కలశాన్ని పగిలిపోకుండా కాపాడాడు. శనిదేవుడు ఇంద్రుని కోపం నుంచి రక్షించాడు. అందుకే ఈ గ్రహాలు కలిసిన ప్రతి సమయంలో మహాకుంభం నిర్వహించబడుతుంది. ఎందుకంటే ఈ గ్రహాల కలయిక వేళ అమృత పాత్ర రక్షించబడింది. ఆ తర్వాత దేవతలందరూ శ్రీ విష్ణుమూర్తి సాయంతో అమృతాన్ని సేవించారు. మహాకుంభమేళా వేళ చేసే స్నానాన్ని రాజస్నానంగా పరిగణిస్తారు. ఈ సమయంలో నదుల నీరు అమృతంతో కూడిన సమానమైన లక్షణాలను కలిగి ఉంటుందని చాలా మంది నమ్మకం. అంతేకాదు సకల దేవతల అనుగ్రహం లభిస్తుందని కూడా నమ్ముతారు. ముఖ్యంగా ప్రయాగ్లో రాజస్నానానికి మతపరమైన ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ యమునా, సరస్వతి, గంగా నదులు కూడా కలుస్తాయి.

## అందర్నీ ఆకర్షించిన మోనాలిసా :



ఉత్తరప్రదేశ్లోని ప్రయాగరాజ్లో అత్యంత వైభవోపేతంగా సాగుతున్న మహా కుంభమేళాలో ఇప్పుడో అతిసాధారణ యువతి తన సహజ సౌందర్యంతో రెండు మూడ్రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. అకస్మాత్తుగా రాత్రికి రాత్రి స్టార్డమ్ను సొంతం చేసుకుంది. రోజూ కనీసం కోటి మంది సందర్శకులు వచ్చే ఈ మహా కుంభమేళాలో రుద్రాక్షలు, పూసల దండలు అమ్ముకునేందుకు మధ్యప్రదేశ్లోని ఇండోర్ నుంచి ప్రయాగరాజ్కు (Prayagraj) వచ్చిన 16 ఏళ్ల యువతి ఇప్పుడు ఇంటర్నెట్, సోషల్ మీడియాలో తన అందంతో కేక పుట్టిస్తోంది. కుంభమేళాకు వస్తున్న పర్యాటకులు, భక్తులు, యాత్రికులు.. చూడగానే ఎవరినైనా ఇట్టే ఆకర్షించేలా ఉన్న ఈ తేనెకళ్ల సుందరి నుంచి రుద్రాక్షలు, పూసలు కొనుగోలు చేయడానికి కంటే ఆమెతో ఓ సెల్ఫీ తీసుకునేందుకు తెగ ఆరాటపడుతున్నారు. ఇందుకోసం ఆమె ఎక్కడ ఉంటే అక్కడ ఎగబడుతున్నారు.

## వివాదం లో ఛాయ్ ప్రకటన:

ఎంఎఫ్ దిగ్గజం హిందూస్థాన్ యూనీలివర్పై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ట్విటర్లో "#BoycottHindustanU-nilever" అనే హాష్ ట్యాగ్ తెగ ట్రెండ్ అవుతోంది. సదరు కంపెనీ భారతీయుల మనోభావాలను ముఖ్యంగా హిందువులను, వారి సంప్రదాయలను కించపరుస్తోంది.. కాబట్టి ఆ కంపెనీ ఉత్పత్తులను బ్యాన్ చేయండంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతుంది. రెడ్ లేబుల్ టీ పౌడర్ ప్రమోషన్ కోసం రూపొందించిన యాడ్ ఈ వివాదానికి కారణం అయ్యింది. ఈ యాడ్లో ఓ వ్యక్తి తన ముసలి తండ్రిని వదిలించుకోవడం కోసం కుంభమేళాకు తీసుకువస్తాడు. జన సమూహంలో తన తండ్రిని వదిలేసి ముందుకు వెళ్తాడు. అంతలోనే ఓ తండ్రి తన కుమారుడు జన సమూహంలో తప్పిపోకుండా ఉండటానికి కొడుకు చేతిని తన చేతికి కట్టేసుకుంటాడు. అది చూసి ఆ యువకుడిలో మార్పు వస్తుంది. తండ్రిని వెతుక్కుంటు వెనక్కి వెళ్తాడు. తర్వాత ఇద్దరు కూర్చుని టీ తాగుతారు. ఈ యాడ్తో పాటు 'వృద్ధులను వదిలించుకోవడం కోసం చాలా మంది కుంభమేళాను ఎన్నుకుంటారు. కానీ మన పెద్దల పట్ల బాధ్యతగా వ్యవహరించకపోవడం నిజంగా విచారకరం. ఈ రోజు మనల్ని ఇలా తయారు చేసిన వారి చేతులను వదలకండి' అంటూ ట్వీట్ చేసిన ఈ యాడ్పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## డిజిటల్ స్నానాలు :



డిజిటల్ స్నానానికి సంబంధించిన వీడియో నెట్టింటా వైరల్ గా మారింది. ఆ వీడియోలో డిజిటల్ స్నానాలకు సంబంధించిన వివరాలను వెల్లడించాడు. భక్తులు డిజిటల్ స్నానాల కోసం రూ. 1100 చెల్లించాలని.. అప్పుడు వారి ఫొటోలను త్రివేణి సంగమంలో ముంచడం ద్వారా కుంభమేళాలో డిజిటల్ స్నానం ఆచరించేలా చేస్తామని తెలిపాడు. ఈ వ్యవహారంపై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. బిజినెస్ ఐడియా అదిరిపోయిందంటూ కొందరు, టెక్నాలజీని వాడేస్తున్నావ్ బాసు అంటు మరికొందరు కామెంట్ చేస్తున్నారు. ఇక ఇదే కుంభమేళాలో మోనాలిసా తన అందంతో ఫేమస్ అయిన విషయం తెలిసిందే. ఏకంగా బాలీవుడ్ లో ఛాన్స్ కొట్టేసింది.

## వేప పుల్లలు అమ్మి వేలు సంపాదించాడు :

వేప పుల్లలు అమ్ముతూ 5 రోజుల్లోనే 40 వేల రూపాయలు సంపాదించిన ఓ వ్యక్తి వీడియో కూడా వైరల్ అయింది. ఎలాంటి పెట్టుబడి లేకుండా.. కొన్ని చెట్ల నుంచి వందల సంఖ్యలో పుల్లలు తీసుకు వచ్చిన ఇతడు.. కుంభమేళాకు వస్తున్న భక్తులకు వాటిని అమ్ముతున్నాడు. అయితే సాధువులు, సన్యాసులు, అఘోరీలు వంటి వాళ్లు బ్రష్‌లకు బదులుగా ఇలాంటి పుల్లలనే పళ్లు తోముకోవడానికి వాడుతుంటారు. వారంతా వీటిని కొనుగోలు చేస్తుండడంతో.. కేవలం 5 రోజుల్లోనే ఆ యువకుడు 30 వేల నుంచి 40 వేల వరకు సంపాదించాడు.

## భర్తకు వీడియో కాల్ లో డిజిటల్ స్నానం :



మహా కుంభమేళాకు వెళ్లిన ఓ మహిళ అక్కడి నుంచి తన భర్తకు వీడియో కాల్ చేశారు. ఆ తర్వాత ఫోన్ను పలుమార్లు నీటిలో ముంచి తీస్తున్న దృశ్యాలు ఈ వీడియోలో రికార్డయ్యాయి. తద్వారా తన భర్తకు పవిత్ర సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన అనుభవాన్ని మిగిల్చేందుకు ప్రయత్నించిన ఆ మహిళ ఆలోచన పట్ల నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కొందరు ఆమె చర్య వెనుక వున్న తర్కాన్ని ప్రశ్నిస్తుండగా.. ఇంకొందరు ఫోన్ నీటిలోకి జారిపోయి ఉంటే..! అని సరదా కామెంట్లు పెట్టారు. ఇంకొందరైతే ఈ వేడుకకు వెళ్లలేని ఫ్రెండ్స్ను ట్యాగ్ చేసి.. ఇదే పద్ధతి ప్రయత్నించాలంటూ సరదాగా సూచిస్తున్నారు.

## భార్యను వదిలి వెళ్ళలేక :

ఇసుకలో పడుకున్న పెద్దాయన.. పక్కనే ఓ టవల్ పరిచాడు. అక్కడే కొంత ఇసుక తీసుకుని ఎత్తుగా పోశాడు. తర్వాత



దాన్ని మహిళ రూపంలో తయారు చేశాడు. ఇలా చివరకు ఇసుకతో మహిళ తలను తీర్చిదిద్దాడు. విషయం ఏంటా అని ఆరాతీయగా.. ఈ పెద్దాయన భార్య కుంభమేళాలో చనిపోయినట్లు తెలిసింది. భార్యను ఎంతగానో ప్రేమించిన ఈయన.. ఇలా ఇక్కడికి వచ్చి.. ఆమెను తలచుకుంటూ బాధ పడుతూ అక్కడే ఉండి పోయాడు . మరి ఎన్నాళ్ళు ఉంటాడో ఏమో , తలుచుకుంటేనే బాధగా ఉంది




## కోట్ల సంపాదన :

కుంభ మేళా లో పడవలు నడిపి 30 కోట్లు సంపాదించాడట ఓ వ్యాపారి .పడవ వ్యాపారి పింటు మహరా రూ.30కోట్ల సంపాదనలో ట్విస్ట్ చేసుకుంది. తాను ఒక్కబోటు మీద రూ.30 కోట్లు సంపాదించలేదని, పదుల సంఖ్యలో పడవలు ఉండగా.. కుంభమేళా కోసం అదనంగా మరిన్ని పడవలు కొనుగులో చేసినట్లు పింటు మహరాజ చెబుతున్నారు. ఇందుకోసం తన ఆస్తుల్ని తాకట్టు పెట్టినట్లు చెప్పారు. అయితే, ఐటీ అధికారులు తనకు నోటీసులు (12.8 Crore Rupees Tax Notice) జారీ చేయడంపై.. ఆ మొత్తాన్ని ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదని తలలు పట్టుకుంటున్నాడు. ఇదే అంశం విషయంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేస్తున్నాడు.

★★★★








# సుద్యుమ్న చరిత్ర



**ఆచార్య ఇరపని మాధవి**



యుద్ధం చేసి
బంధువుల నాశనానికి కారణమైన తనకు
రాజ్య పాలన చేసే అధికారం లేదని,
అడవులకు వెళ్లి భిక్షాటనతో జీవిస్తూ పాపం
పోగొట్టుకుంటానని అంటున్న ధర్మరాజుకి
వ్యాసుడు ఈ సుద్యుమ్న కథను చెప్పాడు.

బాహుదా నదీ తీరంలో ధర్మబద్ధంగా జీవనం సాగిస్తున్న శంఖుడు, లిఖితుడు అనే ఉత్తములైన బ్రాహ్మణ సోదరులు ఉన్నారు. ఆ విప్ర సోదరులు శంఖ లిఖితుల ఆశ్రమాలు పూలతోనూ, పళ్ళతోనూ నిండిన చెట్లు కలిగి ఉండి అందంగా ఉండేవి. ఒకసారి శంఖుడు ఇంట్లో లేనప్పుడు లిఖితుడు అక్కడికి వెళ్లి ఒక చెట్టుకు ఉన్న ఆరముగ్గిన పళ్ళను చూసి ముచ్చట పడి కోసుకొని తిన్నాడు.

అంతలో అక్కడికి వచ్చిన శంఖుడు ఆ పళ్ళు ఎక్కడివి అని ప్రశ్నించాడు. దానికి లిఖితుడు ఆచమించి, అన్నకు నమస్కరించి ఇక్కడివే అని జవాబు ఇచ్చాడు . దానికి శంఖుడు “అనుమతి లేకుండా పళ్ళు కోయవచ్చా, అది దొంగతనం కాదా? పాపం చేసినట్లు నిర్ధారణ అయింది . రాజు చేత శిక్షించబడి పాపాన్ని పోగొట్టుకో” అని చెప్పాడు. రాజు దగ్గరకు వెళ్లి నువ్వు చేసిన పని చెప్పి, దండించమని అడుగు “ అని తమ్ముడితో అన్నాడు .

అతడు తన తప్పు తెలుసుకున్నవాడై, సరేనని సుద్యుమ్నుడనే రాజును కలవడానికి వెళ్లి రాజద్వారం వద్ద నిలిచాడు.

ప్రతిహారులా సంగతి రాజుకు తెలుపగా అతడు హడావుడిగా మంత్రులు అందరితో కలిసి లిఖితుడున్న చోటికి వచ్చి వినయంగా "మీరు ఇక్కడికి ఏ ప్రయోజనాన్ని ఆశించి వచ్చారు, మీరు చెప్పినట్లుగా నడుచుకుంటాను" అని ప్రార్థించాడు.

అప్పుడు ఆ లిఖితుడు రాజుతో ఈ విధంగా చెప్పాడు. " రాజదండాన్ని ధరించిన వారిలో శ్రేష్ఠుడవైన సుద్యుమ్న రాజా! నేను చెప్పినట్లు చేస్తానని ఒప్పుకున్నావు. ఇక మాట తప్పటానికి వీలు లేదని మరిచిపోవద్దు" అని గట్టిగా చెప్పి "నా అన్న అనుమతి లేకుండా అతడి చెట్టు పళ్ళు కోసుకొని తిన్నాను. అట్లా చేయడం దొంగతనమే. కనుక నన్ను దొంగల్ని శిక్షించే విధంగా దండించి పాపరహితుడిని చెయ్యి. రాజదండన పొందిన వారికి యమదండన ఉండదని పెద్దలు అంటారు. అట్లా చేస్తే నీకు దండదధారివై కర్తవ్యం నుండి తొలగిన పాపం అంటకుండా ఉంటుంది" అని స్పష్టంగా చెప్పాడు.




ఆ మాటలు విన్న రాజు మనసులో చాలా బాధపడి ఆ బ్రాహ్మణుడిని ప్రార్థిస్తూ " పాపరహితుడవైన ఓ బ్రాహ్మణోత్తమా! నన్ను ఈవిధంగా ఆజ్ఞాపించటం మాను" అని మంత్రులతో కలిసి ఎన్నో విధాలుగా వేడుకున్నాడు. అయినా ఆ లిఖితుడు అంగీకరించని కారణంగా చిట్ట చివరకి ఒక నిశ్చయానికి వచ్చినవాడై, దండనీతిని చక్కగా అమలుపరిచే స్వభావం గల సుద్యుమ్నుడు ఆ మహానుభావుడైన లిఖితుడి చేతులు రెంటినీ ఖండించి శిక్షించాడు. ఆ లిఖితుడు రాజును ఆశీర్వదించి అన్నగారి వద్దకు వెళ్లి తన తెగిన చేతులు చూపి, చక్కని దండనను అనుభవించానని చెప్పాడు. శంఖుడు సంతోషించి "పాపాలను పోగొట్టుకున్న లిఖితుడా! ధర్మ మార్గాన్ని ఎవరూ తప్పకూడదు. కనుక ప్రాయశ్చిత్తం అవసరమైంది. నీ వల్ల మన వంశమంతా ప్రకాశిస్తుంది. వెళ్లి బాహుదానదిలోని పుణ్యప్రదమైన నీటిలో దేవతలకు, మునులకు, పితరులకు తర్పణాలు ఇవ్వు. సురాపానం, గురుపత్నిని కూడటం, బ్రాహ్మణుడిని చంపడం, బ్రాహ్మణుల ధనం దొంగిలించడం ,ఈ నాలుగు లక్షణాలు కలవారితో ఇష్టంతో కలిసి ఉండటం మహాపాతకాలు. ఈ ఐదు మహాపాతకాల్లో ఏ ఒక్కటి చేసినా, ఏ వర్ణస్థుడైనా దండించ తగినవాడే. ప్రత్యేకించి దొంగ శరీర దండనకు అర్హుడు. రాజదండన పుణ్యాత్ములవలె పుణ్యలోకాలకే పోతారు. నీవు సుద్యుమ్న మహారాజు చేత దండన పొందావు కనుక పుణ్యాత్ముడివి. వంశపావనుడివి అయ్యావు. దీనికి సంతోషించు. ఇక వెళ్లు " అన్నాడు.

లి ఖితుడు అన్న చెప్పిన విధంగా నదిలో లమునగగానే ఆశ్చర్యకరంగా అతడి చేతులు తిరిగి మొలిచాయి. లిఖితుడు అన్న దగ్గరకు వచ్చి ఎర్ర తామరలు కన్నా అందంగా ఉన్న తన చేతుల్ని చూపించగా ఆ శంఖుడు తమ్ముడితో "దీనికి అంత ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. ఇది నా తపోవైభవం కారణంగా భగవంతుడు చేసిన అద్భుతం. నీవు పరిశుద్ధుడవు అని పరమాత్మకు తెలిసింది . ఈ పుణ్య కార్యాచరణ వలన సుద్యుమ్న కూడా తన పితరులతో సహా పవిత్రుడు అయ్యాడు" అన్నాడు.

★★★★



## వాల్ పోస్టర్



# కొత్త సినిమా –కధా కమీషు




కథ : చందు, జాబిలి అనే టీనేజ్ జంట ప్రేమలో పడుతుంది. చందు ఒక వాచ్ మ్యాన్ కొడుకు. జాబిలి ఒక ధనిక కుటుంబానికి చెందిన అమ్మాయి. జాబిలి మామయ్య మంగపతి (శివాజి) పురుషాహంకారం నరనరానా నింపుకున్న వ్యక్తి. ఆడపిల్ల అంటే ఇలానే ఉండాలి అని శాసించే సగటు మగాడు. ఇంటి గౌరవం మొత్తం ఆడపిల్ల పెంపకంలోనూ, ఆమె నడవడికలోనూ మాత్రమే ఉంటుందని నమ్మి.. తాను నమ్మిన గౌరవం కోసం ఎంత పనైనా చేసే కర్కశుడు.తన మేనకోడలు ఒక కింది స్థాయి వాడితో తిరుగుతోందని అతనిపై దొంగ కేసులు బనాయించి పోక్సో చట్టంలో ఇరికించి పర్మనెంట్ గా కటకటాల పాలు చెయ్యాలనుకుంటాడు. తేజ (ప్రియదర్శి) అనే జూనియర్ లాయర్ చందూ కేసుని తన మొదటి కేసుగా తీసుకుని అతని తరపున ఎలా నిలబడతాడు.. చివరకు ఏమయింది అనేదే ఈ కథ.

ఎలా ఉంది : సినిమా ప్రథమార్ధంలో టీనేజ్ ప్రేమాయణం చాలా సహజంగా చిత్రీకరించాడు దర్శకుడు. తెలియనితనంతో కూడిన సరదాలు, ప్రమాదాలను ఊహించలేని స్నేహాలు, చదువు లేకపోయినా సంస్కారమున్న హీరో, కొంటెతనంతో పరిచయమయ్యి సున్నితమైన మనసుతో ప్రేయసిగా మారే హీరోయిన్...వీటితో ఆ జంటపై సాఫ్ట్ ఫీలింగ్ కలిగేలా చేసాడు దర్శకుడు. మంగపతి పాత్ర సమాజంలో ఉన్న ఒక వర్గం మగజాతికి ప్రతీక. ఇలాంటి వాళ్లే పరువుహత్యలు చేస్తున్న వారిగా వార్తల్లోకి ఎక్కుతున్నారు. అలాగే డబ్బుకి అమ్ముడుపోయే చట్టం, న్యాయం; భయానికి లొంగిపోయే పేదరికం కూడా సమాజంలో ఉన్నవే. వాటన్నిటినీ ఒక కథతో పెనవేసి తెర మీద చూపిస్తుంటే ఏం చదివినా చదవకపోయినా ప్రతి ఒక్కరూ కొంతవరకైనా న్యాయశాస్త్రం చదవాలి అనిపించేలా చేస్తుంది ఈ సినిమా. టెక్నికల్ గా కెమెరా, ఎడిటింగ్ అన్నీ సమపాళ్ళల్లో పనిచేసాయి. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మూడ్ ని ఎలివేట్ చేసింది. పాటల్లో "వేల వేల వెన్నెలంత.." సాహిత్యం మెప్పిస్తుంది.

# వాల్ పోస్టర్

ఎవరు ఎలా చేసారు : కొత్త జంట ఇద్దరూ బాగా నటించారు. జాబిలి ఫ్రెండ్స్ గా నటించిన అమ్మాయిలు కూడా పరిణతి ఉన్న నటీమణుల్లాగానే ఈజ్ తో నటించారు. ప్రతి చిన్న పాత్ర కూడా తెర మీద పర్ఫెక్ట్ గా ఉంది. సాయికుమార్ పాత్ర హుందాగా ఉంది. ఆ పాత్ర ద్వారా ఒక న్యాయవాది కావాల్సిన వాడికి ఉండాల్సిన లక్షణాలు, లా ని అర్థం చేసుకునే విధానం చెప్పించడం బాగుంది. "బ్లాక్ కోట్ ఈజ్ ఆల్ అబౌట్ క్వశ్చనింగ్" అనే డైలాగ్ కి హాల్లో విజిల్స్ పడ్డాయి. హర్షవర్ధన్ ప్రారంభంలో సటిల్ గానే చేసినా, ద్వితీయార్థంలో కమర్షియల్ తరహా నటనని ప్రదర్శించాడు. "జై భీం" లో ప్రత్యర్థి లాయర్ గా కనిపించిన రావురమేష్ పాత్ర కూడా ఈక్వల్లీ సీరియస్ గా ఉంటుంది. ఇక్కడ హర్షవర్ధన్ పాత్ర అలా లేదు.

మంగపతి పాత్రలో శివాజి జీవించాడు. కొన్ని చోట్ల అవసరానికి మించి నటించినా, ఓవరాల్ గా ఇంపాక్ట్ ఉన్న పాత్ర.

రోహిణి, శుభలేఖ సుధాకర్, సురభి ప్రభావతి, రాజశేఖర్ అనింగి తమ తమ పాత్రల్లో ఒప్పించారు. కథకి ప్రధాన పాత్ర అయిన ప్రియదర్శి అందరికంటే బాగా మెప్పించాడు.

చూడాల్సిన సినిమానా ?

నిజానికి ఇలాంటి చిత్రాలు నేటి తరానికి చాలా ఉపయోగం. లీగల్ నాలెడ్జ్ సమాజానికి ఎంతో అవసరం. ఈ సినిమా చూస్తే మైనర్ బాలికలతో ఎలా మసలుకోవాలి, న్యాయపరంగా



వాళ్లకున్న రక్షణ వలయం ఎలా ఉంది అనే అంశాలతో పాటు అసలు న్యాయం ఏమిటి, ధర్మం ఏమిటి, రాజ్యాంగం ఏమిటి, మనస్సాక్షి ఏమిటి.. అనేవి విడివిడిగా అర్థమవుతాయి. లీగల్ నాలెడ్జ్ తో కూడిన మంచి చెడులు స్కూళ్లలో చెప్పట్లేదు. కనీసం ఇలాంటి సినిమాలైనా చెప్తున్నందుకు సంతోషించాలి, స్వాగతించాలి.

★★★

# వెబ్ పోస్టర్




కథ: ఈమధ్య కాలంలో సినిమా థియేట్రికల్ రిలీజ్ అయిన మూడు నాలుగు వారాల్లోనే ఓటీటీలో స్ట్రీమింగ్ కావడం మనం చూస్తూ ఉన్నాం. సూపర్ హిట్ అయిన సినిమాలు మాత్రమే కాస్త ఆలస్యంగా ఓటీటీకి వస్తున్నాయి. ఎంత పెద్ద సినిమా అయినా, చిన్న సినిమా అయినా ఎనిమిది వారాల లోపు ఓటీటీ స్ట్రీమింగ్ అవుతున్నాయి. ఒకటి రెండు మాత్రమే నెలల తరబడి ఓటీటీలో స్ట్రీమింగ్ కాకుండా ఉండి పోతాయి. చాలా రోజులుగా ఎదురు చూస్తున్న రెండు సినిమాలు ఇటీవల ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో మొదటిది అఖిల్ నటించిన ఏజెంట్ సినిమా కాగా, రెండోది శర్వానంద్ నటించిన 'మనమే' సినిమా. ఏజెంట్ సినిమా మార్చి 14 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. ఇక శర్వానంద్ నటించిన 'మనమే' సినిమా ఇటీవలే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ మొదలై.. డిజిటల్ ప్రేక్షకులను అలరిస్తోంది.భారీ అంచనాల నడుమ థియేట్రికల్ రిలీజ్ అయిన 'మనమే' సినిమాకు బాక్సాఫీస్ వద్ద నిరాశ మిగిలింది. నిర్మాతకు, బయ్యర్లకు సినిమా నిరాశనే మిగిల్చిందని ఆ సమయంలో బాక్సాఫీస్ వర్గాల్లో టాక్ వినిపించింది. జూన్ 7, 2024న థియేటర్‌లో విడుదలైన ఈ సినిమాను జులై మొదటి వారంలోనే ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తారని అంతా భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల ఓటీటీ స్ట్రీమింగ్ ఆలస్యం అయింది. ఎట్టకేలకు ఇటీవల మనమే సినిమా అమెజాన్ ప్రైమ్ ద్వారా డిజిటల్ వరల్డ్‌లోకి అడుగు పెట్టింది. తక్కువ సమయంలోనే ఓటీటీ ప్రేక్షకులను మనమే సినిమా కట్టి పడేసింది.

అమెజాన్‌లో స్ట్రీమింగ్ అయిన రెండో రోజు నుంచే నాన్ ఇంగ్లీష్ కేటగిరీలో నెం.1 స్థానంలో ట్రెండ్ కావడం మొదలైంది. కేవలం తెలుగులోనే కాకుండా హిందీ ఇతర సౌత్ భాషల్లోనూ స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమాను ఇండియాలోనే కాకుండా పలు ప్రపంచ దేశాల్లోనూ చూస్తున్నట్లు అమెజాన్ తెలియజేసింది. శర్వానంద్, కృతి శెట్టిల కాంబోతో పాటు దర్శకుడు శ్రీరామ్ ఆధిత్య విభిన్నంగా సినిమాను తెరకెక్కించిన తీరుకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. పెద్దగా పోటీ లేని ఈ సమయంలో స్ట్రీమింగ్ కావడం వల్ల కూడా శర్వా మూవీకి మంచి స్పందన దక్కిందని కొందరు అంటున్నారు. థియేటర్‌లో దక్కాల్సిన విజయం కనీసం ఓటీటీలో అయినా దక్కిందని శర్వా అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మనమే' కథ విషయానికి వస్తే.. లండన్‌లో మాస్టర్స్ పూర్తి చేసి లైఫ్‌ని ఎంజాయ్ చేస్తూ ఉండే విక్రమ్. కొన్ని కారణాల వల్ల విక్రమ్ తన మిత్రుడి కొడుకు అయి ఖుషి సంరక్షణ బాధ్యతలను చూసుకోవాల్సి వస్తుంది. అదే సమయంలో ఖుషికి సంరక్షకురాలిగా సుభద్ర సైతం చేరుతుంది. ఖుషి సంరక్షణ బాధ్యతలో భాగంగా విక్రమ్, సుభద్ర మొదట గొడవ పడతారు, ఆ తర్వాత ఇద్దరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఖుషి కోసం విక్రమ్, సుభద్ర ఏం చేశారు? ఖుషి తల్లిదండ్రులు ఏమయ్యారు అనేది సినిమా కథాంశం. సున్నితమైన కథాంశంను దర్శకుడు శ్రీరామ్ ఆధిత్య తనదైన శైలిలో చూపించే ప్రయత్నం చేశారు. కమర్షియల్‌గా సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది. కానీ ఇలాంటి కంటెంట్‌కి ఓటీటీ మంచి వేదిక అని మరోసారి నిరూపితం అయింది.



## కొత్త సీరియల్



సీరియల్

# నయన

**శ్రీ విజయదుర్గ**

రామాచారి తన కూతురు చనిపోయిన తర్వాత కూడా.. తన కూతురి మొహం ఎవరూ చూడకూడదనే ఉద్దేశంతో కూతురి నుదుటి మీద తగిలిన గాయాన్ని ఎవరూ చూడకూడదు అనే ఇదితో తనని హాల్లోకి తీసుకువచ్చి పడుకోబెట్టిన తర్వాత, కూతురు ఎప్పుడూ ధరించే మూసుగుని తీసుకుని వచ్చి కూతురు మొహానికి వేశాడు.

అక్కడ ఉన్న వాళ్లంతా ఆశ్చర్యంగా...

"ఏంటిది రామం! ఇలా ఎందుకు?" అని అన్నారు.

రామాచారి ఎంతో ఇదిగా...

"నా కూతురికి ఇలాగే ఇష్టం. నా కూతురు ఇష్టాన్ని నేను కాదనను" అని అంటూ ఆ మూసుగుని కప్పేసి పక్కకు వెళ్లి కూర్చున్నారు.

సుభాన్ రావడం తను కన్నీళ్లు పెట్టుకోవడం చూసి, సుభాన్ వైపు నిప్పులు కక్కేలాగా చూస్తూ ఉన్నారు.

సుభాన్ నయన కాళ్లకు నమస్కరించుకుని మౌనంగా వెను తిరిగి వెళ్ళిపోయే సరికి, తన కళ్ల మంట గుండె మంట

# సీరియల్



చల్లారినట్టుగా భావించారు.

సుభాన్ కి ఏం జరిగిందో అర్థం కాక, 'తన కళ్ళ ముందుకు వచ్చిన నయన సుందరి హఠాత్తుగా ఎప్పటికీ కనిపించనంత దూరాలకు వెళ్లిపోయింది' అని బాధపడుతూ కూర్చున్నాడు.

అబ్దుల్లా కొడుకుని చూసి,

"ఏం జరిగింది నాన్న! ఎందుకు అంత బాధ పడుతున్నావు?" అని అడిగే సరికి తండ్రిని పట్టుకుని సుభాన్ ఏడుస్తూ...

"రామాచారి కూతురు నయన చనిపోయింది. రెండు రోజుల క్రితం కూడా ఆ అమ్మాయిని నేను చూశాను" అని చాలా బాధపడుతూ చెప్పాడు.

అబ్దుల్లా నయన విషయంలో బాధపడుతూ...

"హాయ్ అల్లా! ఇతనా చోటీ భేటీకో క్యామ్ లేకర్ గయా!" అంటూ దేవుని ప్రశ్నిస్తూ...

కొడుకు వెన్ను నిమురుతూ ఊరుకోబెట్టారు.

సూర్యాస్తమయం అవకుండానే నయనకు అంత్యక్రియలను పూర్తి చేయించి ఇల్లు అంతా శుభ్రం చేశారు.

జయంతి తను ఎక్కడైతే కూర్చుందో అక్కడే ఉండి కూతురుతో మాట్లాడుతున్నట్టుగానే తనలో తానే ఏవేవో మాట్లాడుకుంటూ ఉండిపోయింది.

రామాచారి కూడా ఎవరి దగ్గర ఏమీ మాట్లాడకుండా స్తబ్దుగా అయిపోయారు.

అందరూ రామాచారిని చూసి జాలి పడుతూ...

ఎంత కష్టం వచ్చింది అనుకుంటూ అందరూ తలో చేయి వేసి కార్యక్రమాన్ని పూర్తి చేసి, వారిద్దరికీ తోడుగా ఎవరో ఒకరు ఉంటూ ఆ రాత్రి గడిపారు.

సుభాన్ నయన కళ్ళనే గుర్తు చేసుకుంటూ... నయన ఆలోచనలతో,

'ఇంత చిన్న వయసులోనే నువ్వు వెళ్లిపోవడం, నాకు చాలా బాధగా అనిపిస్తుంది. నీతో నేను మనస్ఫూర్తిగా మాట్లాడిందే లేదు. ఆ అమాయకమైన కళ్ళు నాకు ఎన్నో ఊసులు చెప్పాలని చూసాయి. కానీ, ఏదో తెలియని భయం వెనక్కి లాగినట్టుగా నీవు నా దగ్గర ఏమీ మాట్లాడలేదు' అని రెండు రోజుల క్రితం నయన తను బండి మీద వస్తూ ట్రాఫిక్ జామ్ లో ఒకరి గురించి ఒకరు మాట్లాడుకున్న విషయాలన్నీ గుర్తు తెచ్చుకున్నాడు.

చెల్లెలు జిజియా భోజనం తినడానికి రమ్మని ఎంత బ్రతిమాలినా... ఈ పూటకు నన్ను వదిలేయని చెల్లికి చెప్పి ఆరు బయటే ఉన్న మంచం పై పడుకుని ఆకాశంలో చందమామను చూస్తూ ఆ అల్లాని ప్రశ్నిస్తూ ఉన్నాడు.

అర్ధరాత్రి సమయంలో అప్పుడే నిద్రలోకి జారుకున్న సుభాన్ కి, తన దగ్గరలో చిన్నగా మువ్వల శబ్దం వినబడింది.

సుభాన్ వెంటనే కళ్ళు తెరిచి "నయన!" అంటూ పిలిచాడు.

సుభాన్ నయన అని పిలవగానే, సుభాన్ కళ్ళ ముందు మిలమిలా మెరుస్తూ రెండు అందమైన నయనాలు ప్రత్యక్షమయ్యాయి.

సుభాన్ ఒక్క క్షణం అదిరిపాటుకు గురి అయినా... వెంటనే తన ముఖం మీదకి చిరునవ్వు వచ్చి,

"నయనా! నువ్వు ఇక్కడే ఉన్నావా! ఏం జరిగింది? నువ్వు ఎందుకు అలా హఠాత్తుగా అందరిని విడిచి వెళ్ళిపోయావు?" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు.

కళ్ళు మాత్రమే కనిపిస్తూ ఉన్న నయన సుభాన్ పక్కగా వచ్చి,

"బాధపడకు సుభాన్! నేను ఇప్పుడు ఎంత సంతోషంగా ఉన్నానో తెలుసా! ఏమాత్రం భయం లేకుండా ఎవరైనా చూస్తారు అని కంగారు లేకుండా... నీతోటి నేను చాలా స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నాను. ఇంత స్వేచ్ఛ దొరుకుతుంది అని తెలిసి ఉండి ఉంటే, నేను ఎప్పుడో నా ప్రాణాలను వదిలివేసి నిన్ను చేరే దాన్ని ఇప్పుడు నాకు చాలా సంతోషంగా ఉంది" అంది.

సుభాన్ నయన కళ్ళ వైపు ఆర్తిగా చూస్తూ...

"ఏం మాట్లాడుతున్నావు నయన? ఇప్పుడు స్వేచ్ఛ దొరకడం ఏమిటి? అసలు ఏం జరిగింది దయ చేసి

# సీరియల్



నాకు చెప్పు! ఇంత హఠాత్తుగా నువ్వు ప్రాణాలు కోల్పోవడం ఏంటి?" అని అడిగాడు.

నయన సుభాన్ కళ్ళల్లోకి చూస్తూ... జరిగినదంతా తనకు చెప్పింది.

నయన చెప్పింది అంతా విన్న సుభాన్ కి కోపంతో పిడికిలి బిగుసుకుంది.

"ఇంత మూర్ఖత్వమా! ఏం జరిగిందో తెలుసుకోకుండా... సమాజం ఏమి అనుకుంటుందో అని ఒక అపోహతో ఇంతటి ఘోరానికి ఒడిగడతాడా! అతను అసలు కన్న తండ్రేనా!" కోపంతో అని ఊగిపోయాడు.

నయన తన కళ్ళతోనే సుభాన్ ని బ్రతిమాలుతూ...

"దయచేసి ఆయన్ని ఏమి అనకు, ఆయనకి పడాల్సిన శిక్ష పడింది. కూతురి కంటే సమాజమే ముఖ్యం అనుకున్నారు. కూతురి వల్ల సమాజంలో తనకి చెడ్డ పేరు వస్తుందని తన సంఘంలో తల దించుకోవాల్సి వస్తుందని ప్రాణాలు తీశారు. కానీ, కట్టుకున్న భార్య బ్రతికి ఉన్నా కూడా తను ఒంటరివాడైపోయాడు. బ్రతికున్నంత కాలం ఆ వేదనను భరిస్తూ బ్రతకడమే, అదే ఆ భగవంతుడు ఆయనకు వేసిన శిక్ష" అంది.

సుభాన్ కంటికి దారగా ఏడుస్తూ నయన కళ్ళనే చూస్తూ ఉండిపోయాడు.

తెల్లవారే సమయం అవుతుండడంతో, నయన కంగారుగా సుభాన్ ని చూస్తూ...

"సుభాన్ నువ్వు కన్నీళ్లు పెట్టుకుంటే, నేను నీకు ఇక ఎదురు పడను. నేను శాశ్వతంగా దూరం అయిపోతాను. నువ్వు ఎప్పుడూ నవ్వుతూ సంతోషంగా ఉండాలి. అప్పుడే నాకు ఆనందం. నీకు నేను ప్రతి రోజూ కనిపిస్తూ ఉంటాను. నువ్వు బాధపడితే మాత్రం నేను నీ ముందుకు రాను" అంది.

సుభాన్ వెంటనే తన కళ్ళను తుడుచుకుని,

"లేదు, నేను బాధపడను. నాకు నువ్వు కళ్ళ ముందు కనిపిస్తున్నావు. నేను ఎంతో ఆరాధించే నీ నయనాలు నా కళ్ళ ముందు ఉన్నాయి. నాకు అది చాలు. కానీ, నన్ను క్షమించు. నీ తండ్రిని మాత్రం నేను అంత సులువుగా వదిలిపెట్టను. ఆయన బ్రతుకి ఉన్నంత కాలం నీ విషయంలో చేసిన దానికి పశ్చాత్తాప పడేలా చేస్తాను" అన్నాడు.

సూర్యోదయం అవడంతో, నయన నయనాలు కొద్ది కొద్దిగా గాలిలో కలిసిపోతూ పూర్తిగా కనుమరుగైపోయాయి.

సుభాన్ మంచం పైన లేచి కూర్చుని, తన కళ్ళ ముందుకి నయన నయనాలు రావడం. కలా! నిజమా! అర్థం కాక చుట్టూ చూశాడు.

తన మంచం పై పక్కనే నయన తనకి మొదటిసారి కనిపించినప్పుడు ఏదైతే ముసుగు లాంటిది ధరించి ఉందో, అదే అక్కడ ఉండడంతో దాన్ని చేతిలోకి తీసుకుని తన గుండెలకు హత్తుకుని,

'నాకోసం వచ్చావా నయన! ఎప్పటికీ నాతోనే ఉంటావా?' అని బాధపడుతూ వెంటనే నయనకి తను బాధపడను అని మాట ఇవ్వడం గుర్తుకు వచ్చి, తన కళ్ళ వెంట కారుతున్న కన్నీటిని తుడుచుకుని, ఆ ముసుగుని జాగ్రత్తగా తన కుర్తా జేబులో భద్రపరుచుకుని తయారై రామాచారి ఇంటికి బయలుదేరాడు.

రాత్రి ఏ విధంగా అయితే రామాచారి కుర్చీలో, జయంతి ఒక స్తంభం దగ్గర కూర్చుని ఉన్నారో! తరువాత రోజు ఉదయం సుభాన్ వెళ్లే సరికి కూడా అదే పరిస్థితిలో కూర్చుని ఉన్నారు.

సుభాన్ కి రామాచారిని చూడగానే కోపంతో పిడికిలి బిగుసుకుని కళ్ళు ఎర్ర పడ్డాయి.

రామాచారి దగ్గరలో అప్పటికింకా ఒక నలుగురు కూర్చుని ఉండడంతో, సుభాన్ కూడా వారితో పాటు వెళ్లి కూర్చుని ఏమీ మాట్లాడకుండా ఉన్నాడు.

వారంతా వారి వారి పనులు గుర్తుకు వచ్చి ఒక్కొక్కరుగా వెళ్ళిపోతూ ఉంటే, చివరిగా వెళ్లే వ్యక్తి సుభాన్ తో...



# సీరియల్

"బాబు! నేను ఒక అర్ధగంటలో నా పని ముగించుకుని వస్తాను. కాస్త వీళ్ళకి తోడుగా ఉండు" అని చెప్పి బయటికి వెళ్లిపోయారు.

అందరూ వెళ్లిపోవడంతో ఆ హాల్ లో రామాచారి జయంతి సుభాన్ మాత్రమే ఉన్నారు.

సుభాన్ తనకు వస్తున్న కోపాన్ని అణుచుకుంటూ... రామాచారి వైపు అసహ్యకరమైన ఒక చూపు చూసి,

"ఇప్పుడు మీకు సంతోషంగా ఉందా రామం గారు. మీ చేతులతో స్వయంగా కూతురికి విషాన్ని తినిపించి తన ప్రాణాలు పోవడానికి కారణమయ్యారు. నిజంగా మీరు చాలా గొప్పవారు అండి" అని వెటకారంగా అన్నాడు.

రామాచారి ఒక్కసారిగా ఉలిక్కిపాటుకి గురి అయ్యి! మరలా సర్దుకుని, సుభాన్ వైపు చూస్తూ...

"ఏం మాట్లాడుతున్నావు? మతుంటే మాట్లాడుతున్నావా?" అన్నారు.

"అవునండి నిజంగా మతి పోయినా బాగుండేది. ఆ పిచ్చి తల్లిలాగా మరో లోకంలో హాయిగా బ్రతికేయొచ్చు. ఆ తల్లికి మతి పోయినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే, ఆమె మామూలు స్థితిలోనే ఉండి ఉంటే తను నవ మాసాలు మోసి కనీ పెంచిన కూతురిని తన కళ్ళ ముందే తన కట్టుకున్న భర్త దారుణంగా చంపేశాడని తెలిసి, బ్రతుకి ఉన్నంత కాలం కుళ్ళి కుళ్ళి ఏడ్చేది. మతి చలించిన కారణంగా ఆ తల్లి సంతోషంగా బ్రతుకుతుంది. ఏం పాపం చేసిందని, ఆ పిచ్చి పిల్లని అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు? ఆ అమాయకమైన ముఖం చూసి అయినా... పాపం అనిపించలేదా! ఎందుకు ఇంత ఘోరానికి వడి కట్టారు?" అంటూ కన్నీళ్లు పెట్టుకుంటూ అడిగాడు.

అప్పటి వరకూ తన గుండెల్లో అణుచుకున్న బాధ లావాలా పైకి ఎగసిపడింది. రామాచారి సుభాన్ ముందుకు వచ్చి, సుభాన్ కాలర్ పట్టుకుని,

"నీవల్లేరా! కేవలం నీ వల్లే! నేను నా కూతురిని ఈ చేతులతో చంపుకోవాల్సి వచ్చింది. నీలాంటి వాడు ఎవడో నా కూతుర్ని వలలో వేసుకుని నన్ను నలుగురిలోనూ తల ఎత్తు కునివ్వకుండా చేస్తాడనే దాని ముఖానికి ముసుగు వేసి బయటకు పంపించాను. అయినా కూడా నువ్వు దాని వెంట పడ్డావు. అది కూడా మగవాడే లేనట్టు, నిన్ను చూస్తూ ఉంది. మొదట్లోనే దీనికి అడ్డుకట్ట కట్ట వేయపోతే, నా సంఘంలో ఈ విషయం పాకి నన్ను అందరూ వెలివేస్తారు. అందుకే, ఈ చేతులతో... ఈ చేతులతో..." అంటూ తన చేతులను తన ముఖానికి వేసి కొట్టుకుంటూ... "నా కూతుర్ని చంపుకున్నాను" అని అంటూ ఆ కుర్చీలో పడి గుండెలు బాదుకుంటూ ఏడ్చారు.

సుభాన్ కి రామాచారిని చూసి, ఏడవాలో నవ్వాలో అర్థం కాలేదు. 'ఇంత మూర్ఖంగా ఉంటారా!' అనుకున్నాడు.

'ఎన్నో వేదాలు ఉత్తమ గ్రంథాలు చదివిన వీరు కూడా ఇంత మూర్ఖంగా ఆలోచిస్తారా' అని ఒక్క క్షణం రామాచారిని చూసి చాలా జాలి అనిపించింది.

మరు క్షణమే రామాచారితో,

"విషయం ఏమిటో తెలుసుకోకుండా... మీరు చాలా పెద్ద పాపం చేశారు. అసలు మీ ఉద్దేశం ఏంటి? మీ అమ్మాయి నేను ఒకరినొకరు ఇష్టపడ్డాము ప్రేమించుకున్నాము, త్వరలోనే పెళ్లి చేసుకుని ఎటో వెళ్లిపోతాము అనే కదా" అన్నాడు.

(ఇంకా ఉంది )





కథ

# శర పంజరాలు

ఈదర శ్రీనివాస రెడ్డి

అమ్మాయికి కాలసర్పదోషం వుంది, రాహుకేతువులకు పూజులు చేయిస్తే త్వరగా పెళ్ళవుతుంది అని ఎవరో జ్యోతిష్యలు చెప్పారట. అప్పటి నుండి మా ఆవిడ కాళహస్తి వెళ్ళి పూజలు చేయిద్దామని ఒకటే గొడవ. ఇంకా డిగ్రీలోకి కూడా రాలేదు అప్పుడే ఈ పెళ్ళి గొడవేమిటి అని నేను మా ఆవిడ మాటలు కొట్టి పారేస్తు వచ్చాను. కానీ ఈ మధ్య మా ఆవిడ పోరు ఎక్కువ అవటంతో, పైపెచ్చు వరుసగా రెండు రోజులు శలవలు రావటంతో, కాళవాస్తి బయలు దేరాను ఫామిలీతో .

కాళహస్తి చేరుకునే సరికి ఉదయం పదకాండు కావస్తోంది. శివరాతి) ఇంకా నాలుగు రోజులె వుండటంతో రద్దీ బాగా వున్నాట్టు, స్వర్ణముఖి నది ఒడ్డున ఏర్పాటు చేసిన కారు పార్కింగ్లో కార్లను చూస్తేనే తెలిసిపోతుంది . మేము కూడా అక్కడే కారు పార్క్ చేసికిందకి దిగాము.



# వాస్తవ కధలు

అప్పటి దాకా ఏ సిలో వుండటం వల్ల ఎండ వేడిమి పెద్దగా తెలియలేదు . బయట ఎండ చిటపటలాడిస్తోంది. చలికాలం వెళ్ళి పోవటంతో సూర్యభగవానుడు తన ప్రతాపం చూపించటం మొదలు పెట్టాడు.

" " నాన్న ఎండగా వుంది... ★ పిల్లలప్పుడే మొదలు పెట్టారు రాగాలు తీయటం.

అది వాళ్ళ తప్పుకాదు, చిన్న తనం నుండి ఏసి గదుల్లో ఎండ తగలకుండా పెంచుతున్న మాలాంటి తల్లిదండ్రులదే. పైపెచ్చు ఆడపిల్లలు అనగానే ఇంకా గారాబంగా గడపకూడా దాట నివ్వకుండా చూస్తాము. అందుకే ఈ రాగాలు.

"గుడి దగ్గరెనమ్మా... అదిగో ఆ కనిపించేదే "అంటూ అడుగులు ముందుకేసాను.

"పిల్లలు ఇద్దరూ వాళ్ళమ్మ చేతులు పట్టుకుని నన్ను అనుసరించారు.

రాజ గోపురం చేరుకునే సరికి చాంతాడంత క్యూ లైను ఎదురు అయ్యింది. ఉచిత దర్శనం క్యూలైను కన్నా వంద, రెండు వందలు,ఐదు వందల రూపాయల క్యూ లైన్లే మరింత పొడవుగా వున్నాయి.

ఏ మతంలో లేనట్టు కేవలం మన హిందూ మతంలో దైవ దర్శనానికి కూడా డబ్బులు చెల్లించాల్సి వుంటుంది . అంటే దేవుడి ముందు అందరూ సమానం కాదన్న మాట, డబ్బులు చెల్లించ కలిగిన వాళ్ళు కాస్త ఎక్కువ సమానం అన్న మాట .

ఆ క్యూ లైన్లను చూసి పిల్లలిద్దరూ డీలా పడి పోయారు. తమ హీరో కొత్తసినిమా విడుదలయిందంటే మొదటి ఆటకే చూడాలని, ముందుగానే వెళ్ళి గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడతారు కాని, దేవుడికోసం ఓ గంట నిలబడ లేని తరం వాళ్ళది.



వాళ్ళ మొఖాలు చూసి "వుండండి, 500 రూపాయల టిక్కెట్టు కొనుక్కొస్తానని" అటుగా వెళ్ళాను.

అక్కడకూడా అంతే క్యూ ఎదురయ్యింది. 'ఇప్పుడు ఏమిటి చెయ్యటం, వెనక్కి వెళ్ళి పోదామా, అంటే చాలా దూరం నుంచి వచ్చాము. పైపెచ్చు మళ్ళీ రావాలి అంటే శలవులు దొరకవు' అనుకుంటూ ఆలోచనలో పడ్డా ఓ క్షణం

ఇంతలో, "సార్.. దర్శనం కావాలా? "అంటూ ఎవరో చెవులో గొణుగుతున్నట్లు అనిపించి వెనక్కి తిరిగి చూసా

ఎదురుగా ఓ బక్క పల్చటి ఆకారం, మాసిన గడ్డం, లోపలికి పీక్కు పోయిన కళ్ళు, చిరుగులు పట్టిన బట్టలు,తెగిన చెప్పులతో చూడటానికి తాగుబోతూలా అనిపించాడు.

అసలే ఏం చెయ్యాలో అర్థం కాక నేను ఏడుస్తుంటే మధ్యలో వీడొకడు అనుకుంటూ "అక్కర్లేదు... "అని మొఖం మీదే అనేసి వెళ్ళి 500 రూపాయల క్యూలైన్లో నిలబడ్డా, ఏదైతే అయిందని

ఆ ఆకారం కూడా నీడలా నా వెంటే వచ్చి నాపక్కన నిలబడ్డాడు.

"అక్కర్లేదన్నాగా... " కాస్త చిరాగ్గా అన్నాను



"సార్ మీరు 500 రూ॥ల టిక్కెట్టుకొన్నా అది లోపలి వరకూ మాత్రమే ఉపయోగపడుతుంది, మళ్ళీ లోపల గర్భ గుడిలోకి వెళ్ళటానికి పెద్ద క్యూ వుంటుంది. అదే డబ్బు నాకివ్వండి నేరుగా మిమ్మల్ని గర్భ గుడిలోకి తీసు కెళ్ళి, స్వామికి ప్రదక్షిణలు చేయించి, మీ పేరును అర్చన చేయించి తీసుకొస్తాను " అంటూ చెప్పుకొచ్చాడు

అతన్ని చూస్తే సేమో అనాకారిలా, పచ్చి తాగు బోతులా వున్నాడు. అతను చెప్తుతున్న మాటలు వింటుంటే గుడిలో పూజారిలా మాట్లాడుతున్నాడు. ఏమి చెయాలి ఇప్పుడు అనుకుంటూ సందిగ్ధంలో పడ్డా



మా మాటలు విన్నారేమో క్యూ లో నాముందు వెనుక వున్న ఒకరిద్దరు, "సార్ వీడి మాటలు నమ్మకండి, డబ్బులు తీసుకుని కొంత దూరం పోయిన తరువాత పత్తా లేకుండా పోతారు ప్రతి గుళ్ళ ఇలాంటి వాళ్ళు ఎక్కువయ్యారు ఇప్పుడు. ఈ మధ్య మా బంధువులు ఇలాగే జరిగింది..."అంటూ వాళ్ళ వాళ్ళ అనుభవాలు చెప్ప సాగారు

అవన్నీ వింటున్న అతని మొఖంలో ఎటు వంటి మార్పు కనపడలేదు. ఇవన్నీ రోజూవుండేవే అన్నట్లు వున్నాయి అతని హావభావాలు. నాకు మాత్రం కాస్త చిరాకుగా అనిపించింది

"సార్ దర్శనంతో పాటు రాహుకేతువుల పూజ కూడా చేయిస్తాను.. "అన్నాడు అసహనంగా నా ముందు వెనక వున్న వాళ్ళను చూస్తూ

రాహు కేతు పూజకు ఎంతలేదనా వెయ్యి రూపాయలు అవుతుంది, దర్శనం టిక్కెట్లు నలుగురికి రెండు వేలు, మొత్తం మూడు వేలయ్యేటట్లు వుంది. ఇతన్ని నమ్మితే ఓ వెయ్యి మిగులు తుంది, అని మనసులోనే లెక్కలు వెయ్యసాగాను

"సార్.. అన్నిటికి కలిపి పదిహేను వందలు ఇవ్వండి. అది కూడా ముందు ఇవ్వకండి, , మీ పూజలు, దర్శ నాలు అయ్యిన తరువతే ఇవ్వండి" అంటూ ప్రాధేయపడ్డాడు

ఇంతగా అడుగుతున్నాడు, దర్శనం తరువాతే డబ్బులు ఇవ్వమంటున్నాడు. అతని వెంట వెళితే పోయేది ఏమి లేదనిపించింది. అన్నీ సక్రమంగా జరిగితే సగానికి సగం డబ్బు తోనే

దర్శనాలు,పూజలు అన్నీ జరిగిపోతాయి. ఒక వేళ మోసం చేశాడే అనుకుందాము వచ్చే నష్టం ఏమి  అనిపించి " సరే వెళ్దాం పదా "అంటూ క్యూలైన్లో నుంచి బయకు పడ్డా

బయటకు వెళుతున్న నన్ను చూసి పులినినమ్మి వెంట వెళుతున్న గోమాతను చూస్తున్న భావాలు కొంత మంది మొఖాల్లో కనపడితే, అయ్యో ఆ అవకాశం మాకు రాలేదే అనే అసూయ కొంత మంది మొఖాల్లో తొంగి చూసింది.

అతన్ని వెంట పెట్టుకుని మా ఆవిడ పిల్లలువున్న దగ్గరకు వెళ్ళాను

మా ఇద్దర్ని చూసి, ఎవరీ వెధవ మొఖం అన్నట్టు నావంక చూస్తూ, "టిక్కెట్లు దొరికాయా? 'అని అడిగింది

"అవసరం లేదు మేడమ్, నేను దగ్గరుండి మీకు అన్నీ ఏర్పాటు చేస్తాను, నాతరండి" అంటు అడుగులు ముందుకు వేసాడు.

మా ఆవిడ పిల్లలు అతని వంక తెరిపార చూసి అయోమయంగా నావంక చూడసాగారు.



“పదండి వెళ్దాం .. “అంటూ వాళ్ళ తో కలసి అతన్ని అనుసరించాను

అంతరాలయం గేటు దగ్గర కు అతనితో పాటు అందరం చేరుకున్నాము.

అందరికీ అక్కడున్న తలుపుకు వేసి వున్న తాళం వెక్కిరిస్తూ కనపడింది .

అక్కడున్న సెక్యురిటీ గార్డ్ వంక చూస్తూ తలుపుకున్న తాళం తీయమన్నటు సైగ చేసాడు అతను.

సెక్యూరిటి గార్డు, “ఈఓగారు ఎవర్ని లోపలకు వెళ్ళనివ్వ వద్దు అన్నారు “ అంటూ ఏదో చెప్ప బోయాడు

“ నీ సంగతి ,మీ ఈ ఓ సంగతి తరువాత చెపుతాలే ముందు తాళం తియ్యి ..”అంటు గొంతు పెంచి అన్నాడు. ఆస్వరంలో ఏదోఅధికార దర్పం కూడా తారట్లాడింది .

సెక్యూ రిటి గార్డు ఏమనుకున్నాడో ఏమో, నోట్లో నోట్లో నే ఏదో గొణుక్కుంటు తలుపుకున్న తలం తీసి మమ్మల్ని లోపలికి పోనిచ్చాడు.

అక్కడ జరిగింది చూసి, ఆశ్చర్య పోతూ అక్కడే నిలబడి పోయాము మేము. ఇతనేమిటి, ఇతని వాలకం ఏమిటి, ఈ ఓ సంగతి చూస్తాననటమేమిటి అనుకుంటు.

మేము అతని కుడా రావట్లేదనిగ్రహించి, “రండి సార్.. మళ్ళి వాడు గేట్లు వేస్తాడు” మా వంక చూస్తూ కాస్త చిరాగ్గా అన్నాడు

వెంటనే తేరుకుని, “వస్తున్నాము ..”అంటూ అతనిని అనుసరించాము.

అతను అన్నట్లుగానే ఆలయం లోపల భక్తుల తో కిటకిటలాడి పోతోంది. వాళ్లను కంట్రోల్చెయ్యలేక సెక్యూరిటీ గార్డులు తెగ హైరానా పడుతున్నారు.

గర్భ గుడిలోకి వెళ్ళటానికి మధ్యలో మరో రెండు గేట్లు దాటాల్సి వచ్చింది. అక్కడ కూడా ఆలయం వెలుపల జరిగినట్లే జరిగింది. అక్కడున్న సెక్యూరిటి గార్డులు మొదట అడ్డుచెప్పటం. అతను వాళ్ళని గట్టిగా మందలించే ధోరణిలో మాట్లాడటం, వాళ్ళు మౌనంగా గేట్లు తెరవటం జరిగి పోయాయి.

ఏదైతేనేం అందరం గర్భగుడిని చేరుకున్నాము. నేను గర్భ గుడిలోపల స్వామీ వారి దగ్గరకు వెళ్ళ బోతుంటే ,’అంత తొందరెందుకు సార్, ముందు ప్రదక్షిణం చేసిరండి, అన్ని దోషాలు పోతాయి’ అన్నాడు

“దోషాలు పోతాయి అని యధాలాపంగా అన్నాడా లేక అమ్మాయి సంగతి తెలిసి అన్నాడా.. “అని నాలో అనుమానం తొంగిచూసింది. అసలు అమ్మాయి సంగతి అతనికెలా తెలుస్తుంది,అదంతా ఉత్త నా అనుమానం మాత్రమె అని సరిపెట్టుకుని, ప్రదక్షిణలు పూర్తి చేసి వచ్చి గర్భగుడి ఎదురుగా నిలబడ్డాము

“లోపలికి వెళ్ళండి సార్.. “అన్నాడు అతను అక్కడే నిలబడి కాస్త గట్టిగా

అక్కడున్న ఆలయ సిబ్బంది కాని, పూజారులు కాని ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేదు మేము లోపలికి వెళుతుంటే , కాకపోతే వాళ్ళ మొఖాల్లో ఏదో తెలియని అసహనం మాత్రం స్పష్టంగా కనపడింది

లోపలికి వెళ్ళి ఒక పక్కగా నిలబడ్డాము మిగతా భక్తులతో పాటు

‘గోతం... చెప్పండి’ అంటు అడిగాడు గర్భ గుడిలోని పూజారి అసహనంగా

“ మారెట్ల గోత్రం ..’

“మీ పేర్లు చెప్పండి “

“శ్రీహరి , శ్రీలక్ష్మి,వినయ ,అభినయ .”అంటూ తక తక నలుగురి పేర్లు చెప్పాను ,మళ్ళి ఎక్కడ వాళ్ళ కు కోపం వస్తుందో అని

మా పేరున అర్చన చేసి, హారతి ఇచ్చి కాస్త విసురుగా లోపలికి వెళ్ళిపోయాడు అక్కడి పూజారి

“రండి వెళదాం .. “అంటూ అతను పిలవటంతో గర్భ గుడిలో నుండి బయట పడ్డాం.

ఏదైతేనేమి దర్శనం చక్కగా జరిగినందుకు అందరం మనసులోనే సంతోష పడ్డాం

దర్శనం పూర్తయిన తరువాత నేరుగా రాహుకేతువుల మండపానికి తీసుకెళ్ళి, అక్కడ



మమ్మల్ని
కూర్చో బెట్టాడు. అప్పటికే పూజమొదలయినట్టు వుంది . అందరు ఏవో మంత్రాలు చదువుతున్నారు

"ఏమిటన్నాడు .."మావంక చూస్తూ అక్కడి పూజారి

"పూజ చెయ్యాలి.." ముక్త సరిగా జవాబిచ్చాడు అతను

"మొదలయ్యి పదినిమిషాలు అవుతోంది .."ఇష్టం లేనట్టు అన్నాడు పూజారి

"పరవాలేదు .."తప్పదన్నట్టు అన్నాడు

ఇక చేసేది ఏమి లేక "మరి పూజా సామాను... "అంటూ నసిగాడు పూజారి

'సార్ ఓ రెండొందలు ఇవ్వండి' అన్నాడు

నేను జేబులో పర్సు తీసే లోపే అతనే ఆ రెండు వందలు తీసి పూజారికిచ్చాడు.

★ మరి టిక్కెట్ట "అంటూ ఏదో గోణిగాడు పూజారి రెండొందలు తీసుకుంటూ

"అందుకే రెండొందలు. లేక పోతే వందే.. "అన్నాడు అతను కాస్త గట్టిగా

పూజారి మారు మాట్లాడకుండా వెళ్ళి, పూజకు కావాల్సిన సామాన్లు తీసుకొచ్చి మా ముందు పెట్టి పూజు పూర్తి చేయించాడు.

పూజ పూర్తవ్వగానే మమ్మల్ని వెంట పెట్టుకుని అక్కడి అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి,

దక్షిణా మూర్తి ఆలయానికి, తీసుకెళ్ళి దర్శనం చేయించాడు

దక్షిణా మూర్తిని చూపిస్తూ పిల్లలిద్దరితో ,"knowledge is divine,he is the god of sacred knowledge"అంటూ ఇంగ్లీషులో గడ గడా మాటాడాడు



మాకు అంతా ఆశ్చర్యంగా అనిపించింది .అతనితో కలిసి నడిచిన ఆ గంటలో మేము ఎన్నో సార్లు ఆశ్చర్యానికి లోనవటం జరిగింది

ముందు అతన్ని అనుమానించినా , అతని మాట తీరు , అతని ప్రవర్తన మమ్మల్ని ఆకట్టుకున్నాయి .అతను మాటిచ్చి నట్లు దర్శ నాలు, పూజ చక్కగా జరిగిపోవటంతో నేను మా ఆవిడ చాల సంతోషించాము. వచ్చిన పని అయిపోవడంతో ఆలయం నుండి అందరం బయట పడ్డాము.

బయటకు రాగానే
," ఏం సార్ ..
అంత ఓ కేనా.!
...హాప్పినా ?"అన్నాడు అతను

" ఆ. ఆ. ఓకే.. " అంటూ పర్సుతీసి రెండు వేల రెండు వందలు ఇచ్చాను అతనికి

అతను లెక్క వేసుకుని, నేనడిగింది పదిహేను వందలే సార్' అంటూ ఏడు వందలు వెనక్కి తిరిగి ఇచ్చాడు.

"రెండు వందలు పూజా సామాను కోసం పూజారికిచ్చారు.. "అంటు రెండు వందలు మళ్ళీ తిరిగి ఇవ్వ బోయాను

అతని పట్ల నా మాట తీరు మారి పోవటం గమనించిన మా ఆవిడ నా వంక అదోలా చూసింది

" మనిషి తో అవసరం ఉంటె మన మాటల్లో గారు , మీరు అనే పదాలు తొంగి చూస్తాయి లేకపోతే అంత ఏక వచనమే .మనుషుల స్వభావమే అంత అన్నట్టు ఉన్నాయి ఆవిడ చూపులు

"ఆ రెండు వందలు అతనికి ఇవ్వండి' అన్నాడు, అక్కడేవున్న సెక్యూరిటీ గార్డు వంక చూస్తూ

అక్కడ ఉన్న ఇందాకటి సెక్యురిటి గార్డు కూడా అందుకే ఎదురు చూస్తున్నట్లు మావంక ఆశగా చూస్తున్నాడు

నా చేతిలోని రెండు వందలు తీసి గార్డు కిస్తూ", "ఇంకోసార ఈట ,గీవో అన్నావంటే ఇవి కూడా



వుండువు అన్నాడు

సెక్వరిటీ గార్డు ఆ డబ్బులు అందుకుంటు ఓ జీవంలేని నవ్వు నవ్వి, "అలాగే సార్.. "అన్నాడు

"సారి నేవచ్చిన పని అయిపోయింది.. ఇంక వెళ్ళొస్తా " అంటూ నా సమాధానం కోసం కుడా చూడ కుండా ముందుకు కదిలాడు

ఓ నాలుగడుగులు ముందుకు వేసి ఏదో గుర్తుకు వచ్చిన వాడిలా, మళ్ళీ వెనక్కి వచ్చి

'సార్ అమ్మాయి పెళ్ళికోసం పూజలు చేయిస్తే చేయించారుకాని, అమ్మయికి ఇష్టం లేకుండా మాత్రం పెళ్ళి చెయ్యకండి.. "అంటూ చకచకా నడుచుకుంటా వెళ్ళి పోయాడు

ఒక్క క్షణం అతనేమి మాట్లాడాడో అర్ధం కాలేదు. అతను అనే మాటలు గ్రహించటానికి ఓ రెండు నిమిషాలు పట్టింది. అర్ధమయిన వాడిలా మా ఆవిడ వంక చూసాను. ఆవిడకి కూడా అర్ధమయ్యింది అనుకుంటా, కళ్ళల్లో సన్నటి నీటి తెర కనపడింది.

జరిగినదంతా ఆలోచిస్తే అంతా ఓ కలలా జరిగి పోయింది. ఆ పరమశివుడే వచ్చి మాకు దర్శనం చేయించాడా అనిపించింది.

"అసలు ఇంతకీ ఎవరితను. ఇతన్ని చూడగానే అలయంలో అందరూ మౌనప్రేక్ష కుల్లా మారిపోయారు ఎందుకని "అనే అనుమానం మాత్రం నన్ను గుడిలో అడుగు పెట్టినప్పటి నుండి వేధిస్తోంది.

ఇక వుండ బట్ట లేక, అతను దూరంగాఅతను దూరంగా వెళ్ళాడని నిర్ధారించుకుని. 'ఎవరితను ... అని అక్కడున్న సెక్యూరిటి గార్డును అడిగాను.

"ఇప్పటి దాక ఆయనతోనే తిరిగారు కదా సార్ ,అయనెవరో తెలియదా ,నేను ఇంకా మీరు ఆయన బంధువులేమో అనుకుంటున్నా " అన్నాడు

"నిజమే ఆత్మ బంధువులా వచ్చి మాకు సాయ పడ్డాడు, కనీసం పేరు కుడా అడగలేదు " అని మనసులో బాధ పడుతూ

"అతను మాకు ఏమికాడు.."అని పొడి పొడి గా అన్నాను . ఆ మాటలు నాకు ఇష్టం లేకుండానే నా గొంతులో నుంచి వచ్చాయి

" ఆయన పేరు రవి శేఖర సార్ , వాళ్ళ నాన్నగారు ఒకప్పుడు ఇదే గుళ్లో పెద్ద పూజారిగారు' అంటు సమాధానం ఇచ్చాడు అతను

" రవి శేఖరా ... పెద్ద పూజారిగారి కొడుకా.ఒకప్పుడు అంటే ఇప్పుడు లేరా ?" అనుమానంగా అడిగాను

" లేరు సార్ ..ఆయనే ఉంటె ఈయనకి ఈ తిప్పలెందుకు సార్.."

" అర్ధం కాలేదు ..
"మనసులో ఎన్నో సందేహాలు ముసురుకుంటుంటే వాటిని పక్కకి తోస్తూ అర్ధమయ్యేటట్లు చెప్పమని అడిగాను

"అదో పెద్ద కథసార్...
పెద్ద పూజారిగారి ఒక్కగానొక్క కొడుకు ఈ రవిశేఖర్ గారు. కొడుకుని బాగా చదివించి మంచి ఉద్యోగంలో చూడాలని ఆయన కోరిక. అందుకనే వంస పారంపర్యంగా వచ్చే అర్చకత్వం వద్దనుకుని కొడుకుని ఇంజనీరింగ్ చదివించాడు. ఇదే గుళ్ళో స్వీపరుగా పని చేసే యాదయ్య కూతురు కూడా అదే కాలేజిలో రవి శేఖర్ తో పాటు చదివేది. ఇద్దరి మధ్య స్నేహం మొదలయి తరువాత అది ప్రేమగా మారింది. ఈ విషయం పెద్దపూజారిగారి దాకా వెళ్ళింది. పాపం ఆయన కాడుకు కోరికను కాదనలేకి పోయారు. పెద్ద మనసు చేసుకుని వాళ్ళ పెళ్ళికి ఒప్పుకున్నారు "అంటూ ఆగాడు.

కొడుకు కిందికులాల అమ్మయిని ఇష్టపడుతున్నాడని తెలిసి వాళ్ళ పెళ్ళికి ఒప్పుకున్న పెద్దపూజాగారి విశాల ద్రుక్పథానికి మనసులోనే అభినందలు తెలుపుకుంటూ " మరి ఇంకేమి కథ సుఖాంతమే కదా ? " నా సందేహం ఇంకా నివృత్తి కాలేదన్నట్లు చూసాను గార్డ్ వంక

"కథ అక్కడితో ఆగిపోతే అతను అలా తాగుబోతులా ఎందుకు తయారవుతాడు సార్. పెద్ద పూజారి స్థానం మీద కన్నేసిన కొంతమంది పూజారులు ఆ విషయం మీద ఈ ఓ దగ్గర పంచాయితీ పెట్టారు. వాళ్ళు కనుక పెళ్ళి చేసుకుంటే గుడి మొత్తం అపవిత్రం అయిపోతుందని, అసలు దీనికంతటికి కారణం యదయ్యే



నని, తన కూతుర్ని పూజారి కొడుక్కి ఏరా వేశాదని నానా మాటలు అన్నారు . పైపెచ్చు ఆ పెళ్ళి జరిగితే పెద్దపూజారి గారు ఆ పదవి వదులుకోవాలని షరతు పెట్టారు “

“ఆయన కొడుకు వేరే కులం అమ్మాయిని పెళ్లి చేసుకుంటే గుడి అపవిత్రం అవుతుందా ? అసలు మీ శివుడిది ఏ కులమో తెలుసా” అన్నది మా ఆవిడా కాస్త కోపంగా

“ నిజమే నాకింతవరకు తట్ట లేదు శివయ్యది ఏ కులం ..” అనుకుంటూ ఆలోచనలో పడ్డా

“భక్త కన్నప్పది ఏ కులమో తెలుసా ..” మళ్ళీ అడిగింది మా ఆవిడ

పాపం ఆ గార్డుకేమి తెలుసు ఇవన్ని ---చదువుకున్న వాళ్ళకే తెలియక కొట్టు కుంటున్నారు కులాలు మతాలని , అతను మా ఆవిడ అడిగిన ప్రశ్నలకు బిక్క ముఖం వేసాడు

“ సరే తరువాత ఏమి జరిగింది ..” ఆసక్తిగా అడిగాను

“ ఏముంది సార్ కొడుకు కోసం ఆయన అర్చకత్వం వదులుకున్నారు కాని --- ఆ శివయ్యను వదులుకో లేక దిగులుతో మంచం పట్టి నాలుగు రోజుల్లోనే శివైక్యం చెందారు “

“ అయ్యో ,మరి అయితే వాళ్ళిద్దరికీ పెళ్లి కాలేదా ..” మా ఆవిడ కుడా ఉత్కంటత ఆపుకోలేక అడిగింది

“ ఎలా అవుతుంది చెప్పమ్మా .... యాదయ్య కుడా తనకి జరిగిన అవమానం తట్టుకో లేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ..”

వీటన్నిటికి కారణం తానేనని బాధ పడుతూ , ఆ బాధను తట్టుకోలేక రవి శేఖర్ గారు తాగుడు అలవాటు చేసుకుని చివరకు ఆ పిల్లని కాదు పొమ్మన్నారు

పాపం పిచ్చి పిల్ల యాదయ్య కూతురు తను ప్రాణం లా ప్రేమించిన వాడే కాదు పోమ్మనటం తో స్వర్ణ ముఖి లో దూకి ఆత్మహత్య చేసుకుంది

“అయ్యో , ఆత్మహత్య చేసుకుందా ---” మా ఆవిడా గొంతు జీర బోయింది

“అక్కడ నుంచి , రవి శేఖర్ గారు తాగుడికి బానిసై , ఇదిగో ఇలా ---చూస్తున్నారుగా మీరు “ అంటూ ముగించాడు

“అందుకేనా అతనంటే గుడిలో అందరూ ఒక రకమైన భయం తో మొఖాలు తేల్చేశారు”అని నాలో నేను అనుకొంటూ

”అతను మన అమ్మాయికి దోషాలు ,జాతకాలు , కులాలు , మతాల పేరుతో ఇష్టం లేని పెళ్లి ఎందుకు చెయ్యొద్దు అన్నాడో అర్ధమయ్యిందా అన్నట్టు “ మా ఆవిడా వంక చూసాను

తను కుడా అర్ధమయ్యిన దానిలా తల వంచుకుంది . ఇంకా మించి పోయింది ఏమి లేదు అన్నట్టు , మా ఆవిడా భుజాన చెయ్యి వేసి గుడి బయటకు దారి తీసాను . పిల్లలిద్దరూ మావేనుకే అనుసరించారు .

గుడి బయట కు వచ్చి నాలుగు అడుగు లు వేసామో లేదో , ఎదురుగా ఉన్న వైన్ షాపు లో మందు కొడుతూ కనిపించాడు రావిశేఖర్

“రవి శేఖర్ లాంటి మనుషులు ఎన్ని విశాల భావాలతో ఎదుగుదామని చూసినా , ఈ సమాజం మాత్రం కులం , మతం అనే కట్టు బాట్ల ఇనుప పంజరాలను దాటి అడుగు ముందుకు వేయనివ్వదు. ఎందుకంటే సమాజం మొత్తం స్వార్ధ పరులతో నిండిపోయింది . వాళ్ళ అవసరాల కోసం ,వాళ్ళే ఈ ఇనుప పంజరాలను తయారు చేసి అందులో రవి శేఖర్ లాంటి అమాయకులను బంధించి ఆటలాడుతుంటారు . ఆ ఇనుపు పంజరాలను బద్దలు కొట్టుకుని బయట పడాలంటే ఎంతో మానసిక ధైర్యం కావాలి , ఎన్నో అవాంతరాలను ఎదుర్కొవాలి, లేని పక్షం లో రావిశేఖర్ లా తాగు బోతులా మారి ఆ శర పంజరాల మధ్యన పడి నలిగి పోక తప్పదు “అని మనసులో అనుకుంటూ , అతని మీద జాలి పడటం తప్ప చేసేది ఏమిలేక కారు పార్కింగ్ వైపు నడిచాను బరువెక్కిన గుండెతో .

★★★★



# ధర్మ సందేహాలు



సహస్ర వ్యాస కవి

## దేవాలయాలపై బూతు బొమ్మలు ఎందుకు?

దేవాలయాల మీద ఉండే వాటిని బూతు బొమ్మలు అనడం కన్నా శృంగార శిల్పాలు అనడం సమంజసం. దేవాలయాల గోడలపై శృంగార శిల్పాల వెనుక పరిశోధకులు, చరిత్రకారులు అందించిన వివిధ సిద్ధాంతాలు, వివరణలు ఉన్నాయి. ప్రముఖ సిద్ధాంతం ప్రకారం ఒక ఆలయం యొక్క స్వచ్ఛమైన ఆవరణలోకి ప్రవేశించాలంటే వ్యక్తి తన శరీర కోరికలను, కామాలను వదిలించుకోవాలి. అలాంటి కోరికలను ఎలా అదుపులో ఉంచుకోవాలో ఆ వ్యక్తి తప్పకుండా తెలుసుకోవాలి, నేర్చుకోవాలి. ఈ కారణంగానే కొన్ని ప్రముఖ హిందూ దేవాలయాల్లో రతి భంగిమల శిల్పాలను తీర్చిదిద్దారు. ఇవి దేవాలయం లోపల కాకుండా బయటి గోడలపై మాత్రమే ఉంటాయి. ప్రజలు ఆలయ ప్రాంగణంలోకి అడుగు పెట్టడానికి ముందు అన్ని లైంగిక ఆలోచనలు, కోరికలను బయట వదిలి వేయాలనే అర్థాన్ని ఇది సూచిస్తుంది.

ఈనాటి మన నిత్య జీవితంలో ఉండే వేగం; పూర్వీకులకు ఉండేది కాదు. నిశ్చలంగా, నిబ్బరంగా ఉండేవారు. చాలామంది ప్రతి రోజు ఆలయానికి వెళ్ళి వస్తూ ఉండే వారు. పెద్ద వాళ్ళతో పాటుగా యుక్త వయస్సులో ఉండే వారు కూడా వెళ్లి రావడం పరిపాటి. ధర్మ, అర్ధ, కామ, మోక్ష అనే చతుర్విధములైన పురుషార్థాలను ప్రతి పురుషుడు(పురుషుడు అంటే ఇక్కడ మనిషి అని అర్థం. ఆడ, మగ ఇద్దరూ అని అర్థం) సాధించాలి అనే నియమం ఉండేది. చతుర్విధములైన పురుషార్థాలలో ఒకటైన కామం గురించి కూడా దేవాలయాలు ఇలా బొమ్మల రూపంలో వివరించేవి.

ప్రస్తుతం భారతదేశంలో సెక్స్ ఎడ్యుకేషన్ విషయమై రెండు విభిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం చెప్పేదేమిటంటే ఈ ఎడ్యుకేషన్ చిన్నపిల్లల మరియు యువకుల మనసులో అంతకు ముందు లేని అపాయకరమైన అభిప్రాయాలనూ ఊహలనూ కలిగిస్తుంది. విద్యాలయాలలో సంస్కృతము, ఇతర భాషలు చెప్పేవారికి ప్రాచీన కవిత్వంలోని కొన్ని సన్నివేశాలను పాఠం చెప్పడం ఇప్పటికే చాలా ఇబ్బందిగా ఉంది అని అనిపిస్తుంది. మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్లు కూడా ఈ విషయంలో కొంత కష్టాలు ఎదుర్కొంటున్నారని చదివాను. ముఖ్యంగా అమ్మాయిలు అబ్బాయిలు కలిసి చదువుకునే పాఠశాలలో కళాశాలలో అయితే మరీ ఎక్కువ.

సెక్స్ ఎడ్యుకేషన్ తప్పని సరిగా ఉండాలి అని చెప్పే వర్గమైతే నేర్చుకోకపోవడం వల్ల సమస్యలు కలుగుతాయి అని అంటారు. కేవలం మానసికమైన సమస్య మాత్రమే ఉన్న ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడవచ్చు. ఒక అమాయకమైన తల్లి తన చిన్నారి కూతుర్ని ఒక వృద్ధుని వద్ద వదిలి వెళ్లి ఇంటికి వచ్చాక ఆ చిన్నారిని వృద్ధుడు అత్యాచారం చేశాడని తెలుసుకొని బాధపడే పరిస్థితి రావచ్చు. అయితే ప్రాచీన భారతదేశంలో సెక్స్ ఎడ్యుకేషన్ అనే విషయం మీద అభిప్రాయం ఎలా ఉండేది? కామ సూత్రం వంటి అనేక గ్రంథాలను వెలువరించిన భారతదేశంలో యువతకు నేర్పించడంలో వెనుకబడ్డారు అని అనడానికి లేదు. ధర్మ శాస్త్రంతో అర్థశాస్త్రంతో పాటుగా ఈ విషయంపై కూడా బోధన జరిగేది.

రెండు చిన్న ఉదాహరణలు చెప్పుకుందాం.

విద్యారణ్య మహర్షి వారి గురుకులంలో శిష్యులకు కామసూత్రాలు బోధించారు. విషయ పరిజ్ఞానం



కర్ణాటకలోని
హళేబిడ్ లో
ఒరిస్సాలోని
కోణార్క్ లో తెలంగాణ లోని డిచ్
పల్లిలో శిల్పాలు చెక్కబడ్డాయి.

కేవలం ఊహకు మాత్రమే వదిలేయకూడదు. గురువు గారు శిష్యులందరినీ అరణ్యానికి దగ్గరలో ఉన్న ఒక దేవాలయానికి తీసుకుని వెళ్లారు. అక్కడ ఉన్న శృంగార శిల్పాలను చూపించారు. ఆ క్షణమే పిల్లలందరిలోనూ వివాహవాంఛ కలిగింది. అప్పుడు మహర్షులు తన శిష్యులను ఆలయం లోపలికి తీసుకెళ్లారు. భగవంతునికి నమస్కరిస్తున్న సమయంలో యువకులందరూ విద్యాభ్యాసం పూర్తయ్యే దాకా వివాహం విషయం తలపెట్టరాదని గ్రహించడం జరిగింది.

అమ్మాయిల విషయంలో కూడా ఈ బోధన ఉండేది. వారికి ఒక దగ్గర బంధువు కానీ చిన్నతనం నుంచి పెంచిన దాది కానీ విషయాలను నేర్పేవారు. వివాహం నిశ్చయమైన రాజకుమారికి అన్నీ చెప్పిన తర్వాత ఆమెను దాది ఆలయానికి తీసుకుని వెళ్ళింది. శిల్పాలను చూసిన రాకుమారి అప్పటికప్పుడే ఎవరినైనా తన అభ్యంతర మందిరానికి రప్పించుకోవాలని అనుకుంది. అయితే ఆమె చూసిన శిల్పం పక్కనే వ్యభిచారిణి యొక్క శిరోముండనం చేస్తున్న శిల్పం కూడా ఉన్నది. రాకుమారి విషయాన్ని గ్రహించింది. కొంత ఊగిసలాడుతున్న మనసుతో ఆలయంలోకి ప్రవేశించిన ఆమె భగవంతుని చూసిన వెంటనే మనస్సును ప్రశాంత పరుచుకుంది.

జీవితంలో భాగమే కానీ అది ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మమార్గాన్ని దాటరాదు. ఈ శిల్పాలే ఇంకొక చోట ఉండి ఉంటే యువతీ యువకులకు సంయమనం కోల్పోకుండా ఉండడం కష్టమై ఉండేదేమో.

అందరూ గమనించవలసిన విషయం ఇంకొకటి ఉన్నది. ఈ శిల్పాలు చాలా ఎత్తులో ఉంటాయి. చిన్న పిల్లలకు ఎట్టిపరిస్థితుల్లోనూ కనిపించకుండానే ప్రాచీనులు వాటిని చెక్కారు. ఈ శిల్పాలకు పైన చెక్కబడిన శిల్పాలన్నీ మోక్ష మార్గానికి సంబంధించినవి.

శ్రీ కృష్ణ పరమాత్మ భగవద్గీతలో ధర్మావిరుద్ధో భూతేషు కామోస్మి అన్నాడు.


సనాతన భారతీయ తత్వంలో ప్రేమ ముఖ్యమైన భాగం. ఆ కారణంగానే మధ్యప్రదేశ్ ఖజురహోలో

ప్రాచీన దేవాలయాలలో మాత్రమే శిల్పాలను చూడగలము. ఆ తరువాత విదేశీ దండయాత్రలు మొదలైనవి. సనాతన భారతీయ ధర్మానికి అబ్రహామిక్ మతాలకి ముఖ్యమైన తేడా ఇక్కడే ఉంది. మన ధర్మంలో సృష్టి ఆరంభం ఎలా ఉన్నది? బ్రహ్మ మనువునూ శతరూపనూ సృష్టించి మీరు జనసంఖ్యను పెంచండి అని ఆదేశించాడు. అబ్రహామిక్ మతాలలో భగవంతుడు ముందుగా ఆడమ్ ని సృష్టించాడు. అతని ఎముకలో నుండి ఈవ్ ని సృష్టించాడు. శాటాన్ ప్రభావంతో పడ్డ ఆడం, ఈవ్ పండు తిని ఒకరి పైన ఒకరు ఆకర్షితులయ్యారు. సృష్టి అనేది ఆ విధంగా ప్రారంభమైంది. శృంగారం అన్నది పాపం అన్న అభిప్రాయం భారతీయులు కాని వారిలో ఉన్నది. ఆ కారణంగానే అప్రాచీన లేక ఆధునిక దేవాలయాలలో శృంగార శిల్పాలు ఉండవు.★★★






# తాతయ్య కథలు ..



## ఆలోచన ఆచరణ



ముకుందపురంలో అరవిందుడు అనే యువకుడు వ్యవసాయం చేసుకుంటూనే, గ్రామాభివృద్ధికి ఇతోధికంగా సేవ చేసేవాడు.

ఆ గ్రామస్తులు నిత్యమూ గోదావరి మధ్య ఉన్న లంకలో పనులకు వెళ్లి వస్తూండేవారు. గ్రాగామానికీ ఏటిగట్టుకూ నడువు కాలువ ఉంది. ఆ కాలువను దాటడానికి తాటిచెక్క వంతెనలా వేయబడింది. ఆ తాటి వంతెన పైన నడుస్తూ అప్పుడప్పుడూ కొందరు కాలు జారి కాలువలో పడిపోవడం కద్దు.

అందువల్ల కాలువపైన వంతెన నిర్మించవలసిందిగా గ్రామ పంచాయితీని కోరాడు అరవిందుడు. అందుకు నిధులు లేవన్నారు సభ్యులు. పోనీ గ్రామస్థులంతా చందాలు వేసుకుని వంతెనను తామే నిర్మించుకుందామంటే ఎవరూ ముందుకు రాలేదు. అందువల్ల అరవిందుడు తన స్వంత సొమ్ముతో బల్లకట్టు తయారు చేయించాడు. దాన్ని నడిపేందుకు నియమింపబడ్డ వ్యక్తికి నెలనెలా జీతం ఇచ్చేందుకు ఊరి పంచాయితీ అంగీకరించింది.

కాలువ దాటడానికి తాటిచెక్క వంతెన పోయి, బల్లకట్టు రావడంతో గ్రామస్తులు కూడా ఎంతో సంతోషించారు. అదే గ్రామంలో ఉండే నాగేంద్ర అనేవాడికి ఎవరు ఏ పని చేసినా విమర్శించడం అలవాటు. "కాలువపైన వంతెన నిర్మించక, బల్లకట్టు వేస్తే సరిపోతుందా? దానిని నడిపే వాడికి జీతం ఇవ్వడం వల్ల పంచాయితీ నిధులు దండుగే కదా!" అంటూ విమర్శించాడు. ఆ మాట అరవిందుడి చెవికి చేరినా ఏమీ అనలేదు.

ఓసారి అరవిందుడు తన ఎడ్ల బండిలో పొరుగూరికి బయలుదేరాడు. ఏటి ఒడ్డమ్మటా వెళ్తూంటే, దారిలో ఎండలో నడిచి వెళ్తున్న తన ఊరివాళ్లు కొందరు కనిపించారు. వారిని పిలిచి బండి ఎక్కించుకున్నాడు అరవిందుడు. వారిలో నాగేంద్ర కూడా ఉన్నాడు. ఎద్దులు పరుగెత్తకుండా నెమ్మదిగా నడుస్తుంటే కమ్చీ కోలతో వాటిని కొట్టి అదిలిస్తున్నాడు అరవిందుడు.

అది చూసిన నాగేంద్ర "ఎడ్లను కొట్టి పని చేయించడమూ ఓ గొప్పేనా! వీపు మీద ప్రేమతో నిమిరితే అవే చెప్పిన మాట వింటాయి,"" అంటూ అలవాటు ప్రకారం విమర్శించాడు నాగేంద్ర... అరవిందుడు ఇప్పటికీ ఏమీ అనలేదు.

మరికొంత దూరం వెళ్లేసరికి ఎడ్లు నత్త నడకన నడవటం చూసిన అరవిందుడు నాగేంద్రతో "నువ్వు చెప్పింది నిజమేననిపిస్తోంది. నేను వెనక కూర్చుంటాను. నువ్వు ముందుకు వచ్చి బండి నడుపు" అన్నాడు.

నాగేంద్ర ఉలికిపడి, "బండి నడపడం నాకు చేతకాదు." అన్నాడు కంగారుగా.

"ఎడ్లను ఎలా మచ్చిక చేసుకోవాలో తెలిసినవాడివి, బండి నడపలేవా?" అన్నాడు అరవిందుడు అచ్చెరపాటుతో.

"దారి తెలిసినంత మాత్రాన మోటారు శకటాన్ని నడపటం అందరికీ చేతనౌతుందా?" అన్నాడు నాగేంద్ర.

# తాతయ్య కథలు ..



అప్పుడు అరవిందుడు నవ్వి ఇలా అన్నాడు. "ఓ మంచి పని చేయాలన్న ఆలోచనా, ఎలా చేయాలన్న ఊహా అందరిలోనూ ఉంటాయి. వాటిని ఆచరణలో పెట్టడంలోనే ఉంటుంది కష్టమంతాను. ఆలోచన వేరు, ఆచరణ వేరూను. నీటిలో దిగితే కాని లోతు తెలవనట్లే, ఓ పనిని ఆచరిస్తే కాని అందులోని సాధకబాధకాలు తెలిసిరావు. ఇతరులు చేసే పనిని విమర్శించడం తేలికే. ఆ పనిని స్వయంగా చేయడమే కష్టం.. విమర్శ కోసమే చేసే విమర్శలు హాని కలిగిస్తాయి. వాటివల్ల ఓ మంచిపని చేయాలనుకునే వారు వెనక్కి తగ్గే ప్రమాదం ఉంది."

అరవిందుడు తన పారపాచాంపియన్స్ ట్రోఫీలో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్ లో పాకిస్తాన్ భారత్ చేతిలో చిత్తుగా ఓడిన సంగతి తెలిసిందే. అయితే భారత్ చేతిలో పాక్ ఓడిన ప్రతిసారీ పాక్ అభిమానులు టీవీలు పగలగొట్టడం మామూలే. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇన్ స్టాంట్ డెలివరీ యాప్ బ్లింకిట్ సెటైర్లు వేసింది. 'సారీ పాక్.. మీకు 10 నిమిషాల్లో టీవీని డెలివరీ చేయలేం' అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పోస్ట్ వైరల్ గా మారింది. సున్నితంగా ఎత్తిచూపడంతో, నాగేంద్ర తన తప్పు తెలుసుకున్నాడు. ఆ తర్వాత ఎన్నడూ ఏ విషయంలోనూ అనవసరంగా అనాలోచితంగా విమర్శలకు పూనుకోకపోవడమే కాక, ఇతరులు చేసే మంచిపనులకు తన వంతు సాయం చేయనారంభించాడు





చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్ లో పాకిస్తాన్ భారత్ చేతిలో చిత్తుగా ఓడిన సంగతి తెలిసిందే. అయితే భారత్ చేతిలో పాక్ ఓడిన ప్రతిసారీ పాక్ అభిమానులు టీవీలు పగలగొట్టడం మామూలే. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇన్ స్టాంట్ డెలివరీ యాప్ బ్లింకిట్ సెటైర్లు వేసింది. 'సారీ పాక్.. మీకు 10 నిమిషాల్లో టీవీని డెలివరీ చేయలేం' అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పోస్ట్ వైరల్ గా మారింది.

## సృజన


## బొమ్మలు చేద్దాం రండి








దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి




బొమ్మకు రంగులు వెయ్యండి



తేడాలు కనిపెట్టండి




తప్పులు కనిపెట్టండి



# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....





కొలుకుల చంద్ర శేఖర్




ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. బయట సమస్యలు ఉంటాయి. తీర్థయాత్రలకు వెళ్తారు. వివాదాలకు దూరంగా ఉంటూ, చేసే పనిమీద మనసుపెట్టండి. ఆత్మీయులు, మిత్రులతో కొన్ని ప్రయోజనాలు చేకూరుతాయి.




గతంలో నిలిచిపోయిన పనులు ప్రారంభిస్తారు. ప్రయాణాల మూలంగా అలసట, వృథా ఖర్చులు ఉంటాయి. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. ప్రతి విషయంలోనూ ఆలోచించి నిర్ణ యాలు తీసుకుంటారు.




ప్రారంభించిన పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేస్తారు. ఆదాయం స్థిరంగా ఉంటుంది. సోదరులు, బంధువుల సహకారం లభిస్తుంది. స్థిరాస్తి ద్వారా ఆదాయం వస్తుంది.




ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారు. ఖర్చుల నియంత్రణ అవసరం. విదేశీ ప్రయా ణాలకు, పై చదువులకు అనుకూలం. భూములు, వాహనాల విషయంలో జాగ్రత్త అవ సరం. కళాకారులకు మంచి అవకాశాలు వస్తాయి.




ఆదాయం స్థిరంగా ఉన్నప్పటికీ, అందుకు తగ్గ ఖర్చులూ ఉంటాయి. ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. ఆర్థిక ఒప్పందాల్లో జాగ్రత్త వహించాలి. విద్యార్థులు సత్ఫలితాలు సాధిస్తారు.





ఆరోగ్యంపై మనసు నిలుపుతారు. ఉత్సాహంతో పనులు చేస్తారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలి స్తాయి. విద్యార్థులు చదువులో శ్రద్ధ కనబరుస్తారు. మంచి ఫలితాలను పొందు తారు.

# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....








సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది. వివాహాది శుభకార్యాలు చేపడతారు. తీర్థయాత్రలు, విహారయాత్రలు చేస్తారు. ప్రణాళిక బద్ధంగా పనులు నెరవేరుస్తారు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న వారికి విజయం. వివాదాలకు దూరంగా ఉండండి.




ఈ మాసంలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. నిర్ణీత సమయంలో పనులు పూర్తవుతాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఉద్యోగులకు కార్యస్థలంలో సంతృప్తికర వాతావరణం ఉంటుంది.




ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఖర్చులు పెరగవచ్చు. సంయమనంతో ఉండటం మంచిది. వ్యాపారులకు అనుకూల సమయం. భాగస్వాములతో సత్సం బంధాలు ఉంటాయి. అన్నీ చర్చించి, నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది.




ప్రారంభించిన పనులలో ఆటంకాలు, శ్రమాధికం అయినప్పటికీ సకాలంలో పూర్తవుతాయి. మనశ్శాంతి కోసం తీర్థయాత్రలు, విహారయాత్రలు చేపడతారు. ఇంట్లోకి కావలసిన వస్తువులు కొంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరవుతారు. శుభకార్యాలు చేస్తారు.




ఆరోగ్యంపై మనసు నిలుపుతారు. అనవసరమైన చర్చల మూలంగా మనశ్శాంతి కరువవుతుంది. వ్యాపారులు నూతన ఒప్పందాల విషయంలో జాగ్రత్త పాటించాలి. భూ లావాదేవీల్లో జాప్యం జరగవచ్చు.




శ్రమకు తగిన ఫలితం పొందుతారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ప్రయాణాల అలసట, అనారోగ్య సూచన. వ్యాపారం లాభదా యకంగా కొనసాగుతుంది.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక


## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com


**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.


**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక రూ.200 విలువచేసే పుస్తకాలను ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల flip బుక్ పాస్ వర్డ్ తో పంపబడును

సుమతి అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

సుమతి" సాహితి సామ్రాట్ " పోటీలు

## సుమతి సాహితి సామ్రాట్ పోటీలు –2025

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ఒక సంవత్సరం పాటు దిగ్విజయంగా ప్రతి నెల కథలు, కవితల పోటి
నిర్వహించబడింది . బహుశా తెలుగు సాహిత్య చరిత్రలో ఇటువంటి పోటీలు
ఒక యజ్ఞం లా నిర్వహించటం ఇదేప్రథమం. అది సుమతి కే చెల్లింది
ఈ పోటిలో పాల్గొన్న రచయతలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు

**ఈ సంవత్సరం కుడా " సాహితి సామ్రాట్ పోటీలు "2025 ఉగాది నుండి ప్రారంభిస్తున్నాము**

**రచయతలు తమ కధలు ,కవితలు ,సాహిత్య వ్యాసాలు, సాహితీ విమర్శలు**

**ఈ కింది మెయిల్ కు పంపండి**

**sumathi.potilu@gmail.com**

సుమతి
అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి
## ఉగాది కథల పోటీల ఫలితాలు

### మొదటి బహుమతి :
**రూ .500 బహుమతి పొందిన ఉత్తమ కథలు**

1.ఓటమి భయపడాలి -ఎస్ .శ్రీనివాసరావు
2.అర్ధ సత్యపు ఖరీదు - వి .పూర్ణ కామేశ్వరి
3.నవరస నటులు - డా.ఎం .సుగుణరావు
4.విజేత -కె .రవికుమార్

### రెండవ బహుమతి :
**రూ .250 బహుమతి పొందిన ఉత్తమ కథలు**

1. అమ్మతో కాసేపు- అమృత జ్యోస్న
2..క్షణికావేశం-వి .శారద.
3.పెళ్ళాం చెబితే వినాలి -పి .వి .వి .సత్యనారాయణ
4..క్లూ-మహబూబ్ భాష

### మూడవ బహుమతి
**సుమతి పత్రిక ఉచితంగా సంవత్సరం పాటు**

1.వరాలు -డి .మధుసూధనా రావు
2. .అభూత కల్పన-ఎం .రమేష్ కుమార్
3. మధురం మధురం -ఎ .సుబ్రహ్మణ్యం
4 .భారతి బస్సు యాత్ర -ఎ.వేణుగోపాల్

### సాధారణ ప్రచురణకు ఎంపికైన కథలు :

1.కుందురు -65 -ఎం .వీరేశ్వర రావు
2.కితకితలు -ఎన్ .సుబ్రహ్మణ్యం
3.తోరణాలు -జి .రంగరాజు
4. ఆనంద తీరం -ఎస్ శ్రీనివాసరావు .
5. తిరుగు ప్రయాణం -పి మంగారత్నం

*గమనిక : న్యాయ నిర్ణేతలు నిర్ణయం మేరకు మిగిలిన కథలు పోటికి తగిన స్థాయిలో లేవు అని గమనించగలరు

పోటిలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



సుమతి
అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి
## ఉగాది నవలల పోటీల ఫలితాలు

**మొదటి బహుమతి :**

**రూ .3000 బహుమతి పొందిన ఉత్తమ నవల**

గమనిక :మొదటి బహుమతి కి తగిన స్థాయిలో నవలలు లేవు

**రెండవ బహుమతి :**

**రూ .2000 బహుమతి పొందిన ఉత్తమ నవల**

1.రక్షకుడు -కృష్ణమాచార్యులు
2. ఓడిన గెలుపు -వి .పూర్ణ కామేశ్వరి

**మూడవ బహుమతి :**

**రూ .1000 బహుమతి పొందిన ఉత్తమ నవల**

1.నీకు తోడు నాకు నీడ -బి .నాగేశ్వరరావు
2. వసంతాల వనాల పవనాల కోసం-పి .సుబ్రమణి

పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు




**నాలుగో బహుమతి :**

**సాధారణ ప్రచురణకు ఎన్నికైన నవల**

1.పడి లేచిన కెరటం -యశోదా కైలాష్

*గమనిక : న్యాయ నిర్ణేతలు నిర్ణయం మేరకు మిగిలిన నవలలు పోటికి తగిన స్థాయిలో లేవు అని గమనించగలరు

సుమతి
అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి
## ఉగాది కార్టూన్ల పోటీల ఫలితాలు

**మొదటి బహుమతి :**

**రూ .250 బహుమతి పొందిన ఉత్తమ కార్టూన్**

1. ఎన్ .వి .రమణ మూర్తి డాక్టర్

**రెండవ బహుమతి :**

**రూ .125 బహుమతి పొందిన ఉత్తమ కార్టూన్**

1..ఎన్ .ధీరజ్

**మూడవ బహుమతి :**

**సుమతి సం .ఉచిత బహుమతి పొందిన ఉత్తమ కార్టూన్**


1. బోలెం నాగబాబు

**రెండవ బహుమతి :**

**సాధారణ ప్రచురణకు ఎన్నికైన కార్టూన్**

1. గాదిరాజు రంగరాజు
2. డి .మహబూబ్ భాషా
3. మహేష్ విరాట్
4. టి .సాకేత్

పోటిలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



నమస్కారం

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి
# ఉగాది కవితల పోటీఫలితాలు

**మొదటి బహుమతి :**

**రూ .250 బహుమతి పొందిన ఉత్తమ కవితలు**

1.ఊత కర్ర సాయం -ఎస్ .శ్రీనివాసరావు

2.ఒక్క క్షణం ఆలోచించండి -ఎం .కారుణ్య కుమార్

3. ఇంతకి నేనవర్ని -ఎన్ .సుజనాదేవి

4.వాకిలి -ఎం .వీరేశ్వరరావు

5. సంకలనం -కె .జ్యోత్స్న

6.ఎండా మావి -బైతు దుర్గం

**సాధారణ ప్రచురణకు ఎంపికైన కవితలు :**

1. చోరవాణి -సిహెచ్ వి ఎన్ ఎస్ శర్మ

2. మర్యాదగానే ఒప్పేసుకుందాం -బి .కళా గోపాల్

3.మట్టి కాళ్ళ మనిషి -పి .సీతారామరాజు

4.అక్షరోదయం -ఎన్ .లహరి

5.బంధాల తరువు -టి .హరీష్

6. నిశ్శబ్ద శబ్దం -ఎ .శ్రీధర బాబు

7. అన్వేషణ - ఎ .నాగేశ్వర రావు

8. చిగురాకు నువ్వే -సాహిత్య రత్న సుందర్

*గమనిక : న్యాయ నిర్ణేతలు నిర్ణయం మేరకు మిగిలిన కవితలు పోటికి తగిన స్థాయిలో లేవు అని గమనించగలరు

**రెండవ బహుమతి :**

**రూ125 బహుమతి పొందిన ఉత్తమ కవితలు**

1.ఆకలి బ్రతుకులు -కె .నరేష్

2.నీకు నాకు మధ్య -కె .భాను భూషణ్

3.అంకురార్పణ గావిద్దామా -కె .భాను ప్రియ

**మూడవ బహుమతి :**

**సుమతి పత్రిక ఉచితంగా సంవత్సరం పాటు**


1. ఎన్నికలయ్యాక -ఎం .శ్రీనివాస రెడ్డి

2. నాన్న నాకు తెలిసిన ప్రపంచం -కె .రవి కుమార్

3. మనిషి మాయమౌతున్నాడు -కె .అప్పలరాజు

4. స్పందన -ఎం .శైలజ

పోటిలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



నమస్కారం

